ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

ANDHRA PRADESH

LEGISLATIVE COUNCIL DEBATES

అధికార నివేదిక

# OFFICIAL REPORT

శుక్రవారము, ఫిబ్రవరి 15, 2008

నాలుగవ సమావేశము, సంపుటము 1 నంబరు 4

సర్వజిత్ నామ సంవత్సర మాఘ శు. 9

**FRIDAY, THE 15th FEBRUARY, 2008**

**FOURTH SESSION, VOLUME 1, NO.4**

**26 MAGH, 1929 S.E.**

* * * * *

శాసన పరిషత్తు, సచివాలయము

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**
**HYDERABAD - 500 004.**

# ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ మహ్మద్ జానీ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ వాసిరెడ్డి. వరద రామారావు |
| | | శ్రీ బి. కమలాకర రావు |
| | | డా. రాయపాటి శ్రీనివాస్ |
| | | డా. మసాల పద్మజ |
| **కార్యదర్శి** | : | శ్రీ కె. తుల్జానంద్ సింగ్ |
| **ప్రత్యేక కార్యదర్శి** | : | శ్రీ కె. గోపాల కృష్ణయ్య |
| **అదనపు కార్యదర్శి** | : | శ్రీ ఎస్. రాజ సదారామ్ |
| **సంయుక్త కార్యదర్శులు** | : | శ్రీ ఎన్ అంజయ్య |
| | | శ్రీ డి. శివరావు |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీ ఎం.వి.వి. సత్యానందం |
| | | శ్రీ పి. సీతారాములు |
| | | శ్రీ కె.ఎ. నరసింహరాజు |
| | | శ్రీ డి. నర్సింహులు |
| | | శ్రీ పి. సత్యనారాయణ |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీ కె. సుభాష్ చంద్రబోస్ |
| | | శ్రీ డి. సత్యనారాయణ |
| | | శ్రీ ఎ. రాంరెడ్డి |
| | | శ్రీ టి. రాంచందర్ |
| | | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ ఎస్. జయరాం |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ కె. జగన్నాధరావు |
| | | శ్రీ మహ్మద్ జహీరుద్దీన్ |
| | | శ్రీమతి ఎ. సాయి లక్ష్మి |
| | | శ్రీ ఎం. నాగూరామ్ |
| | | శ్రీమతి పి. సుబ్బమ్మ |
| | | శ్రీమతి ఎస్.ఎ. జ్యోతి |
| | | శ్రీ జి. వెంకట కృష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **మార్షల్** | : | శ్రీ కె . సత్యనారాయణ రావు |
| **చీఫ్ రిపోర్టర్** | : | ఎన్ . స్వతంత్ర కుమార్ |

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు
## అధికార నివేదిక

**శుక్ర వారము, ఫిబ్రవరి 15, 2008**

### విషయ సూచిక

1. సభా కార్యక్రమం ః
   విషయం: పెట్రోల్ డీజిల్ ధరల పెంపు గురించి.

2. నక్షత్రపు గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు ః

3. ప్రకటన ః
   విషయం: గౌరవ మండల సభ్యుల లంచ్ గురించి.

4. సభా సమక్షంలో ఉంచిన పత్రము ః

5. గవర్నరు గారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ (కొనసాగింపు) ః

* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్
## శుక్ర వారము, తేది 15 ఫిబ్రవరి, 2008

.......

( సభ ఉదయం 10 గంటలకు సమావేశమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

* * *

### సభా కార్యక్రమం

### పెట్రోల్ , డీజిల్ ధరల పెంపు గురించి

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావుః అధ్యక్షా, పెట్రోల్, డీజిల్ ధరల గురించి తీర్మానం ఇచ్చాం సార్.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, మేము కూడా అదే విషయంలో తీర్మానం ఇచ్చాము. ఇంత ఎక్కువ ధరలు పెంచి ప్రజల మీద భారం వేస్తే ఎలాగండి. ఆ పెంచిన భారాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరిస్తే ప్రజల మీద భారం పడదు.

### నక్షత్ర గుర్తు గల ప్రశ్నలు – వాగ్రూప సమాధానాలు
### వసతి గృహ విద్యార్థులకు యూనిఫారం

ప్రశ్న నెం.31 (1264) శ్రీ చుక్కా రామయ్య, కచ్చా జార్జి విక్టర్, కె.ఎస్.లక్ష్మణరావు, బాల సుబ్రమణ్యం విటపు

గౌరవనీయులైన సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారాః

అ) సాంఘిక సంక్షేమ హాస్టళ్ల విద్యార్థుల కోసం యూనిఫారం క్లాత్ మొదలైన వాటి కొనుగోలులో ఏవైనా అవకతవకలను గుర్తించడమయిందాః

ఆ) అయితే, ఈ విషయంలో తీసుకున్న చర్య ఏమిటిః

ఇ) హాస్టళ్లు విద్యార్థులకు ఎన్ని జతల యూనిఫారంలు పంపిణీ చేస్తున్నారుః

ఈ) యూనిఫారం క్లాత్ నాణ్యాత వివరాలేమిటిః వాటిని ఎక్కడి నుండి కొనుగోలు చేస్తున్నారు?

సాంఘీక సంక్షేమ శాఖ మంత్రిగారు (శ్రీ పిల్లి సుభాష్ చంద్రబోస్)

అ) లేదండి.

ఆ) ఈ ప్రశ్న ఉత్పనం కాదు.

ఇ) రెండు జతల యూనిఫాంలు పంపిణీ చేస్తున్నామండి.

ఈ) ఖచ్చితమైన నాణ్యతను నిర్వహిస్తూ, హైదరాబాదులోని మెస్సర్స్ ఆప్కో వస్త్రాన్ని సరఫరా చేస్తున్నది.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, నేను రెండు రోజుల క్రితమే ఆలేరులో ఉన్న రాజంపేట అనే హాస్టల్‌కి వెళ్లాను. అక్కడ పిల్లల దగ్గర బట్టలు చూస్తుంటే, కట్టుకోవడానికి చినిగిపోయిన వస్త్రాలే ఉన్నాయి. తరువాత కప్పుకోవడానికీ చినిగిపోయినవే ఉన్నాయి. మనము రెండు జతలు ఇచ్చామని చెపుతున్నాము. వాళ్లకు దొరికింది మాత్రం ఒక్కటే అని చెపుతున్నాను. నాణ్యతలో లోపం ఉన్నది, సంఖ్యలో లోపం ఉన్నది. పిల్లలు చాలా బాధపడుతున్నారనే విషయం మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను. నాణ్యతను పెంచడం కోసమై మీరు ఇంకా ఏదైనా అల్లర్‌నేటీవ్ పద్ధతిని ఆలోచించగలుగుతారా? అని కూడా అడుగుతున్నాను. మనం ఈ జలయజ్ఞంలోపట రూ.20, రూ.30 కోట్లు అడ్వాన్స్‌గా ఇచ్చేసి, కాంట్రాక్టర్‌తోటి పని తీసుకుంటున్నాం. అదేవిధంగా, ఎవరికైతే మీరు ఆర్డర్ ప్లేస్ చేస్తున్నారో, వారికి నాణ్యత కూడా చూపించి డబ్బు కూడా కొంత అడ్వాన్స్ ఇచ్చి, ఆ పిల్లలకు రెండు సంవత్సరాలకు ఉండగలిగే బట్టలు ఇవ్వగలిగితే మనం వాళ్లకు చలినుంచి కాపాడగలుగుతామని మీకు మనవిచేస్తున్నాను.

శ్రీమతి డా. మసాల పద్మజ : అధ్యక్షా, కర్నూలు జిల్లా, ఆలేరు నియోజక వర్గంలో యస్.సి బాలికల హాస్టల్‌లో ఒకరోజు రాత్రి నేను బస చేయడం జరిగింది. అక్కడ బస చేసినప్పుడు చాలా వాస్తవాలు బయటపడ్డాయి. వాస్తవానికి, ఆ సంక్షేమ హాస్టల్ పరిస్థితులు చాలా ధారుణంగా ఉన్నది. మరి మనము పిల్లలకు 2,600 కిలో కేలరీస్ వచ్చే న్యూట్రీషియస్ ఫుడ్ సప్లిమెంట్ చేయాలి. ఈ రోజు పరిస్థితులు చూస్తే, మెస్ చార్జస్ వారికి సరిపోవడంలేదు. మనం రూ.10.70 పైసలు కేటాయిస్తున్నాం. ఆ మనీతో 2,600 కిలో కేలరీస్ వచ్చే ఫుడ్ మనం ఏవిధంగా సప్లై చేయగలుగుతాము? అలాగే కాస్మోటిక్ చార్జస్ కూడా సరిపోవడం లేదని చాలాచోట్ల అన్నారు. మరి త్రాగునీరు సమస్య చాలా తీవ్రంగా ఉంది. పారిశుధ్యంలేదు, టాయిలెట్స్, బాత్‌రూమ్స్ సరిగా లేవు. ఆ హాస్టల్ అద్దెభవనంలో నడుస్తుంది. 80 మంది స్టుడెంట్స్ వుండే హాస్టల్లో రెండు ప్లేట్స్ మాత్రమే ఉన్నాయి. సగం మందికి ప్లేట్స్ లేవు. 80 మంది పిల్లలకు కలిపి రెండే రెండు గ్లాసులున్నాయి.

ఆ ప్రక్కనే ఉన్న యస్.సి బాలుర వసతి గృహాన్ని కూడా సందర్శించాను. అక్కడైతే అసలు 160 మంది స్టూడెంట్స్ ఉంటే, ఒక్క గ్లాసు కూడా లేదు. ఇది చాలా అవమానకరవిషయం సిగ్గుతో మనం తలదించుకోవలసిన పరిస్థితి వుంది. ఇవన్నీ ఇంతధారుణంగా హాస్టల్స్ ఉంటే, ప్రభుత్వం వీటిని సరిచేయడానికి ఏరకమైన చర్యలు తీసుకుంటుంది. మేము మెస్ చార్జస్ పెంచామని అంటున్నారు. కాని, పెంచిన చార్జస్ ప్రకారము ఎక్కడా అమలవడంలేదు అనేది తమ దృష్టికి తీసుకువస్తున్నాను. దీనికి సమాధానం ఇవ్వవలసినదిగా తమద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కచ్చా .జార్జ్ విక్టర్ : అధ్యక్షా, గత రెండు నెలలుగా నేను కృష్ణా, గుంటూరు జిల్లాలలో అనేక సంఘిక సంక్షేమ హాస్టల్స్‌కి వెళ్లడం జరిగింది. ఈ ప్రశ్న బట్టలకి సంబంధించింది కాబట్టి. మొదటి అంశం హాస్టల్స్ తెరిచిన తరువాత అయిదు, ఆరు నెలలు గడిచిన తరువాత గాని ఆ బట్టలు ఇవ్వడంలేదు. కనుక హాస్టల్స్ తెరిచేనాటికే ఆ బట్టలిచ్చే అవకాశం ఏమైనా ఉందా? అని తమద్వారా మంత్రిగారిని అడుగుతున్నాను.

రెండవది, ఆ ఇచ్చేబట్టలు కూడా పంపిణీ విషయంలో అక్కడున్న వార్డెన్స్‌గాని, ఇతరులుగాని పంపిణీ సక్రమంగా చేయడం లేదు. దానికి సంబంధించి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు? ఈ రెండు అంశాలు తమద్వారా మంత్రిగారి దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ విటపు బాలసుబ్రమణ్యంః అధ్యక్షా, మేము కూడా ఈ హాస్టల్స్ మీద ఒక సర్వే చేశాము. బట్టలకు సంబంధించినంతవరకూ పిల్లలు జాయిన్ అయిన తరువాత 6, 7 నెలలకి కూడా బట్టలు ఇవ్వడం లేదు. మీరు రెండు జతలు ఇస్తున్నారని చెపుతున్నారు. ఒక్క జత మాత్రమే ఇచ్చినటువంటివి ఉన్నాయి. అంతేకాకుండా, వాటిని కుట్టించేటప్పుడు, వారి సైజ్‌లతో సంబందం లేకుండా కుట్టించినందువల్ల, మరీ ఆడపిల్లలు ఆ బట్టలు సరిపోక తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారు. ఈ బట్టలతోబాటు దుప్పట్లు కూడా పరమ నాసిరకమైనవి ఇస్తున్నారు. కొన్ని సందర్భాలలో అయితే మేము పోయి చూసినప్పుడు దుప్పట్లను కట్టలు కట్టి లోపల పెట్టుకొని ఉన్నారు. పంపిణీకి నిర్దేశించినటువంటి దుప్పట్లని పంపిణీ చేయడానికి కూడా వార్డెన్స్‌కి ఓపికలేక పై అధికారులు దానిని పట్టించుకోకుండా ఉన్న పరిస్థితి వుంది.

ఇది హాస్టల్స్ గుడ్డలకు సబంధించిన అంశమే కాదు, కొన్ని లక్షల మంది పిల్లలకు సంబంధించిన విషయం. దురదృష్టం ఏమిటంటే, మా అబ్బాయి హాస్టల్‌లో చదువుకుంటున్నాడు అని చెప్పే తల్లిగాని తండ్రిగాని, ఎవరు కూడా ఈ హౌస్‌లో లేరు. మన బిడ్డలు అక్కడ చదువుకోవడంలేదు. ఎంతో దయనీయమైన పరిస్థితి ఉంది. వీటికి సంబంధించి, ప్రత్యేకంగా జిల్లా లెవెల్లో లేదా హాస్టల్ లెవెల్లో ఒక కమిటీలాంటిది దాని పర్యవేక్షణకి ఉండాలి. అది రెగ్యులర్‌గా ఫంక్షన్ అయ్యేటట్లుగా చేయకపోతే. ఎక్కడో ఎప్పుడో వచ్చిన ఒక చిన్న ఇష్యూని, మరి దానివల్ల ఫలితమేమి ఉండదు. ఆ వైపున ఆలోచించమని, మంత్రిగారిని ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, నేను కూడా రెండు హాస్టల్స్‌లో బస చేయడం అనేది జరిగింది. చాలా విషయాలు అర్థమైనాయి. అధికారులు ఈ హాస్టల్స్‌ని విజిట్ చేస్తున్నారా? అట్లా విజిట్ చేస్తే ప్రభుత్వం దృష్టికి ఏమైనా అవకతవకలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉందా? ఉంటే వాటిపైన ఏమి చర్య తీసుకుంటున్నారు అనేది ఒక అభిప్రాయం అధ్యక్షా.

శ్రీ దాచూరి రామిరెడ్డి ః అధ్య క్షా, నేను మొత్తం హాస్టల్స్ పరిస్థితిని అడగడంలేదు. అవి వేరే సబ్జేక్ట్‌లో తీసుకుందాం. ఈ బట్టలకు సంబంధించిన అంశం మాత్రమే నేను ఇప్పుడు పేర్కొంటున్నాను. నేను సింగరాయకొండలో మూడు హాస్టల్స్ ఒక రెసిడెన్షియల్ స్కూల్‌ను కూడా విజిట్ చేయడం జరిగింది. ఒక రాత్రి అక్కడ ఉడడం కూడా జరిగింది.

ఈ బట్టలకు సంబంధించినంతవరకు మంత్రిగారు ఒక విషయాన్ని దృష్టిలో పెట్టుకోవాలి. చాలాచోట్ల పిల్లలు క్లాస్‌రూమ్‌లోగాని, అన్నంతినేటప్పుడుగాని, తరువాతగాని నేలమీద కూర్చుంటున్నారు. అక్కడ ఎక్కడా బెంచీలుగాని, ఏరకమైన సౌకర్యాలు లేవు. అంటే ప్రతిరోజు బట్టలు మాసిపోతున్నాయి. మీరు రెండు జతలు ఇస్తే, ఒక జత విప్పి, మళ్లీ వాళ్లు ఉతుక్కోవడానికి కూడా సాధ్యం కావడంలేదు కాబట్టి. ఖచ్చితంగా 4 జతలైనా ఇవ్వడమనేది అవసరం.

అలాగే, పురుగుల అన్నం పెడుతున్నటువంటి దానిమీద రిమార్క్ కూడా వ్రాసి వచ్చాం. మిత్రులు చెప్పినట్లు కాదుగాని, ప్రతి జిల్లాలో కొంతమంది అధికారులతోటి మొత్తం హాస్టల్స్ అన్నీ విజిట్ చేస్తే బాగుంటుంది. మీరేదో మార్చిలో డేటు కూడా పెట్టారు. కచ్చితంగా మమ్ములను కూడా ఇన్వాల్వ్ చేయండి, హాస్టల్స్ అన్నీ చూద్దాం, ఆ తరువాత కూర్చొని ఇవన్నీ రెక్టిఫై చేసేదానికి ఆలోచిస్తారా?

శ్రీ జల్లి విల్సన్ ః అధ్యక్షా, ఈ మధ్య కమిటీ తరపున కృష్ణా, గుంటూరు, కడప, కర్నూలు ఈ అన్ని జిల్లాలలో ఉన్న హాస్టల్స్. అలాగే, స్టూడెంట్ మేనేజ్‌మెంట్‌కి సంబంధించిన హాస్టల్స్‌ను కూడా చూశాము. ఇప్పుడు సభ్యురాలు మసాల పద్మజ గారు చెప్పనట్లు, కర్నూలు జిల్లాలోని నంద్యాలలో ఉన్న స్టూడెంట్ మేనేజ్‌మెంట్ హాస్టల్ ఉంది. అక్కడ ఒక్క ప్లేట్ లేదు, ఒక్క గ్లాస్ లేదు. ఒక బేషిన్‌లో అన్నం పెట్టుకొని, సాంబారు పోసుకొని అడవి మానవులు తిన్నట్లు అయిదు, ఆరు మంది స్టూడెంట్స్ కలిసి కూర్చొని తినేటువంటి పరిస్థితి వుంది. అలాంటి పరిస్థితి కడప జిల్లాలోను, అలానే గుంటూరు జిల్లాలో కోడుగుడ్డు సత్రంలో అసలు లేవెట్రీస్‌గాని, ఏవిధమైన సౌకర్యాలు లేవు. నేను అడగదల్చినది ఇక్కడ ఒకటి, ఒక్కొక్క స్టూడెంట్‌కి ఏఏ వస్తువులు మన ప్రభుత్వం నుంచి సరఫరా చేస్తున్నారు. గ్లాసులెన్ని ఇస్తున్నారు, ప్లేట్స్, అలాగే బట్టలు దానికి సంబంధించినటువంటి కాస్మోటిక్స్ కాకుండా పెట్టెలు, పుస్తకాలు ఏమేమి ఇస్తున్నారు అనేది మంత్రిగారిని వివరించవలసినదిగా కోరుతున్నాను.

ఉ.10.10

శ్రీ పి.సుభాష్ చంద్రబోస్:- ఇటీవల అన్ని రాజకీయ పక్షాలు కూడా సంక్షేమ హస్టళ్ల మీద ప్రత్యేక శ్రద్ధ చూపించడం ఆహ్వానించదగ్గ పరిణామం. ప్రజలకు కూడా ప్రశ్నించే తీరు అలవాటైంది. మరి ప్రశ్నించే తీరు అలవాటైనప్పుడు అతి జాగ్రత్తగా హాస్టల్ నిర్వహణ మెరుగుపరచాలనే అధికారులు, మేము కూడా ప్రయత్నం చేస్తున్నాం . పెద్దలు రామయ్యగారు చెప్పినట్లు వారు విజిట్ చేసిన హస్టల్స్‌ని ఒకసారి రీకలెక్ట్ చేసుకోమని బహుశా అది యస్.సి హస్టల్ అయి ఉండదని నేను అనుకుంటున్నాను . ఈ రాష్ట్రంలోని సాంఘిక సంక్షేమ శాఖ షెడ్యూల్డు క్యాస్టు వసతి గృహాలలో ఎక్కడ కూడా బెడ్ షీట్సు కాని దుప్పట్లు కాని పంపిణీ చేయని వసతి గృహం అంటూ లేదు .

శ్రీ చుక్కా రామయ్య :- మీరు పంపిణీ చేయలేదని అనడం లేదు. మీరు ఇచ్చినవి చిరిగిపోయినవి అంటున్నాను మరి దానిగురించి చెప్పండి.

శ్రీ చేరుపల్లి సీతారాములు :- సార్, గవర్నమెంటు ఇచ్చినవి పంపిణీ చేయలేదు .

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్ :- నాణ్యత విషయంలో కూడా డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లైస్ అండ్ డిస్‌పోజల్స్ వారి సర్టిఫికేట్ పొందిన తర్వాత మాత్రమే వాటి పేమెంట్స్ క్లియర్ చేయడం జరుగుతుంది అధ్యక్షా. ఆప్కో ద్వారానే వస్త్రములు కొనాలన్న ఖచ్చితమైన నిబంధన పాటిస్తూ అటు చేనేత కార్మికులకు కూడా పని కల్పించాలన్న ఉద్దేశ్యముతో ఎక్కడ కూడా మిల్లు వస్త్రములు కొనడానికి ఈ ప్రభుత్వం అనుమతి ఇవ్వడం లేదు .

శ్రీ చుక్కా రామయ్య :- మీరు ఆప్కోకు ఇచ్చినందుకు నాకు అభ్యంతరం లేదు కాని మాకు స్యాంపుల్ చూపించి ఆ స్యాంపుల్ ఆధారంగానే అలాంటివే సప్లై చేయమని చెబుతున్నాము.

శ్రీ పి. సుభాష్ చంద్రబోస్:- ఖచ్చితంగా డైరెక్టర్ జనరల్ ఆఫ్ సప్లైస్ అండ్ డిస్పోజల్స్ వారి సర్టిఫికేట్ పొందిన తర్వాత మాత్రమే వాటి పేమెంట్స్ చేస్తున్నాము దాంట్లో ఏ విధమైన ఇబ్బందులు లేవు. తర్వాత అధ్యక్షా regarding enhancement of diet charges డా.రాజశేఖర్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత ఏడు సంవత్సరాల తర్వాత ఆ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు విద్యార్థి సంఘాలు కాని లేక రాజకీయ పక్షాలు కానీ శాసన సభలో ఆనాడు అన్ని వర్గాలు శాసన సభలో కోరినప్పటికీ కూడ ఒక్క రూపాయి కూడ పెంచడానికి ముందుకు రాలేదు. మరి ముఖ్యమంత్రిగారు అధికారంలోకి రాగానే 25% diet చార్జెస్ పెంచడం జరిగిందని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇది కూడా పూర్తిగా సరిపోతుందని నమ్మకం లేదు అధ్యక్షా. మరి గవర్నర్ గారి స్పీచ్‌లో కూడా అదనంగా మరి 7వ తరగతి వరకు 40%, 8వ తరగతి నుంచి 10వ తరగతి వరకు 30% కూడా diet charges పెంచకుండా ఉన్నామనేది ఒక ఇండికేషన్ కూడా గవర్నర్‌గారి స్పీచ్‌లో ఇవ్వడం జరిగింది. అంటే దాదాపుగా ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత 65% diet charges పెంచుతాము అన్న విషయాన్ని దయచేసి మీరందరు కూడా గమనించాలని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. అంతే కాకుండా ఇప్పటి వరకు కూడా విద్యార్థులకు రెండు జతల బట్టలు ఇస్తున్నారు. ఈ సంవత్సరం నుంచి నాలుగు జతల బట్టలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చారు. అదే విధంగా బెడ్ షీట్స్ కూడా రెండు సంవత్సరాలకు కాదు ప్రతి సంవత్సరం బెడ్ షీట్స్ ఇవ్వాలని. బెడ్ షీట్స్ నాణ్యత కూడా పెంచడం, ఇదివరకు లాగా కాకుండా అధ్యక్షా, డైరెక్టర్ ఆఫ్ జనరల్ అండ్ డిస్పోజల్స్ వారి పర్యవేక్షణతో వాటి నాణ్యత చూస్తే చాలా మంచి దుప్పట్లు . ఇది వరకు అయితే ఒక్కొక్క బెడ్ షీట్ రూ. 189/-కి తీసుకునే బెడ్ షీట్స్‌ని మరి రూ.300/- వరకు ఇచ్చి కొంచెం మంచి క్వాలిటీ ఇవ్వాలని ముఖ్యమంత్రిగారు ఆదేశాలు జారీ చేశారు. దానికి అనుగుణంగా వచ్చే ప్రతి సంవత్సరం కూడ బెడే షీట్స్ ఇస్తూ మరి రెండు జతల నుండి నాలుగు జతల బట్టలు కూడా ఇవ్వడం జరుగుతుంది. అంతే కాకుండా మార్చి 1వ తారీఖున అందరు శాసన సభ్యులు, శాసన మండలి సభ్యుల్ని వివిధ స్థానిక సంస్థల ప్రజా ప్రతినిధులను అందర్నీ కోరబోతున్నాం. అధ్యక్షా, వారి వారి నియోజక వర్గాల్లో హాస్టల్స్ అన్నీ కూడా విజిట్ చేసి అక్కడ అవసరమైనటువంటి రిక్వైర్‌మెంట్సు అన్నీ కూడా చేయాలని అది యస్.సి వెల్ఫేర్ అయినా కానీ, బి.సి వెల్ఫేర్ కానీ, ట్రైబల్ వెల్ఫేర్ కానీ, మైనారిటీ వెల్ఫేర్ కానీ మొత్తం హస్టల్స్ అన్నీ కూడా పూర్తిగా రెనోవేట్ చేయడానికి అక్కడ అవసరమైనటువంటి ఎమినిటీస్ అండ్ ఫెసిలిటీస్ అన్నీ కూడా అభివృద్ధి చేయడానికి అంటే కాంపౌండ్ వాల్స్ కానీ, డ్రింకింగ్ వాటర్ కానీ, లైటింగ్ కానీ, సానిటేషన్ కానీ మొత్తం అన్నీ కూడా పూర్తి స్థాయిలో మళ్లీ రీ-ఓపెనింగ్ డేట్ వచ్చే సరికి రెనొవేట్ చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. అంటే మే నెలాఖరుకల్లా మన రాష్ట్రంలో ఉన్నటువంటి మొత్తం సంక్షేమ గృహాలన్నింటికి కూడా including paintingsతో సహ పూర్తి స్థాయిలో రెనోవేట్ చేయబోతున్నాము, అదే విషయాన్ని గౌరవ సభ్యులందరికీ కూడా తమరి ద్వారా నేను మనవి చేస్తున్నాను .

అంతే కాకుండా అధ్యక్షా, మరి cosmetic charges కూడా పెంచబోతున్నాం . ఇప్పటి వరకు కూడా కనీ వినీ ఎరుగని రీతిలో ఈ రాష్ట్రంలో సంక్షేమ హాస్టళ్ల ద్వారా కూడా గతంతో పోల్చుకుంటే ఈ స్థాయిలో గతంలో ఎవ్వరూ చేయని విధంగా ఈ సంక్షేమ హాస్టళ్లను పూర్తి స్థాయిలో రెనొవేట్ చేస్తూ వారందరికీ కూడా నాణ్యమైన దుస్తులు మరియు నాణ్యతతో కూడిన దుప్పట్లు, మంచి values ఉన్నటువంటి Nutritions ఉన్నటువంటి ఆహారం సప్లై చేయడంతో పాటు ఒక విధానం తీసుకున్నాం, ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చారు . హాస్టల్స్ అంటే కేవలం ఇది భోజనాలు పెట్టే సత్రం కాదు, విద్యార్థులకు ప్రత్యేకమైనటువంటి చర్యలు తీసుకొని all hostels should be treated as special schools, అనీ ఒక ప్రత్యేకమైన పాఠశాలలుగా వాటిని గుర్తించాలనీ ముఖ్యమంత్రిగారు ఆదేశాలు ఇచ్చిన తర్వాత అవసరమైనటువంటి విద్యా వాలంటీర్లను నియమిస్తూ ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ ఉత్తీర్ణతా శాతం కూడా చాలా హెచ్చు స్థాయికి సంక్షేమ హాస్టల్స్ అన్నీ కూడ తీసుకు వెళ్లాయన్న విషయాన్ని తమరి ద్వారా గౌరవ సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను . ఒకప్పుడైతే ఏ స్కూల్ హెడ్‌మాస్టర్ ఉన్నా మీ స్కూల్ రిజల్ట్ ఎందుకు తక్కువ వచ్చిందంటే మాకు హాస్టల్ విద్యార్థులు ఎక్కువగా ఉంటూ ఉండేవారు అని చెబుతుండేవారు. ఈ రోజు సంక్షేమ హాస్టల్ విద్యార్థుల వల్లే ఆయా పాఠశాలలన్నింటికీ కూడా ఉత్తీర్ణతా శాతం పెరిగింది. మొత్తం ఫలితాలు వస్తున్నాయన్న విషయాన్ని తమకు మనవి చేస్తున్నాను. దయచేసి మీరందరూ ఆలోచించండి, చాలా ప్రత్యేకమైన శ్రద్ధ తీసుకుంటున్నాం. సాంఘిక సంక్షేమం కాని, యస్.సి వెల్ఫేర్ కానీ, బి.సి వెల్ఫేర్ కానీ, ట్రైబల్ వెల్ఫేర్ కానీ, మైనారిటీస్ వెల్ఫేర్ కానీ మొత్తం విద్యా సంస్థల హాస్టల్స్ అన్నీ కూడా మరొక విద్యా సంవత్సరానికి చక్కగా రూపొందిస్తూ హాస్టల్స్ యొక్క పని తీరును మెరుగుపరుస్తూ చాలా అత్యున్నతమైన స్థాయిలో ఈ హాస్టల్ నిర్వహణ చేయాలని ప్రత్యేకమైన సంకల్పంతో ఈ ప్రభుత్వం పని చేస్తుందన్న విషయాన్ని తమరి దృష్టికి నేను తీసుకు వస్తున్నాను .

శ్రీ చేరుపల్లి సీతారాములు :- అధ్యక్షా, మా ప్రశ్నకు సమాధానం రాలేదు. అసలు హాస్టల్స్‌ను మీ అధికారులు విజిట్ చేస్తున్నాం? విజిట్ చేస్తే మీ దృష్టికి ఏమైనా ఆరోపణలు రుజువైనట్లు కానీ లేదా తప్పులు జరుగుతున్నటువంటి వాస్తవాలు మీ దృష్టికి వచ్చాయా? వస్తే ఎంత మంది మీద మీరు చర్యలు తీసుకున్నారు? ఆచరణకు, మీరు చెప్పే దానికి చాలా వ్యత్యాసం ఉన్నది. క్రింది స్థాయిలో చాలా అన్యాయం జరుగుతున్నది . ప్రభుత్వం ఇచ్చేవి కూడా మధ్యన బుక్కేస్తున్నారు. అందరూ దానికి సంబంధించిన విషయాలను చెప్పాలి, చాలా లోపాలు ఉన్నాయి . ప్రభుత్వం ఇచ్చేటటువంటి నిధులలోపటనే వాటి పరిమితిలోనే క్రింద అమలు జరుగడం లేదు. అన్యాయాలు, అక్రమాలు జరుగుతున్నాయి .

ఉ.10.20

శ్రీ పి .సుబాష్ చంద్ర బోస్ : డ్యూటి చార్ట్ ఉంది అధ్యక్షా, డిప్యూటి డైరెక్టర్సు స్థాయిలో గాని, జిల్లా సాంఘీక సంక్షేమ అధికారులు గాని, లేకపోతే అసిస్టెంట్ సోషియల్ వెల్ఫేర్ ఆఫీసరు గాని, అందరూగూడా నెలకు 20 హాస్టల్స్ తనిఖీ చేయాలనేది డ్యూటి చార్టు వుంది . డ్యూటి చార్టు విధగా అమలు చేస్తామన్నారు. ఎప్పుడైనా, ఎక్కడైనా ల్యాప్సస్ వున్నాయని మా దృష్టికి వచ్చినపుడు దాంట్లో

ఎవరిని కూడా వదిలే ప్రశ్నే లేదు. ఎవరిని  సరిగా డ్యూటి నిర్వర్తించుటలేదో, ఎవరైతే మరి అక్కడ సక్రమముగా విద్యార్థులకు డైట్ గాని, లేకపోతే వారి విద్యాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలు గాని, సక్రమముగా ఎవరైతే చర్యలు తీసుకోవటం లేదో వారి మీద తక్షణ చర్యలు తీసుకుంటాం . దాంట్లో మాకు ఏ విధమైన  మొహమాటం లేదు. మేము ఖచ్చితంగా ఈ సంక్షేమ హాస్టల్‌ల్ల పనితీరును మెరుగు పర్చాలనే ఉద్దేశంతో వున్నాం తప్ప ఎక్కడ కూడా రాజీగా వ్యవహారించాలనే ఆలోచన మాత్రం మాకు లేదు అనేది తామందరూ గ్రహించాలని నేను కోరుతువున్నాను.

మిస్టర్ ఛైర్మన్: రామయ్య గారు, one minute, please take your seat.

(అంతరాయం)

శ్రీ పి .సుబాష్ చంద్ర బోస్: ఈ ప్రశ్న దుప్పట్లు, బట్టలకు సంబంధించిన ప్రశ్న. ఎంతమంది మీద చర్యలు తీసుకున్నారనేది, డైరెక్టరు దాకా ఏముంటుందండి.  ఈ ప్రశ్న బట్టలకు సంబంధించిన ప్రశ్న.

శ్రీ చేరుపల్లి సీతారాములు :  ఇంత పెద్ద ఇష్యూ, గౌరవ సభ్యులు రెండు హాస్టల్స్, మూడు హాస్టల్స్ విజిట్ చేసినారు, చాలా పొరపాట్లు జరిగినాయి.  మీరేమో అంతా బాగున్నాయని అంటున్నారు. అది మాకు బాధ కల్గించింది.

శ్రీ పి .సుబాష్ చంద్ర బోస్:  నేను చెబుతున్నాను సార్. పొరపాట్లు జరుగలేదని నేను అనడం లేదు. తొమ్మిది సంవత్సరాలు వారిని గాలికి విడిచి పెట్టడం వలన దానిని రీట్రాక్ చేసుకోవాల్సినటువంటి దానికి కొంత కాలం పడుతుందని చె బుతున్నానండి. అంతే తప్ప నేనేమి పొరపాటు జరుగలేదని చెప్పలేదండి. గాలికి విడిచి పెట్టారు సార్, ఆ గాలికి విడిచిపెట్టిన దానిని ఒక  రైట్ ట్రాక్‌లో పెడుతున్నాం ఇప్పుడు మేము.

శ్రీ సి.హెచ్.సీతారాములు:  నాలుగేళ్లు అయ్యింది సార్. మీరిచ్చే సూచనలు అమలు జరగడం లేదు. క్రింది నుండి పై వరకు అనేక అక్రమాలు జరుగుతున్నాయి.

(అంతరాయం)

**MR. CHAIRMAN:** What is your Question? Bhatti Vikramarka garu?

శ్రీ యం. భట్టి విక్రమార్క **:** అధ్యక్షా, మంత్రి గారు చెప్పినట్టుగా ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోని వచ్చిన తరువాత రాజశేఖరరెడ్డి గారు 65 శాతం హాస్టల్ విద్యార్థులకు మెస్ చార్జిలు పెంచినటువంటి మాట చాలా వాస్తవం . దీన్నీ తప్పని సరిగా సభలో వున్నటువంటి శాసన మండలి సభ్యులు అందరూ కూడా హాస్టల్  విద్యార్థుల కోసం చాలా  concern  చూపిస్తున్నారు కాబట్టి అందరూ ముందుగా దీన్ని అభినందించాలి అది మొదటిది. రెండవది గౌరవ సభ్యులు చెప్పినట్లుగా ప్రభుత్వం ఇస్తున్నటువంటి మాట, బడ్జెట్ విపరీతంగా పెంచేసి ఇస్తున్నటువంటి మాట వాస్తవమే. కాకాపోతే అక్కడక్కడ చిన్న పొరపాట్లు, అధికారులు timely bed sheets ఇవ్వకపోవడం వలన కొంత ల్యాప్స్ జరిగినటువంటి మాట వాస్తవమే. అలాగే timely books గాని, timely కాస్‌మెటిక్స్ డబ్బులు గాని, స్కూల్సు ఎప్పుడు మొదలయ్యేది  వీళ్లందరికి ముందు నుంచే తెలుసు. గవర్నమెంటు డబ్బులు చాలా ఫ్రీ గా ఈ దళిత సంక్షేమం కోసం రిలీజ్ చేస్తుంది. అధికారుల అలసత్వం వలన కొన్ని

చోట్ల టైమ్‌లీ అందాల్సిన సమయంలో బెడ్‌షీట్లు అందాల్సిన సమయంలో డ్రెస్సులు అందడంలేదు. దీనిని సరి చేసినట్లయితే, ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వం ఎంతో పెద్ద మనస్సుతో ఈ విద్యార్థుల కోసం పనిచేస్తుందో అది వారికి కరెక్టుగా మేలు జరుగుతుందని మీద్వారా మంత్రి గారికి మనవి చేస్తున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : రామయ్య గారు, one minute, I have allotted 29th February exclusively a day for the discussion on Social Welfare Department. మరి ఇప్పటికి 25 నిమిషములు అయిపోయింది ఒక్క ప్రశ్నకు, ఇంకా తొమ్మిది ప్రశ్నలు వున్నాయి. గవర్నరు గారి అడ్రస్సు కొరకు 29th February is day allotted for this. Problem లేదు. We have full discussion. Full discussion on this, enough is enough. ఇంక అంత కన్నా ఏమి చెబుతాను? మంత్రి గారు ఇంతకు ముందు చెప్పారు. You can charge on that day allotted for Social Welfare Department అని. Yes, next question Mr. K.R.Amos.

(అంతరాయం)

శ్రీ జూపూడి ప్రభాకర్ రావు : Social Welfare Department చాలా ముఖ్యమైనది. సూచనలువున్నాయి.

Please take your seat. Let us discuss on 29th February.

(అంతరాయం)

MR. CHAIRMAN : I have allotted February, 29th for that subject. Minister గారు ఏమి చెబుతారో చెప్పని. Some members wanted to discuss on the subject.

(అంతరాయం)

MR. CHAIRMAN : Next question, Mr. K.R. Amos,

CONSTITUTION OF CONSTRUCTION WORKERS WELFARE BOARD

Q. No. 32 (722)

Will the Minister for Labour, Employment, Factories and Boilers be pleased to state:

a. Whether it is a fact under the Construction Workers Welfare Cess Act, 1996, Government has to constitute Construction Workers Welfare Board and collect cess on the works from the contractors?

b. If so, the action taken in the matter along with the details?

c. Whether it is also a fact that an amount of Rs. 131.19 crore is yet to be collected from the irrigation contract works till March, 2007? and

d. If so, the reasons for not collecting the said cess amount and action taken against the concerned?

<u>Minister for Labour, Employment, Factories & Boilers (Sri G. Vinod)</u>

a. Yes, Sir.

b. A.P. Building & Other Construction Workers Welfare Board, was constituted vide G.O.MS. No. 41 of LET & F dept., Dt. 30.4.2007 read with G.O.MS.No. 59, LET&F(Lab.II) Dept., dt. 29.6.2007.

c. No, Sir.

d. The Govt., have issue amendments to the A.P. Building and other Construction Workers (Regulation of Employment and Conditions of Service) Rules, 1999 vide G.O.MS. No. 57, LET&F(Lab.II) Dept., dated 26.6.2007 providing the procedure and the manner of collection of cess. Accordingly, the collection of cess has been commenced with effect from 26.6.2007.

In respect of earlier period, Writ Petition (Civil) No.318 of 2006 filed by the National Campaign Committee for Central Legislation on Construction Labour against the Union Government and all State Governments is pending in the Supreme Court of India.

* * * * *

శ్రీ కె.ఆర్ అమోస్ : అధ్యక్షా, దీంట్లో మంత్రి గారు జవాబు చెబుతూ నేను అడిగిన దానికేమో ఒకటి 2004 నుంచి 2007 వరకు ఏదైతే కలెక్ట్ చేశారో, కాంట్రాక్టరు దగ్గర నుంచి సెస్ అది ఈ బోర్డుకు చెందలేదండి. దానికి సమాధానం రాలేదండి. అయితే ఇది ఏదైతే కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ గురించి వున్నదో, ఈ చట్టం పరిధిలో నిర్వహణ,భవనాలు, వీధులు, రహదార్లు, రైల్వేలు, ఎయిర్‌పోర్ట్సు, నీటిపారుదల, డ్రైనేజి ఈ పనులు వస్తున్నాయి. ఇన్ని పనుల్లో 38 రేట్లు వచ్చిన తరువాత 38 రేట్లకు 2004 నుండి ఇప్పటి వరకు ప్రభుత్వం సెస్ వసూలు చేయలేదంటే, ఇప్పుడేదో బోర్డు కాన్స్‌టిట్యూట్ చేసినాము. దానికి 2006 నుంచి చేస్తామంటే, దాంట్లోకూడ మంత్రి గారు ఎంత వసూలు చేశారు. ఎంత మంది కాంట్రాక్టర్లను identify చేశారు. ఎన్ని వేల కోట్లు దీనికి ఖర్చు చేశారు అనేది information లేకుండా general information ఇచ్చేసి మేము కలెక్టు చేయబోతున్నామని అన్నారు. కాబట్టి ఈ రూపాయి సెస్ ఏదైతే వసూలు చేస్తున్నారో, స్మార్ట్ కార్డ్ ఇవ్వడాన్ని గురించి. అది Construction Workers హెల్త్, భద్రత అన్నారు కాబట్టి ఇవన్ని గ్రామ సభ ద్వారా ఇష్యూ చేయవలసివున్నది. ఇది 55 లక్షల మందిని గుర్తింపు చేసిన తరువాత గ్రామ సభ ద్వారా స్మార్ట్ కార్డులు ఇష్యూ చేశారా, వట్టి జి.ఓ. ఇష్యూ చేసి Board Constitute చేసినామని చేతులు దులుపుకుంటే, ప్రభుత్వం మరి ఈ construction workers, హెల్త్, సంక్షేమము గురించి పట్టించుకునే పరిస్థితి లేకుండా అవుతుంది. కాబట్టి ప్రభుత్వం ఎంత త్వరగా smart cards ఇస్తుంది? ఎంత మందికి ఇస్తుంది? ఎన్ని వేల కోట్ల రూపాయలు ఇప్పుడు 2004 నుండి ఇప్పటి వరకు వివిధ పనుల గురించి ఇచ్చారు? ఆ contract workersకు ఒక శాతం సెస్ వసూలు చేసి, దానికి సరైన పద్దతిలో మొత్తాన్ని చెల్లిస్తే బాగుంటుంది. దీనికన్న ముందు అయితే నేను అడిగాను ప్రశ్నలో. ఈ 2004 నుండి

2007 వరకు ఆరు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టినట్లు లెక్కలు తేలింది ఆ కాంట్రాక్టర్ల తరఫున వాళ్లకు సెస్ వసూలు చేయడానికి అగ్రిమెంటులో వుంది, అగ్రిమెంటులో వున్న కూడా దానిని వసూలు చేసి బోర్డుకు ట్రాన్స్‌ఫర్ చేయలేదు. ఎందుకు వసూలు చేయలేదనే విషయం కూడా మంత్రి గారు చెబితే బాగుంటుంది.

మిస్టర్ ఛైర్మన్ : కార్మిక శాఖా మంత్రి గారు,

Sri. G.VINOD : Mr. Chairman, Sir, the Building and the Construction Workers Act has come into force in the year 1996. As a matter of fact, this Legislation was initially brought forward by the Government of India. As per the guidelines the Deputy Director of Factories Department, the District Social Welfare Officer and the Assistant Social Welfare Officer have to visit at least 20 hotels per month and for this purposes, they will have to maintain their duty chart. If any lapses are found, necessary action will be taken. పెద్దలు ముఖ్యమంత్రి గారు వచ్చిన తరువాత, ఆంధ్రప్రదేశ్‌లో ఈ Building Construction Workers Boardను అడాప్ట్ చేశారు సార్. గోపాల్ గారిని ఛైర్మన్‌గా నియమితులు చేశారు. చేసిన తరువాత 2007 జూన్‌లో, the board has come into being. Under the Act, we are not collecting the cess, because it is the Central Government notification. ఈ బోర్డు ఏర్పడిన తరువాత, రూల్స్ ఫ్రేమ్ అయిన తరువాతనే సెస్ వసూలు చేసే కార్యక్రమాలు వుంటాయి. మరి చెప్పినట్లుగానే 2004 నుండి 2007 వరకు ఎందుకు సెస్ వసూలు చేయలేదంటే, దీని గురించి ప్రత్యేకంగా సుప్రీమ్ కోర్టులో కేసు పెండింగులో వుంది. అక్కడి నుండి క్లారిఫికేషన్ రావడానికి ఈ interim periodలో ఎందుకు సెస్ వసూలు చేయలేదో అనేది తేలాలి. సుప్రీమ్ కోర్టు నుండి తీర్పు వచ్చిన తరువాత సెస్ వసూలు చేస్తామని తెలియ జేస్తున్నాను.

ఉ. 10.30

అక్కడ నుంచి క్లారిఫికేషన్ రావాలి. ఈ ఇంటెరిం పీరియడ్‌లో ఎందుకు కలెక్టు చేయలేద న్నది సుప్రీం కోర్టులో కేసు పెండింగు ఉంది. డెసిషన్ వచ్చేక ఈ ఇంటెరిమ్ పీరియడ్ గురించి ఏ ఆర్డర్సు వస్తాయో చూసి, దాని ప్రకారం కలెక్టు చేయడం జరుగుతుంది. 2007 నుంచి స్మార్ట్ కార్డు కాంట్రాక్టర్సుకు సంబంధించి 1% సెస్సు, 2% సెస్సు గురించి తీసుకునే కార్యక్రమం రూల్సు ఫ్రేం అయ్యేక బోర్డు ద్వారా ఇప్పుడు కలెక్టు చేస్తున్నాము. ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు కమిటీని ఫార్మ్ చేశాక సెస్సు తీసుకుని, అనార్గనైజుడు సెక్టారులో కన్‌స్ట్రక్షను లేబరుకు ఇబ్బంది లేకుండా మంచి ఆపర్ట్యూనిటీ తీసుకుని వారికి ప్రత్యేకంగా అమలు చేస్తున్నాము. ఇప్పటి వరకూ 1312 కేసులు బుక్ చేశాము. We have issued necessary instructions to all the concerned departments. చీఫ్ సెక్రటరీ గారు కూడా నోటీసు పంపించారు. ప్రత్యేకంగా కమిషనర్ మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్, పంచాయతీరాజ్, వైస్ ఛైర్మన్, హుడా, విజయవాడ, గుంటూరు, తెనాలి అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీస్, MD, APIIC దాదాపు 38 డిపార్టుమెంట్సు గురించి, పెద్దలు అమోస్ గారు చెప్పి నట్లు, అన్ని డిపార్టుమెంట్సుకు మేము పంపించాము. We are collecting it wherever possible. ఇప్పటి వరకూ రూ.1.13 కోట్లు కలెక్టు చేశాము. పది సంవత్సరాల నుంచి మేము కలెక్టు

చేయకపోవడానికి సుప్రీం కోర్టులో పెండింగు ఉంది. We are taking all possible steps and as soon as we get the orders from the Supreme Court of India, we will go ahead.

SRI B. KAMALAKER RAO: Mr. Chairman, Sir, just now the Hon’ble Minister for Labour has given the figures pertaining to the collection of cess. I would like to know from the Government as to whether that amount is being transferred to the Board and whether that Board is functioning properly to achieve its objectives. My appeal to the Government is that whatever amount being collected in the form of cess, it should be transferred and kept at the disposal of the Board so as to make it functional. Secondly, there are thousands and lakhs of skilled and semi-skilled workers who are engaged in various fields of activities in our state particularly in and around twin cities. The serious concern is that a large number of trained workers are coming from China and getting engaged in our market. Under the circumstances, to compete with them, it is high time for the Government to conduct necessary training programme to our work force. In this connection, I would like to know from the Hon’ble Minister as to what kind of steps are being takenup.

SRI G. VINOD: Mr. Chairman, Sir, I would like to thank the Hon’ble member Sri B. Kamalaker Rao for having raised this valuable point. In this connection, I would like to share my feelings with the august House that in the recent past, the Hon’ble Chief Minister, Dr. Y. S. Rajasekhara Reddy had constituted a Technical Committee which has been providing training to the skilled and semi skilled workers so as to compete with the national and international people. Last month only, we have held a meeting in the chambers of the Hon’ble Chief Minister with the Hon’ble Ministers concerned i.e. Sri R. Chenga Reddy and Sri K. Rosaiah garu. There is every possibility to create a huge workforce through these training programmes. It is the responsibility of the Government to give priority to develop skilled work force apart from promoting the Information Technology. Day-in-and-day-out, employment potentiality is increasing to two lakhs for the last two years. During the current year, we are expecting it to increase to three lakhs. So many people are going to NAC to undergo training programme. Reliance Company is importing skilled workers from China. It is a continuous process. However, I would like to inform that when compared with the various work forces in other countries of the world, our work force is considered as one of the best work forces.

శ్రీ చేరుపల్లి . సీతారాములు : తెలుగులో చెప్పమనండి అధ్యక్షా.

శ్రీ జి. వినోద్ : రిలెయన్సు కంపెనీ వారు చైనా నుంచి వాళ్ల మనుషుల్ని తెచ్చుకుంటున్నారని కమలాకర్ గారు అంటున్నారు. మన రాష్ట్రంలో మన వారికి ఎక్కడెక్కడ ట్రైనింగ్ ఇవ్వాలో అనేది గౌ. ముఖ్యమంత్రి గారి ఆదేశాల మేరకు తీసుకుని, చాలా పెద్ద ఎత్తున ట్రైనింగ్ తీసుకున్నాము. యువకులకు రాజీవ్‌శ్రీ కింద పెద్ద ఎత్తున ప్లాన్ చేసుకున్నాము. పెద్దలు ముఖ్యమంత్రి గారు రూ.20 కోట్లు శాంక్షను చేశారు. ప్రత్యేకంగా ఎక్కడెక్కడ స్కిల్డ్ వర్కర్సు ఏ ఇండస్ట్రీకి ఎవరు అవసరమో అనేది ఇండస్ట్రీ వారితో మాట్లాడి, వారు అడిగిన విధంగా ట్రైనింగ్ ఇప్పించి, ఎంప్లాయిమెంట్ పొటెన్షియల్ క్రియేట్ చేస్తున్నాము. ఇది పెద్ద ఎత్తున జరుగుతోంది. వేరే రాష్ట్రాల వారు వచ్చి ఇన్ఫర్మేషను తీసుకువెడుతున్నారు. Even the World Bank officials have appreciated our programmes being conducted to empower the working community in our State. Further,

ఫైనాన్సు డిపార్టుమెంటు వారితో మాట్లాడేము. ఫండ్సు వారి వద్ద కలెక్టు అయ్యాయి. అక్కడ నుంచి మార్చి నెలాఖరు లోగా ట్రాన్స్‌ఫర్ అయ్యే కార్యక్రమం పూర్తి అవుతుంది.

శ్రీ గిడుగు రుద్రరాజు : మొట్టమొదటగా ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారిని, కన్‌స్ట్రక్షన్ వర్కర్సుకు సంబంధించి వెల్ఫేర్ బోర్డును ప్రప్రథమంగా ఏర్పాటు చేసినందుకు అభినందిస్తూ, I think the Board has been constituted and Sri S. Gopal has been appointed as the Chairman. ఒక సంవత్సరం కంటే ఎక్కువ అయి వుంటుంది. ఫంక్షన్సు గాని, దానికి ఇవ్వవలసిన డెలిగేషన్ ఆఫ్ పవర్స్ గాని, ఫండ్సు ఎలాట్‌మెంటు గాని, గవర్నమెంటు వెసులుబాటు కలిగించి, ఇమీడియెట్‌గా దానిని దృష్టిలో పెట్టుకుని, ఫండ్సు ఎలాట్ చేసి వర్కింగ్ బోర్డుగా చేస్తే బాగుంటుంది.

SRI G. VINOD : Sir, Hon'ble Member has raised this issue. ప్రత్యేకంగా ఛైర్మన్ గారికి ఎ.పి. లేబర్ వెల్ఫేర్ బోర్డులో ఎక్సలెంట్ ఏ.సి. ఆఫీస్ ప్రొవైడ్ చేశాం అంజయ్య భవన్‌లో. మంచి రూమ్ ఇచ్చాము. వర్కింగ్ ఎన్విరాన్‌మెంటుని కూడా మార్చేం సార్. రెండు మీటింగ్సు కూడా పెట్టాము. రాబోయే 8 నెలల్లో ఎక్కడెక్కడికి టూర్ చేయాలనేది యాక్షన్ ప్లాను తయారు చేశాం. కొన్ని పవర్సు ఇంకా అవసరం ఉంది. దానిలో ఒక క్లారిటీ వచ్చేక, ఇప్పుడు ఒక రూపంగా బోర్డు వర్క్ చేస్తోంది. వచ్చే రెండు మూడు నెలల్లో బహుశా ఏ కార్యక్రమానికి ఎంత ఎమౌంటు కలెక్టు అవుతుందో వచ్చే ఏప్రిల్, మే నెలల నాటికి క్లియర్ పిక్చర్ వస్తుంది.

**ఏ.పి.ఎస్. ఆర్.టి.సి. చే అదనపు ఛార్జీల వసూలు**

ప్రశ్న నెం. 33 (856)

MR.CHAIRMAN: Question No. 33 (856) has been postponed at the request of the Member.

**పల్లపు ప్రాంతాల అభివృద్ధి పథకం**

ప్రశ్న నెం. 34 (750)
శ్రీ బి. కమలాకర్ రావు

గౌరవనీయులైన గిరిజన సంక్షేమ, మారుమూల సుదూర ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ. రాష్ట్రంలో మారుమూల, లోతట్టు ప్రాంతాల అభివృద్ధి పథకాలను ప్రవేశ పెట్టిన విషయం వాస్తవమేనా?

ఆ. అయితే, ఆ వివరాలేమిటి?

ఇ. ఇంతవరకూ సాధించిన ప్రగతితో పాటు ఈ పథకం క్రింద నిశ్చయించిన జిల్లా వారీ లక్ష్యాలు ఏవి?

ఈ. నిర్దిష్ట సమయంలో ఈ లక్ష్యాలను సాధించేందుకు తీసుకున్న చర్య లేమిటి?

గిరిజన సంక్షేమ, మారుమూల సుదూర ప్రాంతాభివృద్ధి శాఖ మంత్రి (శ్రీ డి.ఎస్. రెడ్యా నాయక్):

అ. లేదండి. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మారుమూల, సుదూర ప్రాంతాభివృద్ధి పథకాన్ని ప్రవేశ పెట్టింది.

ఆ. 18 జిల్లాలలో అంటే, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు గోదావరి, గుంటూరు,
ప్రకాశం, నెల్లూరు, అనంతపూర్, కడప, కర్నూల్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం,
మహబూబ్‌నగర్, నిజామాబాద్, మెదక్, నల్గొండ జిల్లాలలోని సుమారు 54.38 లక్షల జనాభాకు
వర్తించే విధంగా 332 మండలాల్లో ఈ ప్రాజెక్టు కోసం 5622 ఆవాసాలను మారు మూల,
సుదూర ప్రాంతాలుగా గుర్తించడం జరిగింది.

ఉ. 10.40

ఇ. ఈ జిల్లాలలో ఈ క్రింది కార్యక్రమాలను అమలు చేయడం జరుగుతున్నది.

1.ఉద్యోగాలు -- నైపుణ్య అభివృద్ధి, ప్లేస్‌మెంట్స్ 2. విద్యా కార్యక్రమం క్రింద మౌలిక సదుపాయాలను పటిష్టపరచడం 3. ఫారెస్టు – సెటిల్‌మెంట్ ఆపరేషన్స్ 4. రోడ్లు 5. చిన్న తరహా సాగునీరు 6. నీటి సరఫరా 7. రాష్ట్రీయ సమ్ వికాస్ యోజన 8. విద్యుదీకరణ 9. గృహ నిర్మాణం 10. పింఛనలు

1. రూ. 70 కోట్ల అంచనా వ్యయంతో 43035 మంది యువతకు శిక్షణను ఇవ్వాలని లక్ష్యంగా నిర్ణయించడమయింది. వీరిలో శిక్షణ తర్వాత 8875 మంది వ్యక్తులకు ఉద్యోగాలను కల్పించడమయింది. ఇంకా 5355 మంది వ్యక్తులు శిక్షణ పొందుతున్నారు.
2. అదనపు గదుల వసతి కల్పించేందుకు రూ.25 కోట్లను కేటాయింపుకు గాను రూ.34 కోట్ల అంచనా వ్యయంతో 157 జిల్లా పరిషత్ పాఠశాలలను మంజూరు చేయడమయింది. రూ.25.60 కోట్ల వ్యయంతో 36 గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో అదనపు గదులను మంజూరు చేయడమయింది.
3. రూ. 15.52 కోట్ల వ్యయంతో సీతంపేట, గుమ్మలక్ష్మీపురం, చింతపల్లి, ఏటూరు నాగారం, ఉట్నూరులలో హాస్టళ్లతోపాటు 5 డిగ్రీ కళాశాలలను మంజూరు చేయడమయింది.
4. 2007& 08 సంవత్సరంలో రూ.15 కోట్ల వ్యయంతో పి.కొనవాస, చింతపల్లి, రంపచోడవరం, ఏటూరు నాగారం, ఉట్నూరుల లోని గిరిజన బాలికల కోసం 2 వైవాసిక జూనియరు కళాశాలలను మంజూరు చేయడమయింది.

5. మద్దతు సిబ్బందితో సహా 18 ఫారెస్టు సెటిల్‌మెంట్ అధికారుల పదవులను మంజూరు చేసి, వారిని నియమించడమయింది.
6. రూ.203.02 కోట్ల అంచనా వ్యయంతో 101 ఆర్ అండ్ బి రోడ్డు పనులు మంజూరు చేసింది.
7. రూ.333.18 కోట్ల అంచనా వ్యయంతో 311 పంచాయితీరాజ్ రోడ్ల పనులను మంజూరు చేసింది.
8. రూ.337.24 కోట్ల అంచనా వ్యయంతో చిన్నతరహా సాగునీరు, ఐడిసి క్రింద 185 పనులను మంజూరు చేయడమయింది.
9. 826 ఆవాసాలకు, వర్తించే విధంగా గ్రామీణ మంచినీటి సరఫరా క్రింద రూ.40.16 కోట్లను కేటాయించడమయింది.
10. రాష్ట్రీయ సమ్ వికాస్ యోజన (ఆర్ఎస్‌విపై) క్రింద రూ450 కోట్ల మొత్తాన్ని మంజూరు చేయడమయింది.

ఈ) పథకాలను సకాలంలో అమలుపరచడం కోసం రెగ్యులరు సమీక్షలు, పర్యవేక్షణలు వంటి అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

మంత్రిగా నేను 18 జిల్లాలు తిరిగి, జిల్లా స్థాయిలో సంబంధిత శాఖాధికారులను పిలిపించి, గట్టిగా రెవ్యూ చేసి, సూచనలు ఇచ్చి, టెండర్స్ పిలిచి, పనులు చేయడానికి ప్రతి జిల్లా తిరిగి సమీక్ష చేయడం జరిగింది. రెండవసారి కూడా వెళ్లి చూసి రావడం జరిగింది. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేయడానికి చర్యలు చేపట్టాము.

శ్రీ బి. కమలాకరరావు : అనుభవజ్ఞులైన మంత్రిగారు సుదీర్ఘమైన సమాధానం చెప్పారు. I requested the Registrar to have the district wise targets determined under the scheme together with the progress achieved so far. What he said is that, what ever he sanctioned is mentioned. But, I wanted specific reply related to the target determined and the progress achieved, Sir. See you have to go back to the old issues Sir. This is very very important programme under-checked by the Government of Andhra Pradesh. Sanction of Rs. 2,762 crores has been made for the implemention in 5622 villages and sir you know this scheme has to be completed within 3 years and the scheme is to be completed before the end of this financial year sir. See what ever the Minister has said, it is only a small portion of the whole target, which the Government has earmarked. What ever the Minister is claiming, it is not even 1/3 of the targets that the Government has made and the whole scheme has been envisaged. In that connection, I would like to have all the details to the satisfaction of this House.

శ్రీ డిఎస్. రెడ్యానాయక్ : కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత, గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాలలో ఉన్న గ్రామాలు, మైదాన ప్రాంతాలకు అనుసంధానం లేని గ్రామాలను, మొత్తం రాష్ట్రంలో ఉన్న వాటిని గుర్తించడం జరిగింది. 18 జిల్లాలలో 332 మండలాలకు 5622 గ్రామాలను మైదాన ప్రాంతాలకు, ఇప్పటి వరకు రోడ్డు వసతి, త్రాగునీటి వసతి, ఎలక్ట్రిఫికేషన్, లేని వాటికి, కావాల్సిన పక్కా భవనాలు, ఎటువంటి వసతి లేని గ్రామా

లను జిల్లా కల్టక్టర్, పోలీసు యంత్రాంగం మిగతా వారంతా కూర్చొని ఏవైతే బాగా దూరంగా ఉన్నాయో, అటువంటి గ్రామాలను గుర్తించే ప్రపోజల్స్ వచ్చాయి. 5622 గ్రామాలను గుర్తించడం జరిగింది. ఈ పథకం మారుమూల ప్రాంతాల అభివృద్ధి పథకం, దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదు. మన రాష్ట్రంలో, మన ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రత్యేకంగా ప్రారంభించడం జరిగింది. మూడు, నాలుగు సంవత్సరాల్లో గ్రామాలకు పక్కా రోడ్డు, త్రాగునీటి వసతులు కల్పించాము. ఆ మారుమూల గ్రామాల వారిని, పావర్టీ లైన్ నుండి పైకి తీసుకురావాలి. మెడికల్, ఎడ్యుకేషన్ వంటి వాటిని అన్ని రకాలుగా చేయాలని, ప్రత్యేకంగా ఈ కార్యక్రమాన్ని దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో మొదలు పెట్టడం జరిగింది. ఈ పథకం చేయడానికి ఎంత డబ్బు అవసరమౌతుందో అంచనా వేయడం జరిగింది. సభ్యులు కమలాకర్ గారు చెప్పినట్లు, రూ. 2700 కోట్లకు పైన కావాలని అంచనా వేశారు. అంత కంటే ఎక్కువ కావాల్సి రావచ్చు. 2006వ సంవత్సరంలో ఆలోచన చేసి రూపకల్పన చేయడం జరిగింది. దీనికి ప్రిన్సిపాల్ సెక్రెటరీ స్థాయిలో ప్రత్యేకమైన శాఖను ఏర్పాటు చేయడం జరిగింది. జిల్లా లెవల్లో జిల్లా కల్టక్టర్ జవాబుదారిగా ఉంటారు. అందరు అధికారులను సమన్వయం చేసి వారి వారి శాఖలను మారుమూల ప్రాంతాలఅభివృద్ధి లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. మూడు సంవత్సరాలని లక్ష్యంగా పెట్టుకొన్నాము. కానీ అది ఒక సంవత్సరం ఎక్కువగా పట్టవచ్చు. ఆ దిశలో ప్రయాణం చేస్తే నిధులు కావాలని చెప్పడం జరిగింది. ప్రభుత్వం మంచి లక్ష్యంతో మారుమూల గ్రామాలకు సౌకర్యాలను కల్పించి, బయటి ప్రాంతాలతో సంబంధాన్ని ఏర్పరచడానికి ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలి. 2007-08వ సంవత్సరంలో చెప్పినట్లు కేటాయించడం జరిగింది. 2008-09 సంవత్సంలో కావాల్సిన నిధులు కేటాయించడానికి ప్రయత్నం చేస్తున్నాము. రేపు బడ్జెటు వస్తే ఆ విషయం తెలుస్తుంది. ఈ శాఖ ప్రత్యేకమైన శ్రద్ధతో కార్యక్రమాలు చేస్తున్నది. అన్ని వసతులతో చేయాలన్నది మా ఉద్దేశ్యం.

శ్రీ కె.ఆర్. ఆమోస్ : అధ్యక్షా, మంత్రి గారు అన్ని స్కీమ్స్ గురించి చెప్పారు. చాలా ఆనందం కలిగింది. మంచి స్కీమ్ చేశారు. ఈ స్కీమ్ ఎంత మందికి రీచ్ అయింది. ఎప్పటి లోపు రీచ్ అవుతుంది. ఎప్పుడు అన్ని ప్రాంతాలు కవర్ అవుతాయి. ఎంత డబ్బు కేంద్ర ప్రభుత్వం నుండి వస్తుంది. మన డబ్బు ఎంత ఖర్చు అవుతుంది. అన్ని డిపార్ట్‌మెంట్స్ అడ్జస్ట్ చేస్తారా. 2008-09వ సంవత్సరం అంటే ఇది ఎక్కడి ఆన్సర్.

ఉ.10.50

అక్కడ కరెక్టుగా ఉండాలి. 5 వేల విలేజీలకు కవర్ చేయడానికి ఎన్ని సంవత్సరాలు పడుతుంది? ఈ సంవత్సరమో తర్వాతి సంవత్సరమో అని చెప్పడం ఇది బాగా లేదు. అసలు ఈ 5 వేల విలేజీలలో ఎన్ని ఈ సంవత్సరం కవర్ చేస్తున్నారు? వచ్చే సంవత్సరం ఎన్ని చేస్తారు? అన్నీ చేసేస్తున్నాం అనడం అంత బాగాలేదు.

MR .CHAIRMAN: Last supplementary

MR . B KAMALAKER RAO: It is not supplementary. The main question only, I come back again to item No. C.

Sir Item No.c. to the main question. The District wise targets determined under the scheme together with the progress achieved so far. I raised this question three times Sir, the Hon'ble Minister has not been kind enough to give answer to this. If he doesn't have, then we will have separate meeting and review in the meeting with the Minister along with the Members; otherwise, is it not my right to get this answer to the item No C Sir?

శ్రీ డిఎస్. రెడ్యా నాయక్ : అధ్యక్షా, పెద్దలు గౌరవనీయులు అమోస్ గారు, కమలాకర్ గారు అడిగారు. 2006 సంవత్సరానికి రూపకల్పన చేశాము. రూపకల్పన చేసి సంవత్సరం గడచిపోయింది. ఇప్పటికే నేను ఏఏ డిపార్టుమెంట్సు వారికి ఎంత కేటాయించడం జరిగిందో డీటెయిల్డుగా చెప్పాను. మళ్లీ కూడా చెబుతాను. రాష్ట్రంలో మొత్తం 18 జిల్లాలలో, 332 మండలాలలో 5,622 గ్రామాలను మారుమూల గ్రామాలుగా గుర్తించడం జరిగింది. ఈ గ్రామాలన్నింటికీ వచ్చే 3 లేక 4 సంవత్సరాలలో ప్రతి గ్రామానికి పక్కా రహదారి సౌకర్యాలు అంటే తారు రోడ్డు లెవెల్ వరకూ చేయాలన్నది మా ఉద్దేశ్యం. త్రాగు నీటి వసతి కల్పించాలన్నది మా ఉద్దేశ్యం. అదే మైనర్ ఇరిగేషన్ విషయంలో ఎక్కడ ఏవి అవసరమో అంటే కుంటలుగాని, చెక్ డ్యామ్స్ గానీ, లిఫ్ట్ ఇరిగేషన్ గానీ ఏవైతే ఉన్నాయో వాటనినంటినీ చేయాలన్నదే మా ఉద్దేశ్యం. అది కాకుండా ప్రతి చోటా హైస్కూలు భవనం ఇవ్వవలసిన అవసరం ఉందన్నదే మా ఉద్దేశ్యం. ఫారెస్టు సెటిల్‌మెంట్ ల్యాండ్సు ఏవైతే ఉన్నాయో వాటిని సెటిల్ చేయడానికి ఫారెస్టు సెటిల్‌మెంట్ ఆఫీసరును వేసి దానిని పూర్తి చేయాలన్నదే మా లక్ష్యం . ఆ విధంగా ఈ పనులు ఒక సమగ్రమైన అభివృద్ధి చేయాలన్న లక్ష్యంతో ఈ శాఖను ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరిగింది దేశంలో ఎక్కడా లేనటువంటి శాఖను ఈ ప్రభుత్వం చిత్త శుద్ధితో ఏర్పాటు చేసింది. మనకు స్వరాజ్యం వచ్చి 60 సంవత్సరాలు అయింది. గ్రామాల గురించి ఆలోచించిన వారు లేరు. ఎంతోమంది శాసన సభ్యులు, పార్లమెంటు సభ్యులు ఎన్నికయ్యారు. ఎంపిపిలు ఎందరో వచ్చారు. అయినా కూడా అక్కడ ఎక్కడా కూడా రోడ్డు వసతి జరగలేదు. ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన ఆలోచనతో ఈ సౌకర్యాలు కల్పించాలన్న లక్ష్యంతో ప్రత్యేకంగా శాఖను ఏర్పాటు చేసి దానిని రెడ్యా నాయక్‌కు ఇచ్చి ఈ పని చూడమని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు చెప్పారు. నేను అన్ని జిల్లాల లోనూ తిరిగాను. రెవ్యూ నిర్వహించాను. నల్గొండ జిల్లాకు కూడా పోయాను. అక్కడ రెవ్యూ ఏ విధంగా చేశామో గౌరవ సభ్యులను అడగండి.. వారికి కూడా తెలుసు. ఈ ప్రభుత్వం తప్పని సరిగా అనుకున్న లక్ష్యాన్ని పూర్తిగా నెరవేరుస్తుంది. మీరు ఈ విషయంలో డౌట్ పడవద్దు. ఎవరినీ కూడా మేం ఉపేక్షించము. తప్పు చేసిన వారిని శిక్షిస్తాము. పని చేసిన వారిని అభినందిస్తాము. మీ సహకారం కూడా తీసుకుంటాము. 8,575 మందికి మేం ప్లేస్‌మెంట్సు ఇచ్చాము. 14,830 మందికి మొత్తం ట్రెయినింగు ఇస్తూ అందులో 8,775 మందికి ఇప్పటికే ప్లేస్‌మెంట్సు ఇచ్చాము. జిల్లాల వారీగా కావాలంటే నేను చెబుతాను. ప్రకాశం జిల్లాలో 495 మందికి ట్రైనింగ్ ఇస్తే అందులో 310 మందికి ప్లేస్‌మెంట్ ఇవ్వడం జరిగింది . అదే విధంగా అనంతపురం జిల్లాలో 686 మందికి ప్లేస్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అదే విధంగా కరీంనగర్ జిల్లాలో 536 మందికి ప్లేస్‌మెంట్ ఇచ్చాము. ట్రెయినింగ్‌లూ ఇవ్వడమే కాదు ప్లేస్‌మెంట్ కూడా ఇచ్చేము. వాళ్లకందరికీ నెలకు రూ. 3 లేక 4 వేల రూపాయలు వచ్చే విధంగా కార్యక్రమం చేశాము.

యువతకు ఉద్యోగాలు కల్పించాలని, నిరుద్యోగాన్ని నిర్మూలించాలన్న ఉద్దేశ్యంతో , మారుమూల ప్రాంతాలలోని యువతను గుర్తించి పదవ తరగతి పాస్ అయిన వారు గానీ , ఇంటర్మీడియట్ పాస్ అయిన వారు గాని లేక డ్రాపౌట్సు గానీ ఎవరైనా సరే వారిని, లేదా డిగ్రీ అయిన వారిని గానీ, అలాగే అక్కడ మహిళలు వుంటే వారికి కూడా ఎఎన్ఎమ్ ల ట్రెయినింగు ఇప్పించి, అదే విధంగా మేసన్ తదితర ట్రైనింగ్సు ఇప్పించడం జరుగుతోంది.

ఇందిరా క్రాంతి పథకం డిఆర్డిఎకు ప్రతి జిల్లాలో, మొత్తం రాష్ట్రంలో రూ. 70 కోట్లను ట్రెయినింగు నిమిత్తం మరియు ప్లేస్‌మెంట్సుకు డబ్బు కేటాయించడం జరిగింది. 75 మందికి ప్లేస్‌మెంట్ ఇవ్వడం జరిగింది. అలాగే 5,355 మంది ట్రె యినింగ్ అవుతున్నారు. వాళ్లు పూర్తి చేసుకున్న తర్వాత మిగతా వారికి కూడా ప్లేస్‌మెంట్సు ఇచ్చేందుకు చూస్తున్నాము. దానికి కావలసిన రీసోర్సెస్ కూడా ఇంకా ఏ ప్రాంతాలలో కావాలో, ఏ ప్రాంతంలో ఎంతమంద చదువుకున్న వారున్నారో సర్వే చేయడం జరిగింది. అదే విధంగా రెండు మూడు సంవత్సరాలలో దానిని పూర్తి చేయాలన్న లక్ష్యాన్ని పెట్టుకునానము. ఆ విధంగా మేం కార్యక్రమాలను చేస్తున్నాము.

కమలాకర్ గారు అడిగినట్లుగా కరీంనగర్ జిల్లాలో మేము 536 మందికి ప్లేస్‌మెంట్సు ఇవ్వడం జరిగింది. మీకు ఇంకా కావాలంటే డీటెయిల్డుగా సమాచారం ఇస్తాను. ఇవన్నీ చెప్పాలంటే సమయం పడుతుంది కాబట్టి చెప్పడం లేదు. కరీంనగర్‌లో రూ. 370 లక్షల జీవో ఎమ్మెస్ నెం.277 లో మేము కేటాయించడం జరిగింది. (అంతరాయం) మీరు చెప్పద్దు అంటే నేను కూర్చుంటాను. నాకు ఎటువంటి అభ్యంతరం లేదు. అదే విధంగా జెడ్పీ సెక్టారులో కరీంనగర్‌లో రూ. 295 లక్షలు ఇచ్చాము.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అధ్యక్షా, మారుమూల లోతట్టు ప్రాంతాలంటే నల్గొండ జిల్లాలో అధికారులకు అర్థం కాలేదు. నిజమే తమరు చాలా చక్కగా మంచి రెవ్యూ చేశారు సార్. కాని అసలు మారు మూల లోతట్టు ప్రాంతాల అభివృద్ధి పథకం అంటే కొంతమందికి అసలే అర్థం కావడం లేదు. సార్ చెప్పిన తర్వాత అర్థం అయింది.

శ్రీ డి.ఎస్. రెడ్యానాయక్ : అధ్యక్షా, ఎప్పుడైనా కొత్త కార్యక్రమం తీసుకున్నప్పుడు అందరికీ అవగాహన కావాలంటే దానికి ఒక వర్క్‌షాపు పెట్టాలి. ట్రెయినింగు కార్యక్రమం పెట్టాలి అప్పుడే అది అందరికీ అర్థం అవుతుంది. అలా జరిపేందుకు కొంత సమయం పడుతుంది . మనం ఒక స్కీం పెట్టిన తెల్లవారే అర్థం కావాలంటే ఎలా అర్థం అవుతుంది? కాబట్టి నేను ప్రతి జిల్లానూ రెవ్యూ చేయడం జరిగింది. మారు మూల ప్రాంతాలలో ఏ విధంగా ఉంది? ఎటువంటి పనులు చేయాలి? ఏ శాఖ వారు పని చేయాలి? ఏ ఆఫీసరు ఏ పనులు చేయాలో ఖచ్చితంగా రెవ్యూ చేశాం అధ్యక్షా.

ఉదాహరణకు మెడికల్ అండ్ హెల్త్‌కు సంబంధించి స్పష్టంగా చెప్పాలి అంటే ఈ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేస్తున్నది. కానీ ఫీల్డు లెవెల్‌లో సజావుగా జరపాల్సిందిగా అధికారులకు గట్టిగా వార్నింగ్ ఇచ్చాము. ఖమ్మంలో కూడా చేశాము. మొత్తం 18 జిల్లాలలో చేశాము. శ్రీకాకుళం నుండి మొదలు పెడితే ఇక్కడ మహబూబ్ నగర్ వరకు చేయడం జరిగింది. ఒక్క జిల్లాను కూడా వదల

లేదు. మేము రెండవ సారి కూడా పోయి చూడటం జరిగింది. ఆ విధంగా మారుమూల ప్రాంతాలలో సత్వర అభివృద్ధి జరగడానికి మేం ఖచ్చితమైన కార్యక్రమాలు చేస్తున్నాం .

**వెలుగు పథకం ద్వారా ఋకరాలు**

ప్రశ్న నెం .36 (1240)
శ్రీ వాసి రెడ్డి వరద రామారావు :

గౌ. గ్రామీణాభివృద్ధి, ఎన్.ఆర్.ఇ.జిఎస్ స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రి గారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా?

అ) బిసి, ఎస్సి, ఎస్టిలకు తెర్లాం అసెంబ్లీ నియోజక వర్గంలో వెలుగు ద్వారా మంజూరు చేసిన ఋణాల మండల వారి వివరాలేమిటి?

ఆ) అయితే,సబ్సిడీ మొత్తం వివరాలేమిటి?

గ్రామీణాభివృద్ధి, ఎన్.ఆర్.ఇ.జిఎస్ స్వయం సహాయక గ్రూపుల శాఖ మంత్రి గారు (డా. జి. చిన్నా రెడ్డి)

అ) ఇందిరా క్రాంతి పథకం కింద, కమ్యూనిటీ ఇన్వెస్ట్మెంట్ ఫండ్, రివాల్వింగ్ ఫండ్ (మ్యాచింగ్ గ్రాంట్ ) స్వర్ణ జయంతి గ్రామ స్వరోజ్ గార్ యోజన పథకాల కింద స్వయం సహాయక గ్రూపులకు రుణాలు సమకూరుస్తున్నాయి. తెర్లాం అసెంబ్లీ నియోజక వర్గంలోని బిసి, ఎసి, ఎస్టి గ్రూపుల 16,486 క్యాటగిరీలకు 2000-01 నుండి 2007-08 సంవత్సరాలకు రూ. 6841.96 లక్షల మొత్తాన్ని మంజూరు చేయడమైనది.

(రూ.లక్షలలో)

| మండలం | ఎస్.సి | ఎస్.టి. | బిసి | ఓసి | మొత్తం |
|---|---|---|---|---|---|
| బాడంగి | 485.17 | 150.75 | 1473.06 | 152.78 | 2261.76 |
| మెరక ముడిదాం | 397.63 | 52.39 | 1548.11 | 214.38 | 2212.51 |
| తెర్లాం | 461.60 | 68.09 | 1686.60 | 151.40 | 2367.69 |
| మొత్తం | 1344.40 | 271.23 | 4707.77 | 518.56 | 6841.96 |

ఉ.11.00

ఈ నియోజక వర్గంలో 3,380 స్వయం సహాయక గ్రూపులకు పావలా వడ్డీ (వడ్డీ సబ్సిడి) పథకం క్రింద రూ.64.17 లక్షల మొత్తాన్ని రీఇయింబర్స్ చేయడమైనది.

(రూ.లక్షలలో)

| మండలం | ఎస్.సి | ఎస్.టి | బి.సి | ఓ.సి | మొత్తం |
|---|---|---|---|---|---|
| బాడంగి | 3.86 | 1.29 | 13.13 | 1.17 | 19.45 |
| మెరక ముడిడ్యాం | 3.83 | 0.40 | 15.85 | 2.22 | 22.30 |
| తెర్లాం | 4.01 | 0.47 | 16.57 | 1.37 | 22.42 |
| మొత్తం | 11.70 | 2.16 | 45.55 | 4. 76 | 64.17 |

గౌరవ సభ్యులు ఈ ప్రశ్నలో వారు వెలుగు అనే పదం వాడడం జరిగింది. ప్రస్తుతం ప్రభుత్వంలో వెలుగు అనే కార్యక్రమం లేదు. 2000 సంవత్సరంలో ఆనాడు ఉన్న తెలుగు దేశం ప్రభుత్వం వెలుగు అనే పేరుతో ఈ కార్యక్రమాన్ని అమలు చేయడం మొదలు పెట్టినారు. కాని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినతరువాత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారి నాయకత్వాన. ఈ మహిళా గ్రూపులను ఏర్పాటు చేయడం, వారికి ఈ మాదిరిగా బ్యాంక్ లింకేజ్ ఇప్పించే కార్యక్రమాన్ని శ్రీమతి ఇందిరాగాంధి గారు 1982లో, వారు ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు. దేశ వ్యాప్తంగా మొదలు పెట్టారు కాబట్టి. వారి జ్ఞాపకార్థం మన రాష్ట్రంలో ఈ కార్యక్రమం ఇందిరా క్రాంతి పథం అనే పేరుతో మనం అమలుపరచుకోవడం జరుగుతుంది. ఒక్కసారి మనం గణాంకాలను చూస్తే కూడా. ఆనాడు తెలుగుదేశం ప్రభుత్వం 2000 సంవత్సరంలో ఈ కార్యక్రమాన్ని మొదలుపెట్టినప్పుడు 2000-01 నుంచి 2003-04 వరకు అంటే వారు దిగిపోయేనాటికి నాలుగు సంవత్సరాలలో, వారు

కేవలం ఈ తెర్లాం నియోజక వర్గంలో రూ.6,91,99 వేలు అందించడం జరిగింది. అదే ఈనాడు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం డాక్టర్ రాజశేఖర్‌రెడ్డిగారి నాయకత్వంలో 2004-05 నుంచి 2007-08 వరకు ఈ నాలుగు సంవత్సరాలలో రూ.61,49,97 వేలు అందించడం జరిగింది. గతంలో నాలుగు సంవత్సరాలలో రూ.6,91,99 వేలు ఇస్తే ఈ ప్రభుత్వం ఈ నాలుగు సంవత్సరాలలో రూ.61,49,97 వేలు మహిళా సంఘాలకు అందించడం జరిగింది.

శ్రీ వాసిరెడ్డి వరదరామారావ : అధ్యక్షా, విజయనగరం జిల్లాలో తెర్లాం నియోజకవర్గం చాలా వెనుకబడిన ప్రాంతం. అక్కడ మారుమూల గ్రామాలు చాలా రిమోట్‌గా వుండి. యస్.సి పాపులేషన్ అధికంగా వున్న ఉర్ధవాలు అనే గ్రామం తెర్లాం మండలంలో ఉంది. అక్కడకి దగ్గరలో ఒక కిలోమీటర్ దూరంలో ఉన్న విశాఖా గ్రామీణ బ్యాంక్ వాళ్లు. వాళ్ల బ్యాంక్ లింకేజ్‌లో ఇవ్వమని తిరస్కరించినప్పుడు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న బ్యాంక్‌కి దీనిని సిఫార్సు చేయడం జరిగింది. ఈ వెలుగు ద్వారా స్వయం సహాయక గ్రూపులకు డైరెక్ట్ ఫైనాన్సింగ్ ఉంది. ఆ డైరెక్ట్ ఫైనాన్సింగ్‌లో కూడా ఇవ్వకుండా. ఉర్ధవాలు అనే గ్రామానికి యస్.సి గ్రూపులు 10 గ్రూపులు వుంటే, ఇంతవరకు రూ.3 లక్షలు ఇవ్వడం జరిగింది. అటువంటి గ్రామాలలో మంత్రిగారు దయచేసి గ్రామాల వారీగా లిస్ట్ తెప్పించుకొని. అధికపాపులేషన్ ఉన్నదగ్గర బ్యాంక్ లింకేజ్ కుదరనప్పుడు. స్వయం సహాయ గ్రూపులకు డైరెక్ట్ ఫైనాన్సింగ్ ఇవ్వడానికి ఏదైనా చర్య తీసుకుంటారా అన్నది మా ప్రధానమైన ప్రశ్న. ఈ వెలుగు మిక్స్ చేసిన తరువాత ఇప్పటికి కూడా వెలుగు అన్నదే చెపుతున్నారు తప్పా. ఈ డి.ఆర్.డి.ఏ నుంచి గాని లేకపోతే, రాజశేఖర్ రెడ్డిగారి ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చినటువంటి రూ.64 లక్షల కూడా. దానికి వేరేగా ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తునట్లుగా అక్కడ ప్రచారం లేదు. దాని గురించి తగిన చర్యలు తీసుకొని. ఇవి ఏవైతే మారుమూల గ్రామాలు ఉన్నాయే యస్.సి, యస్.టి గ్రూపులకి అధిక ప్రాధాన్యత ఇచ్చి. ఈ సమస్యల మీద చర్య తీసుకొనడానికి ప్రయత్నం చేస్తారా?

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఈ స్వయం సహాయక గ్రూపులకు ప్రభుత్వం అందరినీ లక్షాధికారులను చేస్తుందని అంటున్నారు. కాని ఇప్పుడు మంత్రిగారు చెప్పిన లెక్క ప్రకారంగా ఈ నియోజక వర్గంలో 3,380 స్వయంసహాయక గ్రూపులు ఉంటే. ఇచ్చింది మాత్రం రూ.64 లక్షలు మాత్రమే ఇచ్చారు.

మిష్టర్ ఛైర్మన్ : అది తెర్లాం నియోజక వర్గానికి సంబంధించి.

శ్రీ చేరుపల్లి సీతారాములు : ఆ నియోజక వర్గం గురించే చెపుతున్నాను. 3,380 స్వయంసహాయక గ్రూపులు వుంటే, అంటే ఒక్కొక్క గ్రూపు x 15 మంది ఉంటారు. మీరు ఇచ్చింది అంతా కూడితే రూ.64 లక్షలు మాత్రమే.

శ్రీ జి.చిన్నారెడ్డి : అది కేవలం పావలా వడ్డీ సబ్సిడీ మాత్రమే.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః సబ్సిడీ అంటే, ఎన్ని గ్రూపులకు మీరు డబ్బులిచ్చారు? దీనివల్ల ఎంతమంది లబ్దిపొందారు? మిగతా వాళ్లందరికీ ఎప్పటివరకు ఇవ్వగలుగుతారు?

శ్రీ జి.చిన్నారెడ్డిః అధ్యక్షా, గౌరవ సభ్యులు వాసిరెడ్డి వరదరామారావుగారు చెప్పినట్లుగా. ఈ తెర్లాం నియోజకవర్గం బాగా వెనుకబడిన నియోజకవర్గం. ఇక్కడ బ్యాంక్ బ్రాంచెస్ చాలా తక్కువగా ఉన్నాయి. వీలైనంతవరకు, ప్రతి ఒక్క గ్రామంలో, మహిళా సంఘాల ద్వారానే ఒక బ్యాంక్ బ్రాంచ్‌ని ఏర్పాటు చేయాలనే ఆలోచన ప్రభుత్వం దృష్టిలో వుంది. 6 జిల్లాలలో ఏప్రిల్ 1వ తేది నుంచి ఈ బ్యాంక్ బ్రాంచెస్ పెట్టడానికి ప్రయత్నం జరుగుతూవుంది. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలలో, అన్ని మండలాలలో, అన్ని గ్రామాలలో కూడా స్వయం సహాయక గ్రూపులే ఈ మినీ బ్యాంక్స్‌ను నిర్వహించే విధంగా వారికి ట్రైనింగ్స్ కూడా ఇవ్వడం జరుగుతున్నది. అతిత్వరలో ప్రతిఒక్క మహిళకు, గ్రామాలలో వుండే మిగతా అందరికి కూడా ఈ బ్యాంక్ సేవలు అందిస్తుంది. ఆప్రకారంగా, భవిష్యత్తులో ఈ లోనింగ్ అవకాశం ఎక్కువగా పెంచుకోవడానికి తప్పకుండా ప్రయత్నం చేద్దాం.

దాని తరువాత గౌరవసభ్యులు సీతారాములుగారు అడిగిన ప్రశ్న ప్రకారంగా. మనము ఇచ్చిన అప్పు రూ.68,41,96 వేలు వుంది. కేవలం 64,17 వేల ఏదైతే అర్థరూపాయి వడ్డీ ఈరోజు ప్రభుత్వం సొంతగా భరిస్తు, పావలావడ్డీని మహిళలు కడుతున్నారు. మిగతా అర్థరూపాయి, ముప్పావలా గురించి. కొన్ని బ్యాంక్స్ రూపాయి వడ్డీ వస్తూలు చేస్తున్నారు. కొన్ని బ్యాంక్స్ ముప్పావలా వడ్డీ వసూలు చేస్తున్నారు. మహిళలు మాత్రం పావలా వడ్డీ కట్టాలి. ఏ బ్యాంకైతే ముప్పావలా వడ్డీ వసూలు చేస్తావుందో, అర్థ రూపాయి ప్రభుత్వం కడుతుంది, మహిళలు మాత్రం పావలా వడ్డీ కట్టాలి. ఏ బ్యాంక్ అయితే, రూపాయి వడ్డీ వస్తూలు చేస్తావుందో, ముప్పావలా వడ్డీని ప్రభుత్వం కడుతుంది, మహిళలు మాత్రం పావలా వడ్డీ కట్టాలి. ఆ ప్రభుత్వం కట్టే వడ్డీ ప్రకారంగా రూ.64 లక్షల 17 వేలు ఈ ఒక్క నియోజకవర్గానికే రియంబర్స్ చేయడం జరిగిందనే మాట కూడా నేను సవినయంగా మనవిచేస్తున్నాను.

అందుకనే చాలా పెద్దఎత్తున గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి మహిళను లక్షాధికారిని చేస్తున్నాననే మాట చెపుతున్నారు. కాని ఇది సంఖ్య చూస్తే, చాలా తక్కువగా వుందనే మాట గౌరవసభ్యులు చెప్పడం జరిగింది. వాస్తవంగా టోటల్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ అని, సంపూర్ణ ఆర్థిక చేకూర్పు అనే క్రొత్త కార్యక్రమం ఈ సంవత్సరమే మొదలుపెట్టాము. ఇందులో ఒక్కొక్క బ్యాంక్, బ్యాంక్ వుండే బ్రాంచ్ రెండు గ్రామాలను దత్తతు తీసుకొని. ఆ గ్రామాలలో ఉండే మహిళా సంఘాలకన్నింటికి కూడా ఒక్కొక్క మహిళకు రూ.50 వేల అప్పు పావలా వడ్డీకే ఇవ్వడం జరుగుతుంది. ఆ రూ.50 వేల అప్పుతో. వారు గతములో బయట తీసుకున్న రూ.3, రూ.4, రూ.5 వడ్డీని, రూ.20 వేలో, రూ.30 వేలో వడ్డీ ఉంటే, అలాంటి అప్పు ఉంటే తీర్చుకొని. మిగతా డబ్బుతో వారికి జీవనోపాది చూయించే కార్యక్రమాలు చేసుకోవడం జరుగుతుంది.

ఆ ప్రకారంగా, ఈ సంవత్సరం దాదాపుగా 4 వేల గ్రామాలు రాష్ట్రవ్యాప్తంగా తీసుకోవడం జరుగుతుంది. వచ్చే సంవత్సరం 6 వేల గ్రామాలు తీసుకోవాలనే ఆలోచన వుంది. ఆ ప్రకారంగా 10 వేల గ్రామాలలో ఈ ఆర్థిక సంపూర్ణ చేకూర్పు కార్యక్రమం ద్వారా రూ.50 వేలు ఇవ్వాలనేది. రాబోయే సంవత్సరాలలో ఈ ఇచ్చే రూ.50 వేలను లక్షకు పెంచాలన్నదే ప్రభుత్వం లక్ష్యం. ఆ ప్రకారంగా ప్రతి

మహిళకు కూడా ఒక లక్షరూపాయలు బ్యాంక్ నుంచి అప్పు పావలా వడ్డీకి ఇప్పించాలనేది ప్రభుత్వ లక్ష్యం. ఆ ప్రకారం, ప్రతి మహిళని, మహిళా సంఘాలలో ఉండే ప్రతి మహిళను లక్షాధికారిని చేయాలనేదే ప్రభుత్వం యొక్క లక్ష్యం, ముఖ్యమంత్రిగారి లక్ష్యమనే మాటకూడా మనవిచేస్తున్నాను.

ఉ. 11.10

శ్రీ చేరుపల్లి సీతారాములు :- సార్, మొత్తం 507 కోట్ల రూపాయలు ఇస్తే ఈ స్వయం సహాయక గ్రూపుల వాళ్లు అందరూ లక్షాధికారులు అవుతారు . మీరు ఇచ్చింది 67 కోట్లు . ఈ లెక్కన ఎన్ని సంవత్సరాలకు ఇవ్వగలుగుతారు. మీరు చెప్పే లెక్కల ప్రకారంగానే ఈ నియోజక వర్గంలో 507 కోట్ల రూపాయలు ఇవ్వాలి . మీరు ఇచ్చింది 67 కోట్లు, మీరు ఉండేది ఒక సంవత్సరం . మరి మిగతా కాలమంతా ఆ విధంగా ఎన్ని సంవత్సరాలకు డబ్బులు ఇవ్వగలరు అనేది ప్రశ్న అధ్యక్షా . ఒక్క నియోజక వర్గానికి 507 కోట్లు ఇవ్వాలి . కానీ 67 కోట్ల రూపాయలు మాత్రమే ఇచ్చారు . మరి ప్రజలు ఏమనుకుంటున్నారంటే అందర్నీ లక్షాధికారుల్ని చేస్తామన్నారు కదా మేము కూడా ఎప్పుడు కావాలి ఎప్పుడు కావాలి అనుకుంటున్నారు .

MR.CHAIRMAN:- Mr. Ramana Reddy, put your supplementary.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి :- అధ్యక్షా, ఇప్పుడు ఈ స్వయం సహాయక సంఘాల్లో చాలా సంవత్సరాల నుంచి సభ్యుల ఎన్నికలు జరుగడం లేదు . ఎన్నికలు జరగాలి. తర్వాత అక్కడ ఉండే ఉద్యోగస్థులంతా కూడా ....

మిస్టర్ చైర్మన్ :- తెర్లామ్ అసెంబ్లీ నియోజక వర్గం గురించి అడగండి.

శ్రీ గండ్ర వెంకట రమణా రెడ్డి :- వేరే నియోజక వర్గాల్లో కూడా సమస్యలు ఉన్నాయి, దాని గురించి అడుగుతున్నాం . తెర్లాం నియోజక వర్గానికి ఒక్కరికే మంత్రి కాదు అధ్యక్షా వారు .

శ్రీ వాసిరెడ్డి వరద రామారావు :- మంత్రిగారు ఇప్పుడు చెప్పిన దానికంటే ఒక్కొక్క మహిళకు 50 వేల రూపాయలు ఇచ్చేటట్లుగా మేము ప్రయత్నం చేస్తున్నామంటున్నారు . ఇప్పటి వరకు ఇచ్చినటువంటి స్వయం సహాయక గ్రూపులలో రూ.500/-, రూ.1000/-లకన్న ఎక్కువ ఒక్క మహిళకు కూడా ఇప్పటివరకు రాలేదు . యస్.సీ గ్రూపులో నేను చెప్పినట్లు పది గ్రూపులకు కలిపి మూడు లక్షల రూపాయలు ఇస్తే పది వేల రూపాయలు కూడా రాకుండా జీవనోపాధికి పనికి రాదు . ఈ వచ్చిన డబ్బులు అక్కడకు వెళ్లి తీసుకోవడానికి ఖర్చు అయిపోతుందే తప్ప వాళ్ల కాళ్ల మీద నిలబడగలిగే శక్తి కలుగడం లేదు . దయచేసి దాని గురించి త్వరలో విచారణ చేసి సరైన న్యాయం చేయాలని మంత్రిగారిని మీ ద్వారా కోరుతున్నాను .

శ్రీ జి. చిన్నారెడ్డి :- అధ్యక్షా, గౌరవ సభ్యులు వరద రామారావు గారు, సీతారామారావు గారు అడిగినట్లుగా మనము ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత బ్యాంకు లోనింగ్ బాగా పెంచడం జరిగింది. మొదటి సంవత్సరం వెయ్యి కోట్ల రూపాయలు మనం ఇవ్వడం జరిగింది. రెండో సంవత్సరం రెండు

వేల కోట్ల రూపాయలు ఇవ్వడం జరిగింది . మూడవ సంవత్సరం మూడు వేల కోట్ల పైన ఇవ్వడం జరిగింది. నాలుగవ సంవత్సరం ఏడు వేల కోట్లు పావలా వడ్డీకి ఇవ్వడం జరుగుతోంది. వచ్చే సంవత్సరం పది వేల కోట్లు ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం. అదే విధంగా మనం గత ప్రభుత్వం లెక్కలు చూసినట్లయితే కేవలం 721 కోట్ల రూపాయలు మాత్రమే ఆరోజు బ్యాంకు లింకేజ్ రాష్ట్ర వ్యాప్తంగా ఇవ్వడం జరిగింది. కానీ నాలుగు సంవత్సరాలలో కనుక మనం బేధం చూస్తే నాలుగు సంవత్సరాల క్రితం 721 కోట్లు ఉండేటటువంటి బ్యాంకు లింకేజ్ మహిళలకు ఇచ్చే ఆర్థిక సహాయం ఈ రోజు 7 వేల కోట్లకు పెంచుకోవడం జరిగింది, ఇది చాలా గొప్ప మార్పు. అందుకని వచ్చే సంవత్సరం 10 వేల కోట్లకు పోతుంది . దాని తర్వాత గౌరవ సభ్యులు చెప్పినట్లుగా అంకెలు చూస్తే చాలా తక్కువ ఉన్నాయి, మరి మీరేమో ఒక్కొక్క మహిళకు రూ.50 వేలు ఇస్తామని చెబుతున్నారు, లక్షాధికారిని చేస్తామని చెబుతున్నారు, మరి ఈ సంఖ్య సరిపోవడం లేదు అని చెబుతున్నారు వాస్తవమే అధ్యక్షా . ఈ తెర్లాం నియోజక వర్గంలో total financial inclusion సంపూర్ణ ఆర్థిక చేకూర్పు ఇంకా చేపట్టలేదు . ఈ సంవత్సరం నాలుగు అయిదు గ్రామాలలో చేపడుతున్నాం . బ్యాంక్సు ముందుకు వచ్చి బ్రాంచు వారికి దగ్గరగా అనుకూలంగా ఉండే గ్రామాలను మొట్టమొదటగా ఎంపిక చేసుకోవడం జరిగింది . ఒక్కొక్క బ్రాంచు రెండు గ్రామాలను ఎంపిక చేసుకుంది . రేపు రాబోయే రోజుల్లో వచ్చే సంవత్సరం ఆరు వేల గ్రామాలను అదనంగా ఎంపిక చేసుకోబోతోంది . రాబోయే సంవత్సరంలో మిగిలిన అన్ని గ్రామాలను ఈ సంపూర్ణ ఆర్థిక చేకూర్పు తప్పకుండా చేపట్టాలనేదే ప్రభుత్వ లక్ష్యం . ఆ ప్రకారంగా వచ్చే అయిదు సంవత్సరాలలో 2009 నుంచి 2014 వరకు ఒక్కొక్క సంవత్సరానికి 25 వేల కోట్ల చొప్పున రాబోయే సంవత్సరంలో లక్ష కోట్ల రూపాయలు కోటి మంది మహిళలకు ఒక్కొక్క మహిళకు లక్ష రూపాయలు పావలా వడ్డీకి అప్పుగా ఇవ్వాలన్నది ప్రభుత్వ లక్ష్యం . ఆ ప్రకారంగా ప్రభుత్వం ముందుకు పోతోంది .

### స్వామినాథన్ కమిటీ నివేదిక

ప్రశ్న నెం . 37 (1175)

శ్రీ పల్లె రఘునాథరెడ్డి :

గౌరవనీయులైన వ్యవసాయ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

అ) రైతులకు గిట్టుబాటు ధరలను సమకూర్చడంలో ప్రభుత్వం విఫలమైన విషయం వాస్తవమేనా;

ఆ) స్వామినాథన్ కమిషన్ సిఫారసులను అమలు పరిచే ప్రతిపాదన ఏదైనా ఉన్నదా;

ఇ) అయితే, వాటిని ఎప్పటిలోగా అమలు పరుస్తారు?

వ్యవసాయ శాఖ మంత్రి(శ్రీ ఎన్ .రఘువీరా రెడ్డి)

అ) లేదండీ.

ఆ) 2008-09 సంవత్సరానికి అన్ని వ్యవసాయ సరుకులకు కనీస వద్దతు ధరను (ఎంఎస్పి)

నిర్ణయించేటప్పుడు, స్వామినాథన్ కమిటీ సిఫారసులను అనుసరించవలసిందిగా న్యూఢిల్లీలోని

కమీషనర్ ఫర్ అగ్రికల్చరల్ కాస్ట్స్ అండ్ ప్రైసెస్ (సిఏసిపి)ప్రతిపాదనలను సమర్పించడమయింది .

ఇ) ఈ విషయం కేంద్ర ప్రభుత్వ పరిధిలో ఉంది .

శ్రీ పల్లె రఘునాథరెడ్డి : - గత నాలుగు సంవత్సరాలుగా ఈ రాష్ట్రంలో వరి, పత్తి, వేరుశనగ, మొక్కజొన్న, సెనగ, ,చెరుకు, కొబ్బరి, బత్తాయి వంటి పంటలకు రైతులకు గిట్టుబాటు ధరలు లభించకపోవడం వలన దాదాపు 20 వేల కోట్ల రూపాయలు నష్టం వాటిల్లిన మాట వాస్తవమా కాదా? రైతాంగానికి జరిగిన తీవ్రమైన నష్టాన్ని భర్తీ చేయడానికి ప్రభుత్వం ఏ విధమైన ప్రత్యుమ్నాయ చర్యలు చేపడుతుంది?

రెండవ ప్రశ్న రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించేదానికి ఈ ప్రభుత్వం గతంలో హామీ ఇచ్చిన విధంగా ధరల స్థిరీకరణ నిధిని ఏర్పాటు చేసే ఆలోచన ఉందా? ఉంటే ఎప్పటిలోగా ఈ స్థిరీకరణ ఏర్పాటు చేస్తారు, ఎన్ని కోట్లతో దీన్ని ప్రారంభించబోతున్నారు?

మూడవ ప్రశ్న అధ్యక్షా, Commissioner for Agriculture costs & Prices కు ఈ రాష్ట్ర ప్రభుత్వం 2008 సంవత్సరానికి గాను వివిధ పంటలకు ప్రతిపాదించిన మద్దతు ధరల వివరాలను ఏమైనా మంత్రిగారు ఈ సభలో చెప్పగలరా? ఏ ధరలు ప్రతిపాదించారు, ఏ రేటు ప్రకారంగా ప్రతిపాదించారు .

నాలుగవ ప్రశ్న అధ్యక్షా, ఈ గిట్టుబాటు ధర లభించకపోవడం వలన ప్రతి ఏటా సన్నకారు రైతులకు దాదాపు Rs. 4,500/- నుం చి Rs.6,500/- వరకు నష్ట భారం వారిమీద పడుతున్న మాట వాస్తవమా కాదా?

లాస్ట్ అండ్ ఫైనల్ క్వశ్చన్ ఈ సామినాథన్ కమిటీ సిఫార్సులను తూచా తప్పకుండా అమలు చేయడానికి ఈ శాసన మండలిలో ఏకగ్రీవ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపే ప్రతిపాదన ప్రభుత్వం ఏదైనా ఆలోచనలో ఉందా? వీటన్నింటికీ సమాధానం చెప్పవలసిందిగా తమరి ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ ఎన్ . రఘువీరారెడ్డి :- సార్, ఒక్కటి మాత్రం గౌరవ సభ్యులకు మీ ద్వారా తెలియజేస్తున్నాను . ఈ నాలుగు సంవత్సరాలలో కనీసం మద్దతు ధర కలిగినటువంటి ప్రతి వ్యవసాయ ఉత్పత్తిని ప్రొటెక్ట్ చేయడం జరిగింది. కనీసం మద్దతు ధర కలిగినటువంటి ఈ ఏ ఒక్క వ్యవసాయ ఉత్పత్తి కూడా ఒక్క రూపాయికి తక్కువగా అమ్మినటువంటి సందర్భాలు ఈ రాష్ట్రంలో లేవు అనేది I am going on records. కొన్నింటికి కనీసం మద్దతు ధర లేదు .

మ.11.20

కొన్ని బత్తాయి లాంటి వాటికి కనీస మద్దతు ధర లేదు. ఈ రోజు పసుపుకు లేదు. తరువాత మిరపకు లేదు. వాటిలో కూడా కొన్ని కనీస మద్దతు ధర లోనికి తీసుకురమ్మని భారత ప్రభుత్వాన్ని కోరినాము. వారు లెక్కలు చెప్పినారు. ఇరవై వేల కోట్ల రూపాయలు నష్టం వచ్చినట్లు, అది సరైనదికాదు. ఒక వేళ గౌరవ సభ్యుల దగ్గర వున్న వివరాలు ఎవరైనా ఇచ్చినట్లయితే తప్పకుండా వాటిని మేము పరిశీలించడానికి మాకు ఎలాంటి అభ్యంతరం లేదు. అదే విధంగా ఈ కనీస మద్దతు ధరలకు కూడా స్వామినాథన్ గారి కమీషన్ నివేదిక ఆధారంగా ఆ ధరలు పెంచాల్సినటువంటి అవసరం వుందని చెప్పేసి మొన్ననే ఒక మీటింగ్ కూడా జరిగింది. సి.ఎ.సి.పి. ఛైర్మన్ కూడా వచ్చినపుడుప్రభుత్వం నుంచి నివేదిక కూడా ఇవ్వడం జరిగింది. స్వామినాథన్ కమిటీ నివేదికను యథాతథంగా అమలుపరచాలని గతంలోనే, గత కౌన్సిల్ సమావేశంలో ఇక్కడ ఏకగ్రీవంగా తీర్మానం కూడా చేశాం . ఒక్కటే గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను. ఇది రైతు ప్రభుత్వం . రైతును అన్ని విధాలుగా ఆదుకుంటుంది. ఇంకొకటి స్థిరీకరణ డబ్బు ఏదైనా వున్నా అని అన్నారు, ఇపుడు almost all crops కూడా బాగున్నాయి. beyond MSP కూడా వున్నాయి . అది అందరికి కూడా తెలుసు. ఒక్క పసుపుకు కొంత సమస్య వుంది. ముఖ్యమంత్రి గారితో ఈ రోజు ఉదయమే మాట్లాడడం జరిగింది. నిర్ణయం కూడా తీసుకోవడమైనది.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : సార్, ప్రత్తి విషయములో కూడా సమస్యలున్నాయి.

శ్రీ యన్.రఘువీరారెడ్డి : ప్రత్తికి ప్రాబ్లమ్ ఏమీ లేదు. I am going on record Sir. నేను ఒక రైతును మొదట, తరువాత మంత్రి. కామ్రేడ్, యం .యస్.పి. కంటే తక్కువకు అమ్మిన సందర్భాలు లేవు. తరువాత ఈ పసుపుకు సంబంధించినది కూడా కొంత సమస్య వుంది. క్వింటాల్ ఒక్కింటికి మూడు వేల రూపాయలు.

SRI PUVVADA NAGESWARA RAO : Another thing is recommendation అంటే, అది కూడా you are going on record, recommendations accept చేశారు.

శ్రీ యన్.రఘువీరారెడ్డి : ఈ రెండు different. ఒకటి నేను చెబుతుండేది ఏమంటే కనీసం మద్దతుధర కల్గినటువంటిది ప్రత్తి. దాన్ని చేసినాం . protect చేస్తున్నాం . భవిష్యత్తులో కూడా చేస్తాం . రెండవది వారు పెద్దలు నాగేశ్వర రావు గారు ఏమంటున్నారంటే యాభై శాతం పెంచినటువంటిది అని, అదే భారత ప్రభుత్వం అంగీకరించాలి. స్వామినాథన్ కమీషన్ నివేదికను యధాతథంగా ఒప్పుకున్నామన్నారు. సి.ఎ.సి.పి. వాళ్లు వచ్చినపుడు కూడా అదే అడగడం జరిగింది. వాళ్ల పరిశీలనలో కూడా వుంది. వచ్చిన తరువాత అమలు చేయడమన్నది మా భాధ్యత. పార్లమెంటులో మీకు సంబంధించినటువంటి పార్లమెంటు సభ్యులు వున్నారు. మీరు మాట్లాడండి . మేము కూడా మాట్లాడుతున్నాం . తరువాత ఈ స్థిరీకరణ గురించి అడిగారు. పసుపుది ఒక్కటే సమస్య వుంది. పసుపు విషయమై ఈ ఉదయం గౌరవ ముఖ్యమంత్రి గారు నిర్ణయం తీసుకున్నారు. సోమవారం నుంచి క్వింటాల్‌కు మూడు వేల రూపాయలతో మార్క్‌ఫెడ్ ద్వారా కొంటున్నాం . మార్క్‌ఫెడ్‌కు ఎంత ధరైనా కూడా ఇవ్వడానికి ఇబ్బంది లేదు. కొనుగోలు చేయమని చెబుదాం . ఎప్పుడైన కూడా కనీస మద్దతు ధర లేనటువంటిది కూడా మరి కనీస మద్దతు ధర దిగజారిపోతే వాటిని కూడా కొనుగోలు

చేసినటువంటి సందర్భాలు గతంలో మిర్చి కొన్నాం . దాదాపు అప్పట్లో డెబ్బై కోట్ల రూపాయలు ప్రభుత్వానికి నష్టం వచ్చిన కూడా భరించాం రైతుల కోసం . So we will protect all the illustrations.

MR. CHAIRMAN : Minister for Engery, Before your answer, I came to know that today is your Birthday. The House is very happy to greet you and our best wishes to other two Ministers also, namely Sri Ponnala Laxmaiah and Sri Gollapalli Surya Rao.

**చిన్న కాలువల నుండి జలవిద్యుత్ ఉత్పాదన**

ప్రశ్న నెంబరు: 38 (1116)

శ్రీ జి.వెంకటరమణా రెడ్డి ః

గౌరవనీయులైన ఇంధనం, బొగ్గు, మైనారిటీ సంక్షేమ, వక్ఫ్, ఉర్దూ అకాడమీ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా :

(అ) రాష్ట్రంలోని చిన్న కాలువలు, సరస్సుల నుండి జల విధ్యుత్తును ఉత్పత్తి చేస్తున్న మాట వాస్తవమేనా;

(ఆ) అయితే, ఆ వివరాలేమిటి?

ఇంధనం, బొగ్గు,వక్ఫ్, మైనారిటీ సంక్షేమం, ఉర్దూ అకాడమీ శాఖ మంత్రి (శ్రీ మహ్మద్ ఆలీషబ్బీర్) : Respected Chairman గారు,

(అ) లేదండి.

(ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

శ్రీ జి.వెంకటరమణా రెడ్డి : అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన తరువాత రాష్ట్రములో పెద్దయెత్తున జలయజ్ఞం కార్యక్రమాన్ని చేపడుతూ ఎంతో నిరుపయోగముగా సముద్రంలో కలిసేటటువంటి నీరునంతా కూడా మరి వ్యవసాయానికి అవసరంగా చేసేటటువంటి పరిస్థితుల్లో మరి పెరుగుతున్నటువంటి పరిస్థితుల్లో విద్యుత్ అవసరాలను కూడా దృష్టిలో పెట్టుకుని జల విద్యుత్తు ద్వారా చిన్న చిన్న కాలువల ద్వారా గాని, మరి వాగుల ద్వారా గాని మరి విద్యుత్ ఉత్పత్తి చేయడం వల్ల రాబోయే అవసరాలను తీర్చడంతో పాటు ఎంతో మంది నిరుద్యోగ యువతీ,యువకులకు మరి పారిశ్రామికవేత్తలకు కూడా ఇది అవసరముంటుంది, ఎంతో రకంగా మేలవుతుంది కాబట్టి రాష్ట్ర ప్రభుత్వం ఎదైనా దీనికి నిర్థిష్టమైనటువంటి రూపకల్పన చేస్తున్నదా? చేయకపోతే మరి ఇప్పటికైనా చేస్తే బాగుంటుందని చెప్పి సభాముఖంగా గౌరవ మంత్రికి మీద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ మహ్మద్ ఆలీషబ్బీర్ : అధ్యక్షా, ఈ విద్యుత్ ఉత్పత్తి కావాలంటే కనీసం మూడు మీటర్ల ఎత్తు నుండి పడుతున్న వాటర్ పాల్స్ నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి అవకాశం వుంటుంది. మూడు మీటర్ల తేడా వుండాలి. అలా మూడు మీటర్ల తేడా వుంటే తప్ప ఈ చిన్న చిన్న కాలువల నుండి, గుంటల నుండి విద్యుత్తును ఉత్పత్తి చేయడానికి వీలు పడదు. ఇవి ఉత్పత్తి కావాలంటే

ప్రాజెక్టులన్న పెద్ద పెద్దవి కావాలి. లేకపోతే బ్రాంచి కెనాల్స్ కనీసం మూడు అడుగుల పై నుండి నీరు పడే అవకాశం వున్న చోటనే విద్యుత్ ఉత్పత్తి చేస్తాం . అలాంటివి మన రాష్ట్రంలో బ్రాంచి కెనాల్స్ పై 31 ప్రాజెక్టులను మనం కట్టినాము. వీటి ద్వారా 92 మెగా వాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్రస్తుతం అవుతుంది. అలాగే ఈ యూనిట్‌కి మనం సంవత్సరాలను బట్టి తగ్గిస్తాం . సంవత్సరములో రూ . 2.70 పైసలుంటే ప్రతి సంవత్సరానికి రేటు తగ్గుతూ, ఇప్పుడు ప్రస్తుతం పది సంవత్సరాల పాత ప్రాజెక్టు వుంటే రూ . 1.70 పైసల నుంచి, రూ . 2.70 పైసల వరకు తేడా, సంవత్సరములో డిఫెరెన్సు రేట్లు వుంటాయి. గౌరవ సభ్యులు చెప్పినారు. చిన్న చిన్న ప్రాజెక్టులు అంటే తప్పని సరిగా ఎక్కడెక్కడ మనం కరెంటు ఉత్పత్తి చేసే అవకాశాలు వున్నాయో అలాంటి places identify చేస్తున్నాము. మరి 92 మెగావాట్లు 31 ప్రాజెక్టులను identify చేసినాం . ఉత్పత్తి కూడా జరుగుతుంది. ఇంకా భవిష్యత్తులో కూడా అలాంటి అవకాశాలు ఉన్న చోట కూడా తప్పని సరిగా మేముకరెంటు ఉత్పత్తి చేస్తాం .

శ్రీ టి.జి.వి.కృష్ణారెడ్డి: గతంలో మంత్రి గారి దృష్టికి తీసుకువచ్చాం . నాగార్జున సాగర్ బ్రాంచి కెనాల్స్ మీద కొంతమందికి letter of intent ఇచ్చారు. కానీ వారు గత ఐదు, పది సంవత్సరాల నుంచి కూడా ఇంతవరకు కూడా ఏ పథకాలు చేపట్టలేదు. వాటి గురించి ఏమైనా చెబుతారా, వాటిని క్యాన్సల్ చేస్తారా అలాగే కంటిన్యూ చేస్తారా, లేదా వారికేమైనా అదనంగా టైం ఇస్తున్నారా?

శ్రీ జి.వెంకటరమణా రెడ్డి : ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం చాలా పెద్ద మొత్తంలో ప్రాజెక్టులను టేక్ అప్ చేస్తుంది కాబట్టి, క్రొత్తగా బ్రాంచి కెనాల్స్ మీద క్రొత్తగా మరి విద్యుత్ ఉత్పాదనకు ప్రైవేటు వ్యక్తులకు ఏమైనా అవకాశం ఇస్తారా లేదా ప్రభుత్వమే జన్‌కో ద్వారా మరి చిన్న చిన్న .5 మెగావాట్లు గాని, లేదా 0.25 మెగావాట్లు గాని, 1.0 మెగావాట్లు గాని ఇట్ల చేసేటటువంటి అవకాశాలు వున్నట్టు గా మరి మేము కొంత మంది నిపుణులు మాట్లాడినట్టు చెప్పారు. మరి దానికేమన్న మరి ఇచ్చేది వుంటే బాగుంటుంది. ప్రభుత్వమే అన్నీ చేస్తుందా లేక ప్రైవేటు వారితో కలిసి చేసే అవకాశం వుంటుందా, మీద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

శ్రీ మహ్మద్ ఆలీషబ్బీర్ **:** అధక్షా, నీటిపారుదల శాఖ వారు పర్మిషన్ ఇవ్వాల్సి వుంటుంది. ఎందుకంటే No Objection Certificate వాళ్లు ఇస్తేనే మేము వాళ్లు కలిసి, ప్రవేటు రంగంలో గాని, లేకపోతే జన్‌కో ద్వారా గాని, ప్రస్తుతం మన పాలసీ ప్రకారంగా ఇరవై మెగావాట్ల కంటే పైన వున్న చోట అంతా ప్రభుత్వంద్వారా జన్‌కో కంపెనీ ద్వారానే చేయాలని నిర్ణయం తీసుకుని, ఇప్పటి వరకు ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత సుమారు 6000 మెగా వాట్లు either Hydro or Thermal ఇవన్నీ కూడా మన జెన్‌కో ద్వారానే చేస్తున్నారు. ప్రైవేటు రంగం ద్వారా పోవడం వలన మనకు చాలా ఇబ్బందులు వచ్చినాయి. ఈ రోజు 20,000 మెగావాట్లకు సంబందించిన జనరేషన్ మొత్తం వుంది. Because shortage of the gas, Gas ఇవ్వకపోవడం జరిగింది. గ్యాస్ అగ్రిమెంటు అయింది కాని, ఆ సమయానికి గ్యాస్ రాకపోవడం, అలాంటి పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతో మన జెన్‌కో ద్వారానే చేస్తున్నాం .

ఉ. 11.30

ఇవన్నీ జెన్కో ద్వారానే అవుతాయి. ప్రైవేటు రంగం చాలా తక్కువ. అలాంటివి చిన్న చిన్నవి వుంటే ఇరిగేషన్ డిపార్టుమెంటు ఎన్ఓసి ఇస్తే తప్పనిసరిగా ఆలోచిస్తాము.

MR. CHAIRMAN. Question No. 35 (982) and 39 (1151) is postponed.

DISTINCTION BETWEEN RECOGNISED AND UN-RECOGNISED UNIONS

L.C. Q. No. 40 (1184).
SRI BUDATI RADHAKRISHNAIAH.

Will the Minister for Labour and Employment be pleased to state:

a. Whether there is any difference between the recognized and un-recognised unions while dealing with the matters under Trade Union / I.D.Act; and
b. If so, the details thereof.

MINISTER FOR LABOUR, EMPLOYMENT (SHRI G. VINOD) :

a) No,Sir,
b) Does not arise.

శ్రీ బి. రాధాకృష్ణయ్య : అధ్యక్షా, రాష్ట్రంలో ఇండస్ట్రీస్‌లో, ఎస్టాబ్లిష్‌మెంట్సులో ట్రేడ్ యూనియన్సు రికగ్నయిజ్డ్, అన్‌రికగ్నయిజ్డ్ యూనియన్సుకి డిఫరెన్సు లేనపుడు లేబరు డిపార్టుమెంటు ద్వారా, గవర్నమెంటు ద్వారా ప్రతి రెండేళ్ల కొకసారి ఎన్నికలు జరిపిస్తున్న మాట వాస్తవమా? డిఫరెన్సు లేకపోతే ఎన్నికలు ఎందుకు జరిపిస్తున్నట్లు? ఈ ఎన్నికలు ఏ ఆధారంతో జరిపిస్తున్నారు?

శ్రీ జి. వినోద్ : అధ్యక్షా, గౌరవ సభ్యులు రాధాకృష్ణ గారు కొన్ని పాయింట్సు రెయిజ్ చేశారు. Trade Union Act speaks about registration of trade unions. మల్టిపుల్ ట్రేడ్ యూనియన్సు ఉన్న చోట కోడ్ ఆఫ్ డిసిప్లిన్ అనేది ఏడాప్టు చేస్తున్నాము. మూడు నాలుగు ట్రేడ్ యూనియన్సు ఉన్న చోట ఎలక్షన్సు అయిన తర్వాత, ఎలక్షనులో గెలిచిన వారికి మేనేజ్‌మెంటుతో మాట్లాడటానికి వారికి అధికారం ఉంటుంది. ఎవరూ గెలవనపుడు డెమోక్రాటిక్‌గా ఏ యూనియన్ కైనా నార్మల్‌గా నారమ్సు ఉంటాయి రిప్రజెంట్ చేసుకోడానికి. డిస్మిసల్‌కు , డిశ్చార్జి అయినా, హెల్తు గ్రౌండ్సుకు సంబంధించి గాని, ఏ యూనియన్ అయినా, తనకు సంబంధం లేకపోయినా వారికి గ్రీవెన్సు ఉంటే, వారు ప్రత్యేకంగా మేనేజ్‌మెంటును రిక్వెస్టు చేసుకోవచ్చు. కాని రికగ్నయిజుడు యూనియన్‌కు తప్పకుండా అథారిటీ, ఆ రికగ్నిషను ఎట్టి పరిస్థితుల్లో ఉంటుంది. ఆ యూనియన్ ద్వారా పోతే ఇంకా బాగుంటుంది. వేరే యూనియన్సుకు ఆపర్ట్యూనిటీ ఉంటుంది.

శ్రీ బి. రాధాకృష్ణయ్య: అధ్యక్షా, ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి మేజర్ పబ్లిక్ సెక్టార్ ఆర్టీసీ ఉంది. ఎపిఎస్ ఆర్టీసీలో రికగ్నయిజ్డ్ యూనియన్సుతో మాట్లాడటం తప్ప, అన్ రికగ్నయిజ్డ్ యూనియన్సుతో మాట్లాడము, అని చెబుతున్నారు. ట్రేడ్ యూనియన్ యాక్టు ప్రకారం, ఏ రిజిస్టర్డు యూనియన్‌కైనా అధికారం ఉంటుంది. They have got every right to represent. Shri

Radha Krishnaiah said that it is being denied by the RTC authorities. They are not accepting any representations from the recognized trade unions and natural justice is being denied to them .Why they are not accepting the representations of the registered trade unions. I request you to issue instructions to the A.P.S.R.T.C. authorities to accept the representations of the registered trade unions.

SRI G. VINOD :-- The normal practice is, when an election is there, the elected representatives should be given top most priority. There are unions which are registered and going for elections. By and large, the normal practice adopted in the unions is when it is an unregistered union, if they want to give representation to the Management, they can certainly give on a democratic way. How the Management views it, the RTC is not looking that issue now. The request of Shri Radha krishnaiah is that the RTC authorities have not received the representations of the trade unions. They can certainly come in a democratic way and represent. I will certainly discuss with the RTC authorities and see that the receive the representations from the trade unions.

<u>ప్రకటన</u>

MR. CHAIRMAN : I am to announce to the House that there is a lunch for all the Hon'ble Members and also for the press friends.

MR. CHAIRMAN: All the papers are deemed to have been laid on the Table of the House.

<u>సభా సమక్షంలో ఉంచిన పత్రము</u>

"A copy of the Annual Report of the Andhra Pradesh Power Finance Corporation Limited for the Year 2000-2001 along with reasons for delay, in compliance with Sections 617, 619, 619-A and 619-B of the Companies Act, 1956."

MR.CHAIRMAN : The House is adjourned for ten minutes for tea.

(At 11.35 am. the House was adjourned for 10 minutes for tea.)

ఉ. 11.50

The House reassembled at 11-59 AM with
Hon'ble Chairman in the Chair

***

గవర్నరుగారి ప్రసంగం పట్ల ధన్యవాదాలు తెలిపే ప్రతిపాదనపై చర్చ (కొనసాగింపు)

MR.CHAIRMAN : Now, we will continue the discussion on Governor's Address. త్వరగా ముగించండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఒక గంట సమయం కేటాయించాల్సిందిగా నిన్న మిమ్మల్ని కోరాను. దాంట్లో దాదాపు 20 నిమిషాలు కాంగ్రేస్ వారు తీసుకొన్నారు. నాకు ఇప్పుడు మాట్లాడడానికి తగు సమయం ఇవ్వాలని కోరుతున్నాను.

మ. 12.00

ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ప్రజలకు భద్రత లేనటువంటి పరిస్థితులున్నాయి. ప్రజా సంక్షేమానికి భద్రత లేదు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత లేదు. అసలు పరిపాలన అనేటువంటిది రాష్ట్రంలో ఉందా లేదనేటువంటి అనుమానం ఈ రోజు అందరిలో ఉంది. అవినీతి విలయతాండవం చేస్తున్నది. ఎక్కడ చూసినా అవినీతి కనిపిస్తున్నది. నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశానికి ఎగిరాయి. ఆస్తులు కొనవలసిన ప్రభుత్వం ప్రజల తాలూకు ఆస్తులను అమ్మిపారేస్తున్నది. రాష్ట్రం కొన్నాళ్ళకు దివాలా తీసి, రాష్ట్ర ప్రభుత్వం కూడా కొన్నాళ్ళకు ఐపి పిటిషన్ కోర్టులో అప్లై చేసే పరిస్థితి వచ్చేలా కనిపిస్తున్నది. భూములు పోయాయి. ఖనిజాలు లేవు. కొండలు స్వాహా అయిపోతున్నాయి. సముద్రపు ఇసుక కూడా స్వాహా అయిపోతున్నది. ప్రజలపై అధికమైన పన్నుల భారం పడుతోంది. మీకు రాబడి పెరిగిందంటే, ఎక్కడ నుంచి పెరిగింది అధ్యక్షా? పన్నులు బాగా పెంచారు. డైరెక్టు ఇండైరెక్టు పన్నుల భారాలు విపరీతంగా పెంచారు. కొత్తగా సర్వీసు టాక్స్ అని, ప్రజలు అనుకోనటువంటి , ఊహించని పన్నులను ఈ రోజు కడుతున్నారు.

ఈ రోజు ఎక్కడ చూసినా, ఏ నగరంలో, ఏ పట్టణంలో, గ్రామంలో వీధిలో చూసినా సారా, విస్కీ, బ్రాందీ, బార్లు ఉంటున్నాయి. ఇప్పుడు కొత్తగా పబ్బులు కూడా వచ్చాయి. ఇంటర్మీడియట్ చదువుకునే అమ్మాయిలు కూడా ఈ రోజు పబ్బులకు బానిసైపోయే పరిస్థితి వచ్చిందంటే, ఈ రోజు దానికి కాంగ్రెసు ప్రభుత్వమే బాధ్యత వహించాలి. ఈ రోజు బ్రాందీ రేట్లు పెరిగిపోయి, పేదలు బ్రాందీ తాగేటువంటి పరిస్థితి లేదు. ఆ విధంగా పెరగడం మూలంగా వారు ఈ బ్రాందీ తాగడం మూలంగా వారికి తినడానికి కూడా వీలు లేని పరిస్థితి ఉంది. మద్యపాన నిషేధం పెడతామని రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి రాకముందు హామీ ఇచ్చారు. ఇదేనా మద్యపాన నిషేధం? ఇది మొదటి దశన్నమాట ఈ రకంగా పెంచడం అన్నది. మరి రెండవ దశ, మూడవ దశ ఏమిటో ? ఎన్నిదశలలో ఉంటుందో తెలియడం లేదు.

ఇక విద్య విషయం. ఇది ఎక్కడుందో తెలియడం లేదు. ఇక ప్రైవేటైజేషన్ అయితే పరుగుపెడుతోంది. ప్రభుత్వ వ్యామోహం, ఇక ప్రజల వ్యామోహం వదిలివేయండి. ప్రభుత్వ వ్యామోహం ప్రైవెటైజేషన్ వైపు వెడుతోంది.

ఇక ఆరోగ్య విషయం చూసినట్లైతే, ఈ రోజు ప్రభుత్వ ఆసుపత్రులన్నీ కూడా మూలన పడిపోయే పరిస్థితి ఉంది. మరి ఆరోగ్య శ్రీ అని పేరు పెట్టి ప్రభుత్వ ఆసుపత్రులన్నిటినీ నిర్వీర్యం చేస్తున్నారు. దానికి ఇచ్చినటువంటి డబ్బు అంతా కూడా ప్రైవేటు ఆసుపత్రుల పరమై పోతున్నది ఇన్స్యూరెన్సు కంపెనీల ద్వారా. వారికిచ్చే డబ్బులో సగం అయినా సరే , ఇప్పుడు ప్రభుత్వ

హాస్పటల్సుకు ఇస్తే ఈ రోజు ప్రభుత్వ హాస్పటల్సు కూడా కార్పొరేట్ హాస్పటల్స్ లాగా తయారయి ఉండేవని నా ఆశ అధ్యక్షా.

అలాగే, ఈ రోజు ఎస్‌సి, ఎస్‌టి, బిసి, మైనారటీస్, వికలాంగుల సంక్షేమం ఇవన్నీ ఎక్కడికి పోయాయో తెలియదు. ఎన్నికల ముందు ఎన్నో హామీలు ఇచ్చారు. ఎన్నో బాటలన్నారు. గ్రామబాట, పల్లెబాట, పట్టణబాట ఇంకోబాట, ఇంకోబాట అన్నారు. ప్రజలను మరచిపోయిన బాట ఈ రోజు పట్టుకోవడం జరిగింది.

ఉద్యోగాలిస్తామని, సంవత్సరానికి కోటి ఉద్యోగాలిస్తామని ఎన్నికల ముందు ఆనాడు మీరు చెప్పారు. అది నమ్మి యువత అంతా బాగా ఆశపెట్టుకుంది. ఈ రోజు యువతకు ఉద్యోగాలు లేని పరిస్థితి, ఉపాధి లేని పరిస్థితి ఉంది.

ఇక రైతు విషయం చూస్తే వారికి కనీస మద్దతు ధరలు లేవు. అప్పులలో కూరుకు పోయినటువంటి ఈ రైతులు, ఆత్మహత్యలు చేసుకునేటువంటి పరిస్థితులు వచ్చాయి. ఈ రోజు 5 వేల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. ఏ ఒక్క రైతునూ ఆత్మహత్య చేసుకునే పరిస్థితి రానివ్వను అని, ఏ ఒక్క రైతూ కూడా ఆత్మహత్య చేసుకోకుండా కాపాడే బాధ్యత నాది అని ఆనాడు ఎన్నికల ముందు రాజశేఖర రెడ్డి గారు ఇచ్చిన హామీ ఏమవుతుందో అర్థం కానటువంటి పరిస్థితి ఇప్పుడు ఉంది.

చేనేత కార్మికుల ఆత్మహత్యలు విపరీతంగా పడిపోతున్నాయి. చివరకు ఈ రోజు విద్యార్థుల ఆత్మహత్యలు చాలా విపరీతంగా పెరిగిపోయే పరిస్థితి ఏర్పడింది. ప్రజలకు రక్షణ లేనటువంటి పరిస్థితి, యువతకు రక్షణ లేనటువంటి పరిస్థితి ఈ రోజు ఉంది. చివరకు ఈ రోజు ర్యాగింగ్‌ను అరికట్టలేక పోతున్నాము. ఆఫీసులలో అమ్మాయిలకు రక్షణ లేని పరిస్థితి మనకు ఉంది. పోలీసులకు వారు ఫిర్యాదు చేస్తే, వారు ఫిర్యాదులు తీసుకునే పరిస్థితి కూడా లేదు. అక్కడ కూడా వారికి రక్షణ లేదు. పోలీసులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడం మూలంగా విద్యార్థినులు కూడా ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితులు ఈ రోజు ఉన్నాయి. వారు హత్యలు చేసే పరిస్థితులు ఈ రోజు ఉన్నాయి. దీనికి బాధ్యత ఎవరు వహించాలి అని అడుగుతున్నాను అధ్యక్షా?

ఈ కరెంటుతో సాగు కారణంతో ఈ రోజు పోలీసు కాల్పులు చాలా ఎక్కువగా ఈ ఆంధ్ర ప్రదేశ్‌లో ఈ 4 ఏళ్లలో చోటు చేసుకున్నాయి. ఉగ్రవాదుల బాంబు పేలుళ్లతో మొత్తం హైదరాబాదు నగరం అంతా భయాందోళనలతో తల్లడిల్లే పరిస్థితులు ఈ రోజున్నాయి. అందువల్ల ఈ రోజు ప్రజలందరూ తమకు రక్షణ లేదనే పరిస్థితిలో ఉన్నారు. ఇటువంటి పరిపాలన చేస్తున్నటువంటి కాంగ్రెసు ప్రభుత్వం ఈ రోజు నైతిక బాధ్యత వహించాల్సి ఉందని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఇప్పుడు మదర్ థెరీసా గారు అన్నారు. If you want real peace, do not talk to your friends only. Talk to your enmies also" అని చెప్పారు. ఒక వేళ కాంగ్రెసు వారి పరిపాలనలో కాంగ్రెసు వారే స్నేహితులు వారికి. ఈ ప్రభుత్వానికి స్నేహితులు ఎవరంటే,

ముఖ్యమంత్రి గారు కాంగ్రెసు పార్టీకి ముఖ్యమంత్రి తప్ప, ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి కాదు. ప్రజలకు ముఖ్యమంత్రి కాదు, తెలుగుదేశం వారికి ముఖ్యమంత్రి కాదు.

(ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం)

ఈ రాష్ట్ర ప్రజలందరికీ ముఖ్యమంత్రి. మాకు కూడా ఆయనే ముఖ్యమంత్రి. కాదంటే చెప్పండి?

(అంతరాయం)

కనుక ఈ రోజు వారు ఎంత సేపటికీ నా కాంగ్రెసు వారికే ఇస్తాను, నా జెండా పట్టుకున్న వారికే ఇస్తాను. వారికే ఇస్తాను అని కాకుండా ...

( ట్రెజరీ బెంచ్‌ల నుంచి అంతరాయం )

వినండి ..... మీ తాలూకు ప్రత్యర్థులతో కూడా నీవు చక్కగా మాట్లాడితే , ప్రేమ పూర్వకంగా మాట్లాడితే, ప్రేమ పూర్వకమైన వాతావరణం ఏర్పడుతుంది.

( అంతరాయం )

అధ్యక్షా, నాకు రక్షణ కల్పించక పోతే నేను మాట్లాడలేను అధ్యక్షా. వీరిని ఎక్కడికైనా పంపించండి. ఎక్కడైనా సినిమా థియేటర్‌కు పంపిస్తే, అక్కడ బ్యాక్ గ్రౌండ్ మ్యూజిక్ వాయించుకుంటారు. అయ్యా అక్కడ మిమ్మల్ని ఇబ్బంది పెట్టేది ఏమైనా జరిగితే మీరు మాట్లాడినా అర్థం ఉంది. ప్రతి మాటకూ కూడా ఈ విధంగా బ్యాక్ గ్రౌండ్ మ్యూజికా? There should be some meaning.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి : ఆధ్యక్షా, వారు బ్యాక్‌గ్రౌండు మ్యూజిక్, బ్యాండ్ మేళం అంటున్నారు.

శ్రీ దాడి వీరభద్ర రావు : నేను బ్యాండ్‌మేళం అనలేదు.

( ట్రెజరీ బెంచీల నుంచి అంతరాయం!)

ఫిజికల్‌గా మాత్రం దాడి చెయ్యకండి, నేను చాలా బలహీనుడిని. నేషనల్ క్రైం రికార్డు బ్యూరో వారు నివేదిక సబ్మిట్ చేశారు 2006వ సంవత్సరానికి. స్పెసిఫిక్‌గా చెప్పమన్నారు కాబట్టి చెబుతున్నాను. ఆంధ్రప్రదేశ్‌లో .... ఎంత సేపూ కూడా మమ్మల్ని మీరు విమర్శిస్తారు. అంతకు ముందు మీరూ అన్నారు. ప్రజలకు మేము చేసిన విషయాలలో ప్రజలకు ఇష్టం లేని పనులు వాళ్ల అంగీకరించలేదు కాబట్టి, వారు మమ్మల్ని దింపేశారు. కాబట్టి మిమ్మల్ని పాయింట్ అవుట్ చేస్తున్నామని మీరు తెలుసుకోమని చెబుతున్నాను. మళ్లీ మీరు మేము చేసిన పనులే చేస్తామంటే , మీరు మొన్న చేశారు కదా? మేము కూడా చేస్తాము అనడం సరైంది కాదు కదా? మీలాగానే మేమూ చేస్తామని ఎన్నికల ముందు చెప్పలేకపోయారా? ఎన్నికల ముందు చంద్రబాబు నాయుడు గారు ఏమేమైతే చేశారో అవే మేమూ చేయబోతున్నామని ఎన్నికల ముందు రాజశేఖర రెడ్డి గారు ఎందుకు చెప్పలేదు? అధికారంలో ఉన్నటువంటి వారిని మేము పాయింటౌట్ చేస్తాము.

ఇప్పుడు ఆంధ్ర ప్రదేశ్‌లో ఫస్ట్ ప్లేస్‌లో డిసైడ్ చేసినవి 7 సబ్జెక్టులు. భారత దేశంలో మొత్తం మీద ఆంధ్ర ప్రదేశ్‌లో నెంబర్ వన్ ప్లేస్‌లో ఉన్న సబ్జెక్టులు ఏమిటంటే మహిళలపై

అత్యాచారాలు. మహిళలను అసభ్యంగా, అశ్లీలంగా చూపించడంలో నెంబర్ వన్. రాజకీయ హత్యలలో నెంబర్ వన్. భౌతికంగా జరిపే దాడులలో నెంబర్ వన్. వైట్ కాలర్ నేరాలలో నెంబర్ వన్. పిల్లలపై జరిగిన నేరాలలో నెంబర్ వన్. తీవ్ర వాదులలో కూడా భారత దేశంలో ఇది నెంబర్ వన్.

తర్వాత నెంబర్ 2 . రెండవ స్థానంలోకి వచ్చినవి 4 సబ్జెక్టులు. అవి ఆర్థిక నేరాలు సెకండ్ ప్లేస్ ఇన్‌ది కంట్రీ. యువత లైంగిక నేరాలు. వ్యభిచార గృహాలకు యువతులను విక్రయించడం, యువతులను కొనడం . పోలీసులపై ప్రజల ఫిర్యాదులు.

మ.12.10

ఆంధ్ర ప్రదేశ్‌లో మూడవ స్థానాన్ని పొందిన నేరములు నాలుగు ఉన్నాయి. అవి ఐ.పి.యస్ నేరాలు, ఆస్తుల విధ్వంసం, గిరిజనుల పై దాడులు, పోలీసు కాల్పులలో మృతి చెందిన వారి సంఖ్య. 4th placeలో మనం లేమెక్కడ. అయిదవ స్థానం ఏమిటంటే కిడ్నాప్స్. ఈ రోజు హైదరాబాదులో ఎక్కడ చూచినా కిడ్నాప్స్ విపరీతంగా పెరిగిపోయాయి. 5, 6 సంవత్సరాల పిల్లలను, ఎల్.కే.జి చదివే పిల్లలను, కిడ్నాప్ చేసి గొంతు పిసికి చంపేసి, నూతిలో పడవేసిన సందర్భాలు మనం న్యూస్ పేపర్లో చదువుతున్నాం. మన రాష్ట్రంలో పోలీసుల వైఖరిలో ఏ వాతావరణం వుందంటే. వారు అటానమస్‌గా, ఇండిపెండెంట్‌గా పనిచేసే విధానం చచ్చిపోయింది. They have become slaves to the ruling party. యం.ఎల్.ఎలు, మంత్రులు ఏమి చెపితే అది చేయడం. సాధారణ ప్రజలు FIR తీసుకొని అన్యాయం జరిగిందని వెళ్లితే. FIR రిజిస్ట్రేషన్ చేయడానికి కూడా MLA గారి చేత ఫోన్ చేయించి అగమనే పరిస్థితి ఈ రోజు ఎందుకు వచ్చింది? ఎందుకు ఇండిపెండెంట్‌గా వాళ్లను పనిచేయనివ్వడం లేదు? ఈ దేశంలో అందరూ తెలుగు దేశం వాళ్లు కాదు. అందరూ కాంగ్రెస్ వాళ్లూ కాదు. అందరూ కమ్యూనిస్టులు కాదు. ఏపార్టీకి సంబంధం లేని సాధారణ ప్రజలు 50 శాతం ఉంటారు. వాళ్లకు కూడా న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది. ప్రతివాడు మన దగ్గరకు రావాలనే పద్ధతిలో మనం వ్యవహరించకూడాదు. అలాగే అనేక మంది అధికారులకు పెన్షన్ రాలేదని, విన్నవించుకున్నందుకు అన్యాయంగా వారి పై 351, 352 కేసులు పెడుతున్నారు. నాకు అన్యాయం జరిగింది. రాజశేఖర్ రెడ్డిగారు ఇచ్చే పెన్షన్ నాకు రాలేదు. నేను పేదవాడిని అని అడిగితే, అడగడం కూడా తప్పేనేమో. దురదృష్టవశాత్తు, ఆ అధికారి యస్.సి, యస్.టి కులానికి చెందిన వ్యక్తి అయితే, యస్.సి, యస్.టి ఎట్రాసిటీ కేసులు పెడుతున్నారు. ఈ విధంగా పోలీసు స్టేషన్లు కాంగ్రెస్ పార్టీ కార్యాలయాలుగా పని చేసే పరిస్థితులు రావడం జరిగింది. యస్.ఐకి సి.ఐ సుపీరియర్ కాదు, సి.ఐకి యస్.పి సుపీరియర్ కాదు. అందరికీ సుపీరియర్‌లు కాంగ్రెస్ కార్యకర్తలు, యం.ఎల్.ఏలు సుపీరియర్లుగా ఈ రోజు రావడం జరిగింది. ఈ వేళ మహిళలకు, సామాన్యుడికి ఎంట్రీలేనటువంటి పరిస్థితులలో. మూడు తలల పులి గుర్తుకు, కాకి టోపీకి, కాకి డ్రెస్‌కు విలువ పోయిన పరిస్థితి వుంది. ఎంత దౌర్భాగ్యకరమైన పరిస్థితులు వచ్చాయో మనం అర్థం చేసుకోవలసిన అవసరం వుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారులు కొన్ని చోట్ల విజయవాడలోగాని, హైదరాబాద్‌లోగాని, విశాఖపట్నంలోగాని, రియల్ ఎస్టేట్ రంగంలో చాలా గ్యాంగ్స్ తయారైపోయి. ఆ రియల్ ఎస్టేట్ వ్యాపారులకు కూడా పోలీసులు బ్రోకర్లగా తయారైన పరిస్థితి వుంది. ఇక్కడ అన్యాయం జరుగుతుంది, న్యాయం చేయడని అడిగితే, యస్.పిలు కూడా ఏమిచేయలేని పరిస్థితులు, ఈ వేళ ఉన్నాయంటే లా అండ్ ఆర్డర్

ఏవిధంగా ఉందో గమనించాలి. అయేషా హత్య కేసు మనందరికీ తెలుసు రాష్ట్రంలో సంచలనం సృష్టించిన విషయం. అన్యాయంగా మంత్రిగారి పై రుద్దారు. వారు అన్నారు. నాకేమి సంబంధం లేదు, మీరు రుజువు చేయండి ఆత్మహత్య చేసుకుంటానని అటున్నారని, నాకు చాలా జాలేస్తుంది వారిపై. పోలీసులు చక్కగా ఎందుకు పని చేయలేకపోతున్నారు? పోలీసులు చక్కగా పనిచేయకపోవడం వలన మహిళా కమీషన్ నుంచి వచ్చి లాచి రెండు లెంపకాయ కొట్టారు దానిని నేను సమర్ధించడం లేదు. ఆ మాత్రం పని కూడా పోలీసులు చేయలేకపోయారు. వారిని పిలచి సరిగా మాటలాడలేకపోయారు, ఇంటరాగేషన్ చేయలేకపోయారు. ఒక నిజాన్ని రాబట్టలేకపోయారు. ఎందుకు రాబట్టలేకపోయారు. మంత్రిగారు అన్యాయంగా ఆరోపణలు ఎదుర్కోవలసిన పరిస్థితులు వస్తున్నాయంటే. పోలీసులకు కనీసం జాలి కూడా లేకుండా, వారి వృత్తి ధర్మాన్ని నిర్వహించకుండా ఉంటే. రాష్ట్రాన్ని ఎక్కడ తోసేస్తున్నారండి వీళ్లు? నిజమైన దోషులను వదిలివేసి, ఇలా ఎంతమందిని మూసేస్తారు. ఇలా ఎంతమంది గొడవపడేలా చేస్తారు? ఆ తల్లికి ఎక్స్‌గ్రేషియా ఇస్తామని ప్రభుత్వం చెపుతుంది. ఎవరికి కావాలి ఈ ఎక్స్‌గ్రేషియా. ఆ తల్లి చెపుతుంది, నాకు ఎక్స్‌గ్రేషియా వద్దు, రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియాను నాముందు పెట్టినా నాకక్కరలేదు. నా కూతురును చంపిన వారెవరో తెలుసుకోండి, వారిని శిక్షించండని చెపితే. ఈవేళ సి.బి.ఐకి ఎంక్వారీకి పంపిస్తారండి. Is it not shame on the part of the administration of Andhra Pradesh? ఈ వేళ మన పోలీసులు ఏమి చేస్తున్నారండి? మన పోలీసులేమి తెలివితక్కువ వాళ్లు కాదు. చాలా తెలివి కలిగిన వాళ్లు. అమెరికాలోని పోలీసులు క్రైమ్ జరిగిన 24 గంటలలో దోషులను పట్టుకోగలరు. అదే చైనాలో 12 గంటల లోపల దోషులను పట్టుకోగలను. ఆంధ్రప్రదేశ్‌లో క్రైమ్ జరగడానికి 24 గంటల ముందే పోలీసులకు తెలుస్తుంది. అటువంటి గొప్పవాళ్లు. How it is happening? మన పోలీసులు అసమర్ధులు, తెలివితక్కువ వాళ్లు కాదు, సమర్ధులు. కాని ఎక్కడ వీక్‌నెస్ ఉందో, కనుక్కోని సరి చేయాలి. అటానమస్‌గా పెట్టండి సుప్రీం కోర్టు ఆర్డర్ ఇచ్చింది. ఈ పోలీసు డిపార్టుమెంట్‌కు రిఫాంసు చేయండనే సుప్రీం కోర్టు ఆర్డర్ ఇవ్వడం జరిగింది. పోలీసు రిఫాంసును మీరు ఎంతవరకు అమలు పరచారు. ఒక యస్.ఐ మీరు చెప్పిన మాట వినకపోతే, ఫోన్ చేసి, ట్రాన్స్‌ఫర్ చేసేస్తున్నారు. ఇలాంటి పరిస్థితులలో నా పెళ్లాం, పిల్లలతో ఇక్కడే ఉండాలంటే, నేను తప్పని సరిగా వారు చెప్పినట్లు వినక తప్పదనే పరిస్థితి. ఎవరైనా ఇద్దరు తన్నుకున్నారంటే వారు ఏదో ఒక పార్టీకి సంబంధించి వుంటారు. కాని వారికి న్యాయం చేయమనండి. Let them work independently. కాబట్టి ఈ రోజు ఆంధ్ర ప్రదేశ్‌లో నేరాలు కూడా చాలా విపరీతంగా పెరిగిపోయిన పరిస్థితులున్నాయి. ఇటువంటి వాటినన్నింటిని కంట్రోల్ చేయవలసిన అవసరం వుంది. ప్రతి నిమిషానికి ఒక ఆస్థి తగాదా, ప్రతి 2 నిమిషాలకు ఒక దొంగ తనము, ప్రతి 3 నిమిషాలకు ఒక మహిళపై దౌర్జన్యం, ప్రతి 6 నిమిషాలకు ఒక దోపిడి, ప్రతి 8 నిమిషాలకు ఒక ఆర్థిక నేరము, ప్రతి 9 నిమిషాలకు మహిళపై గృహహింస, ప్రతి 10 నిమిషాలకు ఒక చీటింగ్, ప్రతి 15 నిమిషాలకు ఒక మహిళపై టీజింగ్, ప్రతి 16 నిమిషాలకు ఒక హత్య, ప్రతి 19 నిమిషాలకు హత్యా ప్రయత్నం, ప్రతి 20 నిమిషాలకు ఒక యస్.సిపై ధౌర్జ న్యం, ప్రతి 23 నిమిషాలకు ఒక కిడ్నాప్, ప్రతి 29 నివిషాలకు ఒక అత్యాచారం, ప్రతి 30 నిమిషాలకు ఒక దారి దోపిడి, ప్రతి 35 నివిషాలకు లైంగిక వేదింపు, ప్రతి 39 నిమిషాలకు ఒక criminal breach of trust, ప్రతి 77 నిమిషాలకు ఒక వరకట్నపు మరణం. ఇవి అన్నీ ఆంధ్ర ప్రదేశ్‌లో జరుగుతున్నాయి. అందుచేత ఈ విధంగా చూసినట్లయితే, తమ ద్వారా వారి దృష్టికి తీసుకొస్తున్నాను. దేశంలో రెడ్

లైట్ ఏరియాస్ ఏవైతే ఉన్నాయే, ఆ రెడ్ లైట్ ప్రాంతాలలో 25 శాతం మహిళలు ఆంధ్రప్రదేశ్‌కు చెందిన వారున్నారు. ఇవ్వాళ్ల ప్రభుత్వం మీ చేతులలో వుంది. మీరు సమర్థవంతంగా చేయగలరు. దీనిని ఆలోచన చేయవలసినదిగా కోరుతున్నాము. హైదరాబాద్‌లో ఉగ్రవాద కార్యాకలాపాలు విపరీతంగా పెరిగిపోయాయి. వాళ్లు ఇక్కడే కాపురం పెట్టే పరిస్థితులున్నాయని, కేంద్ర ఇంటెలిజెంట్ డిపార్టుమెంట్ వాళ్లు కూడా మీకు హెచ్చరికలు చేశారు. పార్లమెంట్‌పై దాడి చేసిన లష్కరేతోయిబా సంస్థ హైదరాబాద్ లోనే బ్రాంచ్ పెట్టిందనిచెప్పి, కేంద్ర మంత్రిగారు వార్నింగ్ ఇవ్వడం జరిగింది. ఇక్కడ జరిగిన అనేక బాంబు పేలుళ్లలో ఎంతోమంది చనిపోవడం జరిగింది. పటాన్‌చెరువు వద్ద, సరూర్ నగర్‌వద్ద, పోలీసు కంట్రోల్ రూమ్ వద్ద, ఓడియన్ థియేటర్‌లో, మలక్‌పేటలో, మక్కామసీదు వద్ద, లుంబినీ పార్కులో, గోకుల్ చాట్‌లో. ఈ ఉగ్రవాద చ ర్యలలో 43 మంది ప్రాణాలను కోల్పోయారంటే, మనం ఏవిధమైన చర్యలు తీసుకోవాలి. ఇంకా కొన్నికొన్ని థియేటర్లలో లోపలికి వెళ్లేటప్పుడు చూస్తే, ఇంకా సరైన రక్షణ కనిపించడం లేదు. అక్కడ భయమేసే పరిస్థితులు కనిపిస్తున్నాయి. ఏ సమయంలో ఏ థియేటర్లో ఏమి జరుగుతుందోనని భయపడే పరిస్థితి వుంది. మీరు ఎగ్జామిన్ చేయండి. ఏవిధంగా రక్షణ కల్పించాలో చూడండి. అదేవిధంగా, పెనుగొండలో సునీత నామినేషన్ వేస్తున్నప్పుడు పోలీసు కేసులు. తోటపల్లి రిజర్వాయర్ నిర్వాసితులు అందోళన చేస్తూవుంటే, రైతులపై కాల్పులు. పోలవరం రీహ్యాబిలిటేషన్ విషయంలో భద్రాచలంలో రైతులపై కాల్పులు. ముదిగొండ భూపోరాటంలో ఏడుగురు మృతి. మెదక్ జిల్లాలో రైతుని నక్సలైట్‌గా అనుమానించి కాల్చివేయడం. నేదురుమల్లి జనార్దన్ రెడ్డిగారి పై దాడి చేస్తే ముగ్గురు మృతిచెందడం జరిగింది. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, లా అండ్ ఆర్డర్‌ను ఏవిధంగా పనిచేయించాలనే విషయం ప్రభుత్వం ఆలోచించాల్సిన అవసరం వుంది. గతంలో ఎంతోమంది చనిపోయారు కాబట్టి, ఇప్పుడు కూడా చనిపోయినా ఫర్వాలేదని మీరనుకుంటే నేనేమిచేయలేను.

మ.12.20

మీడియాపై దాడులు. As you all know Media is considered as the Fourth Estate while three other Pillars of the Constitution are the Legislature, Executive and last but not the least the Judiciary, ఈ 4th estate పై దాడులు జరిపినటువంటి పరిస్థితులు ఈ వేళ ఏర్పడుతున్నాయి. విజయనగరంలో జడ్.పిలో న్యూస్ కవర్ చేస్తున్నటువంటి వారి మీద దాడి, జంగారెడ్డిగూడెంలో భూకబ్జా గురించి రాస్తే దాడి, అన్నవరంలో అవినీతి పనుల గురించి రాస్తే దాడి, కర్నూల్‌లో ఇందిరమ్మ గృహాలమీద రాస్తే దాడి, నల్గొండ నీటిపారుదల సమీక్ష గురించి రాస్తే దాడి, నెల్లూరు జిల్లాలో కోడి పందెంకి సంబంధించిన విషయాల గురించి రాస్తే దాడి, రాజమండ్రిలో ఇందరమ్మ ఇళ్లను గురించి రాస్తే దాడి, ఖమ్మంలో MPTCలు శిబిరానికి వస్తే దాడి, ఉర్దూ పేపర్ సియాసత్ ఎడిటర్ మీద దాడి, మాస్ కాపీయింగ్ పై రాస్తే దాడి, మెదక్ మెడికల్ కాలేజీలో లోపాలు రాస్తే దాడి, ఈ విధంగా పత్రికా విలేకరుల మీద దాడులు చేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. నేడు అమెరికాలో వాటర్ గేట్స్ స్కామ్ ఏదైతే వుందో దాన్ని ఆనాడు కూడా ఆనాటి ప్రెసిడెంటయిన నిక్సన్ 60% votes మెజారిటీతో గెలిచినటువంటి అధ్యక్షుడు. అది కేవలం మెజారిటీ, అటువంటి నిక్సన్ నామీద ప్రెస్ రాస్తుందా, I am honest and sincere అని ఈ ప్రెస్ నామీద రాస్తుందా చూస్తాను అని వార్నింగ్ ఇచ్చినటువంటి పరిస్థితులలో వాటర్ గేట్స్ స్కామ్‌ను వాళ్లు

చేస్తే, చివరికి ఆ నిక్సన్ House of representatives No confidence motion మూవ్ చేస్తే దానిని అప్రూవ్ చేసి సెనేట్‌కి పంపించారు. సెనేట్ ఫేస్ చేయలేక తన అత్యున్నతమైన పదవికి రాజీనామా చేయవలసిన పరిస్థితి ఏర్పడింది. ఎప్పుడు కూడా ప్రెస్ మీద మనకు confidence ఉండాలి, మన రాజ్యాంగం ఇచ్చినటువంటి స్వేచ్ఛ ప్రెస్ మీద ఉపయోగిస్తే పనికి రాదు. ప్రెస్‌కి కూడా మనం ఆర్డర్స్ జారీ చేసి మీరు అది రాయండి, ఇది రాయండి అని జి.ఓలు ఇస్తే – మళ్లీ మీరు విత్‌డ్రా చేసుకున్నారనుకోండి – ఇటువంటి వాటి వల్ల ప్రయోజనం లేదు. ఆవేళ ఎమర్జెన్సీ టైమ్‌లో ఉన్నటువంటి రోజులు కాదు . అట్టి పరిస్థితులలో కూడా ఈ రకంగా చేయడం జరిగింది . ఏదేమైనా ప్రెస్‌ని గౌరవిస్తున్నందుకు ధన్యవాదములు.

అధ్యక్షా అదే అమెరికాలో ప్రెసిడెంట్, పోలియో పేషంట్. ఆ పోలియో పేషంట్‌గా ఉండి నిలబడి, లేవలేని పరిస్థితులలో వీల్‌ఛైర్‌లోనే ఉండి పరిపాలన చేశాడు. కాని ఫిజికల్లీ హండిక్యాప్డ్ అనే విషయం అమెరికాకు కూడా చాలా కాలం వరకు తెలియదు, అంటే that credit goes to press . ఏనాడు కూడా అతని ఫోటోను పేపర్‌లో పబ్లిష్ చేయలేదు . ఎంతవరకూ, శరీర పై భాగాన్ని మాత్రమే తీసుకుని, ఆ విధంగా వాళ్లు సెల్ఫ్ రెగ్యులేషన్ చేసుకుని ఏది వ్రాయాలి, ఏది వ్రాయకూడదు ఏది చూపించాలి, అనేటటువంటిది వాళ్లకు వదిలిపెడితే వాళ్లే చేస్తారు. అంతే కాని, యజమానిని అగౌరపరచడం వల్ల లాభం లేదు . మరి ఆనాడు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ యజమాని రాంనాథ్ గోయంకా మీద ఆనాడు ఎమర్జెన్సీలో రాసినందుకు ఆయన సుమారు 200 ల ప్రాసిక్యూషన్స్ చేశారు. ఆయనను హరాస్‌మెంట్ చేయడం జరిగింది, దానివల్ల కేంద్ర ప్రభుత్వం దిగిపోయింది. అలాగే శ్రీరాం హిందూ యజమానిని జయలలితగారి గవర్నమెంటు హరాస్ చేశారు, జయలలితగారు నిలబడలేదు, అలాగే రామోజీరావు గారిని హరాస్ చేశారు, ఆంధ్రజ్యోతిలో అడ్వర్టయిజ్‌మెంట్‌లు ఇవ్వడం మానేశారు. కోర్టుకెళ్లి వారు పర్మిషన్ తెచ్చుకున్నారు, ఎందుకండీ ఇవన్నీ? Let the press be free and frank, వారికి సరైన విధానం ప్రవేశపెట్టాలి. ముఖ్యమంత్రిగారి తనయులు కూడా పేపర్లు పెడుతున్నారు. మరి ఆ పేపరు కూడా అందరికీ నిష్పక్షపాతంగా ఉండేలా చేస్తారని చెప్పి నేను ఆశిస్తున్నాను .

అధ్యక్షా, ప్రభుత్వం నిత్యావసర వస్తువుల ధరల గురించి పట్టించుకునేటటువంటి పరిస్థితుల్లో లేదు. ప్రజలు బజారులో తమకు వచ్చినటువంటి రాబడితో సంసారాన్ని నడపలేని పరిస్థితిలో ఉన్న విషయం మీ అందరికీ తెలుసు. ధరల్లో పెరుగుదల ఉంది, నిత్యావసర వస్తువుల ధరలు పెరిగిపోతున్నాయి, దానిని అరికట్టాల్సినబాధ్యత మీ మీద ఉంది. ఇసుక, సిమెంట్ మరియు ఇనుము ధరలు పెరిగిపోయాయి అన్ని రకాలుగా కూడా ఈ రాష్ట్ర ప్రజలు ఇబ్బందుల్లో ఉండే పరిస్థితులు దాపురిస్తున్నాయి. దీని గురించి ఆలోచన చేయాలి. అలాగని మన రాష్ట్ర ప్రభుత్వం సెపరేట్ కాదు కాని ఈ నాడు బంగారం ధర కూడ పద్నాలుగు వేల రూపాయలకు చేరింది, అన్నింటి తాలూకు ఈ ప్రభావం రాష్ట్ర ప్రభుత్వం మీద పడుతుంది. గతంలో వాజ్‌పేయ్‌గారు ఎన్నికల ప్రచారం కోసం వెళ్లినప్పుడు ఉల్లిపాయల ధరలు పెరిగిపోయాయి అని కేకలు వేస్తే ఉల్లిపాయలు నా ప్రభుత్వాన్ని ఓడిస్తాయా అని ఆయన అన్నారు . తర్వాత ఏమైంది ఆ ఉల్లిపాయల ధరల పెరుగుదలే ఆయన్ని ఓడించింది. అప్పుడు ఆయన చెప్పారు ఉల్లిపాయలు నన్ను ఓడిస్తాయని నేను అనుకోలేదు, ఊహించలేదు అని చెప్పడం జరిగింది . అందుకని ఈవేళ మీరు ఈ ధరల పెరుగుదల గురించి

తప్పనిసరిగా ఆలోచన చేయాలి, నిత్యావసర వస్తువుల ధరల్ని కంట్రోల్ చేయడానికి తగినటువంటి చర్యలు మీరందరు తీసుకోవాలి, ఈ ఫ్యూచర్ ట్రేడింగ్‌ని ఎలా అరికడదామని ఆలోచించాలి. మీరంతా మేధావులు కాబట్టి తగు చర్యలు తీసుకోవాలి. ఈ విషయమ్మై ఆలోచించవలసిన అవసరం ఎంతైనా వుంది . ధరల స్థిరీకరణ పై సరైన చర్యలు ఈ రాష్ట్ర ప్రభుత్వం తీసుకోకుంటే ఈ రాష్ట్ర ప్రజలు సాధారణ మధ్య తరగతి ప్రజలందరు కూడ బాధపడే పరిస్థితి ఏర్పడుతుందని మీకందిరికీ తెలియపరుస్తున్నాను.

ఈ వేళ దీపం పథకంలో కనెక్షన్స్ ఉన్నాయి, గ్యాస్ కనెక్షన్స్ ఉన్నాయి. ఈ వేళ అవి కూడా ప్రజలకు దొరకనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది, బ్లాక్ మార్కెట్‌లో అవి కూడా అయిదు వందల రూపాయలు ఇస్తేనే తప్ప దొరకని పరిస్థితి ఏర్పడుతుంది . దాని గురించి కూడా మీరు ఆలోచన చేయవలసిన అవసరం వుంది. దీనిని ఏ రకంగా రెగ్యులేట్ చేయాలి, దానిని సక్రమంగా ఉపయోగించుకోవలసి ఉంటుంది.

విద్యారంగం చూసినట్లయితే ఈవేళ పాఠశాలలు మూసివేసే పరిస్థితులు ఏర్పడుతున్నాయి. 1022 పాఠశాలలు మూసివేశారు, పది మందికంటే విద్యార్థులు తక్కువగా ఉన్నారని మూసివేయడం జరుగుతుంది. సాధారణ గ్రామాలు ఏమైతే ఉన్నాయో ప్రతి గ్రామానికి ఒక పాఠశాల పెట్టాలనే కాన్సెప్ట్ ఉంది, ఆ కాన్సెప్ట్ మీరు అమలు పరచండి. ఒక గ్రామంలో ఉండే చిన్న పిల్లవాడు పక్క గ్రామానికి వెళ్లి చదువుకోవడం అనేది ఇంకా ఈ కాలంలో కూడ మనం అనుమతించడం అంటే అది సరైంది కాదు.. ఏ గ్రామానికి ఆ గ్రామంలో ఉన్నటువంటి పాఠశాలలను తిరిగి విస్తరణ చేయండి, ఇంకా ఎక్కడైనా మేము మిస్ అయితే వాటిని కూడా మీరు గుర్తించి మీరు అక్కడ పెట్టాలి. అంతే కాకుండా ఈ వేళ ఒక గ్రామంలో పదిమంది కంటే తక్కువ విద్యార్థులు ఎందుకు ఉంటారన్న విషయం అది మనం గమనించవలసిన అవసరం ఉంది . మరి మనందరం కూడ కంపల్‌సరీ ఎడ్యుకేషన్ అనే విధానాన్ని ప్రవేశపెట్టాలి . ఆ విధంగా ప్రవేశపెడితేనే తప్ప ఈ రాష్ట్రంలో లిట్రసీ పెరిగే అవకాశం ఉంటుంది . అంతే కాకుండా చైనా అతి తక్కువ కాలంలో ఎంత అభివృద్ధి చెందిందంటే అందరికీ కంపల్‌సరీ లిట్రేచర్ అనే సిస్టమ్ తయారు చేశారు, ఎనాక్ట్‌మెంటు చేశారు. అంతే కాకుండా అక్కడ వాళ్ల తల్లిదండ్రులు వాళ్ల పిల్లలను గనుక వాళ్లు చదివించకపోతే, వాళ్లను శిక్షించేటటువంటి పరిస్థితి ఉంది. అటువంటి వారికి ప్రభుత్వం తాలూకు ఏ సబ్సిడీ కూడా వారికి అందకుండా రెస్ట్రిక్ట్ చేయడం జరుగుతుంది . అంతే కాకుండా ఇంకా 6, 600లకు పైగా పాఠశాలు మూసివేస్తామని అంటున్నారు. అది ఎంతవరకు నిజమో మీరే చెప్పాలి. కాబట్టి ఇవన్నీ కూడా లేకుండా చూడాలి . అలానే 1:30 students and teachers ratio పెట్టి మీరు ఒక స్కూలు తీసుకువెళ్లి మరో స్కూల్లో కలిపేస్తే ఆ 1:30 రేషియో పెరిగిపోతుంది, సంఖ్య పెరిగిపోతుంది, ఆ సంఖ్య మెయింటైన్ చేసే వీలు లేని పరిస్థితులు ఉన్నాయి. ఈ రోజు సుమారుగా 33,000 ఉపాధ్యాయ ఉద్యోగాలు ఖాళీగా ఉన్నాయి. వాటిని ఫిలప్ చేయనక్కరలేదు, ఊరికే వేరే స్కూళ్లలో మెర్జ్ చేస్తే ఇక టీచర్స్ నెసెసిటీ కూడ ఉండదు, కాబట్టి, ఈ లింక్ ఏమిటి ? ఉద్యోగాలు ఇవ్వకుండా చేయడం కోసం ఈ స్కూళ్లని తీసివేస్తున్నామా, లేక అదేమీ లేదా? లేక మెరిట్ ఏదైనా చేస్తున్నారా అన్నది మాకు తెలియదు .

మ.12.30.

దాని priorityని మీరు తరువాత ఇస్తారు. ఈ విధంగా మరి concept schools వచ్చాయి. ప్రైవేటైజేషను, ఎందుకండి? వాళ్లకు కూడా మీరు డబ్బు ఇస్తున్నారు. concept schools వస్తే వాళ్ల ప్రభుత్వ డబ్బుతో, ఏదైతే మార్కెటురేటు వుందో, లేదా concession rate ఇవ్వండి, ఇచ్చి ఒక స్థలం ఇవ్వండి, అంతే కాని మీరు కూడ డబ్బుఇచ్చి, ఆ డబ్బును మీరు కొంత వేసుకోవాలి, మేము కొంత ఇస్తాం అని ప్రైవేటు వారిని encourage చేసేటటువంటి విధానానికి దయచేసి స్వస్తి చెప్పండి, ఆ డబ్బేదో ప్రభుత్వ పాఠశాలలకే వినియోగించండి. ఆ పాఠశాలల అభివృద్ధి చేయడానికి ఉపయోగించండి. అంతే గాక విద్య, ఆరోగ్యం ఈ రెండువిషయాల్ని, దయచేసి మీరు ప్రవేటైజేషన్ చేయడానికి వీలు లేదని చెప్పి, మీ అందరికి, రాష్ట్ర ప్రభుత్వానికి, నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

హెల్త్‌ను కూడా ఆ రకంగా ఎట్టి పరిస్థితులో కూడా మీరు వేరే విధంగా ఆలోచనే చేసేటటువంటి విధానం లేకుండా ప్రవేటు రంగాన్ని అభివృద్ధి చేసేటటువంటి విధానానికి స్వస్థి చెప్పండి. ఆసుపత్రులేవైతే వున్నాయో చాలా దీన పరిస్థితుల్లో ఇవాళ వున్నాయి. ఆ పరిస్థితుల్లో ప్రజలందరు బాధపడే స్థితిలో వున్నారు. ఏదో మేము ఆరోగ్య శ్రీ పథకం పెట్టాము కాబట్టి, మీరు కార్పొరేట్ ఆసుపత్రుల్లో treatment తీసుకొండి అంటే అది కాదు. మీరు వున్నటువంటి ఆసుపత్రులను కూడా, ఇది సొంత బిడ్డ, అది అడాప్‌టెడ్. ఈ సొంత బిడ్డను కూడా కొంచెం జాగ్రత్తగా చూడాల్సినటువంటి పరిస్థితి వుంది. ఇది మన సొంతం . ఈ ఆస్థి ప్రభుత్వ ఆస్థి, ప్రభుత్వ ఆస్థిని నిర్వీర్యం చేయొద్దు, చాలా ఆసుపత్రులను చూసినట్లయితే వాళ్ల డాక్టర్లే గోల పెడుతున్నారు, ఏమయ్యా మీరు రావడం లేదంటే, పేషంట్లు రావడం లేదండి, మమ్ములను ఏమి చేయమంటారు అనేటటువంటి ప్రశ్నలు ఏర్పడుతున్నాయి. కాబట్టి ఆసుపత్రులను నిర్వీర్యం చేసే పరిస్థితిని మీరు తీసుకురావద్దు, వారికి తప్పని సరిగా తగినటువంటి గ్రాంట్లు ఇవ్వండి, వారికి ఏమైతే వున్నాయో, వారికి infrastructure ఇంకా రాలేదు. వాళ్లకు ఇవ్వాల్సిన సూదులు వున్నాయి. ఆధునీకమైన సూదులు కూడా use and throw వున్నటువంటి సిస్టమ్ కూడా implement చేయడం లేదు. మీరు జి.ఓ. లు ఇచ్చారు, కాని చేయకుండా పాత విధానం లోనే continue చేసి, ఎయిడ్స్ వచ్చే పరిస్థితి వుంది.

(అంతరాయం )

మిస్టర్ ఛైర్మన్ : మినిస్టర్ గారు మాట్లాడతారు.

శ్రీ బి. సత్యనారాయణ : అధ్యక్షా, వీరభద్రారావు గారు, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే దాని మీద వారు మాట్లాడుతున్నారు. వారిచ్చిన ప్రసంగానికి సంబంధించిన subject మాట్లాడితే బాగుండేది. సరే వారెక్కడో పార్టీ ఆఫీసు నుంచి తీసుకువచ్చిన డ్రాఫ్టింగ్ చదువుతున్నారు, చదువనీయండి, అవుతుంది, ఇంకో పది నిమిషాలు కాని. వాస్తవాలు చెప్పాలి. అభివృద్ధిని గురించి మాట్లాడుతున్నపుడు అసలు ప్రభుత్వ ఆసుపత్రులు పూర్తిగా నిర్వీర్యమైనటువంటి విషయాలు వారు చెబుతున్నారు. వారు అధికారం కోల్పోయెనాటికి ఈ రాష్ట్రములో అసలు ఎన్ని ఆసుపత్రులున్నాయి? మినిమమ్ 20 శాతం కంటే ఎక్కువ మంది ఏ అసుపత్రులోనైనా డాక్టర్లుగాని, నర్సులు గాని వున్నారా, ఆ విషయం వాస్తవం కాదా, అది మీరు ఒప్పుకోక తప్పదు అది. కాని అవన్ని మర్చిపోయారు. ఇవాళ, మేము అధికారం లోకి వచ్చిన తరువాత, ఇంతకు మునుపు శ్రీ రోశయ్య

గారు పోర్టు పోలియో నిర్వహించినపుడు గ్రామ, గ్రామానికి డాక్టర్లను appoint చేసినాం . వెయ్యి మంది డాక్టర్లను ఒకేసారి రిక్రూట్‌మెంట్ ఇప్పించాం . ఆ విషయాన్ని గురించి చెప్పమనండి. ఇవన్ని మరచి పోయి, ఊరికే ఏదో ఆరోగ్య శ్రీ పథకాన్ని కార్పోరేటు ఆసుపత్రులకు ఇచ్చారు అని చెప్పడం బావ్యం కాదు. ఆరోగ్య శ్రీ పథకం ఎందుకు పెట్టారు అధ్యక్షా, ఏదైతే ధనవంతునికి లక్ష రూపాయలతో కార్పోరేట్ అసుపత్రుల్లో ఆపరేషన్ చేసుకోవడానికి అవకాశాలు వున్నాయో, పేదవానికి ఆ అవకాశం దొరక్కపోతే, ఆ పేదవానికి కూడా ధనవంతునితో సరి సమానంగా వుండాలి, బాగుండాలి, అవకాశం లేక చనిపోకూడదు అని, ఎంతో మంచి ఉద్దేశంతో ఆ కార్యక్రమాన్ని పెడితే, వీళ్లు అవి అన్ని మరచి పోయారు. ఇవాళ వచ్చి ఏదో దయ్యాలు వేదాలు వల్లిస్తున్నట్లు వచ్చి వారు మాట్లాడుతుంటే, ఇది ఏమన్నా సమంజసంగా వుందా, వీరభద్రారావుగారు, మీరు కూడా ఇంతకు ముందు మంత్రిగా పనిచేశారు. అంతకు ముందు ఇవన్నీ జ్ఞాపకం రాకా లేదా ఇవాళ వచ్చి అటు ప్రక్క కూర్చునాం కదా, ఏదో బురదచల్లితే వాళ్లే తుడుచుకుంటారు అనా? ఇందాక పత్రికల గురించి మాట్లాడుతున్నారు, ఓ.కే. నేను కాదనలేదు. పత్రికల గురించి మాట్లాడుతున్న వ్యక్తి, అదే మొన్న మొన్న వారి శాసన సభ్యుడు, ప్రకాశం జిల్లాల్లో బలరాం కృష్ణ మూర్తి గారు పత్రికా విలేఖరి పై దాడి చేశారు. ఎందుకు వారంత బాయ్‌కాట్ చేశారు. ఆ విషయాన్ని కూడా వారు చెప్పాలి కదా, వారికి కూడా పాఠాలు చెప్పాలి కదా, వారు చేస్తే మంచి, ఎదుటి వాళ్లు చేస్తే అది చెడ్డ, అది ఏమి న్యాయమంటారండి. కాబట్టి దయచేసి వీరభద్రా రావు గారు మాట్లాడేటప్పుడు వాస్తవం మాట్లాడడానికి try చేయండి.

(అంతరాయం)

మిస్టర్ ఛైర్మన్: Continue, continue. Veerabhadra Rao garu please continue.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఈ మధ్య నేను గమనించిందేంటంటే గౌరవ రోశయ్య గారి లాంటి వారు తప్ప మంత్రులు ఏమి చేస్తున్నారంటే ప్రశ్నలు మమ్ములను అడుగుతున్నారు. ప్రశ్నలు మమ్ములను అడిగి, వారు సమాధానం చెప్పాల్సినటువంటి వ్యక్తులుగా మరిచిపోయి, మమ్ములను సమాధానం చెప్పాల్సినటువంటి వ్యక్తుల క్రింద మాట్లాడుతున్నారు.ఒక సంవత్సరం పోతే, మేము సమాధానం చెప్పేటటువంటి స్థానాలోకి వస్తాం, మీరు ప్రశ్నలు అడిగే స్థానంలోని వద్దురు కాని, మరేమి పర్వాలేదు.

(అంతరాయం)

తరువాత, రేపు మనకు ఏమైతే వున్నాయో, మనకు ఉపాధి, నిరుద్యోగం, మరి ఇది కూడా చాలా ఆశించారు, ఉపాధి కావాలని కోరారు,ఇవాళ ఉన్నవాళ్లు డబ్బులు కట్టారు, తరువాత వారికి భూమికి కేటాయిస్తున్నారు. భూములుకేటాయించిన తరువాత వారు పరిశ్రమలు పెట్టడం లేదు. చాలా concession రేట్లకి భూములు రూపాయికి కూడా ఇచ్చినటువంటి పరిస్థితులున్నాయి. వారు పరిశ్రమలు పెట్టడం లేదు. తిరిగి ఆ కండీషన్స్ వైలేట్ చేసినందుకు, వారినుండి తిరిగి ఆ భూముల్ని రాబట్టుకున్నారు అని గతం లో చాలా సార్లు అడిగాం, చర్యలు తీసుకున్నారా అని అడిగాం,దాని మీద చర్య తీసుకోవాలి. తరువాత ఉద్యోగాలిస్తాం ఎకరానికి ఇంత చొప్పున ఇన్ని ఉద్యోగాలిస్తామని చెప్పారు, ఆవిధంగా ఎంత మందికి ఉద్యోగాలిచ్చారు. ఇవన్ని మేము పేపర్లో చదవటమే, మరి ముఖ్యమంత్రి గారు కూడా కోపపడ్డారట అధికారులను పిలిపించి, ఏమిటి, ఎంత మందికి ఉద్యోగాలిచ్చారు, ఈ

రకంగా ఉద్యోగాలివ్వకపోతే ఎలాగా అని చెప్పి, కాని దాని మీద చర్య తీసుకోవాలి. ఈ భూములు కూడా ఎవరికైతే ఇచ్చేస్తున్నారో, వారు పరిశ్రమలను పెట్టి ఉద్యోగాలిస్తే, పర్‌పస్ సర్వ్ అవుతుంది. కనీసం అది కూడా లేకుండా, ఆ భూములను ఏదో రియల్ ఎస్టేట్ వ్యాపారానికి దాచుకుందామనటువంటి పరిస్థితుల్లో వుంటే దానిమీద చర్యలు తీసుకోవాలని కూడా కోరుతున్నాం . తప్పని సరిగా, ఆ రూల్స్‌ని violate చేసినటువంటి వారు పరిశ్రమలు పెట్టలేకపోతే వారి భూములను క్యాన్సల్ చేయండి. ఒకవేళ పరిశ్రమలు పెట్టి ఉద్యోగాలివ్వకపోతే, వారి మీద కూడా చర్య తీసుకోనవలసిందిగా మేము కోరుతున్నాం .ఆలాగానే ఇవాళ అధికారంలోని వచ్చిన తర్వాత, అనేక రకాలుగా అనేక మంది నాలుగు సంవత్సరాలలో నైనా ఉద్యోగాలిస్తారనే ఆశతో వున్నారు. వారందరికి కూడా మీరు ఆశ కల్పించారు కాబట్టి ఒక్కొక్కటిగా అన్ని డిపార్టుమెంట్లలో వెరిఫై చేసి, అన్ని రకాలుగా వారికి ఖాళీలైతే ఏమివున్నాయో, అన్నింటిలో వారిని ఉద్యోగాల్లో ఇచ్చే చర్యలు తీసుకోకపోతే మాత్రం, చాలా మరి అసహనానికి గురి అయ్యే పరిస్థితివస్తుంది. అయితే ఇక్కడ వున్నటువంటి అందరూ కూడా, అధికారంలో వున్నటువంటి వారు, వెంటనే వారికి ఉద్యోగాలిస్తామని చెప్పడం జరిగింది. ఉద్యోగాలివ్వకపోవడం సరి కదా, వచ్చిన తరువాత ఉద్యోగాల్లో వున్నటువంటి వారికి తొలగించడం కూడా జరిగింది. ఏ కారాణాల వల్ల, వారిని తొలగించేటటువంటి పరిస్థితి కలిగింది. సుమారుగా 1,70,000 ప్రభుత్వ పోస్టులను రద్దు చేసినట్లుగా సమాచారం వుంది. మరి అధికారం వచ్చినటువంటి ఆరు నెలల్లోనే రెండున్నరలక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని ఆనాడు మీరు హామీ ఇచ్చారు. కాని 7,357 మంది యం .పి .ఇ.ఓ .లని మీరు తొలగించారు. అలాగే కమర్షియల్ టాక్స్ డిపార్టుమెంటులో 150 పోస్టులను మీరు రద్దు చేయడం జరిగింది. హౌసింగ్ బోర్డులోనూ, సాగునీటి శాఖలోనూ, మానవ అభివృద్ధిలోనూ, ఈ రకంగా చేయడం జరిగింది. కనీసం వాళ్లందరికి, యువతకి ఉపాధి కల్పించడానికి తగిన ఫండ్స్‌ని రిలీజ్ చేయడంలో కూడా మీరు విఫలం అయ్యారని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అందుచేత కనీసం ఉపాధి కల్పించడానికి కూడా మీరు చర్యలు తీసుకోవాలి. ఇవాళ చాలా సంతోషం, అధ్యక్షుల వారు మరి మాకు ఇవ్వాల్సినటువంటి సమయం పావు గంట ముందు తగ్గించారు. మళ్లీ తరువాత ఎప్పుడో ఏదో ఒక అకేషన్ వస్తుంది. కొంచెం రికవర్ చేయిస్తారని చెప్పేసి ఆశిస్తూ, నేను ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసేది ఏంటంటే ఎప్పుడు కూడా జనం మిమ్ములను నమ్మారు. నమ్మి ఇవాల్టికి ఇంకో సంవత్సరం వుంటారు కదా అని నమ్ముతున్నారు. మరి ఇంకా ముందస్తుగానే ఎన్నికలంటున్నారు, రేపు బడ్జెటులో రోశయ్య గారు చాలా మంచి కార్యక్రమాలు పెడతారని ఆశిస్తున్నాను. చాలా సంతోషం. కాని ఇప్పుడైన వున్న పది రోజులైన సరే మీరిచ్చినటువంటి హామీలను నిలబెట్టుకోవడానికి, ఈ రాష్ట్రములో ప్రస్తుతం వున్నటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కూడా విఫలం అయినాయి. అందరూ ఇబ్బందులు పడే పరిస్థితి వస్తుంది. నిధులు విడుదల చేయడంలేదు. స్టూడెంట్స్‌కు స్కాలర్‌షిపులు రావడం లేదు. ఇవన్నీ ప్రాక్టికల్‌గా ఆలోచన చేయండి. వీటినన్నింటిని కూడా రెక్టిఫై చేసి తగినటువంటి చర్యలు తీసుకుంటమని ముఖ్యమంత్రి గారు మొన్న అన్నారు.

మ. 12.40

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అధ్యక్షా, రాష్ట్ర శాసన మండలి ఆవిర్భవించేక మొదటిసారి గవ ర్నరు ప్రసంగం మీద చర్చ చేస్తున్నాము. అధ్యక్షా, మీరు మాకు కౌన్సిల్ ఛైర్మన్. నా పక్కన కూర్చు

న్నది లీడర్ ఆఫ్ ద అపోజిషన్ వీరభద్రరావు గారు. I expect there should be a leader for this House. పార్లమెంటరీ సాంప్రదాయాలలో లోక్‌సభకు గాని, రాజ్యసభకు గాని, ఎక్కడికక్కడ వారి వారి లీడర్సు ఉంటారు. ఇక్కడ కూడా వారి మంత్రి వర్గం ద్వారా భర్తీ చేసే లీడర్‌ని పెడతారా లేకపోతే, ఉన్న వాళ్లలో ఎన్నుకుని లీడర్ని పెట్టుకుంటారా తెలియదు.

మిస్టర్ ఛైర్మన్ : ముఖ్యమంత్రి గారిని లీడరాఫ్ ద హౌస్‌గా యాక్సెప్ట్ చేశారు. I expect that everybody accepts it.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : గతంలో సెషన్ జరిగింది అంటే, వారం పది రోజులు జరిగింది. మా లాంటి వాళ్లం పబ్లిక్‌గా మా అభిప్రాయం చెబితేనే బాగుంటుందని. ఈ హౌస్ పాలకపక్షం తన నాయకుడిని ప్రతిపాదిస్తే అప్పుడప్పుడు ఇబ్బంది వస్తోంది. ఎవరు సస్పెన్షన్‌కి మూవ్ చేయాలనేది కూడా వస్తోంది. రోశయ్య గారు వస్తే తప్ప ఆ సమస్య పరిష్కారం కావడం లేదు. ఆయన వస్తే గాని క్లారిటీ రావడం లేదు. ఆయన వస్తే సంబాళించి చెప్పగలుగుతారు. ముఖ్యమంత్రి గారి తర్వాత బాధ్య తలు వారికి అప్పజెబుతున్నారు. లేకపోతే ఇబ్బందులు వస్తున్నాయి. ఈ సమస్యను మీ ద్వారా ప్రభు త్వానికి నివేదిస్తున్నాను. నిన్న అక్కడ ముఖ్యమంత్రి గారు రాష్ట్రం ఎదుర్కొనే సమస్య మీద తమ అభి ప్రాయాలను వెల్లడించారు. నాకైతే ఆయన ఎందుకు డిబేట్‌లో పాల్గొన్నారో, అక్కడి పరిస్థితులేమిటో నాకు తెలియదు. అనవసరంగా చర్చలోకి లాగబడ్డారేమో, అనవసరంగా జోక్యం చేసుకున్నారేమో నని నాకనిపించింది. తెలంగాణా సమస్య కింద ఎవరి అభిప్రాయాలు వారు చెప్పుకోవచ్చు స్వేచ్ఛగా. ఎవరి పార్టీలో వాళ్లు చర్చించుకోవచ్చు. ప్రత్యేకించి తెలంగాణా అంశం మీద ముఖ్యమంత్రి గారు కాశ్మీరు లాగా అవుతుందని అన్నారు.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

ఈ ప్రాంతం ఎవరికో అప్పజెబుతామన్నారు, నక్సలైట్సుకి అని. తెలంగాణా ప్రాంతంలో నక్స లిజం ఉన్న మాట వాస్తవమే. నల్లమల అడవుల్లో కూడా ఉంది. శ్రీకాకుళంలో ఉంది. పెద్ద రాష్ట్రం అయితే లేదనడానికి లేదు, బీహార్లో ఉంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పెద్ద రాష్ట్రంగా ఉన్నపుడే గత 30 ఏళ్ల నుంచి ఈ సమస్య వచ్చి కూర్చుంది. పెద్ద రాష్ట్రమా, చిన్న రాష్ట్రమా, విడిపోతే వస్తుందా, కలిసుంటే రాదా అనే అంశాల జోలికి పోకుండా వారి బాధ్యత రీత్యా న్యాయం కాదని అనుకుంటున్నాము. పైగా 2004 ఎన్నికలలో కాంగ్రెసు పార్టీ వారి హైకమేండ్ యొక్క అనుమతితో ప్రత్యేక రాష్ట్రం కావాలని కోరు కుంటున్న టిఆర్ఎస్ తో ఎన్నికల సర్దుబాటు ఒప్పందం పెట్టుకున్నారు.

(ట్రెజరీ బెంచీల నుంచి అభ్యంతరాలు)

ఆయన ఈ విధంగా చెప్పకుండా ఉండాల్సింది. రాష్ట్రం అంతా సీరియస్‌గా చర్చిస్తూ వుంటే, గవర్నరు గారి నివేదికలో ఉంటే మంచిది.

శ్రీ కె.ఎల్. దుర్గేష్ ప్రసాద్ : గవర్నరు ప్రసంగం గురించి మాట్లాడాలి. నిన్నటి ప్రసంగం గురించి కాదు.

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : మళ్లీ వివరణ ఇవ్వడానికి అవకాశం ఉందండి. రోశయ్య గారు న్నారు. ఈ అంశమే ఎత్తడానికి వీల్లేదంటే, నాకు తెలిసినంత వరకూ 15-16 సంవత్సరాలు సభ్యుడిగా ఉన్నాను. నేననేది, ఆయన అందులోకి లాగబడ్డాడేమో, ఒక వేళ టెంప్ట్ అయ్యాడేమో.

2004 లో సర్దుబాటు చేసుకున్నపుడు, ప్రత్యేక తెలంగాణా కావాలనే పార్టీతో ఎన్నికలలో కలిసి పోటీ చేసి, గెలిచారు. మేము కూడా సర్దుబాటు చేసుకున్నాం. ఎస్. మేము, కాంగ్రెసు, సిపిఎం, టిఆర్ ఎస్ కలిసి పోటీ చేశాం. వారు మా మీద పోటీ చేశారు. కాంగ్రెసు మీద పోటీ పెట్టలేదు. ఇప్పుడా ప్రశ్న అవసరం లేదు. ఆ బ్యాక్‌గ్రౌండులో దానికి కట్టుబడి ఉండవచ్చు, ఇప్పుడు విడిపోయారు కాబట్టి వేరే విధంగా చెప్పుకున్నా అభ్యంతరం లేదు. ఆనాడు ఎన్నికలలో సర్దుబాటును మీ హైకమాండు అంగీకరించింది. అన్ని పార్టీలు మిత్ర పక్షాలుగా ఏర్పడ్డాము. ఆ నాడు తెలుగుదేశం పార్టీని ఓడించా లని భావించాము మేము. ప్రపంచ బ్యాంకుకు మరీ దాసోహం అన్నారు చంద్రబాబు నాయుడు గారు ఆనాడు. ఏ ఇజం లేదు, టూరిజం తప్ప, క్యాపిటలిజం లేదు, సోషలిజం లేదు. అంతా ఐటి అనే దానిలో పోతా వున్నారు. ప్రధానంగా ఆయన బిజెపితో సర్దుబాటు చేసుకున్నారు. అది ఒక లక్ష్మణ రేఖ అయిపోయింది మాకు. అప్పుడు ఫస్టు టైము దేశ రాజధానిలో చర్చ చేసి, ఇతర రాష్ట్రాలలో అనుస రించాల్సిన ఎత్తుగడలూ అన్ని చర్చించడం జరిగింది. ఈ దేశంలో సెక్యులరిజాన్ని కాపాడటానికి కేంద్ర ప్రభుత్వాన్ని బలపరచడానికి అంగికరించాము. కాంగ్రెస్‌తో సర్దుబాటుకు అంగీకరించాము. ఆనాడు అందరం కలిసి అంగీకరించిన ఒక అంశానికి సంబంధించి వారి అభిప్రాయాన్ని ఈనాడు తెలి యజేయడం ద్వారా ఇది జరిగితే అవుతుంది. ఒప్పందం చేసుకునేటప్పుడు మా పార్టీకుండే పరిమి తులు వుంటాయి. ఆ అంశాన్ని కూడా మీ ద్వారా ప్రభుత్వానికి చెప్పదలచుకున్నాను.

గాంధియన్ వే లో వారికి చాలా క్లోజ్‌గా లేకపోయినా తివారీ గారి బ్యాక్ గ్రౌండ్ తెలుసు. నాలుగు సార్లు ఉత్తర ప్రదేశ్‌కు ముఖ్యమంత్రి గా వున్నారు. ఇప్పుడు మనకు గవర్నరుగా వచ్చారు. లెగసీ ఆఫ్ పండిట్ నెహ్రూ, ఆ కాలం నుంచి ఉన్నారు. వారి ఫ్యామిలీతో, ఇందిరాగాంధీ గారితో కలిసి రాజకీయాలలో పని చేశారు. వారు ఈ రోజు గవర్నరుగా వచ్చి, గాంధియన్ సిద్ధాంతం గురించి చెప్పారు. చాలా సంతోషం. ఒక ఫ్రీడం ఫైటర్‌గా పెద్ద మనిషి మనకు గవర్నరుగా వచ్చినందుకు నా సంతోషాన్ని వ్యక్తం చేశాను. వారి ద్వారా ప్రజల కంటి నీళ్లు తుడవటం ప్రధానమైన అంశం.

మ. 12.50

గాంధీ, నెహ్రూ గారు కోరుకున్నారు. గాంధీగారు కోరుకున్న మార్గంలో ఈ రాష్ట్రాన్ని పరిపా లన చేయడానికి ప్రయత్నిస్తారా? ఉదాహరణకు మద్యపాన నిషేధాన్ని ఆయన కోరుకున్నారు. అటు వంటి వాటి విషయాల జోలికి ఆయన ప్రసంగంలో పోలేదు. ప్రతి గ్రామ సీమల్లో ఊహించలేని విధంగా నాటుసారా, కాపు సారా వ్యాపారం జరుగుతోంది. గతంలో, త్రాగుబోతు ఎవరికైనా అడ్డు వస్తానేమో అని తప్పుకొనే వాడు. నేడు త్రాగని వాడు తప్పుకోవాల్సిన అవసరం వస్తోంది. మద్యపానం విపరీ తంగా పెరిగింది. మహిళలు తన్నులు తింటున్నారు. సాయంత్రం వేళల్లో బజారులో తిరుగలేకపోతు న్నారు. బెల్ట్‌షాప్‌లు పెరుగుతున్నాయి.

మిస్టర్ ఛైర్మన్ : మద్యపాన నిషేధ ప్రచార సమితి ఉంది.

శ్రీ డి. రామిరెడ్డి : ఆ ప్రచార సమితి సభ్యులు త్రాగకుండా ఉంటే అదే మంచిది.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అలా తాగే వారు లేరు. మద్యపానాన్ని ప్రోత్సహిస్తూ, బెల్ట్ షాప్స్ పెట్టుకొంటూ దాని ద్వారా ఎక్సైజ్, రెవెన్యూ పది వేల కోట్లపైన ఎక్సైజ్ ద్వారా ఆదాయం ప్రభుత్వానికి వస్తున్నది. రామ రాజ్యం కావాలని, గ్రామ స్వరాజ్యం కావాలని గాంధీ గారు కోరుకున్నారు. గవర్నర్ గారి ప్రసంగంలో, తివారి గారి లాంటి స్వాతంత్ర్య సమరయోధుల ద్వారా చేయించే ప్రసంగంలో గ్రామ స్వరాజ్యం గానీ, గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి పైన గానీ దృష్టి పెట్టుకోకుండా, ఏదో ఒక మోజులో.... నిన్న వరకు వారు మోజు పడ్డారు, నేడు వీరు మోజు పడుతున్నారు. వారి ఆలోచన చదివి వినిపిస్తాను.

సోషల్, ఫిజికల్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని ఏర్పాటు చేయాలని, రాష్ట్రంలో అత్యంత ప్రధానమైన అనేక అంశాలు, మనల్ని వేదిస్తున్న వారు, బాధ్యత వహించి సమాధానం చెప్పాలి. ప్రతి జిల్లాలో నాలుగు లైన్ల రోడ్డు కావాలి. అటువంటి రోడ్డు వస్తే అందరికీ సంతోషమే. ఈ రాష్ట్రాభివృద్ధి కావాలనే కోరుతున్నాను. కాని ప్రతి జిల్లాలో అటువంటి రోడ్లు, ప్రతి జిల్లాలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి, ప్రతి జిల్లాలో యూనివర్శిటీ, ప్రతి జిల్లాలో ఎయిర్ పోర్టు, అలాగే కోస్టల్ జిల్లాలో హార్బర్స్ ఉండాలని, త్రీస్టార్, ఫోర్ స్టార్ హోటళ్లు తదితర అంశాలు చాలా చెప్పారు. ఇవన్నీ ఈనాడు ఉన్న సమాజంలోని ఉన్నత వర్గాలకు, గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న నూటికి 70 మంది పేద ప్రజలు, కష్టపడే ఆర్టిజాన్స్, గిరిజనులు, హరిజనులు, దళితులు ఇతర బడుగు బలహీన వర్గాల వారు అంతా ఉపయోగించుకొనేవి ఇవి కావు. ఇంకా ఉన్నతమైన సమాజాన్ని వారు ఎక్స్‌పెక్ట్ చెసినట్లు కనిపిస్తోంది. ఆ సమస్యలకే అత్యంత ప్రాధాన్యత ఇచ్చారు. ఎయిర్‌పోర్టు, భవిష్యతులో ఫైవ్ స్టార్ హోటళ్లు, క్లబ్బులు.... ఇవన్నీ హైటెక్ సిటీ వైపు సాయంత్రం వెళ్లి చూస్తే తెలుస్తోంది. అదేదో దాన్ని అగౌరావపరచాలని నేను చెప్పడం కాదు. సమాజం ఎటుపోతోంది. ఈ గ్లోబలైజేషన్ ద్వారా మంచిచే జరుగుతోంది, అలాగే చెడూ జరుగుతోంది. చెడుని తీసివేయాల్సిన అవసరం ఉంది. ఆకలి అయ్యే వాడి ఆకలి తీర్చడానికి ప్రయత్నం చేయాలి. పేదరికానికి, పరిష్కారమార్గం అందరికి చదువు 2015 వరకు పెట్టారు. ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్య అన్నారు. అందరం కలిసి 20 వ శతాబ్దానికల్లా చేద్దామన్నారు. 21వ శతాబ్దంలో ఏడెనిమిది సంవత్సరాలు గడిచిపోయినా ఇంకా అందరికి ప్రాథమిక విద్యను అందించడానికి మరో ఎనిమిది సంవత్సరాలు పట్టేట్లు ఉంది. కారణమేమైనా గానీ అది అమలు జరగడం లేదు. ఇంకా ఎన్ని సంవత్సరాలు పడుతుందో. దీనికి పరిష్కారమార్గం చూడాలి. మంచినిటి విషయానికి వస్తే, పది సంవత్సరాల క్రితం రైల్లో వెళుతూ స్టేషన్‌లో మంచినీరు పట్టుకొనే వారం. నేడు మంచినీటి వ్యాపారం కోట్లాది రూపాయలకు పైగా జరుగుతోంది. ఎప్పుడు త్రాగే మంచినీటిని అందరికీ ఇవ్వగల్గుతాము. కడుపు నిండా పౌష్టికాహారం ఇవ్వగల్గుతాం. పని చేసుకోడానికి గ్యారెంటి ఇవ్వగల్గుతామా అనే విషయాలను ఆలోచించాలి. దానికి బదులు, ఈ అఫ్లూయెంట్ క్లాస్ కోసం, భవిష్యత్తు అవసరాలు దృష్టిలో పెట్టుకొని అటు పోవాలని వారికి ఉంది. తెలుగుదేశం పార్టీ వారికి ఏ పరిస్థితి వచ్చిందో గతంలో మనం చూశాము. ఏ ఇజం లేదని, వ్యవసాయం దండగ అని ఒకప్పుడు అన్నారు. పోనీ అన్నట్లు ప్రచారం జరిగింది. మనం ఇప్పుడు ఎటువైపు ప్రయాణం చేస్తున్నాము. నేషనల్ హై వే, స్టేట్ హైవే, డిస్ట్రిక్ట్ హై వే ల మీదుగా వెళుతుంటే ,

వాటి ప్రక్కల్లో రాళ్లు వేసి ప్లాట్ చేస్తున్నారు. ఇదే పరిస్థితి మొత్తం రాష్ట్రమంతా ఉంది. ఇది ఒక బూమ్ లాగా వచ్చింది. మా పొలాలకు ఇంత వ్యాల్యూ వచ్చిందని కొంత మంది సంతోషిస్తున్నారు. గతంలో ఇల్లు స్థలం కొనడానికి అవకాశం ఉండేది. ఈ రోజు కొనగల్గుతామా. హైదరాబాద్ లో కొనలేరు. జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో కొనలేరు. ఇంటి స్థలం కొనుగోలు చేసే రాత లేని విధంగా రేట్లు పెరుగుతున్నాయి. రిజిస్ట్రే షన్స్ కూడా జరగడం లేదు. ఈ భూ కొనుగోళ్లలో ఎవరు కుప్ప కూలుతారో తెలియడం లేదు. ఎకరం భూమి విలువ కోట్లాది రూపాయలకు చేరుకొంది. భూముల వ్యవసాయం నుండి డైవర్టైపోతు న్నాయి. ప్రతి జిల్లాలో సేద్యం చేయక కొన్ని వేల ఎకరాలను ప్రక్కన పెట్టి, ఎప్పుడో ఒక సారి అమ్ము కొందామని ఖాళీగా ఉంచారు.

మ. 1.00

ఒక అంశం మీద మాత్రం ఎన్నికల తర్వాత రాజశేఖర రెడ్డి గారు కొన్ని వాగ్దానాలను నెరవేర్చిన తర్వాత కూడా నిన్న మిత్రులు చెప్పినట్లు వారు వాగ్దానం చేసిన విధంగా ఎలక్ట్రిసిటీ బకాయిలు రద్దు చేశారు. సంతోషం . అది చాలా సంతోషం. చాలా బాగుంది అనుకున్నాం. రైతు పక్షపాతిగా ఆంధ్ర దేశంలో వ్యవసాయం నేను చూస్తానని చెప్పారు.

మీరు జల యజ్ఞం గురించి మాట్లాడినప్పుడు కూడా మేం నిండు మనసుతో అంగీకరించాము. సేద్యపు నీరు ఇవ్వడానికి, త్రాగు నీరు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తారనే అభిప్రాయంతో మేము భావించాము. ఇందాక వారు వ్యసాయంలో చాలా గిట్టుబాటు ఉంది అంటున్నారు. కాని రైతులకు గిట్టుబాటు అయ్యేటువంటి పరిస్థితి ఈ రోజు లేదు. నిజమే పంటలకు ఏదో రేట్లు వస్తున్నాయి. కానీ ఇన్‌పుట్స్, వారు ఎరువులు కొనాలి ఇంకా ఎన్నో కొనాలి, వేలాది, లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టవలసి ఉంటుంది. మేమంతా వ్యవసాయం నుంచి వచ్చిన వారమే. ఆనాడు వ్యవసాయం చేయడం వేరు, ఈ నాడు వ్యవసాయం చేయడం వేరు. ఈ రోజు వ్యవసాయం చేయడం చాలా ఖరీదు అయిపోయింది. అందుకని ఈ బ్యాక్ గ్రౌండ్‌లో ఈ జల యజ్ఞాన్ని చేపట్టారు. నీరు సద్వినియోగం కావాలి. ప్రతి బొట్టూ సముద్రంలోకి పోకుండా చేసే ప్రతి ప్రయత్నాన్నీ మేం బలపరుస్తాం . దానిని మేం అప్పుడూ చెప్పాం, ఇప్పుడూ చెబుతున్నాం . కానీ , ఈ జల యజ్ఞం చాటున అవినీతి జరుగుతోంది. మేం ఇదివరకు కూడా దీని గురించి చెప్పాము. అది కరెక్టు కావాలి. ఇష్యూ వేరై పోతోంది. వారున్న కాలంలోనే ఈ పద్ధతి పెట్టారు. ఇది కొత్తగా పెట్టారని అనడం లేదు. భూములేదో అమ్ముతున్నారని అంటున్నారు. పేపర్లో వచ్చింది. ప్రభుత్వ ఆస్తులు అమ్ముతున్నారు. బహుశా ఈ సంవత్సరం కూడా బహుశా 13 వేల కోట్లకో ఎంతకో టార్గెట్ పెట్టుకుని ఉంటారు రోశయ్య గారు. ఈ ఆస్తుల అమ్మకం మీద , ఇందులో అవినీతి అని అంటున్నారు. జలయజ్ఞం లో ఒక కాంట్రాక్టరు వెళ్లి తన ఇష్టం వచ్చినట్లు చేస్తున్నాడు. నిన్నటి దాకా ఒక రూ. 100 కోట్లు చెప్పారు. అది అమాంతంగా డిజైనులో మార్పు రావడమో మరోటో జరిగి ప్లాన్ మారిరిది అనుకోండి. లేదా ఏదో అడ్డు వచ్చింది అనుకోండి, ఇందులో అతని సొంత పూచీకత్తు మీద అంటున్నారు... ఇందే భాషో నాకు అర్థం కావడం లేదు. అసలు ఈ సొంత పూచీకత్తు అనడం ఏమిటి? సమాజానికి బాధ్యత ఏమీ లేదా? అతను కాంట్రాక్టు ఎందుకు తీసుకున్నట్లు? కాంట్రాక్టు దేనికోసం తీసుకున్నట్లో తెలియదా? సార్, ఒకసారి పులిచింతల 48 గేట్సు అని , తర్వాత 38 గేట్లు

అని ఎందుకు తగ్గుతున్నాయి? ఇప్పుడు 24 గేట్లకు ఎందుకు తగ్గింది? How can it be changed? కాంక్రీట్ డ్యాం బదులు ఎర్త్ డ్యాం ఎందుకు కట్టాలి? ఎవరు ఛేంజ్ చేశారు? ఆ మిగిలిన డబ్బు ఎక్కడ జమ చేస్తునానరో చెప్పాలి కదండీ? ఇది ఏదో కాంట్రాక్టర్ల రాజ్యంలా వారు ఏమి చెబితే ఈఅది జరగాలని, వచ్చే సాధకబాధకాలు కూడా వారివే కాబట్టి లేక , అది పడిపోయినా వారిదే బాధ్యత కాబట్టి, మళ్లీ కట్టాలి కాబట్టి ... అసలు ఈ పడిపోవడం ఎందుకు జరగాలండీ? నాకు బాధ కలిగించేది ఎందుకంటే అసలు సమాజమే ఇలా తయారైంది. దేనికైనా డబ్బే ప్రధానం . ఆఫీసుల్లో లేదా కాంట్రాక్టర్స్ వ్యవస్థలో డబ్బే ఈ రోజు రాజ్యం చేస్తూ ఉంది. ఈ విధంగా జరగకుండా అవినితిని అరికడితే కొద్దిగా ఫలితాలు బాగుంటాయి.

అలాగే ఇందిరమ్మ పథకంలో గ్రామీణ ప్రాంతాలలో పెద్ద ఎత్తున ఇళ్లు తలపెట్టారు. ఇందులో కొద్దిగా అవసరానికి మించి చెప్పుకుంటూ ఉన్నా ప్రతి వారికీ కూడా కూడూ – గూడు కావాలనే మా కోరిక. ప్రభుత్వం వారు ప్రతి వారికీ ఇళ్లు ఏర్పాటు చేసి, ఇకపై ఇల్లు కావాలని అడగని పరిస్థితి రావాలని వారి స్ఫూర్తి. కోరిక మంచిదే, కాని అమలు జరిగే పద్ధతి గతం కంటే మెరుగే. ఎందుకంటే ఇళ్లు ఎక్కువే కడుతున్నారు. కాకపోతే మీరు చెప్పిన పద్ధతిలో 30 లక్షలు అవలేదు. మీరు చెప్పింది కరెక్టు కాదు. 60 లక్షలు కావాలని మీ అభిప్రాయం కదా? 19, 20 లక్షలు అన్నీ చూస్తే వస్తున్నాయి. చివరికి పూర్తి అయ్యాయని అనిస్తోంది. మీరు ఈ విషయంలో కాస్త స్పీడుగా పోవాలనే అభిప్రాయాన్ని చెబుతున్నాను. విమర్శతో కాదు. కాని చెప్పే వాటికి, ఆచరణలో వాటికి చాలా తేడా కనిపిస్తున్నది. అందులో కూడా ఇంకా అవకతవకలు ఉన్నాయని గతంలోనే చెప్పాము. మొత్తానికి ఎవరైనా తప్పు చెబితే ఇల్లుకు వేయి రూపాయల చొప్పున ప్రెజెంటేషను హాఇస్తామన్నారు. కొద్ది లోపాలు జరిగిన విషయాన్ని గతంలో మేం చెప్పాం సార్.

ఆరోగ్య శ్రీ విషయంలో చూసినట్లైతే, పేద వాడు పెద్ద హాస్పటల్సుకు వెళ్లి వైద్యం చేయించుకోగలిగే అవకాశాన్ని మీరు కల్పిస్తున్నారు. అది మాకు కూడా సంతోషదాయకమైందే. దానిని మేము హర్షిస్తున్నాము.

ఇక ఫ్యాక్ట్స్ లోకి వెడదాం . గవర్నమెంటు హాస్పటల్‌కు వెళ్లినా, ఎక్కడికి వెళ్లినా వైద్యం చేయాలి. ఆ యాస్పెక్ట్ చేస్తున్నారు. కానీ రెండోది ఇది కుప్పకూలి పోతుందేమో ఒకసారి ఆలోచించండి. కారణం దయచేసి ఆ పేరు మీద జిల్లాలలోని హాస్పటల్సులోను, మన ఉస్మానియా హాస్పటల్స్‌కు వెడుతున్నట్లుగానే ప్రజలు బాగా వెడుతున్నారు. కాని మనం వాటిని పోషించవలసినంత, ఇవ్వవలసినంత ఫలం ఇవ్వడం లేదు. అదంతా ప్రయివేటు హాస్పటల్సు, కార్పొరేట్ హాస్పటల్సుకు ఇస్తున్నట్లుగా ప్రజలు చెప్పుకుంటున్నారు. మీరు సర్జరీల గురించి హాస్పటల్స్ లిస్టు ఇచ్చారు. ఇక్కడ 176 మందీ హార్ట్ సర్జరీలు చేస్తున్నారాండీ? చేయడం లేదు. 176 మంది క్యాన్సర్ హాస్పటల్స్ అన్నారు. 176 మంది న్యూరాలజీకి సంబంధించి అన్నారు. తతిమ్మా హాస్పటల్సు వివిధ ప్రత్యేకతలు కలిగిన హాస్పటల్సు ఉన్నాయి. మన జిల్లాలలో కూడా మంచి మంచి హాస్పటల్సు ఉన్నాయి. మంచికో చెడుకో ఈ రోజు మెడికల్ కాలేజీలు వచ్చాయి. Every district has got a teaching hospital. Osmania it is a very good hospital . మనకు ఉస్మానియా హాస్పటల్ ఉంది. అక్కడ మనం ఇచ్చేటువంటి అమౌంటు ఇంకా ఈ ఉస్మానియా హాస్పటల్‌కు గనుక

ఇచ్చినట్లైతే అక్కడ ఇంకో వేయి మందికి కూడా అక్కడ వైద్యం చేయవచ్చు. You try to extend it. అక్కడకు కాకుండా ప్రభుత్వం ఇచ్చే డబ్బు ప్రయివేటు హాస్పటల్సుకు పోతున్నదని వార్తా పత్రికలలో వచ్చింది. దానికి కూడా ఏదో ఒక ఇన్సెంటివ్ పెట్టే ఆలోచన ప్రభుత్వం చేయాలి. మరి ఇప్పుడు ఈ విధంగా ఆయా హాస్పటల్సుకు, రోగుల నిమిత్తం ఎందుకు ఇన్ని వందల కోట్ల రూపాయల బిల్స్ పే చేస్తున్నారు? అదే ఉస్మానియా వంటి హాస్పటల్సులో చేసినట్లైతే ఇంకా బాగుంటుంది. మీరు బిల్సు ప్రయివేటు వారికి పే చేస్తున్నారు తప్ప మీరు తీసుకోవడం లేదుకదా? ఇందులో . We are casting any aspersions against you.. కానీ ఇప్పుడు మీరు ఈ విధంగా రూ. 100 కోట్లు పెడుతూ ఉంటే ప్రజలు అపార్థం చేసుకుని పెద్ద పెద్ద హాస్పటల్సుకు, ప్రైయివేటు హాస్పటల్సుకు ప్రభుత్వం డబ్బు ఇస్తున్నారనే అపార్థం కలుగడానికి అవకాశం కల్పించినట్లు అవుతుంది. అటువంటి వీలుకలిగించ వద్దు.

శ్రీ కె. రోశయ్య : అధ్యక్షా, సభ్యులు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం గురించి ప్రస్తావించారు కాబట్టి వారు మాట్లాడిన దానికి అడ్డు రావడం నా ఉద్దేశ్యం కాదు. ఆ పథకంలో ఉన్న మంచి చెడులను గురించి కొన్ని విషయాలు తెలియజేస్తాను. గవర్నమెంటు ఆసుపత్రులు, టీచింగు ఆసుపత్రులు ఉన్నాయి. గాంధీ కానివ్వండీ, ఉస్మానియా కానివ్వండి, గుంటూరు, విజయవాడ మెడికల్ కాలేజీలు మొత్తం పదకొండు కాలేజీలున్నాయి. గత నూరేళ్ల కాలంలో మన రాష్ట్రంలో అంటే తెలంగాణ ప్రాంతంలో అయితే నైజాం కాలంలో, ఆంధ్ర ప్రాంతంలో ఉమ్మడి మద్రాసు రాష్ట్రంలో బ్రిటీష్ వారి కాలం దగ్గర నుంచి కూడా మొత్తం మన రాష్ట్రంలో టీచింగ్ హాస్పటల్స్ పదకొండు ఉన్నాయి,అంటే మనం మన హాస్పటల్స్‌ను మరుగు పర్చుకోవడానికి ఒకవైపు ప్రయత్నం చేస్తున్నాం. గాంధీ హాస్పటల్ విషయంలో నూతన భవనాలే కాకుండా , ఇతర విషయాలలో కూడా కావల్సినంత సపోర్టు ఇస్తున్నాం. నేను మొన్న మొన్నటి వరకూ మెడికల్ అండ్ హెల్త్ చూసే అవకాశం ఉండేది. ఉస్మానియా హాస్పటల్‌కి గతంలో ఎన్నడూ లేనటువంటి ఫైనాన్షియల్ సపోర్ట్ ఇచాం.

మ. 1.10

అలాగే, ప్రభుత్వ హాస్పటల్స్ సపోర్టు ఇస్తున్నాం. ఇవిగాక మరికొన్ని గవర్నమెంట్ సెక్టార్‌లో రావాలని. దూరంగా ఉన్న శ్రీకాకుళంలో ఒక మెడికల్ కాజేజి ఇచ్చాం. ఒంగోలులో ఒక మెడికల్ కాజేజి ఇచ్చాం. స్థలాలు కూడా ఐడెంటిఫై చేశాం. ఎల్ అండ్ టి వాళ్లకు వర్కు కూడా అప్పగించడం జరిగింది. అలాగే అదిలాబాద్ చివర, బాగా వెనుకబడిన జిల్లాఅని, గవర్నమెంట్ హాస్పటల్‌గాని, ప్రయివేటు హాస్పటల్ కూడా నిర్మించాలనే ఉద్దేశంతో అక్కడ ఒకటి పెట్టాం, మూడు. ఇక్కడ, ఒక చెస్ట్ హాస్పటల్‌లో 750 పడకలతో మెడికల్ కాజేజి ఒక క్రొత్త హాస్పటల్‌ను మంజూరు చేస్తున్నాం. అలాగే కడపలో మీ అందరికీ తెలుసు, ముఖ్యమంత్రిగారు వచ్చిన తరువాత, కడప మెడికల్ కాలేజి కావాలనే ఉద్దేశంతో వెంటనే పని ప్రారంభించి వర్కు పూర్తి అయ్యింది, కోర్సెస్ కూడా ప్రారంభం అయ్యాయి. ప్రయివేటు వాళ్లకు ప్రోత్సాహం ఇవ్వడానికి కాదు ఇది. ఒక హెల్దీ కాంపిటీషన్ తీసుకొని రావాలని. ప్రభుత్వ ఆధీనంలో ఉన్న వాటికి కూడా ప్రొఫెసర్సు తక్కువగా ఉంటే. నాగేశ్వరరావుగారు మీకు ఇన్‌ఫర్‌మేషన్ కోసం చెపుతున్నాను. ఎన్ని మార్పులు చేస్తున్నామంటే, మన దగ్గర ప్రొఫెసర్సు ఉండడంలేదు. ప్రయివేటు హాస్పటల్స్ వైపు పరిగెత్తుతున్నారు. ఒకటి వీళ్లకు జీతాలు పెంచాలి. భారత

దేశంలో ఏ రాష్ట్రంలో కూడా హస్పటల్స్‌లో వర్క్ చేసే డాక్టర్స్‌కు యు.జి.సి స్కేల్స్ ఇవ్వడం లేదు. మనం యు.జి.సి స్కేల్స్ ఇస్తున్నాం. రెటైర్మెంట్ తరువాత వాళ్లను పిలిచి మన అవ సరాన్ని బట్టి, ఏ డిపార్టుమెంట్‌లో అవసరమే వాళ్లతో మాట్లాడి లాస్ట్ పే ఇచ్చి రి-అపాయింట్ చేస్తున్నాం. అలాగే మామూలుగా ప్రయివేటు హాస్పటల్స్‌లో వుండి, స్పెషలిస్టులుగా వస్తే, పర్ కేస్‌కి ఇంత అని కూడా ఇస్తున్నాం. అంటే టీచింగ్ హాస్పటల్స్‌లో క్వాలిటీ ఎడ్యుకేషన్ లేకుండాపోకూడదు ఉండాలి. అలాగే ప్రయివేటు హాస్పటల్స్ వాళ్లు వాళ్ల తిప్పలు వాళ్లు పడుతున్నారు. వాళ్లకూ కొన్ని సమస్యలున్నాయి. హెల్దీ కాంపిటీషన్ ఒకటి. రెండు, మన ప్రభుత్వ హాస్పటల్స్‌లలో రాజీవ్ ఆరోగ్య శ్రీ క్రింద ఇస్తున్న సపోర్టు ఏదైతే వున్నదో, ప్రభుత్వ హాస్పటల్స్‌కి కూడా విధిగా చేరతాయి. ఆ ట్రీట్‌మెంట్ ఎక్కడైతే వుందో అది చేరుతుంది. మామూలుగా ప్రైమరీ మెడికల్ సౌకర్యాలు అంటే, పి.హెచ్.సిలకు కూడ సపోర్టు చేస్తున్నాం. రూరల్ హెల్త్ మిషన్ క్రింద, ఆర్.సి.హెచ్ క్రింద వస్తుంది. అది కూడా కొంత అభివృద్ధి చేస్తున్నాం. అన్నింటికంటే మించి డాక్టర్స్, నర్సెస్ కొరత, ఈ రాష్ట్రంలో 2004 నాటికి మేము వచ్చేనాటికి, ప్రజలు మనకు అవకాశం ఇచ్చేనాటికి, ఈ ప్రభుత్వం ఏర్పాటు అయ్యేనాటికి పెద్ద కొరత, తీర్చడానికి వీలులేనంత కొరత వుంది. నేను 1072 డాక్టర్స్‌ని రిక్రూట్ చేయించడం కోసం ఆరు నెలలు కృషి చేస్తే కూడా complete response రాలేదు. ఏజన్సీ ప్రాంతాలలో జబ్బులు తరచూ వస్తూ ఉంటాయి. ఒక డాక్టర్‌కు నెలకు రు. 3000అడిషనల్ అలెవెన్స్ కూడా ఇస్తాము. రూరల్ ఏరియాలో 3 ఏళ్లు పనిచేస్తేగాని వారికి పి.జి కోర్సు ఎక్విజిషన్ రాదు. కాని ఏజన్సీ ప్రాంతంలో కేవలం 2 సంవత్సరాలు పనిచేస్తే మీకు ఎలిజిబిలిటీ ఇస్తామని ఎన్నో ఇన్‌సెంటీవ్స్‌ను కల్పించి చేస్తున్నాం. ఓవరాల్‌గా ఇటీవలి కాలంలో చేసిన రిక్రూట్‌మెంట్ కలిపి డాక్టర్సును సుమారు 3 వేల మందిని తీసుకోగలిగాం. నర్సెస్, స్టాఫ్‌నర్సులు ఒక 3500 మంది, టెక్నిషియన్స్, ల్యాబ్ అసిస్టెంట్స్ అది కూడా పెద్ద సంఖ్యలో ఇవన్నీ తీసుకొని, మన ప్రభుత్వ హాస్పటల్స్‌ను స్ట్రెంతెన్ చేద్దామని, డబ్బు కూడా ఇచ్చి, డాక్టర్స్‌ని పెట్టి మంచి ట్రీట్‌మెంట్ అందిస్తే. గ్రామాలకు దగ్గరవుతామనే ఆలోచనతో ఇవన్నీ కాకుండా, రోగి హస్పటల్‌కి వెళ్లాలనే ఆలోచనను మార్చి. రోగి దగ్గరకు హస్పటల్ వెళ్లే దానికి సంచార వైద్య శాలలను కూడా ప్రతి మండలంలో ఏర్పాటు చేశాం. నెలకు ఒకసారి ప్రతి గ్రామంలో ఒక రోజు ఉండాలి. దానికి కావలసిన ఆలోచన కూడా చేస్తున్నాం. 104 కానివ్వండి, 108 కానివ్వండి, చాలామంది ఏమనుకుంటున్నారంటే 108 అంటే ఇది ఒక ప్రయివేటు ఆర్గనైజేషన్‌కి సంబంధించింది అనుకొంటున్నారు. అది తప్పు సార్, అది మొదలుపెట్టింది వాళ్లు, ఇ.యం.ఆర్ అని మొదలు పెట్టారు. కాని అక్కడ జరుగుతున్న తీరును చూసి ప్రభుత్వం దీనిని సపోర్టు చేస్తే మంచిదనే ఉద్దేశంతో వుంది. వాళ్లు 70 వెహికల్స్ కొన్నారు. 500 వెహికల్స్ ప్రతి రూపాయి ప్రభుత్వం భరించి, ఫుల్ ఎక్విప్‌మెంట్స్ వారికి అందిస్తున్నాం. టెక్నాలజీ వాళ్లది, వెహికల్స్ మనవి. ప్రతి వెహికల్‌కి నెలకి రు.14 వేలు తిరగడంకోసంగాని, దాంట్లో పనిచేసే జీతగాళ్ల కోసం ఇస్తున్నాం. రు.4 వేలు ప్రతి వెహికల్‌కి రిపేర్స్ కోరకు ఇస్తున్నాం. వాళ్ల రికరింగ్ ఎక్స్‌పెండీచర్‌లో 95 శాతం ప్రభుత్వం ఇస్తుంది. అందువల్ల ప్రయివేటు పబ్లిక్ పార్టనర్‌షిప్పే తప్పా. అది ఒక ప్రయివేటు సంస్థ నడుపుతున్నది కాదు. ఇవన్నీ కూడా ఇటీవల పెద్దఎత్తున చేపట్టాం. గౌరవసభ్యులన్నట్లు, ఇంతవివరంగా ప్రజలకు ఈ సమాచారం చేరడం లేదు. ఈ కబురు చేరేదానికి ప్రయత్నం చేద్దాం. ఇంకా చేయవలసిన అవసరం వుందని, అంగీకరిస్తున్నాము.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు : అధ్యక్షా, ఆ కార్య క్రమం ఇంకా బాగా జరగాలని నా అభిప్రాయం. రాజీవ్ ఆరోగ్య శ్రీ పథకం మంచిది కాదని నేను అనడం లేదు, అభినందనీయమే. మన ప్రభుత్వం హాస్పటల్స్‌ను చిన్న చూపు చూస్తున్నారనే ఒక అభిప్రాయం ప్రజలలో ఉంది. దానిని మీకు తెలియజేయడం, it is my duty. I am not a layman. కాని ఇవ్వాళ ఉన్న పరిస్థితులలో, ఇటువంటి ప్రత్యేక పరిస్థితి ఉన్నది కాబట్టి. వాటిని కూడా దృష్టిలో పెట్టుకొని సమతుల్యం పాటిస్తూ, ఈ రాజీవ్ ఆరోగ్య శ్రీని ముందుకు తీసుకుపోవడానికి ప్రయత్నం చేస్తే మంచిదనే అభిప్రాయంతో ఉన్నాం. జలయజ్ఞం ఎంత పెద్దఎత్తునైతే చేపడుతున్నారో. రెండవ వైపు దాని వల్ల సబ్‌మెర్జ్ అయ్యే ఏరియాలో, నష్టపడే ఏరియా వుందో. కాలువ త్రవ్వితే కంపల్‌సరీ ఎక్విజిషన్ క్రిందకు తీసుకునే ఏరియాలు. కొన్ని లక్షల ఎకరాలు, ముఖ్యంగా పోలవరం క్రింద ఒక లక్ష ఇరవై అయిదు వేల ఎకరాలు. ఖమ్మం జిల్లాలో ఏడు మండలాలలో సబ్‌మెర్జెన్స్‌కు గురయ్యే పరిస్థితి కనిపిస్తుంది. అట్లాగే ఇతర ప్రాంతాలు ఇప్పటికే సోమశిల గురించి మన మిత్రులు చెపుతున్నారు. శ్రీశైలం గురించి చెపుతున్నారు. మేము టూర్ వెళ్లినప్పుడు రాజంపేట ప్రాంతంలో, ప్రజలు మాకు ఇంకా డబ్బు రావాలని అడుగుతున్నారు. నిన్న వంశధార దగ్గర కొందరు చెపుతున్నారు, వారికి కాంపెన్‌సేషన్‌గా ఇచ్చే డబ్బు ఆనాడు 30 ఏళ్ల నుండి 40 ఏళ్ల నుంచి ఎట్లా వుందో తెలియదు. ఇవాళ్ల ప్రతి ఎకరం అమ్మితే రు.10 లక్షల నుండి రు.20 లక్షల వరకు వస్తున్నాయి. ఈ రేట్లను గమనించినప్పుడు, మనము ఇచ్చే కాంపెన్‌సేషన్ చాలా తక్కుగా ఇస్తున్నాం. ఇంతకంటే గోదావరి పరివాహక ప్రాంతంలో నల్ల రేగడి భూములుంటాయి. అటువంటి భూములకు కూడా లక్ష పదిహేను వేలు నుండి లక్ష ముప్పైవేల వరకు ఇస్తున్నారు. ఇది న్యాయసమ్మతం కాదు. వాళ్లందరిని ఆ ప్రాంతంలో నుంచి పంపిస్తే, వేరే చోట రిహ్యాబిలిటేషన్ కావాలి. వేరే చోట రెండెకరాలు కొనుక్కొని వ్యవసాయం చేసుకోవాలి లేకపోతే కుటుంబం ప్రత్యామ్నాయాన్ని వెతుక్కోవాల్సిన పరిస్థితి ఉంటుంది. ప్రాజెక్టులన్నీ ఇంత పెద్దఎత్తున చేపడుతున్నారు కాబట్టి. వాటిని కట్టేచోట ముప్పు ఉంటుంది కాబట్టి. కాలువలు త్రవ్వేచోట కూడా ఎక్విజిషన్ ఉంటుంది. దీనికి పరిహారం ఏ డబ్బైనా కానివండి, కష్టపడే రైతులకు ఇస్తున్నప్పుడు. ఎవరైతే తమ భవిష్యత్తును అంధకారంగా ఊహించుకుంటారో, అటువంటి వారికి ఇచ్చే విషయం గురించి. అంతకుముందు ప్రభుత్వానికి చెప్పాను. ముఖ్యమంత్రిగారికి కూడా చెప్పాను. కన్‌సర్న్ చేద్దాం రైతాంగానికి అని చెప్పాను. కాని ఆచరణలో మాత్రం మార్పు రాలేదు. దయచేసి వాటిగురించి కూడా ఆలోచించమని చెపుతున్నాను. అప్పుడప్పుడు నాకు బాధనిపిస్తుంది. రోశయ్యగారు మేము కూడా చాలా కాలం నుండి కలిసి ఉన్నా వాళ్లం. జి.వో విషయంలో వారు చెప్పన పద్ధతిని నేనైతే జీర్ణించుకోలేకపోతున్నాను. అది కూడా రోశయ్యగారి నోటినుండి. ఇది ఉత్తిత్తి జి.వో అన్నారు. రోశయ్యగారు అలాఅని ఉండరని రెండు సార్లు అనుకున్నాను. తరువాత విత్‌డ్రా చేస్తామనిచెప్పారు. సరే పద్ధతిలో ఉన్న తేడా అనుకోండి. ఈ జి.వోలు ఇచ్చేటప్పుడు ప్రభుత్వం బాధ్యతగా ఆలోచన చేయాలి. ఏ జి.వో ఇస్తే మంచిది, ఇవ్వకపోతేమంచిదని. అనుభవజ్ఞులైన మీలాంటి వాళ్లు – ఇన్నిసార్లు పరిపాలించిన వాళ్లు, పొరపాట్లు చేసి, ప్రజల దగ్గరకు వెళ్లి క్షమాపణచెప్పి జి.వోను విత్‌డ్రా చేసుకునే పరిస్థితికి రాకూడదు. పరిపాలనంలో ఇదికూడా ఒక భాగమని మీ ద్వారా గౌరవ మంత్రిగారికి చెపుతున్నాను.

మనమంతా బాధ్యులము. నేను మనగురించి కూడా కొంచెం చెపితే మంచిదనే అభిప్రాయంతో చెపుతున్నాను. కారణాలు ఏవైనా, గత 10 ఏళ్ల నుంచి, గౌరవ సభ్యులంతా, ఎథిక్స్ ప్రకారం వారివారి ఎసెట్స్ సమర్పించాలి. అక్కడగాని, ఇక్కడగాని సమాజం మారుతున్న విధానాన్ని చెపుతున్నాను. ఉన్న ఆస్థుల వివరాలను ఎందుకు ఇవ్వడంలేదు. Why are they not filing returns? కౌన్సిల్ మెంబర్స్ ఫారమ్ తీసుకొని ఎందుకు ఫిలప్ చేసి ఇవ్వలేకపోతున్నారు? రేపు మిమ్ములను మమ్మల్ని కూడా అడుగుతారు. మనలో కొంతమంది ఇచ్చారు, కొంతమంది ఇవ్వలేదు. ఎక్కువ మంది ఇవ్వలేదు, నాకు తెలుసు కదా. ఎక్కువ మంది ఇక్కడ ఇవ్వలేదు. మనమే ఇట్లా ఉంటే, ప్రజలకు ఏ మెస్సేజ్ పంపించగలము? చట్టసభలలో ఉండి పరిపాలించే వాళ్లే వారు పెట్టుకున్నవి అమలు జరపడంలేదు. ఇచ్చినా పర్వాలేదు, ఇవ్వకపోయిన పర్వాలేదు అనుకుంటే, ఏమిజరుగుతా వుంది. అదుకని గౌరవ సభ్యులు ఆలోచన చేస్తే మంచిది.

మ1.20

అధ్యక్షా, కొద్దిగా ఈ రియల్ ఎస్టేట్, మాఫియా గ్యాంగ్స్ వల్ల అన్ని పట్టణాలలో పెద్ద ఎత్తున ప్రమాదం జరుగుతోంది, ఎత్తుకెళ్లిపోతున్నారు, లేక పోతే వారు ఇన్‌వాల్వ్ అయితే సమస్య పరిష్కారం అవుతుంది. లేకపోతే అవదు, డబ్బులు చేతులు మారుతున్నాయి అంటే మంచి పద్ధతి, మంచి పరిపాలన అనిపించుకోదు . ఈ లా అండ్ ఆర్డర్‌ని కంట్రోల్ చేయడానికి, సాఫీగా జరగడానికి కావలసిన ఆలోచన చేయాలి. హాస్టల్ స్టూడెంట్స్‌ని, పిల్లల్ని ఎత్తుకెళ్తున్నారా అన్నది వదిలి పెట్టండి, మనం అందరం కామన్‌గా బాధ్యత వహించాలి. ఈ చట్ట సభలలో ఉన్న మనమంతా కూడా చాలా బాధ్యత వహించి, మన సమాజంలో ఏం జరుగుతోంది, ఏం జరగకుండా ఉండేట్లు కంట్రోల్ చేయాలి అనే ఆలోచన ఇప్పుడు మనం చేయాలి . మాట మాట్లాడితే మా నాలుగేళ్ల రాజశేఖర్‌రెడ్డిగారి పరిపాలన, మా నాయకుడు అంటున్నారు. నేనంటున్నాను కొన్ని సందర్భాలలో, వారేమో తొమ్మిది ఏళ్లు అని చెబుతారు లేదా ఎనిమిది సంవత్సరాల ఎనిమిది నెలలు అని అప్పుడప్పుడు మీరు అంటుంటారు . రామారావుగారు పరిపాలన చేయలేదా లేదా అంతకుముందున్న కాంగ్రెస్ పరిపాలన మీది కాదా, అందుకని ఇప్పుడు ఎవరైతే ఉత్సాహంగా మాట్లాడుతున్నారో, are they disowning it ?కాంగ్రెస్ రూల్, హెరిటేజ్ నుంచి మీరు బయటికి పోలేరు. మంచి, చెడు కూడా మీరే తీసుకోవాలి మేము ఇది చేశాము మీరు అంతకు ముందు ఎందుకు చెయ్యలేదు అంటే మీరెక్కడికి పోతారు. రోశయ్యగారికి నేను మాట్లాడే స్టైలంతా తెలుసు. మేము చాలా ఏళ్లనుంచి కలిసి వున్నాం.

MR.CHAIRMAN: You are a senior member.

శ్రీ పువ్వాడ నాగేశ్వరరావు:- వారు కాని, వీరు కాని పరిపాలించిన సమయం, ఈ నాలుగు ఏళ్లది లేకపోతే ఆ తొమ్మిది ఏళ్లది అని చెప్పడం న్యాయం కాదు. ఈ అరవై ఏళ్ల స్వతంత్ర్య భారతావనిలో మనం ప్రతిపాదించిన సబ్సిడీలతోనే వచ్చిన పరిస్థితి ఇది . అందుకని ఇందులో కొన్ని మంచి జరుగుతాయి, చెడు జరుగుతాయి, కొన్ని సందర్భాలలో మీరే కదా మాకు దారి చూపెట్టింది You have shown us the way. మేము కూడా పెద్దయెత్తున అమ్ముకుంటే భవిష్యత్తులో కొనాల్సి వస్తే మనకేమీ స్థలాలు దొరుకవు, అన్నీ అమ్మకండి, నిరుపయోగంగా ఉన్నవి అమ్మండి మేము కూడా చెబుతున్నాం, భవిష్యత్తులో ఉపయోగపడేవి కొన్ని ఉంటాయి అనివార్యంగా, మన సమాజ అవసరాలకు

ఉపయోగపడాలి, తాలూకా కేంద్రాలలో, జిల్లా కేంద్రాలలో, లేకపోతే క్యాపిటల్ సిటీస్‌లో, అంతే కాకుండా రేపు ఎక్కడైనా ఆంధ్ర ప్రాంతంలో అయిదువేల ఎకరాల భూమి కావలసివచ్చిందనుకోండి will you be able to purchase? అందుకని సమాజానికి కావలసినటువంటి అవసరాలను, భవిష్యత్తును దృష్టిలో పెట్టుకోకుండా విచక్షణా రహితంగా అమ్మేటటువంటి పరిస్థితి ఉండటానికి వీలులేదు, దీని విషయంలో కూడా కొద్దిగా ఆలోచించండి. ఇదేదో ఎలక్షన్ బడ్జెట్, రేపు బడ్జెట్ ప్రవేశపెడతారని ఏదో స్లోగాన్ ఇచ్చారు. రెండు రూపాయలకు కిలో బియ్యం .. that point has been mentioned. 1982-1983 సంవత్సరంలో రెండు రూపాయలకు కిలో బియ్యం ఇవ్వడం గొప్పేమో. ఇప్పుడు ఇవ్వడం గొప్పనా, వారు ఎక్కడి నుండి తీసుకు వస్తారో మనకు తెలుసు. మనమేమైనా ఇస్తున్నామా? At that time, N.T.Rama Rao garu was also defeated. He was defeated at a time when he was implementing Rs.2/- a Kg. Rice Scheme. అందుకని మీరు రెండు రూపాయలకు కిలో బియ్యం ఇచ్చి ఏదో సంపాయిద్దామనే అని ఆలోచన చేయడం సరికాదు. ఇస్తే ఇవ్వండి. కానీ, బ్రహ్మాండమైన పథకంగా ఆల్‌రెడీ మనం చూసినటువంటి అనుభవాలు ఉన్నాయి, అ విధంగానే ఆలోచన చేయవలసిన అవసరం వుంది. ప్రధానంగా ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రజల్లో కింద వర్గాల వారు, కష్టపడి పనిచేసేవారు కానివ్వండి, లేకపోతే పొలం మీద పనిచేసేవాళ్లు కానివ్వండి, లేక ఇతర వాళ్లు కానివ్వండి ఆ ప్రజలకు ఏమి మేలు చేస్తాం? లేకపోతే వాళ్లయొక్క పరిస్థితులు ఎట్లా బాగు చేస్తాం, ఏ లెవల్‌లో వాళ్ల స్థాయిని పెంచడానికి ప్రయత్నం చేస్తున్నాం అనేటటువంటిది ప్రధానమైన అంశంగా భావించాలి. అటువంటి వైపు ఆలోచించకుండా, తాత్కాలికమైనటువంటి, ప్రయోజనాలు ఆలోచించి వాళ్లు చేస్తున్నట్లు కనిపిస్తుంది. అప్పుడప్పుడు తొందర పడుతున్నారు.

అంతే కాకుండా ఈ సిటీకి వాటర్ కావాలి. న్యాచురల్‌గా కొన్ని ప్రాజెక్టుల గురించి ఆలోచిస్తున్నాము. The river Godavari is a source to all of us. నేను చెన్నారెడ్డి గారి పీరియడ్‌లో విన్నాను. ఆనాడు చెప్పాము. గోదావరిలో నీళ్లు గ్యారంటీ మిగతా వాటిలా గ్యారంటీ లేదు. గోదావరి నీళ్లు మన రాజధాని నగరానికి తీసుకువస్తే కోటి మంది జనాభాకు నీటి అవసరం, ఎక్కడినుండి తీసుకు రావాలి, మా ఉద్దేశ్యం గోదావరి వాటర్ ఫ్రమ్ కాంతార్‌పల్లి అక్కడనుంచి ఇక్కడినుంచి తీసుకువచ్చే ప్రయత్నాలు చేస్తున్నారు, మధ్యలో చిన్న చిన్న ప్రాజెక్టులు లిఫ్ట్ చేద్దామంటున్నారు, it is not correct. బాగా నీళ్లు సమృద్ధిగా ఉండేది ప్రాణహిత, ఇంద్రావతి కలిసేది క్రింద కాంతార్‌పల్లిలోనే. వరంగల్ జిల్లా అవతల ఖమ్మం జిల్లా వుంటుంది. అక్కడినుంచి అయితే సులువుగా హైదరాబాదు నగరానికి నీళ్లు తీసుకురావడానికి అవకాశాలు వుంటాయి. మీరు పరిశీలన చేస్తున్నారు కాబట్టి ముందే ఆదిలో కొంత కష్టపడి ఖర్చుపెట్టినటువంటి వ్యవహారం కాకుండా ఆలోచన చేయాలి. కొన్ని సందర్భాలలో నేను గతంలో కూడ కొన్నిసార్లు మీ దృష్టికి తీసుకువచ్చాను, ఈ కాల్వలు అప్పుడప్పుడువేస్తుగా తవ్వుతున్నారు, ఇప్పుడు పోలవరం కింద తవ్వేటటువంటి కాల్వలతోపాటు నేను వెనుకటికే చెప్పాను ఈ పుష్కరం తాడిపుడి స్కీమ్స్ ఉన్నాయి ఆల్‌పెడీ గోదావరి ప్లేసుల్లనే రెండు లిఫ్టులు పెట్టారు, బహుశా 1300, 1400 ల కోట్ల రూపాయలు ఈ రెండింటి మీద ఈస్ట్ గోదావరిలో ఒకటి, వెస్ట్ గోదావరిలో ఒకటి ఈసారి ఓపెనింగ్ కూడా చేస్తామంటున్నారు. ఇదే పరివాహక ప్రాంతంలో పార్లర్‌గా పోలవరం కెనాల్స్ పోతున్నాయి. అది కూడ వేస్టు అని చెప్పాను, వీటన్నింటిని కన్వర్ట్ చేసి ఒకే స్కీం క్రింద పెట్టుకుంటే బాగుండేదని, సరే ప్రభుత్వానికి వారేదో ఇబ్బంది

ఉంది, ఆ ప్రభుత్వం చేసేది మేం వెనక్కి తీశామన్న మాట పడాల్సి వస్తుందని మేం అది పెట్టుకోలేదు. వారు ఏదో చెప్పారు నాకేమీ వాదన సరిగా వినిపించలేదు. The Government is a continuous institution. ఆ పవర్‌లో ఇప్పుడు మీరు వుంటారు , రేపు ఇంకొకరు రావచ్చు లేకపోతే మీరే పరిపాలన చెసుకోవచ్చు. ఆ ప్రభుత్వం అనవసరమైనటువంటి వేస్టేజ్ ఒకే ప్రాంతంలో ఒకే ఆయకట్టు క్రింద రెండు కాల్వలు ఉండవలసిన అవసరం లేదు. నాకు తెలిసినంతవరకు కొన్ని వందల కోట్ల రూపాయలు వేస్ట అవుతున్నాయి మరి ఆలోచన చేయమని కోరుతున్నాను. ఈ యస్‌సిజడ్‌ల మోజు 71 యస్‌సిజడ్ లో 49 ఆక్సెప్ట్ చేశారు . మిగతావి కూడా ఆమోదానికి పంపిస్తున్నారు. ఇన్ని యస్‌సిజడ్‌లు అవసరమా ఆంధ్రప్రదేశ్‌లో, ఎవ్వరైనా పెట్టనివ్వండి, మాకు వెస్ట్ బెంగాల్‌లో చిన్నపాటి పరిపాలన పెఫ్టినెంట్ గవర్నమెంటులో మేము కూడ భాగస్వాములం కాని చాలా ఇబ్బంది, ప్రసవ వేదన, నందిగ్రాం, ఈ యస్‌సిజడ్‌లు అంత మంచివి ఏమీ కావు, అదేదో పొటెన్షియాలిటీ, వారి ఆస్తులు పెంచుతాం, ఉద్యోగాలు ఇచ్చేస్తాం, ఎక్కడికక్కడ అని చెబుతున్నారు. ఈ యస్‌సిజడ్‌లకి పేద ప్రజల లేకపోతే సామాన్య రైతులయొక్క భూములను తక్కువ రేటుకి అక్వైర్ చేసి బలవంతంగా వాటిలో ఈ స్పెషల్ అకాడమిక్ జోన్స్ పెడుతామన్నది సరైనది కాదు, అసలు అవసరం లేనటువంటి భూముల్నే అనగా సేధ్యానికి ఉపయోగపడనటువంటి భూములను మాత్రమే ఈ యస్‌సిజడ్ ల క్రింద తీసుకునే ఆలోచన చేస్తే మంచిదని చెప్పి అనుకుంటున్నాను.

217 రెసిడెన్షియల్ స్కూళ్లు, పబ్లిక్, ప్రయివేట్ పార్టిసిపేషన్ కింద సంతకాలు పెట్టడానికి ఎంఒయు లో సంతకాలు చేశామని చెప్పారు, ఇది కూడా అంత రుచికరంగా లేదు ఎందుకంటే ఇది స్లోగా ప్రయివేటయిజేషన్‌కో, ఎడ్యుకేషన్‌కో, ఆరోగ్యంకో మరే ఇతర మార్గాల్లో పోవడానికి అవకాశం వుంటుంది. ప్రభుత్వ రంగాన్ని ఉన్నదాన్ని ఉంచడానికి, పరిరక్షించడానికి లేని చోట కొత్తగా వారు వీరు పెడతావుంటే పొటెన్షియాలిటీ అల్టిమేట్‌గా ఉద్యోగస్థులు కావడనికి ఆర్థికాభివృద్ధి మరింత సాగించడానికి వ్యవసాయం మీద ఆధారపడి జీవించేటటువంటి ప్రజలకు మరిన్ని సౌకర్యాలు ఇచ్చేదానికి ప్రయత్నాలు చేస్తే మంచిది, ఎందుకో ఉబలాటపడుతున్నట్లు నాకు అనిపిస్తుంది.

మ 1.30

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : ఈ మార్గాన్ని స్లోగా వదలి పెట్టి ఉన్నత వర్గాలకి, సంపన్న వర్గాలకి తొందరగా ఏదో లక్షాధికారి అవుదామని ఆయనగారు బిల్‌గేట్స్ అన్నట్లు మీరు కూడా ఏదో ప్రయత్నిస్తున్నట్లు కనిపిస్తుంది. ఇవి ఆలోచన చేయండి. సి .యం . గారు అంటావుంటాడు, మాది మిత్ర పక్షమేనని. మేము మిత్రులమే, 2004లో కలిసి పోటీ చేశాం, రేపు ఏమి జరుగుతుందో వారు మేము చెప్పలేము. ఆల్ ఇండియా పాలిటిక్సులో తప్పకుండా ఈ మతాన్మోధాన్ని ఓడించడం కోసం లౌకిక పునాదుల్ని బలపర్చేదాని కోసం మేము కొన్ని విధానాల్ని తీసుకుని దెబ్బలాడుతున్నాం. ఇక్కడ అవసరాలు ఏమిటని ఆనాడు అధికారంలో వున్నారు, వారు అధికారం పోవాల్సిందేనని అనుకున్నాం.

మిస్టర్ ఛైర్మన్ : మొన్న యం .ఎల్.సి . వరకు,

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : అవునండి మొన్న యం .ఎల్.సి . వరకు, యం .ఎల్.సి. అయిన తర్వాత కూడా చేశారు సార్ .

మిస్టర్ ఛైర్మన్ : 2006వరకు,

శ్రీ పువ్వాడ నాగేశ్వర రావు : రైట్ సార్, రిగ్రేట్, పోని తర్వాత అయినా సరే సార్, కంటిన్యూ అవ్వాలనే కోరికె వారికి వుంది. సార్, పేద ప్రజలకి, తొందరపడకండి, Communist Party has got certain principles, మేము చాలా కష్టపడ్డాం కూడా, ఎమర్జన్సీని బలపర్చినపుడు. ఎందుకంటే మీ వల్ల మేము నష్టపడ్డాంతప్ప, మా వల్ల మీరు నష్టపడలేదు. ఎంత మారిపోయినా లాభమే జరిగింది. ప్రజలకు అందుబాటులో వుండడానికి ప్రయత్నం చేసి క్రొత్త ఉద్యోగాలు సృష్టించడానికి ప్రయత్నం చేస్తా వుంటే, రాజకీయాలు అనేక సందర్భాలో అటో, ఇటో చూస్తా వుంటాం, మనం కలిసి ఉన్నామా, విడిపోయామా అని చూసేకంటే కూడా ఏ విధానాల కోసం మీరు దెబ్బలాడుతున్నారు, ఎవరికి ఇవాళ మీరు దాసోహం అంటున్నారు, ఎందుకని, ఈ కంట్రాక్టర్లకు మరింత ప్రోత్సాహమిస్తున్నారు, ఎందుకింత అవినీతి జరుగుతూ వుంటే చూస్తున్నారని బాధ కలుగుతుంది అప్పుడప్పుడు, అందుకని అంత సంతోషంగా గవర్నరు గారికి పెట్టినటువంటి ఈ ప్రసంగం ద్వారా చాలా సంతోషంగా అభినందనలు తెలియజేయడానికి అవకాశం లేని పరిస్థితండి. అయినా సరే ఒక ఆనవాయితీ ప్రకారంగా జరిగేది మీ కర్తవ్యం మీరు నిర్వర్తించండి, ఎవరి కర్తవ్యం వాళ్లు, ప్రతిపక్షం కర్తవ్యం వాళ్ల నిర్వర్తిస్తా రు, ప్రభుత్వం has got a way, మీ మార్గం సరైన మార్గం కావాలని కోరుకుంటాం, లేదనుకోండి ప్రతిపక్షంలో వుండి దెబ్బలాడటం మాకు అలవాటు, మా కర్తవ్యం మేము నిర్వర్తిస్తాం, ఈ నిర్వర్తించే దాంట్లో వారి లాగా తొందరపడి, అటు, ఇటు అని తేలిక మాటలు అనుకోకుండా బాధ్యత కల్గినటువంటి రాజకీయ పార్టీగా మా కర్తవ్యాన్ని మేము నిర్వర్తిస్తాం, రేపు కూడా నిర్వర్తిస్తాం, మంచిని బలపరుస్తాం, చెడుని వ్యతిరేకిస్తాం, విమర్శిస్తాం, ఆ రకమైనటువంటి స్పిరిట్‌తోనే తీసుకుని ఈ గవర్నరు గారి ప్రసంగంలో నేను నాలుగు మాటలు చెప్పడానికి సరైన టైంని మీరు కేటాయించినందుకు మీకు, రోశయ్య గారిరు ఓపికగా కూర్చున్నందుకు, ఇతర పెద్దలందరికి కూడా నమస్కారాలు తెలియజేస్తా వున్నాను. సెలవు తీసుకుంటూ వున్నాను.

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : అధ్యక్షా, పేద బలహీన, బడుగు వర్గాలు, యస్.సి., యస్.టి. వర్గాలు, ఆర్థికంగా వెనుకబడిన తరగతులకి, సంక్షేమమే ధ్యేయంగా కూడు, గూడు, విద్యా, వైద్యం, అవకాశాల్లో సమతుల్యం పాటించే విధంగా, అవకాశాల్లో కూడా అసమానతలు తొలగించే విధంగా స్వాతంత్ర్య సమరయోధుడు, గాందేయవాది, రాష్ట్ర గవర్నరు, శ్రీ యన్.డి. తివారి గారి నేతృత్వంలో రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ముందుకు వెళుతుంద అనేది నేను చెప్పడం కాకుండా కేంద్ర ప్రభుత్వం ద్వారా వున్నటువంటి గణాంక శాఖ వివరాలే చెప్పకనే చెప్పుతున్నాయి. నేను చదివింది చరణంగా, చెప్పింది చెప్పకుండా పత్రికలో కూడా వచ్చింది, గణాంక వివరాలేమిటో, అలాగే గవర్నరు గారి ప్రసంగంలో, మరి పెద్దలు నాగేశ్వరరావు గారు అన్నారు, వెనుకటిది త్రవ్వకూడదని, త్రవ్వడం అనేది కాకుండా అభివృద్ధిని ఎంత సాధించామని చెప్పుకునేందుకు 2004 వరకు వున్నటువంటి ఆర్థికవృద్ధి రేటు ఏమిటి, 2004 తర్వాత ఆర్థిక వృద్ధి రేటు ఏమిటి అనేది బేరీజు వేసుకునేదానికి చెప్పడమే గాని, వారేదో తప్పు చేశారని, వారు చేయలేదని, వారికి వున్న పరిమితులు వారికి అప్పుడున్నాయి,

చేయగలిగినంత వరకు వాళ్లు చేశారు. మేము చేయగలిగాం కాబట్టి చేసింది చెబుతున్నాం. అదే విధంగానే మరి 2008-09లో కూడా ఇప్పుడు సాధించినటువంటి ఆర్థిక వృద్ధికి మరొక 1.67 శాతం పెంచే దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తా వుంది. పెద్దలు నాగేశ్వరరావు గారు ప్రభుత్వ సంక్షేమ పథకాలు కానివ్వండి, పారిశ్రామిక విద్యా, వైద్య రంగంలోకానీవ్వండి, టూరిజంలో కానివ్వండి, అన్ని రంగాల్లో కూడా ప్రభుత్వం చేస్తా వుంది, కాని కొన్ని విషయాల్లో జాగ్రత్త వహిస్తే మంచిదనేటటువంటి సూచన చేశారు. సంతోషం . కానీ, మన వీరభద్రారావు గారు దాడి చేసి మరెందుకో ఇక్కడ లేకుండా పోయారు.

మిస్టర్ ఛైర్మన్: భోజనానికి వెళ్లారు,

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : ఎందుకంటే, దండకం చదువుతూ వుంటాం దేవుణ్ని ప్రార్థించేటపుడు మరి ఇలాగే ఇపుడు పరిపాటై పోయింది మన శాసన సభలో కూడా తిట్ల పురాణం, దండకాలు మరి లేకపోతే నిమిషానికి ఒక లెక్కలు, లేకపోతే అరగంటకో లెక్కలు, ఆ లెక్కలు ఎక్కడి నుండి వస్తాయో మనకు అర్థం కాదు గాని, నిమిషానికి ఒక హత్యనో, రెండు నిమిషాలకి ఒకటి ఇదనో, దొంగతనాలనో ఇలా చెప్పకుంటూ, కాకుండా పెద్దలు నాగేశ్వర రావు చేసినటువంటి సూచనలుకి అనుగుణంగా వారు ప్రభుత్వం చేస్తున్నటువంటి కార్యక్రమాలను ఏవిధంగా బలోపేతం చేసి రాష్ట్ర ఆర్థిక పురోభివృద్ధికి మనం ఏవిధంగా దోహదం చేస్తామనేటటువంటి సూచనలు చేసినట్లయితే చక్కగా వుండేదనే అభిప్రాయం నాది. మరీ వాళ్లు చాలా విషయాలు చెప్పుకొచ్చారు. ఎక్కడి నుంచి అంటే ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్య అని చెప్పేసి, పేదలు ఎదుర్కొంటున్నటువంటి ఆర్థిక సమస్యనే నివారించుటకోసమే సంక్షేమ పథకాలతో పాటుగా, భూమిలేని నిరుపేదలకి, భూపంపిణి, అలాగే వారిని ఆర్థికంగా బలోపేతంచేయాలనేటటువంటి ఉద్దేశంతోనే పశుక్రాంతి పథకం గానివ్వండి, మరి డ్వాక్రా మహిళలకు పావలా వడ్డీకానివ్వండి, మరి అలాగే విద్యార్థులకు కూడా ఈ బడ్జెటులో ఋణ సదుపాయం ఇచ్చేదానికి పావలా వడ్డీకి ఇచ్చేదానికి కూడా ప్రభుత్వం ముందుకొచ్చింది. ఇవ్వన్ని చేసేది పేద ప్రజల యొక్క ఆర్థిక సమస్యను తీర్చేదానికనేటటువంటిది ప్రతిపక్షనాయకులైనటువంటి వీరభద్రరావు గారు గమనించినా, మరి ఆ గమనిక చెబితే ప్రభుత్వానికి ఎక్కడ గౌరవం దక్కుతుందనే ఉద్దేశంతోనే చెప్పడం మరిచారనిపిస్తుంది. మరి ఆయన వేరే విషయాలు కూడా చెప్పుకొచ్చారు. ఆ విషయాలు చూస్తే గోబెల్ ప్రచారంకంటే మరింత ఎక్కువగా కనపడింది. ఇంతకు ముందు గోబెల్ ప్రచారమే అనుకుందాం . కానీ దానికి శృతి మించి గోబెల్ ప్రచారం కంటే ఎక్కువగా వెళ్లిపోయింది. మరి బహుశ వారు మరచిపోయారేమో. వారు చెప్పారు బాంబు దాడుల గురించి నేను పేరు ఎత్తకుండా చెప్పడం మంచిదేమో అని భావిస్తున్నాను. నరసరావు పేటలో ఒక మంత్రి గారింట్లో బాంబులు పేలి నలుగురు మృతి చెందినటువంటి విషయం బహుశా దాడి వీరభద్రరావు గారి స్మృర్తికి రాలేదేమో. అలాగే తీవ్రవాదుల చేతుల్లో హతమైనటువంటి మాధవ రెడ్డి గారు కూడా, వారికి గుర్తుకు రాలేదేమో, అలాగే ముఖ్యమంత్రి గారే స్వయంగా, వారే దాడిలో గాయపడి మరి ఏదో దైవ ఘటనతో తప్పించుకుని బయటపడ్డారు.

మ.1.40

మరి ఆ స్మృతులన్నీ మరిచిపోయి, ఇప్పుడే ఏదో దాడి జరుగుతోంది అని అంటే, ఈ ప్రభుత్వం గురించి అందరికీ తెలుసు. తీవ్రవాదులను కూడా దేశ భక్తులుగా ఎవరన్నారో సభాము ఖంగా పేరు చెప్పక్కర్లేదు. మీకు తెలుసు. మరి అలాంటి వారి కాలంలోనే తీవ్రవాదం, అతివాదం వేళ్లూనుకున్నాయి. దానిని వేళ్లతో సహా పెకలించేందుకు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం కృతకృత్యులై వున్నారని పల్లెల్లోనూ, పట్నాల లోనూ అందరూ శ్లాఘిస్తున్నారు. ఆ విషయంలో ప్రభుత్వం గట్టి చర్య తీసుకుందని తెలుసు. మరి పోలీసులను నిర్వీర్యం చేశామని అంటున్నారు. పోలీసులను నిర్వీర్యం చేయడం ఎప్పుడు ప్రారంభమైందంటే అది 1985-86. అంతకు ముందు పోలీసు వ్యవస్థ చక్కగానే నడిచింది. దానిని మళ్లీ గాడికి ఎక్కించేందుకు ప్రస్తుత ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. పెద్దలు నాగేశ్వర రావు గారు చెప్పారు, అవినీతి గురించి. ఇ.పి.సి. పద్ధతి ప్రవేశపెట్టింది గత ప్రభుత్వమని ఒప్పుకుంటూ ఇ.పి.సి.లో వున్న పద్ధతి ప్రకారంగా కాంట్రాక్టరు ఇష్టమున్నట్లు చేసి 45 తూముల్ని 27-37 చేసే అనుమతి ఆయనకు ఎవరూ ఇవ్వలేదు. సెంట్రల్ వాటర్ కమిషన్, సెంట్రల్ డిజైన్ సెక్షను వాళ్లు అనుమతించాకనే వారు కట్టడం జరుగుతోంది కాని వారిష్టం వచ్చినట్లు కట్టడం కాదు. ఆ విష యాలను మనం సుదీర్ఘంగా లోతుగా పోకుండా చూడాల్సింది. ముఖ్యంగా జలయజ్ఞంలో వున్న అవకా శాలు. మనందరికీ గుర్తుంది, ఎప్పుడో దాదాపు 120-100 సంవత్సరాల క్రితం ఒక ఆంగ్లేయుడు సర్ ఆర్థర్ కాటన్ గారు 2 జలాశయాలను నిర్మించారు. ఒకటి గోదావరి బరాజ్, రెండవది కృష్ణ. ఆ ఆనక ట్టలను నిర్మించినందుకే గోదావరి డెల్టా ప్రజలు గాని, రైతులు గాని ఇప్పటికీ వారిని స్మరిస్తూ ఉంటారు. కాటన్ గారి పుణ్యమా అని మూడు పూటలా భోజనం చేస్తున్నామని అంటున్నారు. మరి పెద్దలు చెప్పారు. ఈ 4 సంవత్సరాలను పోల్చుకుంటున్నారు. లేకపోతే 1985 నుంచి పోలుస్తున్నారు.

ఆస్తులు, అప్పుల వివరాలకు వెడితే అప్పటి పరిస్థితి ఏమిటి? 1983 తర్వాత ఆస్తులు, అప్పుల వివరాలు ఏమిటి? గత 9 ఏళ్లలో ఆస్తులు, అప్పుల వివరాలను పరిశీలించి చూస్తే ఉత్పాదక శక్తికి ఉపయోగించాల్సిన ఋణాలను రెవిన్యూ లోటు పూర్తి చేయడానికి చేసిన తప్పిదమే రాష్ట్రం తిరోగ మనానికి దారి తీసింది. ఇది పెద్దలు అంగీకరించవలసిన విషయం. 1994 వరకూ ఆస్తులు, అప్పుల నిష్పత్తి తీసుకుంటే ఆస్తులు 1.1 గా ఉన్నాయి. అప్పులు రూపాయిగా ఉన్నాయి. 2004లో ఆస్తులు 63 పైసలు, ఋణాలు రూపాయిగా మిగిలింది. ఇది నేను చెప్పింది కాదు. అందరికీ తెలిసిందే. కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ చెప్పిందే. నేను ఉపన్యాసం కోసం చెప్పడం లేదు. అంటే రాష్ట్రాన్ని పటిష్టమైన ఆర్థిక వ్యవస్థ నుంచి దురవస్థలోనికి తీసుకురావడం మొదలైంది. 1985 నుంచి అది గమ నించాలి. అంతకు ముందు కాంగ్రెస్ పాలనలో వీరు తీసుకోవడం లేదని నాగేశ్వర రావు గారు అన్నారు. Yes we take the credit of it. సంజీవరెడ్డి గారు, వెంగళరావు గారు, బ్రహ్మానందరెడ్డి గారు వాళ్ల ప్రభుత్వాలలో కట్టించిన మేజర్ ఇరిగేషన్ ప్రాజెక్టులే తప్ప 1983 తర్వాత మేజర్ ప్రాజెక్టులు కట్టిన దాఖలాలు కనిపించడం లేదు. మరి ఇంత పెద్ద ఎత్తున పునాది రాళ్లు సమాధి రాళ్లు కాకూడదని రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం మొత్తం అన్ని ప్రాజెక్టులను కలుపుకుంటే 72, అందులో ముఖ్యమైనవి 47 ప్రాజెక్టులను టేకప్ చేసి, అందులో 12 పూర్తి చేసింది. మిగతా 35 కూడా పలు దశలలో ఉన్నాయి. బహుశా 2008-09 లో కొన్ని పూర్తి అవుతాయి. పూర్తయినపుడు తప్పకుండా రాబోయే రోజులలో ప్రజలు రాజశేఖర రెడ్డి గారి ఫొటో పెట్టుకుని, పూజించుకుంటారని చెబుతున్నాను. ఇది నా ఆత్మ విశ్వాసం. నేను పొరబాటుగా చెప్పడం లేదు. కాటన్ గారిని 100 ఏళ్లు గుర్తుంచుకుంటే, రాజశే

ఖర రెడ్డి గారిని మరో 100 ఏళ్లు గుర్తుంచుకుంటారు. వారి ప్రభుత్వంలో వుండి సహకరించిన మనల్ని అందరినీ గుర్తుంచుకుంటారు. ప్రభుత్వం అంటే ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మినిస్టర్లు – ఇలా అందరినీ గుర్తుంచుకునే విధంగా రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో అభివృద్ధి కార్యక్రమాలు జరగడం అభి నందించాల్సిన విషయం.

అలాగే ప్రెస్ గురించి మాట్లాడేరు. అంటే వాళ్లు చేసే అక్రమ వ్యాపారాలను వెలికితీస్తే అది గవ ర్నమెంటు తప్పా? మనకు తెలుసు, రామోజీరావు గారి పత్రిక వేరు, వారు చేసే వ్యాపారం వేరు. వారి వ్యాపారం అక్రమంగా వుందని నిరూపణ చేసి, దానిని అరికట్టినందుకు ప్రభుత్వం మీద కాలు దువ్వు తున్నారు రామోజీరావు గారు.

అలాగే మరి ఇందాక వీరభద్రరావు గారన్నారు. ఇంకో సంవత్సరం తర్వాత చూడండి అక్క డకు వస్తామని. అలా కలలు కనడం తప్ప అవి కల్లలు అవుతాయి. నివేదికల ద్వారా గాని సర్వేల ద్వారా గాని తెలుపుతున్న వివరాలను మనం పరిగణనలోకి తీసుకోకుండా ప్రజాభిప్రాయంతో ప్రజాకోర్టులో తేలుతుంది. సంవత్సరం తర్వాత, ఆరు నెలల తర్వాత అంటే జరిగేది కాదు. ప్రజాకోర్టులో సంవ త్సరం తర్వాత తేలుతుంది ఎవరి భవిత ఏమిటో . మంచి చేసిన వారికి పట్టం కడతారు. వీరభద్ర రావు గారికి కంగ్రాట్సు చెబుదామనుకుంటున్నాను. తప్పు చేశాము కాబట్టి ఇక్కడ కూర్చున్నామని ఒప్పుకున్నారు. ఆ తప్పు మేము చేయకూడదనే దేశంలో కెల్ల అత్యధిక పెట్టుబడితో ప్రణాళికా బడ్జె టును రూపొందించడం జరిగింది. దేశంలో మనం జనాభా పరంగా గాని, వైశాల్యం పరంగా గాని 4 వ స్థానంలో వుంటాము. మన ఆర్థిక మంత్రి గారి నేతృత్వంలో రాజశేఖర రెడ్డి గారు ముఖ్యమంత్రిగా, పోయినసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోనే అత్యుత్తమంగా వుందని చెప్పారు.

ఆరోగ్య వివరాలు పెద్దలు రోశయ్య గారు చెప్పారు. కాబట్టి వివరాలలోనికి పోను. 108, 104 గురించి వారు చెప్పారు. రోజుకు అత్యవసర సేవలు కనీసం 2000 మందికి అప్పగిస్తున్నారు. దానికి అభినందించాలి. మనం ఎమర్జెన్సీ మేనేజ్మెంటు రీసెర్చి ఇనిస్టిట్యూట్ వాళ్లు చేస్తున్న భాగస్వామ్యంతో ప్రభుత్వం ప్రస్తుతం ఉన్న 575 కాకుండా ఈ ప్రణాళికలో బహుశా ఇంకో 500 add చేస్తారను కుంటాను. అలాగే ప్రయోగాత్మకంగా 104 అనే దానిని టోల్‌ఫ్రీగా ప్రవేశపెట్టబోతున్నారు. అదేమి టంటే ఆసుపత్రులకు ప్రజలు అని కాకుండా ప్రజల వద్దకే అంబులెన్సు ద్వారా వైద్యం జరగడానికి టెలి మెడిసిన్ జరగడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

మ.1.50

ఇటువంటి స్కీమ్స్ భారీ ఎత్తున నిర్వహించినప్పుడు బహుళ ప్రచారం జయగుతాయి. గుజ రాత్ ముఖ్యమంత్రి మోడి గారు, వారి ప్రతినిధులను ఈ స్కీమ్ గురించి తెలుసుకోమని పంపించారు. ఆరోగ్యశ్రీ, 108, 104 స్కీమ్స్ ఎలా నడుస్తున్నాయో తెలుసుకోడానికి వారు వచ్చారు. అది మనందరికి గర్వ కారణం. ఈ స్కీమ్స్ ఇంకా పటిష్టంగా ఎట్లా చేయాలి అన్నది చూడాలి. గవర్నమెంట్ హాస్ప టల్స్‌ని పటిష్టం చేయడానికి తీసుకొంటున్న చర్యల గురించి రోశయ్య గారు చెప్పారు. సంక్షేమం గురించి, అభివృద్ధి గురించి ఆస్థులను కొనాల్సిన ప్రభుత్వం అమ్ముతోందని దాడి వీరభద్రరావు గారు

చెప్పారు. నిరుపయోగమైన ఆస్థులను అమ్మి, ఉపయెగకరమైన అస్థులను కూడబెట్టుకోవడం మంచిదా? లేక ఆ ఆస్థులు అలాగే ఉంచి వాటిని కాపాడుకోలేక దురాక్రమణలు జరిగినప్పుడు ప్రభుత్వం ఏమి చేస్తోందని మళ్లీ మీరే అడుగుతారు. ఆస్థులు కొనాల్సినవి కొంటున్నాము. అమ్మే ఆస్థులను అమ్ముతున్నాము. అంతే కానీ, గత ప్రభుత్వంలో మాదిరిగా వాటిని ఏదో కొని, రెవెన్యూ బడ్జెటు క్రింద ఉపయోగించుకోవడం లేదని తెలియజేస్తున్నాను. ఆరోగ్యం గురించి చెపుతాను. ప్రజలు '' నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు'' అని ఎవరి ప్రభుత్వంలో అన్నారో గుర్తుంచుకోండి.

శ్రీ బి.నారాయణరావు : ఆ పాట 25 సంవత్సరాల క్రితంది.

(అంతరాయం)

శ్రీ టి.జి.వి. కృష్ణారెడ్డి : మీరు వ్యవసాయం దండగ అన్నారు. మేము వ్యవసాయం పండగ అంటున్నాము. విద్యుత్ తీగలు బట్టలు ఆరేసుకోడానికి కూడా పనికి రావు అన్నారు. ఇప్పుడు రైతు వాటిని పట్టుకోవడం లేదు. విద్యుత్‌ని వినియోగించుకొంటున్నాడు. మీరు కళ్లు తెరవండి. గతంలో ఒక కవి అన్నాడు. ఏడ్చేవాళ్లను ఏడవనీయండి. నవ్వే వారిని ఎప్పుడూ నవ్వనీయండి. ఏడ్చేవాడు ఎప్పుడూ ఏడుస్తూనే ఉంటాడు. నా కుర్చీ ఎక్కడికి పోతుందో, నా పదవి ఎక్కడికి పోతుందో, ఇంకో కుర్చీ లాక్కోవాలని చూస్తూనే ఉంటాడు. దాడి వీరభద్రరావు గారు మాట్లాడుతూ ఒక సూక్తి చెప్పారు. ఫ్రెండ్స్‌తోనే మాట్లాడడం కాకుండా talk to your enemies అన్నారు. మరి గత ప్రభుత్వంలో, రాజశేఖరరెడ్డి గారి తండ్రిని హత్య చేసినప్పుడు గుర్తుకు రాలేదా. హత్య చేసిన వారు బాహాటంగా మంత్రుల ఇళ్లల్లో దాక్కొన్నారు. పులివెందులలోని బజార్లలో తిరుగుతున్నా అరెస్ట్ చేయలేదు. అప్పుడు నీతి ఎక్కడికి పోయింది?

బలహీన వర్గాల గృహనిర్మాణం గురించి పెద్దలు చెప్పారు. మేము ఒక అడుగు వేశాము. గతంలో ఎమ్.ఎల్.ఏ.కి ఐదు వందల ఇళ్లు ఇచ్చేవారు. ఇన్‌ఛార్జీ మంత్రి గార్కి ఐదు వందల ఇళ్లు ఇవ్వడానికి వీలు ఉండేది. ఈ ప్రభుత్వం అడిగిన వారందరికి ఇళ్లని అంటుంటే, అదిగో అక్కడేదో ఎలుక దూరుతోంది అని అంటున్నారు. మీ పాలనలో, 'పనికి ఆహార పథకం'లో బియ్యం పంచే విషయంలో పందికొక్కుల విషయం మర్చేపోయారా అని అడుగుతున్నాను. 50 వేల ఇళ్లలో ఎక్కడో ఏదో జరుగుతోందంటుంటే, ఆలోచించాలని చెపుతున్నాను. గృహ నిర్మాణంలో 19 వేలు కాదండి. లెక్కలు చూస్తే ఇప్పటికి 28లక్షలు దాటాయి. ఈ ఆర్థిక సంవత్సరం 2008 పూర్తి అయ్యే లోపు 30 లక్షలు పూర్తి అవుతాయి. 2009లో ఖచ్చితంగా 60 లక్షల ఇళ్లను కట్టించి తీరాలన్న కృతనిశ్చయంతో ఈ ప్రభుత్వం ఉంది. ఆర్థికంగా వెనుకబడిన వారికి చేయూత ఇవ్వాలి. వికలాంగులకు, వితంతువులకు,అనాథలకు, వృద్ధులకు, గతంలో రూ.75లు పెన్షన్ ఇవ్వగా నేడు మేము అర్హులైన వారందరికి రూ. 200లు పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది. గతంలో నాలుగైదు నెలలకు ఒకసారి మేళాలు నిర్వహించినప్పుడే ఇచ్చేవారు. మేము అలా కాకాండా ఒకటవ తేదీన రూ.200 అర్హులైన పేదలందరికి పెన్షన్ ఇవ్వడం జరుగుతోంది.

గతంలో రేషన్ కార్డు నిమిత్తం చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డులు ఇచ్చే వారు కాదు. నేడు రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వ హయాంలో అధికారులే ప్రతి ఇంటికి వచ్చి, సర్వే చేసి అర్హులైన అందరికి తెల్ల రేషన్ కార్డులుఇవ్వడం జరిగింది. ఇది పేద వారిని ఆదుకోడం కాదా అని అడుగుతున్నాను. ఏప్రియల్ 7వ తేదీ నుండి కిలో బియ్యం రెండు రూపాయలకు ఇవ్వాలని ఈ ప్రభుత్వం సంక

ల్పించింది. అటువంటి పథకాన్ని ప్రవేశ పెట్టి ప్రభుత్వాన్ని అభినందించాల్సి పోయి, లేని పోని విషయాలు వారికి వారే ఊహించుకొన్న వారి ఆలోచనలతోనే, వారు చెప్పేదే కరెక్టు అనే ఉద్ధేశ్యంతో పోవడం అది సబబు కాదని తెలియజేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చిన ఛైర్మన్ గారికి సహృదయంతో విన్న మీ అందరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చేరుపల్లి. సీతారాములు : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యవాదములు తెలిపే తీర్మానముపై చర్చలో భాగంగా నాకు అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ప్రభుత్వం నిర్వహిస్తున్న వివిధ పథకాలకు సంబంధించి లోపాలను ఎత్తి చూపడం మా బాధ్యత. పొగడడం కాదు. అందరూ సహకరించాలని కోరుతున్నాను. గవర్నర్‌గారి ప్రసంగం అంటే, రేపు రానున్న బడ్జెట్ కూడా దీనికి అనుగుణంగానే వస్తుంది. కాబట్టి సహజంగా ఆందోళన వుంటుంది. రేపు బడ్జెటు కూడా ఇదే విధంగా వస్తే, జరిగే పరిణామాల విషయాన్ని పరిగణనలోకి తీసుకోవాల్సిన అవసరం ఉంది. సారాంశంగా చెప్పాలంటే గవర్నర్‌గారి ప్రసంగం పేద వారికి అరచేతిలో వైకుంఠం చూపించే విధంగా ఉంది.

మ. 2.00

కాని పెద్ద వాళ్లకు మాత్రం అనుకూలంగా ఉంది. ముఖ్యంగా ప్రపంచ బ్యాంకు విధానాలు చాలా స్పష్టంగా గవర్నరు ప్రసంగంలో అవుపడుతున్నాయి. గతంలో చంద్రబాబు నాయుడు గారు కూడా అదే ప్రపంచ బ్యాంకు విధానాలను అనుసరించారు. కాకపోతే వారు ఏమో ఎక్కువ చెప్పి చేసినటువంటి సందర్భం ఉంది. మీరేమో చెప్పకుండా చేసినటువంటి పరిస్థితులు ఉన్నాయి. ఆ విధంగా ఈ బడ్జెటు యొక్క సారాంశాన్ని బట్టి అర్థమవుతున్నది. ఈ ప్రసంగంలో పేర్కొన్నట్లుగా ఈ బడ్జెటులో కూడా కేటాయిస్తే, బాగా సంతోష పడే వారు ఎవరంటే కథ్రాక్టర్సు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు, సంపన్న వర్గాలు, భూకబ్జాదారులు, అవినీతిపరులు, కార్పొరేట్ సంస్థలకు మాత్రమే పెద్దపీట వేసేటువంటి ప్రమాదం ఉంది. ఆ విధంగా ప్రసంగం కొనసాగుతోంది అనేది నా అభిప్రాయం. వారు చాలా విషయాలు చెప్పారు. సుమారు రూ లక్ష కోట్లు రానున్న బడ్జెటులో వస్తుందన్న విధంగా సారాంశం ఉంది. అయితే అదే సందర్భంలో మనకు ఉన్న అప్పు గురించి కూడా ప్రస్తావిస్తే బాగుండేది. మనకు ఉన్న అప్పు ఎంత ? వాటిని తీర్చడం ఎలా అన్న దానిని గురించి ప్రస్తావించవలసిన అవసరం ఉంది. అదే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తున్న పథకాలలో జరుగుతున్న లోపాల గురించి గవర్నరుగారి ప్రసంగంలో చాలా పరిమితమైన సంఖ్యలో చెప్పడం జరిగింది. అవి చాలా పరిమితిమైన సంఖ్యలో ఉన్నాయి. కాబట్టి, వాటిని కూడా తగు విధంగా ఎత్తి చూపించవలసిన అవసరం వుందని నాకున్న అభిప్రాయం .

ముఖ్యంగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ప్రభుత్వం చాలా పెద్ద ఎత్తున ప్రచారం చేస్తున్నది. ప్రచారం చేయడానికి సంబంధించి నాకు అభ్యంతరం లేదు. కాని వాస్తవాలు ప్రచారానికి తగిన విధంగా లేవు. అన్నీ అనుకున్న ప్రకారం అయితే మంచిదే. గౌరవ సభ్యులందరికీ తెలుసు ఎంతవరకూ ఇందిరమ్మ ఇళ్లు పూర్తి అవుతున్నాయి అన్నది చూడాలి. అవి ఇప్పుడు ఇచ్చే డబ్బుతో పూర్తి అయ్యేవి కావు. పూర్తి కావు. వారిచ్చే డబ్బుతో అవి పూర్తి కావడం అన్నది అసాధ్యమైన విషయం . కేంద్ర

ప్రభుత్వం రూ. 80 వేలు అంటూ పట్టణ ప్రాంతాలలో ఇస్తూ అందులో రూ. 60 వేలు సబ్సిడీ ఇస్తున్నది, అట్లా డబ్బులు ఇస్తే తప్ప ఆ ఇళ్లు పూర్తి కావు అధ్యక్షా.

ఈ రోజు ప్రభుత్వం చెప్పిన ప్రకారంగా కూడా, అందులో జనరల్‌గా అంకె వేశారు. ఇన్ని కోట్ల నుంచి ఇన్ని కోట్లకు పెంచామని. అసలు ఎన్ని పెంచామని కాదు వారు చెప్పింది. కాబట్టి అసలు వాటికి ఎన్ని డబ్బులు పెంచారు? ఎన్ని పూర్తి అయ్యాయి? ఎన్ని ఇళ్లు ఇచ్చారన్న వివరాలు గవర్నరు గారి ప్రసంగంలో ఉంటే బాగుండేది. అంటే ప్రభుత్వం ఆ లెక్కలు చెప్పడానికి కూడా సిద్ధంగా లేదనుకుంటాను. ఆ విధంగా లెక్కలు ఉంటే గౌరవ సభ్యులందరూ అర్థం చేసుకోవడానికి అవకాశం ఉండేది. అందులో జరుగుతున్న అవినీతి, పెద్దలు కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ అందులో అవినీతి అవుపడుతోందని చెప్పారు. ఇందులో కూడా అవినీతి ఉండటం పొరపాటు. ఈ ఉన్న రూ. 50 వేలలోనే సగం తీసుకుంటుంటే, మరి పేద వారి సంగతి ఏమిటండీ? అవినీతి రూ. 40 వేలా , 50 వేలా అన్నది కాదు అవినీతి జరుగుతోందా లేదాన్నది స్పష్టంగా తెలియాలి. దానికి సంబంధించి గౌరవ మంత్రి గారికి మేము సుమారు 300 ఉత్తరాలు రాయడం జరిగింది. ఫలానా చోట, ఫలానా విధంగా అంటూ స్పెసిఫిక్‌గా ఇందిరమ్మ ఇళ్లల్లో అవినీతి జరుగుతోందని రాయడం జరిగింది. మరి అవినీతిని ఎత్తి చూపించినపుడు, అవినీతిని అరికడితే ఇందిరమ్మ ఇళ్లు ప్రభుత్వం అనుకున్న విధంగా తొందరగా పూర్తి కావడానికి అవకాశం వుంది. అవినీతిని ఎత్తి చూపించినా ఏదో కావాలని మాట్లాడుతున్నారని అనుకుంటే యింతకన్నా దౌర్భాగ్యం ఇంకోటుందా? కాబట్టి అవినీతిని అరికట్టవలసిన బాధ్యత ఈ ప్రభుత్వం పై ఉంది. అదే విధంగా ఖచ్చితంగా మీరు ఇళ్లకు సంబంధించి ఇచ్చే డబ్బు పెంచితే ఇళ్లు ఖచ్చితంగా పూర్తయ్యే అవకాశం ఉంటుంది. లేకపోతే కావు. ఇప్పటి వరకూ30 లేక 40 శాతం కంటే ఎక్కువ ఇళ్లు పూర్తి కాలేదు. అవికూడా కొంత సొంతగా పెట్టుబడి పెట్ట గలిగిన శక్తి కలిగిన వారి ఇళ్లే పూర్తయ్యాయి. అసలు శక్తి లేని వారి ఇళ్లు ఇంకా బేస్‌మెంట్ స్థాయిలోనే ఉంది. గవర్నమెంట్ చెబుతున్నది బ్యాంక్ లింకేజ్ ద్వారా ఇప్పిస్తాం అంటున్నారు, కానీ ఏ బ్యాంకూ కూడా అప్పు ఇవ్వడానికి సిద్ధంగా లేదు. అప్పులు ఇవ్వడం లేదు లోటుపాట్లన్నీ కూడా సవరించాలి, తద్వారా ఇందిరమ్మ ఇళ్లను పూర్తి చేయాలన్నది మాకున్న అభిప్రాయం.

ఇక చాలా మంది పెద్దలు జల యజ్ఞానికి సంబంధించి మాట్లాడారు, అయినప్పటికీ నేను కూడా రెండు మూడు విషయాలు మాత్రమే దాని గురించి తమ దృష్టికి తీసుకు వస్తాను. జల యజ్ఞం అనగానే ధన యజ్ఞం అనేటువంటిది ప్రచారం జరిగిన మాట వాస్తవం . మేమనడమే కాదు, కాగ్ నివేదికలో చాలా స్పష్టంగా ఫలానా ఫలానా ప్రాజెక్టులో ఇంత ఎక్సెస్ తీసుకోవడానికి ప్రయత్నం చేశారని ఉంది. రూ 341 కోట్లు లోపం జరిగిందని చెప్పడం జరిగింది. ఇదొక్కటే కాదు కాగ్ నివేదిక మిగతా అనేక విషయాలను తడిమింది. అది చెప్పింది వాస్తవమైన విషయమే కద అధ్యక్షా. అదే విధంగా, సమగ్రమైనటువంటి జల విధానాలను అనుసరించక పోవడం మూలంగా ప్రాంతీయ అసమానతలు రావడానికి అవకాశం ఏర్పడింది. వెనుకబడిన ప్రాంతాలకు ప్రాధాన్యత ఇచ్చి ఆ ప్రాజెక్టులను అభివృద్ధి చేయవలసిన అవసరం ఉంది. ఇప్పుడు చెప్పిన వాటిలో కొన్ని ప్రాజెక్టులు చేశారు. అవి కూడా అసంపూర్తిగా ఉన్నాయి. మెయిన్ కాల్వలు పూర్తి కాకుండా, ఉప కాల్వలు పూర్తి కాకుండా , పొలాలకు నీరు ఇవ్వకుండా లెక్కలు చెప్పేటువంటి పద్ధతి ఉంది. వాస్తవంగా , ప్రాజెక్టు

కింద ఎన్ని ఎకరాలకు నీరు ఇచ్చారన్న దానిని ఆధారం చేసుకుని లెక్కలు చెప్పడం మంచిది. ఆ విధంగా చేయాలి. అసంపూర్తిగా ఉన్నంటువంటి ప్రాజెక్టులు ఎన్ని అన్న విషయాల లెక్కలను చెప్పాల్సి ఉంది. ఇన్ని లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నామని చెప్పాలి. అన్నిటికన్నా ముఖ్యంగా వెనుకబడిన ప్రాంతాలలోని ప్రాజెక్టులు వెనుకబడి పోయాయి. అభివృద్ధి చెందిన ప్రాంతాలలోని ప్రాజెక్టులు మాత్రం ముందు ముందుకు పోతున్న పరిస్థితి ఉంది. ఇది చాలా దారణమైన పరిస్థితి. ఇప్పటికైనా గవర్నరు గారి ప్రసంగంలో చెప్పిన ప్రాజెక్టులకు నిధులు కేటాయించాలి, సకాలంలో నీరందించాలి. రైతాంగానికి నీరు అందిస్తే తప్ప ఇది జల యజ్ఞం తప్ప ఇంకోటికాదు.

కాబట్టి, జల యజ్ఞం ధన యజ్ఞంగా కాకుండా, కాంట్రాక్టర్లకు ఉపయోగపడే విధంగా కాకుండా నిజమైన రైతాంగానికి, నిజమైనటువంటి వెనుకబడిన ప్రాంతాలలో ఈ ప్రాజెక్టులు పూర్తి చేయాలని , ఆ విధంగా ఈ ప్రభుత్వం తగిన విధంగా వ్యవహరించలేదని తెలియజేస్తున్నాను. ఈ లోపాలను సవరించుకుంటే మంచిది. ప్రాజెక్టులకు ఎవరూ వ్యతిరేకం కాదు. కాని ప్రాధాన్యతా క్రమం లేదు. ప్రాధాన్యతా క్రమంలో బడ్జెటు కేటాయింపులు లేవు. రాజకీయపరమైన కేటాయింపులు, రాజకీయపరమైన నిర్ణయాలు ఉన్నాయి తప్ప, ప్రాధాన్యతా క్రమంలో లేవని చాలా స్పష్టంగా అనేక మంది మేధావులు చెబుతున్నారు. అదే మేమూ చెబుతున్నాము.

ఇక ఆరోగ్యశ్రీ కి సంబంధించి చాలా మంది చెప్పారు. గౌరవనీయులు పెద్దలు రోశయ్య గారు చెప్పారు. నేను ఒక్క విషయం అడుగుతున్నాను. ఈ ఆరోగ్యశ్రీలో జరుగుతున్నటువంటి లోపాలను అరికట్టండి. గవర్నమెంటు డబ్బులు ఇస్తున్నది. కానీ కార్పొరేట్ హాస్పటల్సు ఉన్న రేట్సును పెంచేసి సర్కారు నుంచి వచ్చేటువంటి డబ్బులను అందరూ స్వాహాచేసేట్లుగా ప్రయత్నం చేస్తున్నది నిజం అవునా కాదా? నిన్ననే ప్రశ్నోత్తరాల సమయంలో కార్పొరేట్ హాస్పటల్సు గురించి చర్చ జరిగింది. కార్పొరేట్ సంస్థల తరఫునుంచి జరుగుతున్న లోపాలు, పాపాలు చాలా పెద్ద ఎత్తున ఉన్నాయి. హౌస్ కమిటీ వేయాలని డిమాండు చేశాం . దానికి కూడా ప్రభుత్వం అంగీకరించలేదు. మొదలు అవి అరికట్టకుండా వట్టి మాటలు మాట్లాడటం వల్ల ప్రయోజనం ఏమిటి? అవి అరికట్టక పోతే గవర్నమెంటు నుంచి వచ్చే డబ్బులు అన్నీ కార్పొరేట్ హాస్పటల్సుకు పోవడం మాత్రం వాస్తవం. అది పేద ప్రజలకు ఉపయోగపడదు. ఎందుకంటే కాస్ట్ పెరిగిపోతుంది. వచ్చేది పైపైన కొట్టే పరిస్థితి ఉంది. పైరవీలు చేసుకుని, పైరవీలు తెచ్చుకుని మంజూరు చేసుకునేటువంటి పరిస్థితులున్నాయి. కాబట్టి వాస్తవ పరిస్థితులను విడనాడటం వల్ల నష్టం జరుగుతుంది.

మ2.10

అదేవిధంగా, ఆరోగ్య శ్రీకి సంబంధించి చాలా ముఖ్యమైన విషయం కాబట్టి. దీనికి కేటాయిస్తున్న డబ్బులు ఆరోగ్యానికి సబంధించిన డిపార్ట్‌మెంట్‌కి సంబంధిచిన డబ్బులు. అందుకే దుర్వినియోగం కాకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద వుంది. అదేవిధంగా మాకున్న అభిప్రాయంలో ప్రభుత్వానికి సంబంధించిన హాస్పటల్స్ అవి జిల్లాగాని, ఏరియా గాని ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు గాని. వాటిని భలోపేతం చేయవలసిన అవసరం వుంది. ఈ ఆరోగ్య శ్రీలో ఒకటి, రెండు

శాతం జబ్బులకు మాత్రమే ఈ స్కీము ఉంది. మిగతా 98 శాతం జబ్బుల సంగతి ఏమిటి. ఆ హాస్పటల్‌కి సంబంధించి అభివృద్ధి విషయంలో, ఎక్విప్‌మెంట్ విషయంలో, సిబ్బంది విషయంలో. దీనికి సంబంధించినటువంటివి తీసుకోకుండా. కేవలం ఈ మంత్రం చదువుకుంటూ కూర్చుంటే. నూటికి 95 శాతంగా ఉన్న జబ్బులు, నూటికి 85 శాతంగా ఉన్న పేద ప్రజలకి అన్యాయం జరిగే ప్రమాదం వుంది. అందుకనే, ఆరోగ్య శ్రీని చూసి, క్రింద వైద్యాన్ని చూడకుండా. ప్రజలను చూడకుండా ఉండడం అనేది న్యాయమైనది కాదు. అందుకనే, ఈ విషయాన్ని పరిశీలించాలని, నేను మీ దృష్టికి తీసుకువస్తున్నాను. కొన్ని ప్రాంతాలలో అదిలాబాద్ వంటి ప్రాంతాలలో మేము తిరిగి వచ్చాం. గిరిజనులకు సంబంధించిన ప్రాంతాలలో గవర్నర్ గారి ప్రసంగంలో ఏమి చెప్పారండి. రెండున్నర లక్షల దోమ తెరలను సప్లై చేశామంటున్నారు. దోమ తెరలను సప్లై చేస్తే ఆరోగ్యాలు బాగుపడ్డాట్టా. దోమతెరలు ఒక భాగం. కాని, హాస్పటల్ సంగతి, మందుల సంగతేమిటి. శాశ్వతమైన పరిష్కారం కోసం ఈ ప్రభుత్వం ఏమి చేస్తున్నది. సీజనల్‌గా ఆలోచిస్తున్నది తప్పా. ఇదిగో ఈ సీజన్‌లో ఈ ప్రాంతంలో ఇట్లాటి పరిస్థితి వస్తున్నదని. వీటికి న్యాయం చేయాలనే ముందు చూపు ఈ ప్రభుత్వానికి లేదు. అందుకనే, ఆ విషయాన్ని కూడా గమనంలో ఉంచుకోవాలని, ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. పెన్షన్‌కి సంబంధించిన విషయంలో. ఉన్నటువంటి పెన్షలు ఉన్నంతలో ఉపయోగకరంగా ఉన్నమాట వాస్తవం. కాని, అదేసందర్భంలో, వికలాంగులకు అదే రు.200 ఇస్తున్నారు. వికలాంగులకు పెంచాల్సిన అవసరం వుంది. ఆ విషయంలో కూడా ప్రభుత్వం తగిన విధంగా ఆలోచించి, ఇప్పుడిస్తున్న పెన్షన్‌లో కూడా కేంద్ర ప్రభుత్వం రు.400 పెన్షన్ ఇస్తున్నారు. ఆ విధంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా రు.400లకు పెంచడానికి ప్రయత్నం చేయడం మంచిదనేది మాకున్న అభిప్రాయం. వ్యవసాయానికి సంబంధించి, గిట్టుబాటు ధరలకు సంబంధించి మాత్రం. ఇవాళ ఈ ప్రభుత్వంలో కూడా అది అమలు జరగడంలేదు. అది అమలు జరుగుతుంది అని అటున్నారు. కాని ఆచరణలో మాత్రం చాలా లోపాలు ఉన్నటువంటి పరిస్థితి ఉన్నది. దానికి కావాలంటే స్వామినాథన్ కమీషన్ రిపోర్టు, జెయితీ ఘోష్ రిపోర్టులను అధ్యాయనం చేసి. తగిన విధంగా అమలు చేస్తే, ఉపయోగం జరుగుతుంది. అలాగే, పశు క్రాంతి, ఇందిరా ప్రభ, జీవ క్రాంతి వంటి పథకాలు మాత్రం నోరు తిరగరాకుండా పథకాలు వస్తున్నాయి. కాని పథకాల ఆచరణలో మాత్రం చాలా లోపాలున్న పరిస్థితి ఉన్నది. ఆ విషయాన్ని కూడా గమనంలో ఉంచాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. భూ సమస్యల దగ్గరకు వచ్చినప్పుడు, ముఖ్యమంత్రిగారు, పోయిన సారి అసైన్డ్ భూములు 12 నుండి 20 లక్షల ఎకరాల భూములు అన్యాక్రాంతం అయ్యాయని శాసన సభలో ప్రకటించారు. మూడు మాసాల లోపల అసైన్డ్ భూములు ప్రభుత్వానికి అప్పగించకపోతే. ఆ భూములను మేము స్వాధీనం చేసుకొని, అన్యాక్రాంతానికి పాల్పడిన వారిపై కేసులు పెట్టి అరెస్ట్ చేసి. ఆ భూములను పేదవాళ్లకు పంపిణీ చేస్తాం అన్నారు. కాని, ఇవాళ, ఎన్ని ఎకరాల అసైన్డ్ భూమిని బయటకు తీసారు. ఎన్ని ఎకరాల భూమిని పంపిణీ చేశారనేది మాత్రం స్పష్టంగా లేదు. ఈ విషయాన్ని కూడా గమనంలో ఉంచుకోవాలని ఈ విషయాన్ని తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇళ్ల స్థలాల విషయంలో కూడా పట్టణ ప్రాంతాలలో, మండల ప్రాంతాలలో ఇళ్ల స్థలాలు ఇస్తున్నామని చెప్పారు తప్ప, ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. గ్రామీణ ప్రాంతాలలో కొన్ని ఇచ్చారు. కాని, పట్టణ ప్రాంతాలలో మాత్రం ఇళ్ల స్థలాలు ఇవ్వలేదు. ఇళ్ల స్థలాలను వాళ్లకు ఎప్పుడిస్తారు. ఎప్పుడు వాళ్లకు ఇళ్లు కట్టిస్తారనే విషయం కూడా పరిశీలించాల్సిన అవసరం వుంది. అందులో, గవర్నర్ గారి ప్రసంగంలో ఇంత ముఖ్యమైన విషయాలుంటే. అసంఘటిత

కార్మికుల విషయం గాని. అదేవిధంగా ఉద్యోగులు, పార్ట్ టైమ్ వర్క్‌ర్సు, ఇతర ఉపకార వేతనం, గౌరవ వేతనం చాలా ముద్దుముద్దు పేర్లు పెట్టినటువంటి సుమారు ఎనిమిదిన్నర లక్షల మంది ఉద్యోగులు ఉన్నారు. వాళ్లకు పేరు మాత్రం గౌరవం అనే పేరు తగిలించారు. రు.400 నుండి రు.1500 లే వారికి వేతనం ఇస్తున్నా పరిస్థితులున్నాయి. మరి వాళ్లందరిని ఎట్లా మేనేజ్ చేయాలి. వాళ్ల వేతనాలు పెంచాలి. ఆ విధమైన సమస్యను కూడా పరిష్కారం చేయవలసిన అవసరం వుంది. అసంఘటిత రంగ కార్మికులకు కూడా ఒక చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉందని చెప్పదలచుకున్నాను. ఉపాధి హామీ పథకానికి సంబంధించి, అందులో కూడా అవినీతి ప్రారంభమైయ్యింది. ఆ అవినీతిని కంట్రోల్ చేయకపోతే, ఉపాధి హామీ పథకం కొంతమంది పెద్దలకు మాత్రమే ఉపాధిగా మారే ప్రమాదం ఉంది. ఆ విషయాన్ని కూడా పరిగణనలోనికి తీసుకోవలసిన అవసరం ఉంది. మైనారిటీలకు సంబంధించిన విషయాలలో గల్ఫ్ బాధితుల సమస్య చాలా తీవ్రమైన సమస్య. మొత్తం ప్రభుత్వ భూములను అమ్ముతున్నారు. అందులో వక్ఫ్ భూములను అమ్ముతున్నారు. అమ్మగా పాయినసారి రు.8 వేల కోట్లు వచ్చింది. ఇప్పుడు రు.12 వందల కోట్లో, రు.13 వందల కోట్లో రావాలని అడుగుతున్నారు. ప్రభుత్వ భూములను, వక్ఫ్ భూములు మొత్తం అమ్మేసుకొని, సర్కారు ఖజానాలో వేస్తున్నారు. అందుకనే, వక్ఫ్ భూములను, ప్రభుత్వ భూములను కాపాడాలి. కాపాడి ఖజానాలో వేయకుండా, పేదలకు పంపిణీచేయాల్సిన అవసరం ఉందని తమరి దృష్టికి తీసుకువస్తున్నాను. సంక్షేమానికి కేటాయిస్తున్న బడ్జెట్. కేటాయించేది తక్కువ, ఖర్చు పెట్టేది ఇంకా తక్కువ. మీరు బడ్జెట్‌ను పరిశీలించండి. సంక్షేమ రంగానికి ఒక్కక్క సంవత్సరానికి 22శాతం, 28 శాతం, 30 శాతం ఖర్చుపెట్టకుండా మిగిలిపోతున్నాయి. ఎందుకు సంక్షేమ రంగానికి ఇచ్చేదే తక్కువ, ఖర్చుపెట్టేది ఇంకా తక్కువ. అంటే ఈ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనేదానికి అవకాశం కలుగుతున్నది. అంకెలే అవకాశం కల్పిస్తున్నాయి. అందుకే ఇచ్చినటువంటి నిధులను సకాలంలో ఖర్చు పెట్టాల్సిన అవసరం వుంది. అవినీతికి సంబంధించిన విషయంలో కూడా సమాల్ నివేదిక గాని, కాగ్ నివేదికగాని, హరిరామ జోగయ్యగారు రోజు చేసే ప్రకటనలు గాని. ప్రజలలో పెద్ద చర్చ జరుగుతుంది. దానిని క్లారిఫై చేయాల్సిన అవసరం ఉంది. ఆ విధమైన బాధ్యత ప్రభుత్వం మీద ఉన్నది. చర్చ జరుగుతున్నటువంటి ఈ విషయాలను కూడా చూడాల్సిన అవసరం ఉన్నది. ఇంకొక విషయం హైదరాబాద్‌ని, ప్రపంచ స్థాయి నగరంగా చేస్తామంటున్నారు చాలా సంతోషం. కాని చంగల్‌రాయుడుగారు చెప్పారు. వర్షాకాలంలో మాత్రం బోట్లు ఏర్పాటు చేస్తే చాలా మంచిది, అది ఒక్కటి చేయమని. నిజంగా బోట్లు ఏర్పాటు చేసి, హైదరాబాద్ నగరంను ప్రపంచ స్థాయి నగరం క్రిందకు వచ్చే అవకాశం ఉంది. హైదరాబాద్ నగరంలో చాలా చాలా లోపాలున్నాయి. దానికి సంబంధించిన చర్యలు కూడా తీసుకోవాలని కోరుతూఉన్నాం. మంచినీటి సమస్య ప్రస్తావించాం అధ్యక్షా. ఫ్లోరిన్ రహిత నీళ్లు. ఫోరిన్ ప్రాంతంలో ఇవ్వాళ్లకు కూడా నీళ్లు ఇవ్వని పరిస్థితి ఉన్నది. సింగూరు జలాలను నిజామాబాద్, మెదక్ జిల్లాలకు ఇవ్వనటువంటి పరిస్థితి ఉన్నది. హైదరాబాద్ కూడా నీళ్ల పరిస్థితి శాశ్వతంగా పరిష్కారం కానటువంటి పరిస్థితి ఉన్నది. ఈ సమస్యను కూడా తక్షణం పరిష్కారం చేయవలసిన అవసరం ఉంది. ఉత్తమ పన్నుల విధానం అంటున్నారు. పేరు మాత్రం మంచి పేరు పెట్టారు. డబ్బులు మాత్రం ప్రచారం జరగకుండానే ప్రజల జేబులను ఖాళీ చేసేవిధంగా విపరీతమైన పన్నులు వసూలు చేసే పద్ధతులు కూడా అగుపడుతున్నాయి. మద్యపానం మీద కొన్ని వేల కోట్లు. భూములు అమ్మిన దాని మీద కొన్ని వేల కోట్లు. యుజర్ చార్జీలు, రిజిస్ట్రేషన్

ఫీజ్‌లు ఈ విధంగా ప్రజల జేబులు చిల్లులుపడే విధంగా వ్యవహరిస్తున్న పరిస్థితి ఉన్నది. అదేవిధంగా శాంతి భద్రతలు, ఉద్యమాలపై నిర్బంధం విషయాలు కూడా చివరిలో నేను చెప్పదలచుకున్నాను. ఉద్యమాల మీద ఒక తీవ్రమైన నిర్బంధాన్ని కొనసాగిస్తున్నారు. సద్విమర్శ చేస్తే కూడా సహించలేని పరిస్థితి ఉన్నది. చివరికి మన యం.ఎల్.సి గారి మీద కూడా కేసు పెట్టారు. ప్రజాప్రతినిధుల సంఘం వాళ్లు, రెప్రజెన్‌టేషన్ ఇచ్చే సందర్భంలో. విషయాన్ని ఉద్యమానికి సంబంధించిన అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలి. వాస్తవాలను దృష్టిలో పెట్టుకోవాలని, తగిన విధంగా సర్దుకొని మంచి పనులు చేస్తే మంచిది. కాకపోతే విమర్శలను స్వీకరించని లక్షణం. మాట్లాడుతుంటే అవహేళన చేసే లక్షణం. లేకపోతే నిర్బంధం పెట్టి కేసులు పెట్టే పద్ధతులు మాత్రం మంచిది కాదు. ఈ విషయంలో కూడా ప్రభుత్వం తగిన విధంగా ఆలోచించాలని. తగిన విధమైన చర్యలను చేపట్టాలని కోరుతు సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ దాచూరి రామిరెడ్డి : అధ్యక్షా, శాసన మండలి ఏర్పడిన తరువాత. మొదటిసారి గత సమావేశాలలో లాంచనంగా మేము చర్చ జరిపామే తప్పా, మొదటిసారిగా ఈ రోజు సమగ్రమైన చర్చ జరుగుతువుంది. గవర్నర్‌గారి ప్రసంగం అనే పేరైనా. అది ప్రభుత్వ విధాన పత్రంగా మనం పరిగణిస్తాం కాబట్టి. ప్రభుత్వం ఏ విధమైన కార్యక్రమాలు చేస్తుందో. ఈ పత్రములో సవివరంగా పేర్కొన్నారు. వాటిలో ఉండేటువంటి, మంచిచెడులను మాట్లాడే అవకాశం నాకు కల్పించినందుకు. మొట్టమొదటిగా అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. గవర్నర్ గారి ప్రసంగంలో మన జాతి పిత గాంధీ గారి గురించి మొట్టమొదట కోట్ చేశారు. గాంధీగారికి, ధన్యవాదం చెప్పడం వరకు బాగానే వుందిగాని. 60 ఏళ్లలో మనం గుర్తు పెట్టుకున్నామా, మర్చిపోయామా. నాకు అర్థం కావడములేదు. మేము మొన్న ఎన్నికలు జరిగినప్పుడు ఓట్లకోసం ప్రజలలోకి వెళుతున్నప్పుడు. 16 మంది, 8 మంది, 8 మంది అభ్యర్దులు మేము ఉన్నాం. తక్కిన వాళ్లందరూ, రకరకాలుగా ఎన్నికై వచ్చిన అభ్యర్థులు ఉన్నారు. శాసన సభ్యులు, పార్లమెంట్ సభ్యులు ఉన్నారు. పంచాయితీ ఎన్నికలు జరుగుతున్నాయి.

మ. 2.20

నాకు తెలిసినంతవరకు గత ముప్పై సంవత్సరాల ఎన్నికలలో ఖర్చు రోజు రోజుకి పెరుగుతూ వుంది . కేవలం మా పదహేరు మంది మెజారిటీ సభ్యులు మాత్రమే ఓటర్లకు ఏ విధమైన లంచాలు ఇవ్వకుండా, అవినీతి కార్యక్రమాలు చేయకుండా గెలిచారని చెప్పటానికి నేను సంతోషిస్తున్నాను. మొత్తం ఎన్నికలలో పంచాయతీ బోర్డులు కూడా రూపాయలు కోట్లలో ఖర్చు పెట్టేటటువంటి స్థితి గాని, లేకపోతే ఎమ్మెల్యేలు కోట్ల రూపాయలు ఖర్చు పెట్టేటటువంటి స్థితి ఎక్కడినుంచి వచ్చిందని ఆలోచిస్తే, గవర్నమెంటు డబ్బు కంటే బ్లాక్ మనీ పెరిగిపోవడం మూలంగా. ఈ బ్లాక్ మనీని అరికడితే అనేక ప్రజా కార్యక్రమాల్ని సజావుగా చేయడానికి అవకాశం వుంది, అందువల్ల మనం మొట్టమొదట చేయాల్సిన పని, ముఖ్యమంత్రిగారు చాలా మంచి పథకాలు ప్రవేశపెట్టారని విన్నాం, కాబట్టి దాంట్లో దుర్వినియోగం అవుతుందని కూడా విమర్శలు వస్తున్నాయి, అందుకని అవి పోవాలంటే అందరూ ఆత్మ పరిశీలన చేసుకుని అవినీతిని నిరోధించాలి. అందుకు ఒకటే మార్గం. అసలు దానికి జబ్బే లేదు

మరియు చికిత్స కూడా లేదు . మన దేశంలో దామాషా ప్రాతినిధ్య పద్ధతిలో పార్టీలకు సీట్లు ఇస్తే తప్ప వ్యక్తి గతంగా పోటీ చేసి గెలిచే సిస్టమ్ ఉన్నంత కాలం ఈ రాజకీయ అవినీతిని ఎవరం అరికట్టలేము. కాబట్టి దానిని గురించి ప్రస్తావించి వుంటే నేను చాలా సంతోషించేవాడిని . ఇంకా చాలా విషయాలు మేం మాట్లాడాల్సి ఉన్నప్పటికీ కూడ మాకున్న టైంను దృష్టిలో పెట్టుకుని మాట్లాడుతున్నాను. మేము ఇద్దరు సభ్యులమే ఉన్నప్పటికీ కూడా మా గ్రూపు తరఫున మేం మాట్లాడతాం .

నిన్న, మొన్న రోజూ మనం పేపర్లలో చూస్తూనే ఉన్నాం . ప్రకృతి వైపరీత్యాలు వచ్చాయి. స్వాతంత్ర్యం వచ్చి అరవై సంవత్సరాలు అయినప్పటికీ కూడ దేశంలో వాతావరణ శాఖ వారు ఈ ప్రకృతి వైపరీత్యాలకు సంబంధించి ముందుగా వార్నింగ్ ఇచ్చేటటువంటి సిస్టమ్ డెవలప్ చేయకపోవడం వల్ల ఈ నష్టాలు జరుగుతున్నాయి . అందువల్ల ఇప్పటికైనా ప్రభుత్వం తుఫానులు వచ్చినా ఇంకేమైనా వచ్చినా సకాలంలో హెచ్చరికలు చేసేటటువంటి సిస్టమ్ డెవలప్ చేయాల్సి వుంది.

అలాగే ఇన్సూరెన్స్ పథకం కొన్ని పంటలకు మాత్రమే పెట్టారు, అన్ని పంటలకు పెడితే తప్ప లాభం లేదు . మొన్నటి వరకు సెనగ రైతులు కూడ నష్టపోతారని నేననుకోలేదు కాని ఎక్కువ మంది రైతులు దాని మీద నష్టపోయారు . కాబట్టి రైతులు పండించే అన్ని రకాల పంటలకు ఇన్సూరెన్స్ స్కీమ్ ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది.

ఇక ఆరోగ్యశ్రీ పథకం గురించి పెద్దలు చెప్పారు . దాని గురించి మేం విభేదించడం లేదనేది మెయిన్ పాయింట్. జనరల్ హెల్త్‌కి పెట్టేటటువంటి బడ్జెట్‌లో నుంచి తీసి ఆరోగ్యశ్రీ పథకం క్రింద లోపాలు జరిగాయని అన్నారు. కాని జనరల్ బడ్జెట్‌లో నుంచి కాకుండా సెపరేట్ గా దానికి కేటాయింపులు పెట్టండి. ప్రభుత్వ ఆసుపత్రులన్నింటిలో దానికి కావలసినటువంటి అవకాశాలు కల్పించండి .

ఈ బడ్జెట్ ఉపన్యాసంలో సరసమైన ధరలకు మధ్యతరగతి ఉద్యోగస్థులకు ఇళ్లు ఇస్తామని అన్నారు. మరి ఇది చాలా అభ్యంతరకరం, అవాస్తవంగా ఉందని నాకు అనుమానం . మూడు సంవత్సరాల నాడు ముఖ్యమంత్రి గారు , ఉద్యోగస్థులు అందరూ సొసైటీలు ఏర్పాటు చేసుకుంటే, మీకు ఇళ్ల స్థలాలు ఇప్పిస్తామని వారు హామీ ఇచ్చారు. దాని ప్రకారం రాష్ట్రమంతా ఉద్యోగస్థులు సొసైటీలు ఏర్పాటు చేసుకున్నారు. కానీ నాకు తెలిసినంత వరకూ హైదరాబాదులో వంద, నూటయాభై ఎకరాలు తప్ప ఇంతవరకు ఒక్క ఉద్యోగస్థుడికి కూడ ఏ స్థలం ఇవ్వలేదు. ప్రజలకు మీరు ఇస్తున్న విషయాన్ని గురించి నేను ఈ చర్చను లింక్ చేయడం లేదు .

మధ్య తరగతి ఉద్యోగులకు మీరు ఇస్తామన్నటువంటి ఇళ్ల స్థలం ఎందుకు ఇవ్వలేక పోయారు? మీరు చెప్పిన పద్ధతిలోనే సొసైటీలు పెట్టుకున్నారు, దానికి కారణం ఇంకా రేట్లు ఎక్కువయ్యాయి, దేవాదాయ పొలాలు లిటిగేషన్‌లో ఉన్నాయి. ఇంకా అసైండ్ పొలాలు ఏదైనా ఉండనివ్వండి గవర్నమెంట్ ఇచ్చినటువంటి జి.ఓ కి అనుగుణంగా మధ్య తరగతి ఉద్యోగులందరికీ ఇళ్ల స్థలాలు ఇస్తే అందులో ఇల్లు కట్టుకోవడం కూడా చాలా కష్టతరమైంది, కాని ఉద్యోగులు రిటైర్ అయ్యే

లోపల నాకు ఒక ఇల్లు ఉంది అని అనిపించుకోవడానికి ఉపయోగపడుతుంది, ఏది ఏమైనా ఇళ్లు ఉన్నా లేకపోయినా ఇక్కడ సొసైటీలు పెట్టి ఇళ్లు తీసుకోవడానికి ప్రయత్నం చేస్తున్నాం, కాని లక్షలాది మంది ఉద్యోగస్థులకు ఆ సౌకర్యం లేకపోవడం చాలా బాధాకరమైన విషయం, ఆ ఏర్పాటు చేయాల్సిన అవసరం వుంది . ఆదర్శ రైతు అని మంచి స్కీం పెట్టారు, ఆదర్శ రైతును అధిగమించండి, ఇంకా స్కిల్స్ పెంచండి, కాని ఆదర్శ రైతు కూడ పార్లల్ అడ్మినిస్ట్రేషన్‌లో ఆయనదైతేనే గింజలు ఇస్తారు, ఉత్తరాలు ఇస్తారు, తోటలు ఇస్తారు అనేటటువంటివి కొన్ని చోట్ల జరుగుతున్నాయి ఆ పద్దతి కాకుండా ఎక్కువ మంది రైతులకు అవార్డ్స్ ఇవ్వండి అలాగే మా టీచర్స్‌కి కూడా అవార్డ్స్ ఇస్తుంటారు. అలాంటి వారిని పార్లర్ అడ్మినిస్ట్రేషన్‌లోకి తీసుకు రావద్దని నేను మనవి చేస్తున్నాను .

అట్లాగే పంచాయతీరాజ్‌కి చాలా అధికారాలు ఇచ్చారన్నారు కాని దానికి సంబంధించి నేను ఎక్కువ మాట్లాడాను. నాకు అర్థమైంది ఒకటే పంచాయతీలో జరిగేటటువంటి పనులకు అయిదు లక్షల రూపాయల వరకు సర్పంచి, పంచాయతీ తీర్మానం చేసి దాన్ని మంజూరు చేస్తే అర్థం వుంటుంది. కాని డ్వాక్రా గ్రూపువారు వారికి కావలసిన చిన్న కంపెనీ పేరు పెట్టుకుని వాళ్లు చెప్పిన వాళ్లకు నామినేషన్ ఇచ్చి పంచాయతీలు బైపాస్ చేయడం చాలాచోట్ల ఇప్పుడు జరుగుతున్నది. దానికి సంబంధించి జి.ఓ నంబరు తీసుకురాలేదు కాని దానిని సవరించి పంచాయతీ తీర్మానం ద్వారానే పంచాయతీల్లో పనులు జరగాలి . అలాగే ప్రతి మండలానికి లేక ప్రతి నియోజక వర్గానికి కోటి రూపాయలు నిధులు ఇస్తామన్నారు. ఆ నిధుల్లో కూడా పంచాయతీ సమితి ఉంటే సమితి అప్రూవల్‌తో జరిగాలి తప్ప అన్ని నామినేషన్‌గా మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు చెప్పినట్లు కాకుండా దానికి వ్యక్తిత్వం ఉండేట్లుగా చేయాలని చెప్పి ఈ సందర్భంగా కోరుతున్నాను .

అలాగే పాఠశాల విద్యకు సంబంధించి కొన్ని విషయాలు మీకు చెప్పాలనుకున్నాను రైట్ టు ఎడ్యుకేషన్ అని ఒక బిల్లు ఉంది. ఈ బిల్లులో కేంద్రం నుంచి రాష్ట్రానికి వచ్చి దాదాపు సంవత్సరం పైన అయింది. పేద వాళ్లకు చదువుకునే హక్కు కల్పించేటటువంటి ఇంత ముఖ్యమైన బిల్లును కనీసం ఈ సెషన్‌లో మేం పెట్టబోతున్నాము అనే మాట గౌరవ గవర్నరు ప్రసంగంలో లేదు, అంటే మీకు ఆ బిల్లు చేరలేదా లేకపోతే ఆ బిల్లు పెట్టడానికి మీకు ఇష్టం లేదా, కాని ఇప్పుడైనా సరే కేంద్రం నుంచి వచ్చినటువంటి బిల్లుని ఎక్కడుందో దుమ్ము దులిపి ఈ అసెంబ్లీ సెషన్ లోపల ఆ బిల్లు పెట్టాలి ఎందుకంటే పేదలకి హక్కు వచ్చేటటువంటి బిల్లు, అలాగే ప్రతి జిల్లాలో ఒక విశ్వ విద్యాలయం పెడతామన్నారు ఇది అంత మంచి సలహా అని నేను అనుకోవడం లేదు . విశ్వ విద్యాలయాలు ముందు ఉన్న వాటిని బాగు చేయండి. అంతే కాకుండా విశ్వ విద్యాలయాలు పెట్టాలంటే ముందు మూడు వందల ఎకరాల పొలం కావాలి. నీకు జిల్లాలో అంత పొలం ఎక్కడ దొరుకుతుంది? ప్రతిచోటా రేట్లు పెరిగిపోయాయి, అనవసరమైన శ్రమ పడేదానికంటే ఉన్న విశ్వ విద్యాలయాలను స్ట్రెంగ్తెన్ చేసి అన్ని ప్రాంతాలలో రీజనల్‌గా ఇంబ్యాలెన్సు లేకుండా అవసరమైన చోట్ల విశ్వ విద్యాలయాలు పెట్టండి, సంపూర్ణంగా ఎస్టాబ్లిష్ చేయండి, ఇప్పుడు మనకు కుప్పంలో ద్రవిడియన్ యూనివర్సిటీ పెట్టారు.ఆరు ఏడు సంవత్సరాలు గడచినా సక్రమంగా అభివృద్ధి జరుగలేదు. డబ్బునంతా ఎందుకు ఊహల్లో పెట్టి ఖర్చు పెట్టొద్దని నేను మనవి చేస్తున్నాను.

ఇక ప్రాథమిక విద్యను గురించి 2015 సంవత్సరం నాటికి సంపూర్ణ అక్షరాస్యత సాధిస్తామని ఒక మంచి మాట చెప్పారు. ఈ మాట ఇరవై సంవత్సరాల నుంచి ప్రతి ప్రభుత్వం ప్రతి బడ్జెట్ స్పీచ్‌లో అంటూనే ఉంది. మరి అరవై సంవత్సరాలు వచ్చినా మన దేశంలో ప్రాథమిక విద్య ఎందుకని అభివృద్ధి కాలేదు? ప్రపంచంలో అన్ని దేశాలలో అభివృద్ధి అయిందని కూడా మనం కొద్దిగా జాగ్రత్తగా ఆలోచించవలసిన అవసరం వుంది. అలా కావడానికి కారణం ప్రాథమిక విద్యను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడమే. ఈ యాభై సంవత్సరాల బడ్జెట్ కేటాయింపులు చూసినట్లైతే, ముందు ఉన్నత విద్యకు ప్రాధాన్యత ఇచ్చారు. ప్రాథమిక విద్యను నిర్లక్ష్యం చేశారు. ఇటీవలి కాలంలో కొంచెం దాని మీద దృష్టి సారించారు. అది మంచిదే కాని మన రాష్ట్రానికి సంబంధించి నంతవరకూ పాఠశాల విద్యను నిర్వహించేందుకు రెండు శాఖలు పెట్టారు. ఇద్దరు మంత్రులను పెట్టారు, డబ్బేమో ఒక శాఖ మంత్రి దగ్గర ఉంటుంది, పనేమో ఒక శాఖ మంత్రి దగ్గర ఉంటుంది, వీరిద్దరి మధ్య సమన్వయం లేక డిపార్ట్‌మెంట్ కొలాప్స్ అయ్యే పరిస్థితి ఉంది . పోయిన సారి బడిబాట పట్టడం విషయంలో కరపత్రాలు వేసేటప్పుడు ఏ మంత్రి ఫోటో వెయ్యాలో అర్థం కాక అసలు ఫోటోలు వేయడం మానేశారు . కాబట్టి ఇప్పుడు ఆ రెంటినీ కూడా ఒకే శాఖ క్రింద మార్చండి. మంచి గాని చెడు గాని , అడ్మినిస్ట్రేషన్ డి.ఇ.ఓ ఆధీనంలో టీచర్స్ ఉంటారు యస్.యస్.సి బోర్డు ఆధీనంలో డబ్బు ఉంటుంది వీళ్లని ట్రైనింగుకు రమ్మంటే నువ్వెవ్వరు నాకు చెప్పడానికి అని వీళ్లు, డబ్బు ఇవ్వనందుకు దీనికి దానికి సమన్వయం లేదు అందుకని అర్జంటుగా ఈ రెండు డిపార్టుమెంట్లను కలపవలసిందిగా కోరుతున్నాను. అలాగే రాజ్యాంగంలో 14 సంవత్సరాలలోపు వాళ్లందరికి ప్రభుత్వం బాధ్యత విద్య నేర్పాలన్నారు. జీరో టు సిక్స్ ప్రీ ప్రైమరీ అంటారు. మనం LKG, UKG ప్రయివేట్ పాఠశాలలకి పిల్లలను పంపుతున్నాం మరి ప్రభుత్వ పాఠశాలలో జీరో టు సిక్స్ అనేటటువంటిది ఖచ్చితంగా ప్రీ ప్రైమరీ పాఠశాలలు, ప్రతి పాఠశాలకు అనుసంధానంగా పెట్టాల్సినటువంటి అవసరం ఉంది . అలాగే ప్రతి గ్రామంలో ఒక పెద్ద పాఠశాల పెట్టడం మూలంగా ఈ చిన్న చిన్న గ్రామాలలో ఈ రోజు అనేక పాఠశాలలు మూతపడుతున్నాయి. ఎందుకంటే పది మంది పిల్లలు, ఇరవై మంది పిల్లలు లేరని, దానికి బదులుగా ప్రతి గ్రామంలో ఒక మంచి ప్రాథమిక పాఠశాల పెట్టండి, అన్ని హంగులు పెట్టండి, ఈ పది, ఇరవై మంది ఉండే పాఠశాలలను వాటికి అనుబంధ పాఠశాలలుగా పెట్టండి.

మ. 2.30

ఒకటి రెండు తరగతులు అక్కడ చెప్పండి, కాని ఐదవ తరగతులు మాత్రము మిగిలిన చోట పెట్టండి. అప్పుడు మాత్రము వర్క్ అవుట్ అవుతుంది కాని, పిల్లలు లేరని చెప్పి మూసివేసేటటువంటి పరిస్థితి మనకు మంచిది కాదు. ఆఖరికి సెకండరి విద్యలో మీరందరూ గ్రామాలు తిరుగుతున్నారు. ఉన్నత పాఠశాలల్లో అప్ గ్రేడు చేస్తున్నారు. పోస్టులు ఇవ్వడం లేదు. వాచ్‌మెన్‌లను ఇవ్వడం లేదు. ఆఖరుకు కంప్యూటర్లు ఇస్తున్నారు, దొంగలు ఎత్తుకుని పోతున్నారు. అందుకని మద్రాసు రాష్ట్రమును చూసి నేర్చుకోవాలి . మద్రాసు రాష్ట్రములో అప్ గ్రేడు చేస్తే అది అప్పర్ ప్రైమరీ స్కూలు గాని, హైస్కూలు గాని, పూర్తి సిబ్బందిని ఇస్తేనే దానిని అప్ గ్రేడు చేస్తారు. లేకపోతే అసలు అప్ గ్రేడు చేయరు. కాబట్టి నేను రిక్వెస్టు చేసేది, మన ప్రభుత్వం కూడా ఏదో అప్ గ్రేడ్ చేయాలని చెప్పి, రాజకీయఒత్తిడిలకు సిబ్బంది లేక దానిని మార్చి దివాళ ఎత్తించే దానికంటే మీరు అప్ గ్రేడ్ చేసినపుడు

ఆటోమేటిక్‌గా పోస్టులను మంజూరు చేయాల్సినటువంటి పద్ధతిని అభివృద్ధి చేయాల్సినటువంటి అవసరం వుంది. మీరు బడ్జెటులో చాలా వరకు ఖర్చు పెడుతున్నారు, కాని గేదెను కొనడానికేమో బడ్జెటు ఇస్తున్నారు పలుపు కొనడానికేమో బడ్జెటు లేదు అందకని గేదె వేరే ఇంట్లో పాలిస్తుంది, మన ఇంట్లోకి వచ్చి గడ్డి మేసి పోతుంది. అట్లనే అన్ని డబ్బులు ఇస్తున్నారు. కాంపోండు వాల్ కట్టకపోవడం వల్ల అది పబ్లిక్ టాయిలెట్ లాగా మారిపోయి, వాచ్‌మెన్ లేని కారణంగా దొంగతనాలు జరుగుతున్నాయి. అందువల్ల ఇక నుంచి గతంలో వున్నటువంటి , పెట్టబోయేస్కూళ్లల్లో గాని పూర్తి సిబ్బందిని, వాచ్‌మెన్‌ను, కాంపౌండు వాల్‌ను, సబ్జక్టు టీచర్లను వేసి సమర్థవంతంగా ప్రభుత్వ పాఠశాలలను నడిపించాలని కోరుతున్నాను. ఆఖరిమాటగా, ఇంగ్లీషు మోజు బాగా పెరిగిపోయింది. ఇంగ్లీషు మీడియం బాగా పెంచాలని అంటున్నారు. ఐదు తరగతుల వరకు, ఒకటవ తరగతిలో ఇంగ్లీషు చెప్పండి గాని, ఇంగ్లీషు మీడియం చేయొద్దు. ప్రతివాడు ఆంధ్ర రాష్ట్రములో వున్నవాడు, మాతృ భాష లో పునాదులు వచ్చే దాక సిలబస్ గాని, సిస్టమ్‌గాని వుండాలని చెప్పి నేను కోరుతూ, మిగితా విషయాలు కొంచెం మా సోదరుడు బాలసుబ్రమణ్యం గారు మాట్లాడుతారు. ఇంకా మా ఏడుగురు గ్రుపు తరుపున మాకు 14% time చొప్పున కేటాయించాలి. మా 14%లో నేను 7 %, మా బాల సుబ్రమణ్యం గారు 7% తీసుకుంటాము.

శ్రీ బి. మోహన్ రెడ్డి : అధ్యక్షా, గవర్నరు గారు మరి రాష్ట్ర ప్రభుత్వం యొక్క పని తీరుగురించి చాలా చక్కగా చెప్పడం జరిగింది. ముఖ్యంగా రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం చాలా బ్రహ్మాండంగా పనిచేస్తుంది. జల యజ్ఞం, మరి నీటి వసతి యొక్క ప్రాముఖ్యతను, వ్యవసాయం యొక్క ప్రాముఖ్యతను గుర్తించి మరి ఇప్పటి వరకు 12 ప్రాజెక్టులు పూర్తి అయినాయి. ఇంకా 27 కూడా పూర్తి చేసి మొత్తం 39 ప్రాజెక్టులు అన్నారు. అందులో మా నిజామాబాద్ జిల్లాలో కూడా ఈ మధ్యనే వారు ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించారు. అది బ్రహ్మాండంగా ప్రజలు సంతోషంగా వున్నారు. మేము అభినందిస్తున్నాము. భూములు లేని వారికి భూములు ఇస్తున్నారు. మరి ముసలి వారికి పెన్షన్‌లు ఇస్తున్నారు. ఒకరకంగా చెప్పాలంటే రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ఊహించని పద్ధతిలో చాలా చక్కగా పనిచేస్తుందని చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. మరి ప్రాజెక్టులు 74 అని చెప్పేసి అన్నారు, అవి పూర్తి అయినట్లయితే కాటన్ లాంటి గొప్ప వాళ్లను కూడా మరచి పోయి, రాజశేఖరరెడ్డి గారి పేరే చిరస్థాయిగా వుండే అవకాశం వుంది. ఎందుకంటె దాని effect వ్యవసాయం, నీళ్ల యొక్క వసతి చాలా యేండ్ల కాలం పనిచేసి తినడానికి తిండి దొరకడానికి అవకాశం వుంటుంది ఈ ప్రాజెక్టుల వల్ల. మరి ముఖ్యంగా ఈ రాజశేఖరరెడ్డి గారి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని చెప్పి, అదే విధంగా పేదవాళ్లకు పావల వడ్డీకి ఋణాలని, మిగితా వడ్డీని ప్రభుత్వమే భరించి ఇస్తున్నది. మరి ఆ పద్ధతిలో టీచర్లకు, యన్.జి.ఓ.లకు కూడా ఇండ్లు నిర్మాణం చేసుకోవడానికి ప్లాట్లు ఇస్తే, ఎ.పి.యన్.జి.ఓలకు, టి.యన్.జి.ఓ.లకు హైదరాబాదులో ఇచ్చారు, అదే విధంగా జిల్లాల్లో, మండలాల్లో కూడా ఇచ్చినట్లయితే మరి ఇంకా మంచి పేరు రావడానికి అవకాశం వుంటుంది. రిటైరు అయ్యే నాటికి, ఒక టీచరుకు, ఒక యన్.జి.ఓ.కు మరి ఇల్లు వుంటదనేటటువంటి ఆశ ఒక ప్రభుత్వోద్యోగికి వుంటే ఆ ప్రభుత్వానికి మద్దతు కూడా బాగా దొరుకుతుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ముఖ్యంగా టీచర్లకు కారుకొనుక్కోవడానికి వ డ్డీ లేనటువంటి లోను ఇవ్వవలసిందిగా కూడా నేను మీద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. MLAs, MPs, మరి మంత్రులు, MLCలు మాత్రమే కార్లల్లో

తిరుగుతే కాదు ఎప్పుడైతే ఉపాధ్యాయుడు (Indica carలోనో మరి వేరే ఏదైనా క్రొత్త కారులో తిరిగితేనే, (లక్ష రూపాయల కారుకాదు) అప్పుడే ఎందుకంటే...

(అంతరాయం)

శ్రీ బి.మోహన్ రెడ్డి : లోను ఇస్తే మరల తిరిగి చెల్లించేవిధంగా వుంటుంది . తిరిగి రాదనే ప్రశ్న ఉత్పన్నం కాదు. మరల వసూలు చేసి ఖజానాకు వచ్చేదే కాబట్టి మంచి కార్యక్రమముగా నేను సూచిస్తున్నాను. మీరు ఎన్నో కార్య క్రమాలు చేస్తున్నారు. మీరు ఆ విషయాన్ని ఆలోచించండి. కారు అనేది statusను పెంచుతుంది. రవాణా సౌకర్యాన్ని పెంచితే చాలా బాగుంటుందని అనుకుంటున్నాను. మరి నేను చాలా దేశాలు తిరిగాను. అక్కడ అందరికి రెండు,మూడేసి కార్లు వున్నాయనే విషయాన్ని నేను మీ దృష్టికి తీసుకుని వస్తున్నాను. ఇకపోతే రానున్నది ఎండాకాలం, మరి గ్రామాల్లో చాలా నీటి ఎద్దడి వుంటుంది. దానికి ఇప్పటినుంచే mobile water tankerలను వుపయోగించి నీటి ఎద్దడిలేకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాను. మరి నాలుగు లక్షల మంది ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీసు నుంచి లేకుండా చాలా ఇబ్బందికి గురి అవుతున్నారు. రాజశేఖరరెడ్డి గారు చొరవ తీసుకుంటున్నారు. నేను వారు చేస్తున్నటువంటి కృషి గురించి మాటల్లో చెప్పలేను . ఎందుకంటే స్వయంగా వారు ఢిల్లీ తీసుకుపోయి, శ్రీ శివరాజ్‌పాటిల్ గారిని కలిసినా, అన్ని డిపార్టు మెంటులలోని అధికారులను కలిసినా వారి సంతకాలు అయినప్పటికి ప్రధాన మంత్రి గారి వద్దకు వెళ్లుటకు కాలయాపన జరుగుతుంది. తొందరగా సర్వీసు రూల్స్ రాష్ట్రపతి గారి ఆమోదంతో చేసినట్లయితే రిటైరు అయ్యే ఉపాధ్యాయులకు ప్రమోషన్లు వచ్చి, స్కూళ్లల్లో టీచర్లు నియామకాలు జరిగి, ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయులతో కలకలలాడి, పేద ప్రజల పిల్లలకు విద్య లభించడానికి అవకాశం వుంటుంది. విద్యా ప్రమాణాలు పెరుగుతాయి. ఎందుకంటే ఇవాళ విద్య వ్యాపారమయింది. వున్నవాడికి కార్పొరేటు స్కూళ్లు వున్నాయి. లేనివాడు మా స్కూళ్లకు వస్తారు. టీచర్ల నియామకం ప్రభుత్వ పాఠశాలలో చేసినట్లయితే పేద పిల్లల విషయములో విద్యా ప్రమాణాలు పెరుగుటకు అవకాశాలు పెరుగుతాయని మీ దృష్టికి తీసుకుని వస్తే బాగుంటుందని నేను అనుకుంటున్నాను. అంతేకాదు, మరి ముఖ్యంగా ప్రతి సంవత్సరం ఉపాధ్యాయ నియామకం జరుగాలి. ఎపుడు సంవత్సర మధ్య కాలంలో నియామకాలు జరుగుతాయి. వార్షిక పరీక్షల సమయములో ఉపాధ్యాయులు రావడం వలన ఆశించిన ఫలితం వుండదు. ఒక క్యాలెండరు సంవత్సరములో ఒక particular periodను పెట్టి మే మాసంలో టీచర్లు పాఠశాలల్లో చేరే విధంగా మరి ఆ పద్ధతుల్లో నియామకాలు చేసినట్లయితే చాలా ఉపయోగమువుతుందని, లాభం చేకూరుతుందని, పేద విద్యార్థులకు లాభంచేకూరుతుందని మీద్వారా తెలియజేస్తున్నాను. అంతే కాదు మరి ముఖ్యంగా అప్రెంటిసు టీచరు విధానం అని చెప్పి గత ప్రభుత్వం ప్రవేశపెట్టింది. రాజశేఖరరెడ్డి గారిని మంచి నాయకుడని అంటున్నారు, ఇదిమంచి పరిపాలన అంటున్నారు. మరి ఈ అప్రెంటీసు టీచరుకు పెన్షన్ 2002, 2003 సంవత్సరాలలో నియామకం అయిన DSC టీచర్లకు ఇవ్వలేదు. ఎందుకంటే పెన్షన్ వస్తుందనే ఉద్దేశంతోనే ప్రభుత్వ ఉద్యోగములో చేరుతారు. పెన్షన్ గ్యారెంటీ అని, ప్రైవేటు ఉద్యోగాల వైపు పోకుండా జీతం ఎక్కువైనా సరే, అక్కడ చేరకుండా ప్రభుత్వ ఉద్యోగములో చేరుతున్నారు. మరి నెలకు రూ. 2100/-, రూ. 2400/- జీతానికి, యం.ఏ., యం .ఇ.డి. డిగ్రీ పట్టాలతో, రెండు లక్షల మందికి గాను, 20,000 మంది మాత్రమే చాలా మేధావులు సెలెక్టు అవుతున్నారు.వచ్చిన వెంటనే వారు నిరుత్సాహానికి గురవుతున్నారు. మరి 2002, 2003 సంవత్సరపు డి.యస్.ఇ. ఉపాధ్యాయులకు పాత పెన్షన్

విధానాన్ని కొనసాగించి వర్తింపజేయాలని ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. మరియు అప్రెంటిసు టీచర్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లు ఇచ్చి ప్రోత్సహించినట్లయితే వారు చాలా మంచి గా పనిచేయాడానికి అవకాశం వుంటుంది. ఈ మధ్యన ఎనిమిది మంది సభ్యులు కలిసి ముఖ్యమంత్రి గారిని కోరగా అప్రెంటిసు టిచర్లకు ఇంక్రిమెంట్లు అరియర్స్ నిమిత్తం వారు, రూ . 32,72,00,000/-లు ముఖ్యమంత్రి గారు కోరిన వెంటనే తక్షణమే విడుదల చేశారు. నేను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

మ.2.40

ప్రత్యేకంగా నేను వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రి గారికి ఉపాధ్యాయ సంఘాల పోరాటాలు, టీచర్లు, ఎమ్మెల్సీలు ముఖ్యమంత్రి గారిని రిక్వెస్టు చేస్తే, వారు కన్విన్సు అయి, ఇమీడియెట్‌గా ఇవ్వడం జరిగింది. అదే విధంగా 330 జీవో ద్వారా భాషా పండితులకు గ్రేడ్ 2 అర్హతలు ఉంటే గ్రేడ్ 1 స్కేల్ ఇవ్వాలని చెప్పి, జీవో ఇచ్చింది. ఎరియర్సు ఇచ్చింది. మరి అన్ని రకాల చేసిన తర్వాత ఒక ఫైన్ మార్నింగ్ ఈ 330 జీవోను రద్దు చేస్తున్నాం అంటే మరి ఈ భాషా పండితులు ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి ఈ 330 జీవోను కొనసాగించాలని చెప్పి కోరుతున్నాం.

ఎయిడెడ్ టీచర్సుకు మొదటి తేదీన జీతాలిచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నాం. ఎయిడెడ్ టీచర్లు 4 నెలల కొకసారి జీతాలు రావడం వల్ల చాలా బాధ పడుతున్నారు. వారికి 1వ తేదీన జీతాలు ఇస్తే చాలా హేపీగా ఉంటారు. జీతాలెలాగూ ఇవ్వాలి. ఆ ఇచ్చేది మొదటి తేదీన ఇస్తే సంతోషపడతారు. అలాగే మెడికల్ రీయింబర్సుమెంటు కూడా ఇవ్వాల్సిన అవసరం ఉంది. మరి వాళ్లకి ప్రమోషన్స్ కూడా ఇవ్వాల్సిన అవసరం ఉందని మీ దృష్టికి తెస్తున్నాను. అదే కాకుండా వొకేషనల్ టీచర్సు చాలా సంవత్సరాల నుంచి పార్టు టైము పని చేస్తున్నారు. జూన్‌లో తీసుకుంటున్నారు. ఏప్రిల్‌లో ఊస్ట్ చేస్తున్నారు. రాజశేఖర రెడ్డి గారు ప్రతిపక్ష నాయకుడిగా ఉన్నపుడు చంద్రబాబు నాయుడు గారికి రిటెన్‌గా లెటర్ పెట్టారు వాళ్లని రెగ్యులరైజ్ చేయమని. మరి ఆ రోజు ప్రతిపక్ష నేత ఇప్పటి ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి, వొకేషనల్ టీచర్సును రెగ్యులరైజ్ చేయాల్సిన అవసరం ఉంది. ఐదు పైసలు పెట్టాల్సిన అవసరం లేదు. క్రాఫ్ట్ టీచర్ల పోస్టులకు ప్రతి సంవత్సరం బడ్జెటు పెడుతున్నాం. ఆ క్రాఫ్ట్ టీచర్ల పోస్టులను ఎపాయింట్ చేయడం లేదు. ఆ డబ్బులు అట్లానే మిగిలిపోతున్నాయి. ఆ పోస్టులలో ఎపాయింటు చేస్తే డబ్బు ఖర్చు లేకుండా ఒకేసారి టీచర్సు రెగ్యులరైజేషన్ అయిపోతుంది.

అంతే కాదు మిత్రులు రామిరెడ్డి గారు చెప్పినట్లు, ఎడ్యుకేషన్ బిల్లు ప్రవేశ పెట్టకపోగా మేమంతా ఆందోళన చేస్తే, పార్లమెంటులో ఎడ్యుకేషన్ యాక్టు ఏ రాష్ట్ర ప్రభుత్వానికి ఆ రాష్ట్ర ప్రభుత్వమే పెట్టుకోండని చెప్పి, వాళ్లు ఎక్కడో దానిని మూలన పడేసి, సర్పంచులకు జీవో నెం.2ను ఈ రాష్ట్ర ప్రభుత్వం ఇష్యూ చేసింది. సర్పంచ్‌లు స్కూళ్లకు వెళ్లి, క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను ఇన్స్‌పెక్షను చేయాలట. క్వాలిటీ ఎడ్యుకేషన్‌ను ఇన్స్‌పెక్షను చేయడానికి ఎంత మంది సర్పంచులు బిఎ, బిఎడ్‌లు, ఎంఎ, బిఎడ్‌లు ఉన్నారు? ఎంతమంది ట్రైనింగ్ పొందారని అడుగుతున్నాను. ముఖ్యమంత్రి గారిని విద్యాధికారులు తప్పుదోవ పట్టిస్తే జీవో 2 ఇచ్చారు. ఇది చాలా ప్రమాదకరం. సర్పంచులు స్కూళ్లకు వెళ్లి క్లాసు

రూములో ఉండి ఉపాధ్యాయుల బోధనను, క్వాలిటీ ఎడ్యుకేషనును టెస్టు చేస్తే, ఇది ఎక్కడకు దారి తీస్తుందో మీరే ఆలోచించండి. అదే విధంగా ప్రతి శనివారం స్కూల్సును క్లోజ్ చేయాలి. ఆ గ్రామంలో ఉండే పాఠశాల ఉపాధ్యాయు లందరినీ సర్పంచ్ సమావేశ పరచి, శనివారం నాడు క్వాలిటీ ఎడ్యుకేషను గురించి సమీక్షించమని జీవో ఇచ్చారు. అధ్యక్షా, ఉపాధ్యాయుల కోపానికి గురైన ప్రభుత్వం ఎన్నడూ ముందుకు పోలేదు. నేను వేరే ఉద్దేశ్యంతో అనడం లేదు. నేను 12 మంది ముఖ్యమంత్రులతో చాలా క్లోజ్‌గా పని చేశాను. యూనియన్ లీడర్‌గా నేను సలహాలు ఇచ్చినాను. విన్నవాళ్లు బాగుపడ్డారు. వినని వాళ్లని చూస్తున్నారు. కాబట్టి నేను రాజశేఖర రెడ్డి గారికి కూడా చెప్పినాను, అన్నా ఇది చాలా డేంజర్ పాయింట్ పెట్టారని, దీన్ని ఇమీడియెట్‌గా తీసెయ్యాలి అని. సర్పంచులకు అధికారాలు ఇవ్వవ చ్చును. కాదనడం లేదు. రోడ్లు వేయించడానికి, లైట్లు వేయించడానికి, నీటి వసతి కల్పించడానికి ఇవ్వండి. రూములు కట్టించడానికి, స్కూలు బిల్డింగులు కట్టించడానికి ఇవ్వండి. కాని క్లాసు రూము ల్లోకి పోయి టీచర్లను ఇన్‌స్పెక్ట్ చేసే అధికారం సర్పంచులకు ఇస్తే ఏ ఉపాధ్యాయుడు తన ఆత్మ గౌర వాన్ని చంపుకోజాలడు. మరి దీని వల్ల చాలా నష్టం జరుగుతుందని చెబుతున్నాను. ఇమీడియెట్‌గా ఆ ఒక్క పాయింటునూ రద్దు చేయాల్సిందిగా మంత్రుల దృష్టికి తెస్తూ కోరుతున్నాను. ఇక్కడ మంత్రులున్నారు. దయచేసి ముఖ్యమంత్రి గారి దృష్టికి మీరు కూడా తీసుకురావలసిందిగా మిమ్మల్ని కోరుతున్నాను.

అంతే కాదు, ఏప్రిల్ 7వ తేదీ నుంచి కిలో 2 రూ. బియ్యం అని చెప్పి ప్రకటన చేశారు. నిజా నికి ఇది సాహసోపేతమైన నిర్ణయం. బీద ప్రజలంటే ముఖ్యమంత్రి గారికి ఎంత ప్రేమ ఉన్నదీ తెలు స్తోంది. అందరూ మాటలు చెబుతారు. మాట లు చెప్పడం కాదు అధ్యక్షా. నేను రాజకీయాల గురించి మాట్లాడటం లేదు. నిజంగా చేతలలో రాజశేఖర రెడ్డి గారు చూపిస్తున్నారు. రూ.2 కిలో బియ్యం 1983 లో ప్రవేశ పెట్టడానికి, 2008లో ప్రవేశ పెట్టడానికి చాలా తేడా ఉంది. ఎన్ని వందల కోట్లు సబ్సిడీ ఇవ్వాలో ఒకసారి ఆలోచన చేయండి. ఈ రోజు రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం సాహసో పేతమైన నిర్ణయం తీసుకుందని మనవి చేస్తూ, నిండు హృదయంతో వారిని అభినందిస్తున్నాను.

అలాగే ట్రాఫిక్ రూల్సును ఛేంజ్ చేయాలి. చాలా కష్టం అవుతోంది సిటీలో బండ్లు నడపా లంటే. ఎక్కడ ఎటు పోవాలన్నా గంటలు గంటలు పడుతోంది. దయచేసి, ట్రాఫిక్‌ని కూడా సరిచేయా ల్సిన పరిస్థితి ఉంది. అధ్యక్షా, అందరం కూడా ఇబ్బందికి గురవుతున్నారు. దీనిని ఆలోచించాల్సిన అవసరం ఉంది. అవసరమైతే ప్రత్యేకమైన సమావేశం పెట్టి, దీనికి సొల్యూషను చూడకపోతే చాలా ఇబ్బంది అవుతోంది. సిటీ పెరుగుతోంది. మరి జనాలు కూడా పెరుగుతున్నారు. రోజురోజు వెహి కిల్సు ట్రాఫిక్ పెరుగుతోంది. ఈ రోజు లక్ష రూపాయలకి కూడా కారు వస్తోందంటే, సోమవారం కొందరు, మంగళవారం కొందరు రోడ్డు మీదకు రావాలనే కండిషన్సు పెట్టే ప్రమాదం ఉంది. కాబట్టి ఈ ట్రాఫిక్ మీద ఒక విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి.

అధ్యక్షా, ఇంకొకటి కీలకమైనది ఆరోగ్యశ్రీ స్కీము. ఇది బ్రహ్మాండమైన స్కీము. ఎంతో మందికి లభ్యమవుతోందని అంటున్నారు. సీతారాములు గారు మాట్లాడుతున్నారు. ఎంతమంది ఉన్నా ఇది జరుగుతూ పోతూ వుంటుంది తప్ప తగ్గదిది. స్టార్టింగులో అట్లాగే ఉంటుంది. నిజంగా

చాలా ఉపయోగకరమైనది. అది ఉపయోగించుకున్నవారికి దాని విలువ తెలుస్తుందని మనవి చేస్తున్నాను.

మరొక కీలకమైన అంశం చెబుతున్నాను. ఇందులో ఉన్న ఎమ్మెల్యేలు, మినిస్టర్లు మళ్లీ గెలవాలంటే మళ్లీ రాజశేఖర రెడ్డి గారి ప్రభుత్వం రావాలంటే, ఒకటే చెబుతాను. అధ్యక్షా, 2009 లో పిఆర్‌సి ఇవ్వాలి. ఇస్తే, ఎల్లపుడూ ఉపాధ్యాయులు మీ వెంట ఉంటారు.

రాజశేఖర రెడ్డి గారు చాలా బ్రహ్మాండంగా పని చేస్తున్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులు చాలా హేపీగా ఉన్నారు అని మీ దృష్టికి తీసుకొస్తూ గవర్నరు గారి ప్రసంగానికి హృదయపూర్వకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను.

శ్రీ కె. లక్ష్మీ దుర్గేష్ ప్రసాద్ : అధ్యక్షా, బడ్జెట్ సమావేశాల ప్రారంభంలో గవర్నరు గారు చేసిన ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ముఖ్యంగా గవర్నరు గారి ప్రసంగం తొలి పాఠంలో ఆయన ఒక మాట చెప్పారు. స్వాతంత్ర్య సముపార్జన అయిన వెంటనే పండిట్ జవహర్లాల్ నెహ్రూ గారు చెప్పిన మాట ఈ దేశంలో ఏ ఒక్క వ్యక్తి కంట్లో నుంచి కూడా కన్నీళ్లు కార కూడదు అని. దానిని ఆపటానికి మనందరం ప్రయత్నించాలని. ఇవాళ నేను ప్రధానంగా మనవి చేయాలనుకున్నటువంటి విషయం ఈ రాష్ట్రంలో పేదవాడి కళ్లల్లో కన్నీళ్లు చూడకూడదు అనే ధ్యేయంతోనే డా. రాజశేఖర రెడ్డి గారు ప్రయత్నం చేస్తున్నారు. ఇంకొకళ్లు అన్నారు, ఒక కన్నీటి చుక్కని వెయ్యి చేతులు తుడిచే రోజు కోసం ఎదురు చూస్తున్నా అని. మన హిందూ మైథాలజీలో కార్తవీర్యార్జునుడు అనే ఒక క్యారెక్టర్ ఉంది. ఆయన మామూలపుడు రెండు చేతులతో ఉన్నా యుద్ధం వచ్చినపుడు ఆయన వేయి చేతులతో బాణాలు సంధించే గొప్పదనం ఆయనకు ఉంది. అదే విధంగా ఇవాళ ఒక పేదవాడి కంట్లోంచి కన్నీళ్లు వస్తే ఆ కన్నీళ్లు తుడవటానికి వెయ్యి చేతులు కాకపోయినా వెయ్యి పథకాలతోటి ఆ కన్నీటిని తుడుస్తున్నారని మొత్తం రాష్ట్రం చెప్పుకుంటున్నారు. ముఖ్యంగా ఇవాళ మనం మాట్లాడేటప్పుడు ప్రధానమైన అంశం చాలా మంది ప్రజలు కూడా ఇంతకు ముందు ఉటంకించారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ఈవేళ రాష్ట్రంలో ఆర్థిక వృద్ధి రేటు 200కి చేరుకున్న సందర్భంలో చాలా సందర్భాలలో చాలా చోట్ల ఈ రకమైన అభివృద్ధి సాధించడం కుదురుతుందేమో గాని ఆ అభివృద్ధి ఫలాల్ని పేద ప్రజలకు అందించే కార్యక్రమం మాత్రం కేవలం రాజశేఖర రెడ్డి గారి హయాములో మాత్రమే జరుగుతుంది. ఈవేళ మనం సాధించుకున్న ఫలాలు ఏవైతే ఉన్నాయో వాటన్నిటిని కూడా పేద ప్రజలకు అందించడానికి రాజశేఖర రెడ్డి గారు చేస్తున్న కృషిని గవర్నరు గారు ప్రత్యేకంగా ఉటంకించారు. ఒక విధంగా చూసుకున్నపుడు ఈవేళ ఇంతకు ముందు పెద్దలు చెప్పినట్లుగా అనేక కార్యక్రమాలు, ఏవైతే 1500 కిలోమీటర్ల పొడవునా పాదయాత్ర చేశారో అప్పుడు పేద ప్రజల గుండె చప్పుడు తెలుసుకున్న డా. రాజశేఖర రెడ్డి గారు అధికారంలోకి రాగానే ఉచిత విద్యుత్ నిచ్చే కార్యక్రమం చేపట్టడమే కాకుండా అనేక ప్రధానమైన కార్యక్రమాలు, ముఖ్యంగా, ఎవరైతే సమాజంలో వృద్ధులై ఉన్నారో, ఇంట్లో సరైన ఆదరణ లేకుండా ఉన్నారో , ఎప్పుడు చనిపోతారా అని చూడబడే వాళ్లు ఉన్నారో వారి కోసం, వారికి బాసటగా నిలబడటానికి, వారికి ఆసరాగా నిలబడటానికి ఇప్పటివరకూ కనీకష్టంగా ఇచ్చిన రూ.40, రూ. 50 ల పెన్షన్‌ను ఎకాయెకిన రూ. 200 కు పెంచి, అది కూడా ప్రతి నెలా ఖచ్చితంగా ఒకటో తారీఖు కల్లా వారింటికి చేరే విధంగా ఏర్పాటు చేసిన ఘనత డా.రాజశేఖర రెడ్డి గారికి దక్కుతుంది.

మ. 2.50

అలాగే, గతంలో పెన్షన్స్ ఇచ్చే విధానం మనకు తెలును. ఎవరైనా పెద్ద నాయకులు వచ్చిన ప్పుడు, జనాభాని మొబిలైజ్ చేయడం అప్పుడు పెన్షన్ ఇచ్చే కార్యక్రమం చేసేవారు. ఈ రోజు అర్హు లైన పేద, బడుగు బలహీన వార్గాల వారికి, వికలాంగులకు, వృద్ధులకు అందరికి ప్రతి నెల ఫస్ట్ తారీకుకే పెన్షన్ ఇవ్వడం జరుగుతోందని తెలియజేస్తున్నాను. రూ.12లక్షలఐదు వేలు ఉన్న, పెన్షన్స్ ఈ ఐదు సంవత్సరాలు పూర్తి అయ్యేవరకు 60 లక్షల పెన్షన్స్ అయ్యే కార్యక్రమంగా డా.రాజశేఖరరెడ్డిగారు చేపట్టారని తెలియజేస్తున్నాను. గతంలో కొత్త వారికి పెన్షన్ ఇవ్వాలంటే, పాత వృద్ధుడు చినిపోయిన ప్పుడే కొత్త వద్ధునికి ఇచ్చే వారు. కానీ నేడు, అర్హులైన పేద వారు ఎంత మంది ఉన్నా వారికి పెన్షన్ ఇచ్చే కార్యక్రమాన్ని ఈ ప్రభుత్వం చేస్తోంది. గతంలో సెల్ఫ్‌హెల్ప్ గ్రూప్స్ పెట్టారు. మహిళల ఆర్థికాభి వృద్ధి నిమిత్తం నేడు పావలా వడ్డీ కార్యక్రమం చేశాము. ఈ పావలా వడ్డీ కార్యక్రమంలో బ్యాంకు ద్వారా వచ్చే రుణం ఏదైతే ఉంటుందో, ఆ ఋణాలు, మహిళలు అప్పటికే వేరె చోట ఏదైతే తీసుకొని ఉన్న ఋణం నుండి విమోచన పొందే కార్యక్రమాన్ని కూడా చేశారు. వచ్చిన డబ్బుని ఆర్థికపరమైన అంశాలకు ఖర్చుచేయాలన్న నిబంధన ఉన్నా, రాజశేఖరరెడ్డి గారు ఆలోచించి, పరిశీలించి, అప్పటికే కాబోలీవాలాల దగ్గర, వడ్డీ వ్యాపారస్థుల దగ్గర అప్పు తెచ్చుకొని, దానిని తిరిగి కట్టలేని పరిస్థితుల్లో ఉన్న మహిళలకు వెసలు బాటు కల్పించడానికి బ్యాంకు ఇచ్చే ఋణంలో కొంత భాగాన్ని, అప్పవటి వరకు వారు ఎక్కువ వడ్డీకి తెచ్చుకొన్న ఋణం నుండి దాన్ని చెల్లించి వేసి, మిగతా డబ్బుతో వారు ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి ఉపయోగించుకొనే కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన విప్లవాత్మకమైన పథకం ఈ పావల వడ్డీ పథకమని తెలియజేస్తున్నాను.

రేషన్ కార్డుల విషయానికి వస్తే, గతంలో రేషన్ కార్డుల నిమిత్తం చెప్పులు అరిగేలా తిరిగినా రేషన్ కార్డు వచ్చేది కాదు. కానీ నేడు, అర్హులైన బడుగు, బలహీన పేద వర్గాల ప్రజలందరికి తెల్ల రేషన్ కార్డులు, మధ్యతరగతి వర్గాల వారికి గులాబీ రేషన్ కార్డులు, ప్రతి ఒక్క అర్హునికి ఇచ్చే కార్యక్రమాన్ని ఈ కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి డా. రాజశేఖరరెడ్డి గారి ఆధ్వర్యంలో చేశారని తెలియజేస్తు న్నాను. రాబోయే రోజుల్లో ఏమేమి చేయాలో అన్ని గవర్నర్‌గారి ప్రసంగంలో స్పష్టంగా చెప్పారు. రాజీవ్ ఆరోగ్య శ్రీ, 104 గురించి చెప్పారు. 104 ప్రధానంగా జరిగేది, రాష్ట్రంలో స్వచ్ఛంద సంస్థలు ఒక మాట మనవి చేస్తున్నాయి. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సర్వీసులు పూర్తిగా రిమోట్ గ్రామాలకు అందడం లేదనే భావన చాలా సందర్భాలో చెప్పారు. దాన్ని దృష్టిలో పెట్టుకొని, స్వయంగా డాక్టర్ అయిన డా. వై.ఎస్.రాజశేఖరరెడ్డి గారు, ఏదైతే గ్రామం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి మూడు కి.మీ అవల ఉంటుందో, ఆ గ్రామానికి ప్రతి నెలఒక మొబైల్ వ్యాన్ వెళ్లి, అక్కడే స్కీనింగ్ జరుగుతుంది. అక్కడే ఇమేజింగ్ జరుగుతుంది. అక్కడ నుండి కాల్ సెంటర్‌లో ఉన్న డాక్టర్స్‌తో మాట్లాడి వైద్యం అందించే మహత్తరమైన కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు అందిస్తున్నారు. మల్టీ స్పెషాలిటీ హాస్ప టల్స్ గురించి గవర్నర్ గారి ప్రసంగంలో చెప్పారు. ప్రభుత్వ రంగంలో మల్టీ స్పెషలిటీ ఆసుపత్రులు చాలా తక్కువగా ఉన్నాయి. వాటిలో ఇవి కల్పించడానికి ప్రత్యేకమైన శ్రద్ధ వహిస్తున్నట్లు గవర్నర్‌గారి ప్రసంగంలో చెప్పారు.

ఇన్ఫర్మేషన్ అండ్ టెక్నాలజీ అంటే సంపన్న వర్గాలకు మాత్రమే అని, హైదరాబాద్ వంటి నగ రాలకే పరిమితం అనే పరిస్థితి నుండి, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీని రాష్ట్రం లోని అన్ని మూలలకు, రెండవ, మూడవ తరగతి పట్టణాలకు తీసుకు వెళుతున్నారు. రూరల్ ప్రాంతాల్లో విద్యని అభ్యసిస్తున్న విద్యార్థు లకు ఐ.టి. ఫలాలను అందించే కార్యక్రమాలకు రూపకల్పన జరుగుతున్నాయి. రాష్ట్రంలోని విద్యార్థులు ఏకోన్ముఖంగా,అందరూ ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందిస్తున్నారు. జల యజ్ఞం గురించి, ప్రధా నంగా గోదవరీ తీర ప్రాంతం వాడిగా నేను ఒక్క మాట మనవి చేస్తాను. జలయజ్ఞంలో ఒక మహత్తర కార్యక్రమంగా ప్రకటించిన కార్యక్రమం గోదావరి డెల్టా ఆధునికీకరణ. దీన్ని ఎన్నో దశాబ్దాల తరబడి నిర్లక్ష్యం చేశారు. దీనిని ఆధునికీకరణ చేసే మహత్తరమైన అవసరాన్ని మర్చిపోయి చారిత్రాత్మక తప్పి దము చేసిన గత ప్రభుత్వానికి భిన్నంగా, నేడు గోదవరి డెల్టాని మూడు వేల కోట్ల రూపాయలతో ఆధు నికీకరించి, అందులో కూడా డెడికేటెడ్ ఛానల్ లాంటి పారిశ్రామిక వ్యర్థ పదార్థాలు ఉన్నాయో, వాటిని పొల్యూషన్‌కి దూరంగా సముద్రంలోనే ట్రీట్ చేసి, రిలీజ్ చేసే విధంగా బృహత్తర కార్యక్రమం ఏర్పాటు చేయడం, గోదావరి పరీవాహక ప్రాంతాన్ని కాలుష్య రహిత ప్రాంతంగా తయారుచేయడానికి రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో కట్టుబడి ఉందని తెలియజేస్తున్నాను. ఈ రోజు ఏ కార్యక్రమాలు తీసుకొన్నా, కోస్తా తీర ప్రాంతంలో 974 కి.మీల పొడవు వున్న, రాష్ట్రంలో ఉన్న సముద్ర తీర ప్రాంతం ఎన్నో ప్రెజర్స్‌కి లోనౌతోంది. గ్లోబలైజేషన్ తరువాత మత్స్యకారులపై అనేక వత్తిళ్లు వస్తున్నాయి. అందరికి సౌలభ్యం కల్గించే విధంగా ప్రతి జిల్లాలో ఎక్కడైతే సముద్రతీర ప్రాంతం ఉందో, అక్కడ ఓడ రేవులను నిర్మించి మత్స్యకారులకు ఉపాధి కల్పించడానికి కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నది. ఇటువంటి మంచి కార్యక్రామాలను చేపడుతోంది. వీటి పట్ల సంపూర్ణమైన ఆనందాన్ని నేను తెలియజేస్తున్నాను. గతంలో 9 సంవత్సరాల పాటు పరిపాలించిన చంద్రబాబునాయుడు గారి హయాంలో రాష్ట్ర ప్రభు త్వాన్ని నడపడం అంటే, ఒక కార్పోరేటు సంస్థను నడపడం, ముఖ్యమంత్రి అంటే అది చీఫ్ ఎగ్జిక్యూ టీవ్ ఆఫీసర్ (సి.ఇ.ఓ.)గా టెక్నికల్ విధానాలకు వెళ్లిపోయిన పరిస్థితి నుండి .... ఈ రోజు రాష్ట్ర ప్రభుత్వాన్ని నడపడం అంటే, పేద ప్రజలకు దగ్గరకు రావడం, వారి సంక్షేమం కోసం పని చేయడం, పేద ప్రజల కోసమే రాష్ట్ర ప్రభుత్వం ఉండాలనే ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖరరెడ్డిగారు ఈ రోజు పని చేస్తున్నారని మనవి చేస్తున్నాను. ఆ రకమైన అంశాల ద్వారా, ఆ రకమైన కార్యక్రమాల ద్వారా, ఈ రాష్ట్రంలో మరింత కాలం పాటు కాంగ్రెస్ పార్టీ ఉండడానికి, రాష్ట్ర ప్రజలందరూ నిండు మనస్సుతో ఆశీర్వదించాలని, ఈ కార్యక్రమాల ద్వారా లబ్ది పొందిన ప్రతి ఒక్కరు ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నా రని తెలియజేస్తున్నాను.

శ్రీమతి సిహెచ్. గంగా భవాని : అధ్యక్షా, ఈ సభలో చారిత్రాత్మకమైన గవర్నర్‌గారి ప్రసంగా నికి ధన్యవాదాలు తెలిపే అంశంపై మాట్లాడే అవకాశం నాకు లభించింది. పూర్వజన్మ సుకృతం ఉంటే గానీ ఈ సభలో ఉండలేము. నేను పదవి కోసం అనడం లేదు. ప్రజాసేవ చేసేవారు, ప్రజాసేవపై జిజ్ఞాస ఉన్న వారు మాత్రమే దీంట్లోకి వస్తారు. దీంట్లో ఉన్న వారికి ప్రజా సేవ చేయాలనే చిత్తం శుద్ధి ఉన్నదన డంలో ఎటువంటి సందేహం లేదు. గవర్నర్ గారి ప్రసంగంలో చాలా ఆనందకరమైనదిగా ఉంది. గవర్న ర్‌గారు స్వాతంత్ర్య సమరయోధులు. గాంధీయవాది. గాంధేయ సిద్ధాంతాలు అలవరచుకున్నారు. To wipe out అన్నారు. అది ఇంచుమించు అంటే కీపూ. అలెగ్జాండర్, ప్లేటో శిష్యుడు, ప్లేటో సోక్రె టీస్‌కి శిష్యుడు, సోక్రెటీస్ అంటే ఫిలాసఫీ, ఫిలాసఫీ అంటే సోక్రెటీస్. ఆయన శిష్యుడు ప్లేటో. ప్లేటో

ఏమి చెప్పాడు అంటే Philosophers should rule the world. ఫిలాసఫర్స్‌కి వేదాంతులకు తన, మన అన్న భేధం ఉండదు. ఆయన శిష్యుడు అరిస్టాటిల్. ఆయన ఏమి చేపుతాడంటే.... ఒక రోజు ఆలోచిస్తూ, లోకానికి దుఃఖానికి కారణమేమంటే.. 158 రాజ్యాంగ చట్టం చదివి ఒక సూత్రానికి వచ్చారు. The craving of man for equality is the source of unrest on hell.

మ. 3.00

Socrates, as we know, was the greatest philosopher. He told that philosophers should rule the world. Then, Aristotle, అరిస్టాటిల్ అంటే మామూలు వ్యక్తి కాదు. ప్రపంచ మేధావులలో అగ్రగణ్యులు , ఫౌండర్ ఆఫ్ లైబ్రరీస్. ప్రపంచంలో ప్రప్రథమంగా లైబ్రరీరలను స్థాపించినవాడు, వేయి గ్రంధాలను రచించిన వాడు ఆయన. ఆయన చెప్పిన సూత్రం. అసలు ప్రపంచంలో ఉన్నటువంటి దుఃఖానికి కారణం ఏమిటంటే, “The crave of man for equality is the source of unrest on earth.” ఇనీక్వాలిటి కోసం ప్రజలు పడే తహతహే. కాబట్టి ఇంచుమించు మా జవహర్లాల్ నెహ్రూ గారు ఏమన్నారంటే, “ The great human beings goal is to bring in social and economic equality in society.”ఈ రెండు సూత్రాలను ఆకళింపు చేసుకున్న వారు మా ప్రియతమ ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి గారు అని చెప్పడానికి నేను ఎంతో సంతోషిస్తున్నాను. ఎందుకంటే .... గాంధీ గారు కాంగ్రెసు పార్టీలో ఉన్నారు. ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ, సోనియా గాంధీల ఆదేశాలు ఏమంటే అట్టడుగున ఉన్న వారికి సేవచేయడం అంటే , వారికి కూడు గుడ్డ నీడ ఇవ్వడమే ముఖ్యం అని. వారి అడుగుజాడలలో నడుస్తూ మన ముఖ్యమంత్రి వై.ఎస్. రాజ శేఖర రెడ్డి గారు వారు కన్న కలలన్నీ పూర్తి చేయడానికి కంకణం కట్టుకున్నారని చెప్పడానికి నేనెంతో సంతోషిస్తున్నాను. ప్రపంచంలో సగం జనాభా మహిళలది. అందులో నేను ఒక మహిళను అయినందుకు చాలా సంతోషిస్తున్నాను. అలాంటి మమ్మల్ని ఏమాత్రం అలక్ష్యం చేయలేదు. ఒక విధంగా చెప్పాలంటే నిన్న గవర్నరు గారి ప్రసంగంలో మహిళలకు పెద్ద పీట వేశారు. మరో విషయం చెప్పాలంటే, గౌరవ సభ్యులు మన్నిస్తారంటే మన ముఖ్యమంత్రి గారు మహిళా పక్షపాతి అని కూడా నేను చెప్పుకుంటున్నాను, సగౌరవంగా చెప్పుకుంటున్నాను. ఎందుకంటే అన్ని పథకాలూ మహిళలకే ఇచ్చారు.

గతంలో రేషన్ కార్డు కావాలంటే చాలా రోజులు తిరిగితే గానీ కార్డు లభించేది కాదు. కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. చెప్పులు అరిగిపోయేవి. కానీ ఇప్పుడు దాదాపు 82 శాతం జనాభాలో ఉన్న వారందరికీ తెల్ల రేషన్ కార్డులు ఇస్తున్నారు. తెల్ల కార్డు అంటే, మా ప్రభుత్వంలో అది ఒక ఎన్‌సైక్లోపిడియా బ్రిటానికా లాంటిది. అది సామాన్యమైనది కాదు. ఒక తెల్ల రేషన్ కార్డు వస్తే మహిళలకు ప్రతి ఒక్క స్కీము వస్తుందని తెలియజేస్తున్నాను. అన్ని పథకాలూ మహిళల పేరు మీదనే ఇచ్చారు. ఇందిరమ్మ గృహం మహిళల పేరు మీదనే ఇచ్చారు. ఆరోగ్య శ్రీ కూడా మహిళల పేరు మీదనే ఇచ్చారు. చివరకు పైప్ కనెక్షన్లు అర్బన్‌లో ఉన్న వారికి కూడా మహిళల పేరు మీదనే ఇవ్వడం జరిగింది. ఆ విధంగా వారు నిజమైన మహిళా పక్షపాతి అనిపించుకున్నారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా మహిళలకు పావలా వడ్డీ రుణం ఇచ్చిన ప్ర ప్రథమ ముఖ్యమంత్రి మన ముఖ్యమంత్రి గారని నేను సవినయంగా మనవి చేస్తున్నాను. అందుచేత

మేము '' రాజ శేఖర రెడ్డి – పావలా వడ్డీ'' అని స్లోగన్‌లాగా పెట్టుకోవడం జరిగింది. దాదాపు ఇప్పుడు 10 వేల కోట్లకు పైగా ఋణాలు ఇచ్చినందుకు హృదయ పూర్వకంగా అభినందించకుండా ఉండలేకపోతున్నాను.

అదే విధంగా అలాగే ఆరోగ్యశ్రీ పథకం ఎంత చక్కటి పథకం అంటే ఈ ఆర్‌ఎఫ్‌సి కార్డు ఉన్న వారు దాదాపు 2 లక్షల మందికి ఉచిత వైద్య సదుపాయాలు అందుతున్నాయి. గతంలో ఒక పేద వాడికి కిడ్నీ ట్రబుల్ గాని, క్యాన్సర్ గాని, లేదా మహిళలకు యూట్రస్ క్యాన్సర్ గాని లేదా హార్ట్ ప్రాబ్లెం గానీ వస్తే ఆనాడు వైద్యం చేయించుకో లేకపోయే వారు. ఆ నాడు పేద వారికి తల్లిదండ్రుల మీద గాని, భార్యా భర్తల మీద గాని ఒకరిపై ఒకరికి ప్రేమలేక కాదు వైద్యం చేయించలేకపోవడం. ఆర్థిక పరిస్థితులు సరిగా లేక, వైద్యం వారి అందుకునే తాహతు లేక, నిస్సహాయ స్థితిలో వైద్యం చేయించుకోలేక పోయే వారు. అంతే తప్ప ప్రేమలు లేకకాదు. అందుచేత తమ నిస్సహాయ స్థితిలో యముడి కోసం వాకిలి తెరచి ఉంచేవారు. కాని ఈ రోజు అలాంటి నిస్సహాయ స్థితి నుంచి పేదలను కాపాడేందుకు గాను కార్పొరేట్ హాస్పటల్స్‌లో ఈ కార్డుల ద్వారా ఉచిత వైద్య చికిత్స జరిగేలా, ధనవంతుడు చికిత్స పొందే హాస్పటల్స్‌లో పేదవాడికి వైద్యం అందేలా మన ముఖ్యమంత్రి గారు అవకాశం కల్పించారు. అది చాలా సంతోషదాయకమైంది. అందుకు ముఖ్యమంత్రి గారికి నేను మనస్ఫూర్తిగా వందనం చేస్తున్నాను. అలాగే యాంబులెన్సు 108 నిరంతరం పని చేస్తుంది. దానికొరకు రూ. 30 లక్షల వ్యయం చేయడం జరుగుతోంది. 95 శాతం ఫండ్సు ప్రభుత్వం భరిస్తోంది. దానికి తోడు 104 కేవలం ధనవంతులే ఫోను ద్వారా మెడికల్ కన్సల్టెన్సీ పొందడం జరిగేది . అలా కాకుండా ఈ నాడు మారుమూల గ్రామాల నుండి కూడా పేదవాడికి కూడా ఈ ఫోను ద్వారా మెడికల్ కన్సల్టెన్సీ 40 కాల్ సెంటర్సు ద్వారా నిష్ణాతులైన వైద్యులను అక్కడ పెట్టడం ద్వారా వైద్య అవకాశం ఈ ప్రభుత్వం ఈ నాడు కల్పిస్తోంది. విత్ ఎక్విప్‌మెంట్ ఈ మూవింగ్ యాంబులెన్సు పోయి వారికి వైద్యం అందించడం జరుగుతోంది. ఇది ఒక నూతన ఒరవడి. ఒక డాక్టరు ముఖ్యమంత్రి గా ఉండి దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో ఈ విధంగా సౌకర్యాలు కల్పించారని, ఒక డాక్టరు ముఖ్యమంత్రి గా ఉండటం మనకెంతో గర్వకారణమని నేను తెలియజేస్తున్నాను.

మరీ సంతోషంగా చెప్పుకోవలసింది, దాదాపు 5 లక్షల ఎకరాల పట్టా భూములు , బీడు భూములు సాగుకోసం, ఇందిరా మిత్ర , ఇందిరా ప్రభ, ఇందిరా క్రాంతి పథకం కింద ఈ ప్రభుత్వం పేదలకు ఇవ్వడం జరిగింది. మహిళలకు సంబంధించిన విషయాలు తమకు తెలియజేయడం జరిగింది. సభ్యులు చాలా విషయాలు చెప్పడం జరిగింది. మహిళా పక్షపాతి ఆయన కాబట్టి వారు మాకు చేసిన పథకాల గురించి నేను ఎక్స్‌క్లూజివ్‌గా చెప్పడం జరిగింది సార్.

అలాగే, ఎస్‌టి మహిళలకు కస్తూరిబాయి స్కూల్సు 50 ఇవ్వడం జరిగింది. అలాగే పారిశ్రామిక రంగంలో మహిళలకు 40 శాతం సబ్సిడీ కూడా ఇవ్వడం జరిగింది. మహాత్మా గాంధీ గారు ఏ రంగంలో అయినా మహిళ అభివృద్ధి చెందాలని, చెందుతుందని అప్పుడే మనం అభివృద్ధిని సాధించినట్లు అవుతుందని చెప్పడం జరిగింది. కాబట్టి ఆ విధంగా ఈ రోజు సంపద సృష్టించే రంగాలైన, వ్యవసయం, సాఫ్ట్ వేర్‌లలో దళితులకు, గిరిజనులకు, హరిజనులకు మరీ ముఖ్యంగా

మహిళలకు కూడా భాగస్వామ్యం కల్పించారు. ఆ ఘనత మన ప్రియతమ ముఖ్యమంత్రి గారికి చెందుతుందని తెలియజేస్తున్నాను సార్.

అధ్యక్షా, ఇవన్నీ నేను ఎత్తిపొడవడం, విమర్శించడం కొరకు చెప్పలేదు. 1994–2000 సంవత్సరాల వార్షిక వద్ధి రేటు ఆంధ్ర ప్రదేశ్‌లో కేవలం ఒక డిజిట్‌లో అంటే 5.79 మాత్రమే ఉండేది. అలాంటిది ఇప్పుడు అది కేవలం 4 సంవత్సరాల కాలంలో 10.37 అయింది.

1956 నుంచి చూస్తే, అప్పటి నుంచి ఇప్పటి వరకూ దేశం మొత్తంలో కేవలం 4 సంవత్సరాలలో ఇంత శాతం వృద్ధిరేటు పెరగలేదు సార్. ఆ విధంగా మన ఆంధ్ర ప్రదేశ్ వృద్ధి రేటు ఇంత పెరిగినందుకు నేను మనస్ఫూర్తిగా మన ముఖ్యమంత్రి గారిని నేను మరొకసారి, మరొకసారి పొగడకుండా ఉండలేకపోతున్నానండీ. అలాగే సెల్ఫ్ హెల్ప్‌డ్ గ్రూపులు కూడా 10 వేల కోట్ల వరకూ ఉన్నాయి సార్. బలహీన వర్గాల గృహ నిర్మాణంలో సత్తి బాబు గారు కూడా ఉన్నారు. నేను ఏమన్నా పొరపాటుగా చెబితే సరిచేయవచ్చండీ. గతంలో దానికోసం ఉన్న బడ్జెటు కేవలం రూ. 510 కోట్లు ఉండేది. అది ఇప్పుడు అంటే 2007–08 నాటికి రూ.5,444 కోట్లు గా ఉంది. ఇది అంతూ పొంతూ లేని వృద్ధి సార్.

**SRI SYED ALTAF HYDER RAZVI :** Sir, at the outset, I would like to thank His Excellency, the Governor of Andhra Pradesh for patiently delivering a lengthy address to the Joint Session of Andhra Pradesh Legislative Assembly, and A.P. Legislative Council.

Sir, several schemes and programmes undertaken by the State Government have been mentioned by the Governor in his address.

First of all, our Party (MIM) lauds Rs.2/- a Kg. Rice Scheme taken up by the Government. The scheme, which is expected to start from Ugadi was going to benefit millions of White Card Holders and their families who fall under poverty line and who are feeling the pinch of rising prices of essential commodities.

I may point out that the Government had recently stated that all the BPL families in the State had been given Ration Cards, hence, there is no need issue further ration cards. But the fact speak differently and there are still more BPL families left over who are in need of ration cards. Therefore, our party feels that the Government should look into the problems and issue fresh ration cards wherever required.

Sir, this scheme was earlier brought in by the then Chief Minister Dr. Marri Chenna Reddy. During the Chief Ministership of Sri N. Janardhana Reddy, in the early 1990s there was a drive launched to weed out the so-called bogus ration cards. Then it was followed by raising the price of subsidy rice to Rs.3-50 during the Chief Ministership of Sri N. Janardhana Reddy.

Sir, now, the present Government is thinking of reviving the scheme. Sir, my question to the Hon'ble Chief Minister through you is, whether the scheme is going to be a temporary one or a permanent one like the free power being extended to the small and marginal farmers through out the State? The House desires to hear an assurance from the Hon'ble Chief Minister that this scheme which is expected to benefit a large number of BPL families was going to be implemented permanently but not meant to be an election oriented one. This would certainly inculcate confidence in the public mind with regard to continuity of the scheme.

Sir, next, I would like to say a few words with regard to Greater Municipal Corporation of Hyderabad. Sir, the creation of Greater Hyderabad had also brought in greater problems. The traffice bottlenecks being the biggest problem, one cannot know as to when he reaches his destination. Therefore, I would like to request through you the Government to address the traffic congestion problem on a permanent basis.

Next, I would like to speak about the Old City of Hyderabad, which had been subjected to neglect for the past so many years. Through you, I would like to request the Hon'ble Chief Minister to declare a special package to the old city, with an estimate of Rs.2,000 crores. Sir, the Governor's Address had not mentioned about the schemes for augmentation of drinking water in the twin cities of Hyderabad and Secunderabad. It had not talked about the Krishna Phase-3 Water Supply Scheme, Godavari River Scheme and Pranahitha Scheme. Through you, I would request the Hon'ble Chief Minister to declare a time frame within which these schemes are expected to be completed.

Sir, next, I would like to speak on Reimbursement of Tuition Fees for SC, ST, BCs and particularly students belonging Minority Communities. Reimbursement of Tuition Fees had been increased in the case of SC and ST students for Engineering from Rs.10,000 to Rs.26,000 and from Medical

Students from Rs.34,000 to Rs.55,000. Therefore, I would like to request the Government through you to enhance the reimbursement limit on par with SC and ST students in the case of Minority Students studying in professional colleges. Sir, I would also request the Government to expedite the facilities as well as strengthen the various super-specialty hospitals in the State.

Sir, the International Air Port is in a stage of completion. But reaching the Air Port seems to be a big problem. The access to International Air Port is either through the Outer Ring Road or the Express Way, which are still undergoing construction. Till these roads are completed, I would request the Government to kindly keep the domestic air port ready, so that the passengers would not face big inconvenience.

Sir, it is sad that nothing was mentioned about Wakf Board in Governor's Address. Sir, Wakf Board owns thousands of acres throughout the State and many of them are being subjected to encroachment. Land Mafia and even Governmental Agencies are actively involving in encroaching Wakf Properties. Protection of Wakf Properties should be given the utmost importance. But nothing was said about it in the Governor's Address. The best way to protect Wakf Properties is to have a Tribunal similar to the one constituted in the case of Endowments Department. Therefore, through you, I would request the Government to think on these lines and form a Tribunal at the earliest.

(Bell)

Sir, lastly, I would like to speak about Urdu, which is our Second Official Language. Though 16 districts have been identified wherein Urdu is being declared as Second Official Language, so far, not much has been done in this direction. In these districts, not a single Government Officer is there who can understand an application given in Urdu or able to respond to that. This is the sad fate of Urdu. Sir, if the Government would not take constructive measures to save Urdu, the beautiful language "Urdu" would simply vanish away from the State itself.

(Bell)

Sir, with these words, I would take leave thanking the Chair for giving me this opportunity.

మ. 3.10

శ్రీ రెడ్డిగారి వెంకట్ రామా రెడ్డి : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగానికి ధన్యావాదాలు అర్పించడానికి అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు. గవర్నర్ గారు తన ప్రసంగంలో మన రాష్ట్ర ప్రగతి గురించి, రాష్ట్ర అభివృద్ధి గురించి క్షుణ్ణంగా చెప్పారు. గవర్నర్ గారు ఎంతో అనుభం ఉన్న వ్యక్తి. ఆయన రాష్ట్ర ప్రసంగమే కాకుండా, ఇంతకుముందు రిపబ్లిక్ డే పెరేడ్ నాడు కూడా, ఈ జాతి గురించి, ఈ దేశాన్ని గురించి, మన అంకితభావం గురించి, స్వాతంత్ర్యం గురించి, స్వాతంత్ర్య ఉద్యమం గురించి చెప్పారు. మనకు ఆ స్ఫూర్తి రావాలని, మనందరికీ ఉద్భోధచేశారు.

నేను ముఖ్యంగా ఈ ప్రభుత్వ విధానాన్ని, గవర్నర్ గారు ఏదైతే ప్రసంగించారో. వాటి అన్నింటి జోక్యానికిపోకుండా. ఇంతకుముందు ఉన్న పెద్దలు ఎంతోమంది వాటి గురించి మాట్లాడారు కాబట్టి. క్లుప్తంగా నేను మాట్లాడతానని మనవిచేస్తున్నాను.

డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిగారు ముఖ్యమంత్రిఅయిన తరువాత వీకర్ సెక్షన్స్‌కి, సంక్షేమ కార్యక్రమాలు ఎన్నో చేపట్టిన విషయం మన అందరికీ తెలుసు. ఈ వీకర్స్ సెక్షన్స్ హౌసింగ్ స్కీము గాని, మన అందరికీ తెలుసు, ఇందిరాగాంధిగారు 1969-70 ప్రాంతంలో ఈ బీద ప్రజానీకానికి Huts (గుడిసెలు) కట్టించే కార్యక్రమాలు చేపట్టినారు. దానిని డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డిగారు, ఇంతకుముందు ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వాలు చేపట్టినవి. ఇప్పుడు రాజశేఖర్ రెడ్డిగారు చేపట్టిన ప్రభుత్వం ప్రత్యేకంగా, మనకు ఏమి గుర్తుకు వస్తుందంటే, తనకుతానుగా, ఇంతకుముందు రోజుల్లో అయితే, పైరవీకారులు గాని, లబ్దిదారులు గాని, శాసనసభ్యుల చుట్టూగాని, శాసనమండలి సభ్యుల చుట్టూగాని, పార్లమెంట్ సభ్యుల చుట్టుగాని, జిల్లా పరిషత్ సభ్యుల చుట్టుగాని తిరిగి తిరిగి వారి కాళ్ల వాసి పోతేగాని అప్పుడు ఇల్లుదొరికేది కాదు. కాని ఈ ప్రభుత్వంలో తనకుతానుగా ప్రభుత్వం దిగివచ్చి. గ్రామాలకు వెళ్లి మీకు ఇల్లు ఇస్తాం, ఇల్లు ఇస్తాం, ఇల్లు లేని వాళ్లు అనేది ఉండొద్దని ఏదైతే కార్యక్రమం చేపట్టారో. దీనిని అభినందించాలని మనవిచేస్తున్నాను.

కాకపోతే, ఇందిరమ్మ ఫేజ్-1, ఇందిరమ్మ ఫేజ్-2, ఇందిరమ్మ ఫేజ్-3. ఈ ఫేజ్‌ల వల్ల కొంతమంది, 3వ ఫేజ్ వాళ్లు కన్‌ఫ్యూజ్ అవుతున్న మాట వాస్తవం. అయినప్పటికీ మనము చెపుతున్నాం. లోపాలు ప్రతి ప్రభుత్వంలో ఉంటాయి. ప్రభుత్వంలో లోపాలు ఉన్నవని గాని, ఈ అభివృద్ధి కార్యక్రమాలలో లోపాలు లేవని గాని నేను అనడం లేదు. నూరు మంచి పనులు జరిగితే, ఒక చెడు జరిగితే దానిని మనము అర్థం చేసుకోవాలి. Going on criticizing the government is not advisable.

మ.3.20

మూడు మంచి పనులైతే ఒకటి చెడు జరిగితే దాన్ని మనం అర్థం చేసుకోవాలి కానీ on going schemes గురించి నేను పొగుడుతున్నానా అధ్యక్షా, పొగడడం లేదు . కానీ నా పని విమర్శించడం కాదు . నేను ఉన్న ప్రభుత్వం చేసే కార్యక్రమాలు మరి నిజంగా చేస్తున్నారా లేదా అన్నది నాకు తెలియదు మరి ప్రతిపక్షాలు పొగుడుతున్నారు అంటే అది సమంజసం కాదు అని మనవి చేస్తున్నాను . ఇక ఆఖరు మాట చెబుతున్నాను .

పెన్షన్ స్కీమ్స్ గురించి మనం అవునన్నా కాదన్నా ఈ ప్రభుత్వాన్ని అభినందించాల్సిన అవసరం ఉందని నేను మనవి చేస్తున్నాను . పెన్షన్ స్కీమ్స్ ఇది వరకు ఏ విధంగా చేపట్టబడిందో మరి అప్పుడు రూ.70/- మాత్రమే ఇచ్చేవారు . గ్రామాలలో చాలా మందికి ఈ పెన్షన్ దొరికేది కాదు . అసలు పెన్షన్స్ లేవు, దొరకలేదు అనేది ఉండేది ఇప్పుడు అది లేదు . విడో పెన్షన్ కానీ ఫిజికల్లీ హాండిక్యాప్డ్ పెన్షన్ కానీ ఇస్తామన్నారు . పదే పదే ప్రభుత్వం కానీ చీఫ్ మినిస్టర్ కానీ, ఇన్‌చార్జ్ మినిస్టర్ కానీ చెబుతున్నారు ఎవడైనా లబ్ధిదారుడు మిస్ అయినట్లయితే మీరు తెచ్చుకోండి మీకు తప్పకుండా ఏర్పాటు చేస్తాము కాబట్టి ఎవరైనా మిస్ అయినా ప్రభుత్వం వాటిని పరిశీలిస్తుంది కాబట్టి ఈ స్కీం చాలా బ్రహ్మాండంగా ఉందని చెప్పి నేను మనవి చేస్తున్నాను . ఇంకొక విషయం హౌజింగ్ స్కీంలో అయితే లబ్ధిదారులకు ఎవరికైతే భూములు లేవో వాళ్లకు కూడా భూములు తీసుకొని ఇళ్లు కట్టిస్తానని వాగ్దానం చేస్తుంది కాబట్టి ఇది ప్రభుత్వాన్ని అభినందించాల్సిన విషయం . అదే విధంగా అర్బన్ ఏరియాలో రాజీవ్ స్వగృహ కానీ, వీకర్ సెక్షన్ హౌజింగ్ ప్రోగ్రాం కానీ చేపట్టి మనందరికి కూడా సహాయం చేస్తుంది అని మనవి చేస్తున్నాను .

ఇక రేషన్ కార్డుల గురించి more than 80% of the people are being benefited by the scheme. ఈ రేషన్‌కార్డుల మీద బియ్యం, కిరోసినే కాకుండా మరి ఇతర కార్యక్రమాలు చేపట్టింది కాబట్టి ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు చేపడుతుంది అని మనవి చేస్తున్నాను . కాంగ్రెస్ మిత్రులు నిన్న వరద రామారావుగారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ 60 సంవత్సరాల పరిపాలనలో ఏమీ చేయలేదు, మరి ఏమేమో చేసిందని చెబుతున్నారు. అధ్యక్షా, నాగార్జునసాగర్ ప్రాజెక్టు ఎవరు కట్టారు? పోచంపాడు ప్రాజెక్టు ఎవరు కట్టారు అధ్యక్షా? శ్రీరాంసాగర్ ఎవరు కట్టారు అధ్యక్షా? మరి నేను కానీ, వీరభద్రరావు కానీ, పువ్వాడ నాగేశ్వరరావు కానీ graduates, post graduates చేయడానికి ప్రభుత్వం అవకాశం ఇచ్చింది కాబట్టి అభినందనీయం . కాబట్టి అసలే చేయలేదు అనడం పొరపాటు . చేసిన దాంట్లో తప్పులుంటే సవరించాలని నేను మనవి చేస్తున్నాను . This government has promised, promise నిలబెట్టుకుంది . కానీ గత ప్రభుత్వం ఏదైతే ఎన్నికల ముందు వాగ్దానం చేసి యుండెనో అది మద్యపాన నిషేధం చేస్తామని, సబ్సిడరైజ్ ఇస్తామని మరి వాటిని మరచి పోయింది . ప్రభుత్వమైతే ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం చేసిందో మరి నిలబెట్టుకున్నది అభినందనీయమా లేకపోతే ఎన్నికల ముందు ఏదైతే వాగ్దానం చేసి నిలబెట్టుకోలేక పోయిందో అది అభినందనీయమా అధ్యక్షా?

ఇకపోతే ఎలక్ట్రిసిటీ విషయంలో Rs.125/- ఇచ్చి ఫ్రీ కరెంట్ ఇస్తామన్నారు . అంతే కాకుండా ఫ్రీ కరెంటే కాకుండా ట్రాన్స్‌ఫార్మర్స్ మాత్రమే కాకుండా మనకు సప్లై చేస్తున్నారు అధ్యక్షా.

పంచాయతీరాజ్ వ్యవస్థ గురించి మరొక్కసారి మనవి చేస్తున్నాను . పోయిన ప్రభుత్వం DPC District Planning Commitee elections రాజ్యాంగపరంగా అవి ఉన్నా కానీ తొమ్మిది సంవత్సరాలు వాటి దృష్టి జరుపలేదు . కానీ ఈ గవర్నమెంటు వచ్చిన తర్వాత District Planning Committee elections జరుపడమే కాకుండా జిల్లా పరిషత్ అధ్యక్షున్ని, అధ్యక్షురాలిని దానికి అధ్యక్షునిగా నియమించడం జరిగింది . కొన్ని రాష్ట్రాలు బీహార్, మధ్యప్రదేశ్ వంటి రాష్ట్రాలలో జిల్లా పరిషత్ అద్యక్షుడు అధ్యక్షునిగా లేడు అక్కడ ఇన్‌చార్జి మినిస్టరో లేకపోతే అక్కడున్న IAS ఆఫీసరో,

కలెక్టరు ఉండడు. ఇక్కడ మాత్రం జిల్లా పరిషత్ డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కమిటీ అధ్యక్షుడే కాకుండా జిల్లా కలెక్టర్ ఉన్నాడు కాబట్టి జిల్లా పరిషత్ అధ్యక్షుల స్థాయి ఏ విధంగా ఉందో నేను మీకు ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు . కాబట్టి ఈ పంచాయతీరాజ్ వ్యవస్థలో ఈ ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేసి మరి రామరాజ్యం స్వరాజ్యం అని చెప్పారు . I thank you, verymuch for giving me thus opportunity sir.

శ్రీ విటపు బాలసుబ్రహ్మణ్యం :- అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు . గవర్నర్ గారి ప్రసంగం మీద మొన్ననే మా మిత్రుడు కామెంట్ చేశాడు . గ్రూప్-I వ్రాసే పిల్లలకు చాలా అద్భుతంగా వినియోగపడుతుంది అని . అంత అక్యురేట్ డేటాతో చాలా ఇన్‌ఫర్‌మేషన్‌తో చాలా చాలా కొత్త కొత్త అంశాలతో ఉందని చెప్పి, చాలా సంతోషం . ఆంధ్రప్రదేశ్ ఈరోజు భారతదేశంలో సంపద పోగు పడటం దగ్గరకు వచ్చేసరికి దాదాపు మొదటి స్థానానికి చేరుకుంటుంది అన్న మాట గవర్నరు గారి మాటల్లో విన్నప్పుడు కానీ మిగతా సందర్భాలలో విన్నప్పుడు కానీ చాలా సంతోషం వేస్తుంది . ఖచ్చితంగా ఆ రకమైన పరిస్థితి సంపద పోగు పడటానికి సంబంధించినంత వరకు ఆంధ్రప్రదేశ్‌లో ఉంది . కాని ఒక మాట ఈ మధ్యనే కేంద్ర ప్రభుత్వం అర్జున్‌సేన్ గుప్తా కమిటీని అనార్గనైజ్డ్ సెక్టార్‌కు సంబంధించిన స్థితి గతుల మీద పరిశీలించడానికి వేసింది . అది ఏం చెప్పింది భారతదేశంలో 83 కోట్ల 60 లక్షల రోజుకు తొమ్మిది నుంచి ఇరవై రూపాయలు తలసరి ఖర్చు చేయగలిగినటువంటి వారు లేరు అని చెబుతూ ఒక మాట కూడా చెప్పారు మనం సాధించిన వ్యవసాయ అభివృద్ధి కానీ, మనం సంపాదించినటువంటి పారిశ్రామిక అభివృద్ధి కానీ దురదృష్టవశాత్తూ ఈ సెక్షన్‌లకు చేరలేదు అనేటటువంటి కామెంటును కూడా తీసుకున్నాం . అట్లాగే ఈ మధ్య ఐక్యరాజ్య సమితి గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ద్వారా భారత దేశం పరిస్థితి మెరుగు పరచేందుకు కూడా పరిశీలన చేసింది . ఈ పరిశీలనలో ఏం చెప్పింది మొత్తం జీరో నుంచి వందదాకా తీసుకుని వస్తే మనం ఎక్కడున్నామంటే 94 వ స్థానంలో ఆకలికి సంబంధించినంత వరకు ఉన్నాం దానికి కారణాలను అది పేర్కొంటూ ICDS ప్రాజెక్టులు, అంగన్‌వాడీ ప్రాజెక్టులను సరిగ్గా అమలు చేయలేకపోవడం, అలాగే ఆర్థిక అభివృద్ధిలో పేదలకు ఏమీ వాటా దక్కకపోవడం అనేటువంటి కారణాల వల్ల ఈ పరిస్థితి వచ్చింది అన్నారు. దానికి మూడు అంశాలను అది జోడించింది . ఇప్పుడు మనం కూడా ఆంధ్రప్రదేశ్‌లో ఈ స్థాయిలో ఎక్కడ ఉన్నాం అనుకోవాలి, ఒకటి పౌష్టికాహార లోపం మొత్తం పాపులేషన్‌లో ఎంత మందికి ఉందనేది . రెండవది 0 – 6 మధ్యలో ఉన్నటువంటి పిల్లల బరువు తక్కువ ఎంత మంది ఉన్నారనేది అట్లాగే ఆ పిల్లలలో ఎంత మంది మిగతా సౌకర్యాలు పొందలేక పోతున్నారు లేకపోయినట్లయితే వాళ్ల మరణాలు ఎంత ఎక్కువగా ఉన్నాయనే దాన్ని బట్టి అది లెక్క వేసుకోవాలి . ఈ పరిస్థితులలో మనం శ్రీలంక కంటే నేపాల్ కంటే పాకిస్థాన్ కంటే వెనుకబడి ఉన్నామని చెప్పింది . నేను దీన్ని ఎందుకు ఉటంకిస్తున్నానంటే మన 10.37 శాతం యొక్క అభివృద్ధి ఈ వర్గాలకు ఎక్కువగా అందేటట్లుగా మన పథకాలు ఉండాలి . కనీసం వీళ్ల నుంచి కొంత మంది అయినా ఒక లేయర్‌లోకి పోగలిగేటట్లుగా ఈ యొక్క అభివృద్ధి ఉందా లేదా అనే దాన్ని చెప్పడానికి . మనమే అనుకుంటున్నాం 83% కుటుంబాలకు తెల్లకార్డులు ఇవ్వాల్సిన పరిస్థితిలో ఉన్నామని . 60 లక్షల మంది వృద్ధులకు పెన్షన్ తీసుకోవలసిన పరిస్థితిలో ఉన్నాం అని, మనందరి చేతిలో ఇక్కడికి రాగానే ఒక డైరీని మన సెక్రటేరియట్ అందించింది . ఇందులోనే చెప్పింది ఆంధ్ర దేశంలో యస్.టీ పిల్లలు ఒకటో తరగతిలో

చేరినటువంటి వాళ్లు పదో తరగతిలో చేరేటప్పటికి 81.96 శాతం drop out అవుతున్నారు . యస్.సీ పిల్లలు 69.82 శాతం డ్రాప్ అవుట్ అవుతున్నారు. మొత్తం పిల్లలు 64.13 శాతం drop out అవుతున్నారు . అంటే పదవ తరగతికి కూడా చేరకుండానే మన పిల్లల్లో 65% మంది కిందనే ఉండిపోతున్నారు అంటే వారి ఆర్థిక పరిస్థితి ఎట్లా ఉంది, వాళ్లకు చదువు చెప్పే పరిస్థితి ఎట్లా ఉంది, వాళ్లు పైకి రాకుండా వాళ్లు ఈ 10.37 శాతం యొక్క అభివృద్ధిని పొందేటటువంటి రోజు రాకుండా మనం అభివృద్ధిని గురించి ఎంత మాట్లాడుకున్నా ఇబ్బందికరంగానే ఉంటుంది .

అట్లాగే ఆరోగ్యాన్ని గురించి ప్రస్తావన చేసేటప్పుడు కూడా సూపర్ స్పెషాలిటీ హస్పటల్స్ పెడుతున్నారు, ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత డాక్టర్లను నియమించడం కానీ, నర్సులను నియమించడం కానీ, హస్పటల్స్‌ను కొంత పట్టించుకోవడం అనేటువంటిది కానీ చేసింది ఇందులో నిర్విరామమైనటువంటి అంశం, దానికి ధన్యవాదాలు కూడా నేను తెలియజేస్తున్నాను . కానీ అదే సందర్భంలో ఆంధ్రప్రదేశ్ దక్షిణాధిలో ఉన్నటువంటి మూడు రాష్ట్రాలకంటే కూడా మొత్తం భారత దేశంలో ఉన్న చాలా రాష్ట్రాలకంటే కూడా ప్రజల వాటా అంటే ఒక జబ్బు వస్తే వంద రూపాయలు ఖర్చు అవుతుంది అనుకుంటే ప్రజలు పెట్టే ఖర్చు డెబ్బై ఏడు రూపాయలు ఆంధ్ర దేశంలో ఉంది . ఇరవై మూడు రూపాయలు ప్రభుత్వం వాటాగా ఉంది . ఇది యూరప్‌లో కూడా లేదు. అమెరికా లాంటి అభివృద్ధి చెందిన దేశాలలో కూడా ప్రజలు తమ జేబులోంచి ఖర్చు పెట్టాల్సినటువంటి పరిస్థితి 30 శాతానికంటే మించి లేదు. కానీ ఆంధ్ర ప్రదేశ్‌లో 77 శాతం ఖర్చు ప్రజల జేబుల్లో నుంచే ఆరోగ్యానికి ఖర్చు అవుతుంది అని అంటే దాన్ని కొంత మనం పట్టించుకోవడం మంచిదనేది నేను మీకు చెప్పేటటువంటి విషయం.

మ. 3.30

ఆరోగ్య శ్రీ పథకాన్ని గురించి నేను ప్రస్తావించదలచుకోలేదు. పి.హెచ్.సి.ల గురించి నేను మాట్లాడదలచుకున్నాను. పి.హెచ్.సి.లు బాగుపడకుండా ఈ 104 ని ఎక్కడికి తీసుకుని వస్తారు వారిని. ఆంధ్ర ప్రదేశ్ లోని పి.హెచ్.సి. ల పరిస్థితి అత్యంత దయనీయంగా వుంది. దీనిని బాగు చేయకుండా మలేరియా వ్యాధి తగ్గిందని చెప్పారు. మొన్న ఆదిలాబాద్‌కు కూడా వెళ్లాను. చాలా బాధాకరమైన సంగతి. మన డాక్టర్లు అక్కడ మలేరియా వ్యాధి లేదు అని చెప్పడానికి, నిరూపించడానికి ఎంత తంటాలు పడ్డారో అంత తంటాలు పడ్డారు. ఏమైంది కనుక, తప్పేముంది. అక్కడ పరిస్థితులు బాగుగా లేవు, మలేరియా వచ్చింది. దాన్ని బాగు చేయడానికి ఏమన్న మార్గం చూద్దాం అని ఒప్పుకోడానికి మన ఆరోగ్యశాఖ అంగీకరించని పరిస్థితి. మేము 72 సాంపిల్స్‌ను కలెక్టు చేశాం. మలేరియా శాతం ఎంత వుందో పరిశీలన చేస్తే, 64 మందికి మలేరియా వున్నటువంటి పరిస్థితి. అది కూడా అక్కడ ప్రాణాంతకమైనటువంటి మలేరియాకు వుంది. అందువల్ల ఆరోగ్యం అంటే నిన్న ఆసుపత్రుల్లో ఎంత మందికి ఎన్ని రకాలైనటువంటి ఆపరేషన్లు చేశామనేది ఆరోగ్యం కాదు. ఆరోగ్యం అనేది పౌష్టికాహారం ఎంత అందింది. మంచి నీళ్లు ఎంత అందినాయి. ప్రశాంతమైన జీవితం ఎంత వుంది. పరిశుభ్రత ఎంత వుంది. రోగం రాకుండా వుండే పరిస్థితి ఆంధ్ర దేశంలోని ప్రజలకు ఎంత వుంది అనేకమైనటువంటి గీటురాయి ఆధారంగా ఆరోగ్యాన్ని లెక్కవేయాలని చెప్పితే తప్పు లేకపోతే ఏ చిన్న రోగం వచ్చినా దగ్గరకు వచ్చి పలకరించలేని వ్యవస్థ ఏమున్నది. ఎక్కడికి వెళ్లితే నా వైద్యాన్ని, నా

ఆరోగ్యాన్ని హరించి నేను నమ్మకంగా చెప్పుకొని బయటపడగలను అనేటటువంటి వ్యవస్థ అందుబాటులో ఎంత వుంది అనేదాన్ని బట్టి ఆరోగ్య ప్రమాణాలు ఆధారపడి వుంటాయి తప్ప, ఆపరేషన్లు ఎన్ని జరిగాయి అదే దాన్ని బట్టి ఆరోగ్య ప్రమాణాలు వుండవని మీకు మనవి చేస్తున్నాను. అట్లాగే ఇందాక మా మిత్రులు తెలియజేశారు. ఒక ప్రాథమిక పాఠశాల, ఈ రోజు ఆంధ్ర దేశంలో ఎక్కడైనా ఒక 150 మంది 200 మంది పిల్లలతో ఆరు, ఏడు మంది టీచర్లతో కళకళలాడుతూ వుండేటటువంటి ఒక పంచాయితికి, ఒక మంచి ప్రాథమిక పాఠశాలను దయవుంచి పెట్టండి. ఈ పిట్ట గోడ లాంటి బడులను పెట్టి పెట్టి ఈ రోజు పేద పిల్లలు పేదలుగానే నిలబడిపోయేటటువంటి పరిస్థితి వచ్చింది. అటువంటి ప్రాథమిక పాఠశాల వ్యవస్థని ఏర్పాటు చేస్తామని గాని చెప్పిన గాని వుంటే గవర్నరు గారి ప్రసంగంలో మేము చాలా సంతోషించినటువంటి వారం . దురదృష్టవశాత్తు మళ్లీ, మళ్లీ చెప్పుకున్నా ఆంధ్ర దేశపు ప్రాథమిక పాఠశాలలో బాధకరమైనటువంటి పరిస్థితుల్లో వున్నాయి. తమిళనాడుకు వెళ్లి చూడండి. హిమాచల్ ప్రదేశ్ కూ వెళ్లి చూడండి. మంచి ప్రాథమిక విద్యా వ్యవస్థ లేకుండా విద్యా వ్యవస్థను గురించి మాట్లాడడమన్నటువంటిది అర్థరహితమైనటువంటి అంశం. ఈ మధ్య అందమైనటువంటి రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్లస్ టూ ఇంగ్లీషు మీడియంలో చదువుకున్నటువంటి పిల్లలు ఎంతమంది, ప్లస్ టూ అయిన తరువాత చదువును కొనసాగించారు అని చెప్పి, బాగా చదువు చెప్పాం . అక్కడ 85 శాతం పాస్ అయ్యాం. 60, 70 శాతం మార్కులతో పాస్ అయ్యాం. కాని ఎంత బాధకరమైనటువంటిదంటే, ఈ రెసిడెన్షియల్ స్కూళ్లలో ప్లస్ టూ ఇంగ్లీషు మీడియంలో చదివినటువంటి పిల్లల్లో 84 శాతం మంది చదువు మానేస్తున్నారు. అంటే అంతకంటే పైన చదువుకోవడానికి వాళ్లకు ఏమి లేవు. పోతే ఇంజనీరింగ్ కాలేజిలకు పోవాలి, మరొకమైనటువంటి హయ్యర్ ఎడ్యుకేషన్ సిస్టమ్ లేదు. కాని దీనికి భిన్నంగా ఇంజనీరింగ్ విద్య ఎంత అభివృద్ధి చెందినా, డిగ్రీ కాలేజీల్లో వ్యవస్థ పటిష్టంగా వున్న చోట ఈ పరిస్థితి లేకుండా ఒకటి లేదు. ఒక హయ్యర్ ఎడ్యుకేషన్‌లో ఇప్పుడే వచ్చింది. తమిళనాడు మొత్తం డిగ్రి కాలేజిలలో పి.హెచ్.డి.లు చేసిన సంఖ్య తమిళనాడులోని యూనివర్శిటిలలో అన్నిట్లలోనూ చేసిన పి.హెచ్.డి.ల కంటే ఎక్కువ. అంతపటిష్టమైనటువంటి డిగ్రీ కాలేజీల్లో వ్యవస్థ, తమిళనాడులో వుండబట్టే కుటీర పరిశ్రమలు, మధ్య తరగతి పరిశ్రమలు బాగా అభివృద్ధి అయ్యాయనేటటువంటిది ఒక రీడింగ్. కాని ఆంధ్రప్రదేశ్‌లో వుండే డిగ్రీ కాలేజిలో పరిస్థితి నాకు తెలుసు. నేను ఒక డిగ్రీ కాలేజిలో లెక్చరర్‌గా వుండి ఇక్కడికి వచ్చాను. ప్రిన్సిపల్స్ ఖాళీగా వుండడం కాదు. 20, 24 మంది లెక్చరర్లు వుండాల్సిన చోట, పది మంది లెక్చరర్లు నమ్మకంగా వున్నారనేటటువంటి డిగ్రీ కాలేజీని ఒక్కటంటే ఒక్కదానిని చూపించలేనటువంటి పరిస్థితుల్లో వున్నాం. ఉన్నవి నిజమే బ్రహ్మాండంగా మనం ఇంజనీరింగ్ కాలేజిలు పెడుతున్నాం . 1500 కోట్ల రూపాయలకు పైగా అమెరికాలో చదువుకోడానికి ఒక్క ఆంధ్రప్రదేశ్ పిల్లలే ఖర్చుపెట్టుకోగలుగుతున్నారు. ఈ స్థోమతకు మేము గర్విస్తున్నాం, మేము ఆనందిస్తున్నాం. కానీ ఇంకొక సెక్షన్ పైకిరావాలంటే మన డిగ్రీ కాలేజిలో పరిస్థితి ఎట్లా వుండాలనో కొంచెం దయవుంచి చెప్పండి. ఇందాక నిన్న పెద్ద చర్చ జరిపాం. ఏమనంటే ఈ రోజు గ్రామాలకు ఎవరూ డాక్టరు పోవడం లేదని. ఈ రోజు, ఒక డాక్టరు కావాలంటే రెండేళ్లు కార్పోరేటు కాలేజిలో రెండు నలభై వేలన్న ఖర్చు పెట్టి చదువాలి. రెండేళ్లన్న కనీసం మళ్లీ కోచింగ్ తీసుకోవాలి. అంతా కలిసి ఖర్చు పెడితే ఒక లక్షో, లక్షన్నరో ఖర్చు పెడితే తప్ప, మెడికల్ కాలేజిలోకి ప్రవేశించలేడు. ఎంత మంచి పిల్లవాడైనా సరే. అక్కడికి వెళ్లిన తరువాత వాతావరణం ఏంది. అక్కడ వున్నటువంటి విలువలు ఏంది. అక్కడ

వున్నటువంటి పరిస్థితి ఏంది. ఆ కార్పోరేట్ కాలేజిల్లో ఆ రకమైన టువంటి వాతావరణంలోచదువుకున్న తరువాత డాక్టరుగా చదివినా, నేను ఒక అమెరికాకు పోతానా, సుపర్ స్పెషాలిటి హస్పిటల్‌లో ఎట్లా పనిచేస్తానా అని అనుకుంటాడు గాని, గ్రామాల్లోకి పోయి పనిచేస్తానని ఎందుకనుకుంటాడు కాబట్టి మన కార్పోరేటు విద్యా వ్యవస్థ కొన్ని విలువలను మన విద్యా రంగంలోకి తెచ్చింది. ఆ విలువలతో వాళ్లు చదువుకొని మళ్లీ సమాజంలోనికి వచ్చిన తరువాత మనం ఏమేమో ఆశిస్తే, వారు దానికి కట్టుబడి వుంటే పరిస్థితి లేదు. ఒక్క మాట నేను చెప్పదలచుకున్నాను. మధ్యాహ్న భోజనము పథకంలో పిల్లలకు మద్యాహ్నం భోజనం పెట్టేటపుడు ఏవరైనా సరే ఆ పిల్లల దగ్గరకు వెళ్లి, వాళ్లు క్యూలో నిలబడి అన్నం పెట్టేటటువంటి తీరు, అన్నం తినేటటువంటి తీరును గాని చూసినా, హాస్టల్‌లో వున్నటువంటి పిల్లలతీరు చూసినా మన దేశంలో వున్నటువంటి పేదల పట్ల, పేదలలోని పేదలైనటువంటి ఈ పిల్లల పట్ల మన వైఖరి ఎంత బాధకరంగా వున్నటువంటిదనిపిస్తుంది. దాన్ని చూసినపుడు మన అభివృద్ధి ఏమిటన్నది అర్థమవుతుంది తప్ప. అదే విధంగా చివరగా నేను బాధకరంగా ఒక మాట చెప్పి సెలవుతీసుకోదలచుకున్నాను. పథకాలు చాలా వున్నాయి. ఈ పథకాలను అమలుపరచడానికి కావల్సిన యంత్రాంగం లేదు. ఈ రోజు మన లెజిస్లేచర్ కమిటిలో మన బిల్లులు పాస్ చేయాలన్న కూడా కౌన్సిల్ ఒకటి వచ్చిన తరువాత, ఆ బిల్లులు పాస్ చేయడానికి కావల్సిన సిబ్బంది లేరని చెప్పి వారు చెబుతూ వున్నారు. అది ఎంత బాధకరమైన పరిస్థతి. ఏ ఆఫీసులో నైనా సరే పూర్తి సిబ్బంది వుండడం, జూబు చెప్పేటటువంటి పరిస్థితి వుందా, లేదు. అన్ని నిర్వీర్యమైనటువంటి వ్యవస్థలను క్రింద పెట్టుకుని, ఇందాక మా మిత్రుడు ఒక మాట చెప్పాడు. పంచాయితీలు, పంచాయితీలకు ఏమున్నాయి కనుక మొత్తం పొదుపు గ్రూపులను పంచాయితీలకు పోటీగా పెట్టెశారు. పింఛను ఇచ్చినా, పొదుపు గ్రూపే ఇవ్వాలి. పొదుపు గ్రూపులని చేయాల్సిన పనులకి వాడుకోండి, ఒక బ్రదర్ గ్రూపులుగా వాడుకొండి. కొన్ని ఆర్థిక కార్యకలాపాలు వారి మధ్య చేసుకోవడానికి ఉపయోగించుకోండి. కాని వారిని రాజ్యేంగేతర శక్తిలాగా, రాజ్యాంగ వ్యవస్థలకు పోటీలుగా పెట్టనందువలన ఫలితం పంచాయితీలు ఈ రోజు దాదాపు దివాళా తీసినటువంటి పరిస్థితి. అందువల్ల ఇవాళ ఒక ఆర్థిక శాస్త్రవేత్త భారతదేశానికి సంబందించి చెప్పాడు. పంచాయితి వ్యవస్థ ఎక్కడ బలంగా వుందో అక్కడ మాత్రమే. మనం చేసినటువంటి అభివృద్ధి నిజంగా వ్యక్తమవుతుందని, ఒక్క మాట మీ ముందుంచి నేను సెలవు తీసుకుంటున్నాను. ఇంత పెద్ద ఎత్తున ఇన్ని పేజీల్లో వున్నటువంటి ఈ గవర్నరు గారి ప్రసంగానికి తెలుగు బాష అభివృద్ధికి ఏమి చేస్తామనేది ఒక్కటి కూడా లేదు. దక్షిణ భారత దేశపు నాలుగు బాషల్లో మృత బాషగా కాబోతున్నటువంటి బాషగా తెలుగును డిక్లేరు చేసింది UNICEF. తమిళాన్ని కాని, కన్నడం గాని, మళయాళంను గానీ అభివృద్ధి చెందుతున్నటువంటి బాషలలోకి లెక్కవేసింది. ఈ మాటల గురించి ఎందుకు లేదని బాధకరంగా నేను అడుగుతున్నా, అట్లాగే ఆంధ్రప్రదేశ్‌లో వెల్లివిరుస్తున్న సంస్కృతి కూడా విపరీతమైనటువంటి అప్పర్ మిడిల్ క్లాసు పదజాలం, మూఢనమ్మకాలు, విలాసవంతమైనటువంటి జీవితం, మొన్న జనవరి ఒకటవ తేదిన హైదరాబాదులో 80 కోట్ల రూపాయల విలువైనటువంటి మధ్యం అమ్ముడుపోయింది. 480 కోట్ల రూపాయల విలువైన మధ్యాన్ని మొత్తం ఆంధ్ర ప్రదేశ్ ప్రజలు త్రాగారు. ఒక్క సంవత్సరానికి ఆంధ్ర దేశపు ప్రజలు 16,000 కోట్ల రూపాయల మధ్యాన్ని త్రాగుతున్నటువంటి పరిస్థితి వుంది. ఈ రకమైనటువంటి సాంస్కృతిక బ్యాక్ గ్రౌండ్‌లో వున్నటువంటి రాష్ట్రం ఏ విధంగా ఆర్థికంగా అభివృద్ధి చెందినటువంటి మాత్రానా, మిగితా అభివృద్ధి చెందుతున్నటువంటి ఆవేదనతో ఈ నాలుగు మాటలు

నేను మీకు తెలియజేస్తూ, చిట్ట చివరగా ఒక ప్రజాస్వామిక సంస్కృతిని కూడా మనం రోజు రోజుకు కోల్పోతున్నామని భయమేస్తుంది. ఏ మ్యాటర్ తీసుకున్నా, అది నెగటివ్‌గా తీసుకోవడమే తప్ప లేదా ఎవరన్న మాట్లాడినా, అది నెగటివ్‌గా మాట్లాడడమే తప్ప, పాజిటివ్‌గా వున్న విషయాలను ఒక ప్రజాస్వామిక పద్ధతుల్లో ఒక మేధాపరమైనటువంటి సంస్కృతిలో మాట్లాడుకున్నటువంటి సంస్కృతిలో పరిస్థితి కాని, కొన్ని విలువలలో నిలబడినటువంటి పరిస్థితి గాని లేకుండినట్లయితే, ఒక వేళ ఆర్థికంగా పెరిగితే పెరగొచ్చు తప్ప, సుస్థిరమైనటువంటి అభివృద్ధి, శాశ్వితమైనటువంటి అభివృద్ధి, సమగ్రమైనటువంటి అభివృద్ధి మాత్రం కాదు అన్నటువంటి ఆవేదనతో ఈ అంశాలను కూడా గవర్నరు గారి ప్రసంగంలో చేరిస్తే బాగుంటుందని చెప్పి తెలియజేస్తున్నాను. అవకాశం యిచ్చిన మీకు ధన్యవాదాలు.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి: రాజ్యాంగ ప్రతినిధి గవర్నరు గారి ప్రసంగం, దాని మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదట కృతజ్ఞతలు చెబుతూ, రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి, డాక్టర్ వై.యస్.రాజశేఖరరెడ్డి గారి సారథ్యంలో, కాంగ్రేసు ప్రభుత్వం చేసిన, చేస్తున్నా, చేయబోయే అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల పైనా, ఈ ప్రసంగం అర్థవంతంగా, సమర్థవంతంగా, సందేశాత్మకంగా, వివరణాత్మకంగా పనిచేసే ప్రభుత్వంగా అద్దం పట్టిందని, మొట్ట మొదట మనవి చేసుకుంటున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారిని, మంత్రి మండలి సభ్యుల్ని, రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒక శాసన మండలి సభ్యునిగా మనస్ఫూర్తిగా అభినందిస్తూ, కాంగ్రేసు పార్టి ప్రజలకిచ్చినటువంటి వాగ్ధానాలను ఎన్నికల్లో ఏదైతే ప్రజా కోర్టులో ఇచ్చినటువంటి మెనిఫేస్టోని తూచా తప్పకుండా, ఇంకా ఎక్కువగానే విశాల హృదయంతో అట్టడుగున వున్నటువంటి ప్రజానీకం అభివృద్ధే ధ్యేయంగా, పేదవాడి మేలే ధ్యేయంగా, రైతు సంక్షేమమే లక్ష్యంగా, మహిళా, శిశు సంక్షేమమే లక్ష్యంగా, బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా, సమగ్రాభివృద్ధి కొరకు రాష్ట్ర సర్వతోముఖాభివృద్ధి కొరకు హరితాంధ్రప్రదేశ్ ఏదైతే లక్ష్యంగా పనిచేస్తుందో, దీనిలో అద్దం పట్టిందని మనవి చేస్తున్నాను.

మ.3.40

నాతోటి గౌరవ శాసన మండలి సభ్యులు చెప్పినట్లు జి.డి.పి. గ్రోత్‌లో అన్నింటా ఆంధ్రప్రదేశ్ టాప్ అని పత్రికలే ఇచ్చాయి. ఆంధ్రప్రదేశ్ పౌరుడిగా, ఈ సభ సభ్యుడిగా గర్వపడుతూ, ముఖ్య మంత్రి గారిని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నా. మన ముఖ్యమంత్రిని చూసి ఈర్ష్య పడేటట్లు అభివృద్ధి జరిగిందని చెప్పి, నేను మనవి చేసుకుంటున్నా. ముఖ్యమంత్రి గారు నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ మీటింగుకి వెళ్లినపుడు ఇతర రాష్ట్ర మంత్రులు అడిగేరు, మీ దగ్గర ఏమి మంత్ర దండం ఉంది, ఏం మ్యాజిక్ ఉంది, ఈ స్కీములు ఏమిటి, ఈ పావలా వడ్డీ ఏమిటి, ఈ జలయజ్ఞం ఏమిటి, ఈ ఇంది రమ్మ ఏమిటి, ఇన్ని గృహనిర్మాణాలు ఎలా చేస్తున్నారు, ఇన్ని సంక్షేమ కార్యక్రమాలు ఎట్లా సాధ్యమో మాకు కూడా చెప్పండి. మేము ఇంప్లిమెంటు చేస్తాం అని చెప్పి ఆన్ రికార్డ్ అస్సాం ముఖ్యమంత్రితో సహా ఇతర ప్రతిపక్ష పార్టీల ముఖ్యమంత్రులు కూడా ప్రశ్నించారు. అది గర్వకారణంగా మనవి చేస్తు న్నాను. దమ్మున్న ముఖ్యమంత్రి రాజశేఖర రెడ్డి ప్రజా ముఖ్యమంత్రిగా, రైతు సంక్షేమ ముఖ్యమంత్రిగా ఈ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నారు. ఈ సభను వేదికగా మీరిచ్చిన అమూల్యమైన సమయాన్ని కన్‌ఫైన్ చేసుకుంటూ తెలియజేస్తున్నాను.

ఈ రోజు కళ్లుండి చూడ లేని వాళ్లకు అభివృద్ధి కనపడదు. చెవులుండి వినబడని వాళ్లకు అభివృద్ధి వినబడదు. ఎప్పుడూ విమర్శలు చేసే వారికి, పచ్చ కామెర్లు వచ్చి పోయిన వారికి చూపు కన బడవచ్చు గానీ, పెరమనెంటుగా పచ్చ కామెర్లు వచ్చిన వాడికి అంతా పచ్చగానే కనబడుతుంది. ఈ రాష్ట్రంలో అవినీతే కనపడుతుంది. అవినీతి అకాడమీ ప్రిన్సిపల్‌గా చేసిన వారికి అవినీతే కనబడుతుంది తప్ప అభివృద్ధి కనబడదు. ఈ రోజు అనేక కార్యక్రమాలలో అటు వ్యవసాయ రంగం తీసుకున్నా, ఇటు సంక్షేమ రంగాన్ని తీసుకున్నా ఏ రంగాన్ని తీసుకున్నా అభివృద్ధి పథం వైపే పోతుంది. ఆర్థికాభివృద్ధి రేటు మేము ముందు చెప్పాము. గృహ నిర్మాణం మా సోదరులు మనవి చేసినట్టు 2003, 2004లో రూ.510 కోట్లు వుంటే, ఈ రోజు రూ.5,444 కోట్లు ఇచ్చింది. ఇది ప్రభుత్వ ఘన కార్యం అని చెబు తున్నాను. ఈ రోజు బి.పి.ఎల్. ఫ్యామిలీస్ గాని, ఆరోగ్యశ్రీ గాని 2008 అక్టోబరు 2 రాష్ట్రం అంతా ఈ కార్యక్రమం చేసే పరిస్థితి ఉంది. సెల్ఫ్ హెల్ప్ గ్రూపుల గురించి గౌరవ మంత్రి గారు కూడా చెప్పారు సమాధానంలో. ఈ రోజు మా సోదరీమణి చెప్పినట్లు, పావలా వడ్డీ, రాజశేఖర రెడ్డి అన్న స్లోగ న్‌ను ఈ రాష్ట్ర వ్యాప్తంగా ఈ రోజు ఇతర రాష్ట్రాలకు ఒక మోడల్‌గా సంక్షేమమే ధ్యేయంగా, మహిళా సంక్షేమమే ధ్యేయంగా అనేక కార్యక్రమాలలో ముందుకు పోతోంది. ఈ రోజు ఏ కార్యక్రమం చూసినా ప్రధానమంత్రి రుణ విమోచన ప్యాకేజి ఈ రోజు 31 జిల్లాలకు దేశ వ్యాప్తంగా అయితే 16 జిల్లాలు ఆంధ్ర ప్రదేశ్‌వే. రూ.7,650 కోట్లు ఈ కార్యక్రమంలో రూ. 1962 కోట్లు వడ్డీ మాఫీ చేయడం జరి గింది. ఈ రోజు అనేక కార్యక్రమాలు జలయజ్ఞంలో చేస్తున్నారు. ఏ రంగంలో చూసినా ఇటు ఇరిగేష న్‌లో కానీ, వ్యవసాయంలో గానీ ఎక్కడ చూసినా అభివృద్ధి పథంలో రాజశేఖర రెడ్డి గారు పోతున్నారు.

ఈ రోజు ముఖ్యమంత్రిని టార్గెట్ పెట్టి, ఏం చెప్పినా బురద చల్లే కార్యక్రమాలు చేయడం చాలా శోచనీయం. గౌరవ ప్రతిపక్ష సభ్యులకు కూడా నేను మనవి చేస్తున్నాను. విమర్శలు, సద్విమ ర్శలు చేయాలి. నిర్మాణాత్మక విమర్శలు చేయాలి. మేము కూడా ఆత్మపరిశీలన చేసుకుంటూనే ఉంటాం. మా రాజశేఖర రెడ్డి గారి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వంలో వందశాతం మంచి జరుగు తుందని నేను చెప్పడం లేదు.

ఈ రోజు దమ్మున్న ముఖ్యమంత్రి అని ఎందుకంటున్నానంటే ప్రాజెక్టుల సైట్ దగ్గరకు పోయి అన్ని పార్టీలను ఆహ్వానించి, అవినీతిని చూపించండి అని చెపితే, ఏ ఒక్కరూ కూడా అవినీతిని నిరూ పించలేని పరిస్థితి ఉంటే మళ్లీ పాడిందే పాటరా పాచిపళ్ల దాసరీ అని సామెత చెప్పినట్లు ఈ రోజు చెప్పిందే చెప్పినట్లు ఏదో అవినీతి జరిగిపోతోందని అంటున్నారు. అవినీతికి పాల్పడే వాళ్లే రెండు ఎక రాలు లేని పరిస్థితి. స్కాలర్‌షిప్పులతో చదువుకున్న వాళ్లే ఈ రోజు కోట్లాది రూపాయలు గడించిన వాళ్లు. వాళ్లే అవినీతిని గురించి మాట్లాడుతున్నారంటే దెయ్యం వేదాలు వల్లించినట్లు ఉంటుంది.

గవర్నరు గారు అనేక కార్యక్రమాల గురించి, ఈ ప్రభుత్వం యొక్క పని తీరును గురించి విశదీకరించడం కోసం చెప్పారు అధ్యక్షా. జలయజ్ఞంతో బాటు అనేక కార్యక్రమాలతో వ్యవసాయం, త్రాగు నీరు కార్యక్రమాలతో బాటు విద్యారంగం కూడా. ఈ రోజు విద్యారంగాన్ని ఒక టార్గెట్‌గా తీసు కుని ప్రాథమిక విద్యను 2014 వచ్చే వరకు సంపూర్ణ అక్షరాస్యతా రాష్ట్రంగా తీర్చిదిద్దాలని, కేరళను

పక్కన పెట్టాలనే ఉద్దేశ్యంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోంది. అందుకు అభినందనలు తెలియజేస్తు న్నాను.

ఈ రోజు రాజీవ్ ఆరోగ్య మిషన్ కానీ, రాజీవ్ ఆరోగ్య శ్రీ కానీ అనేక కార్యక్రమాలు చేస్తున్నారు. దాంట్లో కూడా తప్పు పడుతున్నారు. అనేక మంది చిన్న పిల్లలకు గుండె మార్పిడి వ్యవహారంలో ఒక డాక్టరుగా వైద్య రంగంలో ఒక నూతన ఒరవడి ఇచ్చి, ఈ రాష్ట్రంలో కార్యక్రమాలు చేసే పరిస్థితి రాజశే ఖర రెడ్డి గారి సారధ్యంలో జరుగుతోంది. ఈ రోజు దాన్ని కూడా మనవి చేస్తున్నా. ప్రభుత్వ పరంగా ఈ రోజు కార్పొరేట్ హాస్పిటల్సు మీద కొంత నియంత్రణ కూడా ఉండాలి. ఇష్టం వచ్చినట్లు చార్జీలు చేస్తున్నారు. దాని మీద కూడా నియంత్రణ వ్యవస్థ పెట్టుకుంటూనే ఈ మంచి కార్యక్రమాలు చేయా లని మనవి చేస్తున్నాను. ఈ రోజు 71 స్పెషల్ ఎకనామిక్ జోన్సు, ఐ.కె.పి. అర్బన్ కొత్త ప్రోగ్రాములు. మరి పేద మహిళలకి, అర్బన్ పేదవారికి ఈ రకంగా ఉంది. అదే విధంగా విద్యుత్ రంగం చూస్తే ఉచిత విద్యుత్. ఎక్కడా బట్టలు ఆరేసుకోడానికి కూడా తీగలు పనికి వస్తాయని చెప్పిన మహానుభా వులు, ప్రబుద్ధులు వాళ్లు కూడా ఈ రోజు ఉచిత విద్యుత్ ఇస్తాం అంటున్నారు. ఆకాశంలో నక్షత్రా లను తీసుకొచ్చి ఇస్తాం అంటున్నారు. మేము అధికారంలోకి వస్తాం, అదిస్తాం, ఇదిస్తాం, వచ్చేది మా పాలనే అని చెప్పి, ఊళ్ల వెంబడి తిరుగుతున్నారు. ఆ వాక, ఈ వాక, ఏరువాక చివరికి ఇంటి వాక, ఇంటి బాట పట్టక తప్పదు. మళ్లా వచ్చేది కాంగ్రెసు ప్రభుత్వమే. మళ్లీ రాజశేఖర రెడ్డి గారి సారధ్యంలో ఈ రోజు ఈ మంచి కార్యక్రమాలకు ప్రజల ఆశీర్వాదం ఉంటుంది. మోహనరెడ్డి గారు, ఇతర సభ్యులు చెప్పినట్లు రెండు రూపాయల కిలో బియ్యం కూడా గొడ్డొచ్చిన వేళ, బిడ్డొచ్చిన వేళ అన్నట్టు నేను చెప్పేది కాదు, మరి నేను కూడా గ్రామాల నుంచి వచ్చిన వ్యక్తిగా మా వూళ్లో కూర్చున్నపుడు, అయ్యా, రాజశే ఖర రెడ్డి గారి పరిపాలన వచ్చినప్పటి నుంచి మూడు పూవులు, ఆరు కాయలు లాగా వర్షాలే వర్షాలు. ఎక్కడ చూసినా చెరువుల్లో నదుల్లో నీళ్లు పొంగి పొర్లుతున్నాయి. గతంలో లాగా మూడు కరువులు, ఆరు తుఫానులుగా లేదు. అప్పుడు ఆ మహానుభావులు అడుగు పెట్టినప్పటి నుంచి ఎక్కడ పడితే అక్కడ ఈ కార్యక్రమాలున్నాయి. అలాంటి పరిస్థితి. కాబట్టి భయభ్రాంతులైనారు. ఈ రోజు పరిస్థి తిలో ఇష్టం వచ్చినట్టు ఇరిగేషను కార్యక్రమాలు చేసుకోవచ్చును. ఈవేళ 5.65 లక్షల ఎకరాలు భూ పంపిణీ చేశారు. ఈ రోజు సంక్షేమ బడ్జెట్ వ్యవహారంలో కూడా ఒక్క ఎగ్జాంపుల్ 2004 నుంచి రూ.106 కోట్లు ఉంటే ఈ రోజు రూ. 533 కోట్లు. ఈ సంవత్సరం బడ్జెట్‌లో అధికంగా స్కాలర్‌షి ప్పులు సాధించిన ఘనత ఎస్‌సి లకు గాని, ఎస్‌టి లకు గాని, మైనారిటీలకు గాని, విద్యార్థులకు గాని అన్ని రకాల స్కాలర్‌షిప్పులు ఇచ్చిన ఘనత. 94 కులాల స్థితిగతులపై అధ్యయనం చేసిన పరిస్థితి ఈ రోజు ఈ రాష్ట్ర ప్రభుత్వం చేస్తుంది. చిత్తశుద్ధితో పరిపాలిస్తోంది. ఇది భరించలేకనే అడ్రసులు గల్లంతు అవుతాయని ఈ రోజు దుమ్మెత్తిపోసే కార్యక్రమం ఉంది. ఈ రోజు సోనియా గాంధీ గారు యుపిఏ ఛైర్‌పర్సన్. వారు చెప్పినట్లు ఏ ఆడపడుచు కంట్లో, పేదవాడి కంట్లో కూడా నీరు చూడటానికి వీలు లేదని. పేదవాడి అభివృద్ధి కోసమే ఈ రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తోందని మనవి చేస్తున్నా.

మ. 3.50

ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. అభివృద్ధి జరుగుతుంటే చూడలేక, భరించలేక, జీర్ణించుకోలేక చేస్తున్నారు. దేవుని ఆశీర్వాదం, ప్రజల ఆశీర్వాదంతో కాంగ్రేస్ ప్రభుత్వం ఉంటుంది.

మన రాష్ట్రం సస్యశ్యామలం అవుతుంది. ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్ట్ వస్తుంది. హైదరాబాద్‌ని ఆంధ్రప్రదేశ్‌లో అగ్రగామిగా ఉండేలా చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారిపై ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారు. ఇది మంచిది కాదు. మతకలహాలు అంటున్నారు. టక్కు టమార గజకర్ణ గోకర్ణ విద్యలు చేస్తూ ఈ రోజు ఆ పరిస్థితులు చేస్తున్నారు. అది చాలా శోచనీయం. దాన్ని తీవ్రంగా గర్హిస్తున్నాం. ముఖ్యమంత్రిని టార్గెట్‌గా చేసి మాట్లాడడమే తప్ప మీకు సద్విమర్శలు చేసే దమ్ములేదు. ఆరోజు, మీ పార్టీ వ్యవస్థాపకుడు బ్రతికున్న రోజుల్లోనే ఆయన చరిత్రేమిటో చెప్పి పోయారు. ఆయన ఇచ్చిన స్టేట్‌మెంట్‌ని ఒకసారి చూసుకోండి. చనిపోయిన నందమూరి తారకరామారావు గారి స్టేట్‌మెంట్ చూడండి. మీ నాయకుడిపై ఇచ్చిన స్టేట్‌మెంట్ చూడండి.

(అంతరాయం)

శ్రీ బి. నారాయణరావు : మీ ముఖ్యమంత్రిపై పి.వి. నర్శింహారావు గారు ఏమి చెప్పారో ఒకసారి మీరూ చూసుకోండి.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి : వైస్‌రాయి హోటల్ వద్ద చెప్పులు ఎవరు వేశారో, రాళ్లు ఎవరు వేశారో ఒకసారి చూడండి. ఇంతకు ముందు దాడి వీరభద్రరావుగారు మాట్లాడారు. చెవులుండి వింటే, కళ్లు ఉండి చూస్తే, ఎవరైనా నిర్మాణాత్మకమైన విమర్శలు చేస్తే, ఎవరైనా నిర్మాణాత్మక విమర్శలు చేస్తే బాగుంటుంది. దౌర్భాగ్యపు వ్యవస్థలో, దౌర్భాగ్యపు రాజకీయాలు చేసే వారు ఎవరన్నది ఆంధ్రా రాష్ట్ర ప్రజలకు తెలుసు. ప్రజా కోర్టులో, ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేయడంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందు ఉంటుంది. గవర్నర్ ఎన్.డి. తివారి గారు తన ప్రసంగంలో అన్ని అంశాలకు సంబంధించి చెప్పారు. వారికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలియజేసుకొంటున్నాను. ఈ రాష్ట్రం సర్వతోముఖాభివృద్ధి చెందుతుంది. మళ్లీ కాంగ్రేస్‌పార్టీనే అధికారంలోకి వస్తుంది. మీరు అధికారంలోకి వస్తారని పగటికలలు కంటున్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో కూడా అన్ని చర్యలు ప్రభుత్వం తీసుకొంటోంది. ఆక్టోపస్ వ్యవస్థను పటిష్టం చేసింది. తీవ్రవాద కార్యకలాపాలపై చర్యలు తీసుకొనే దీంట్లో, అన్ని చర్యలు తీసుకోవాలని మనవి చేస్తున్నాను. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ చుక్కా రామయ్య : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగాన్ని నేనే కాదు, తెలుగు ప్రజలు, ముఖ్యంగా తెలంగాణా ప్రజలు ఎదురు చూస్తున్నారు. కానీ గవర్నర్ గారి ప్రసంగంలో ఉద్దేశ్య పూర్వకంగానో, లేక అవసరం కొద్దో, దీనిపైన మౌనం వహించారు. ఈ మౌనం దేనికి సంకేతమో నాకు తెలియదు. దానిపై నేను ఇంకా వివరణ ఇవ్వదలచుకోలేదు. ఈనాడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రతినోటన ఈ రాష్ట్ర భవిష్యత్‌పై చర్చ జరుగుతోంది. దాని గురించి గవర్నర్ గారి ప్రసంగంలో ప్రస్తావన ఎక్కడా లేకపోవడం, కొంత మందికి ఆవేదన కలిగించిందని మనవి చేస్తున్నాను. దాన్ని ఎందుకోసం గవర్నర్ గారు ప్రస్తావించలేదో నాకు తెలియదు. ఫస్ట్ పేజీలో గ్రోత్ గురించి మాట్లాడారు. గ్రోత్ వేరు, డెవలప్‌మెంట్ వేరు. గ్రోత్ తీసుకువచ్చేప్పుడు పెరామీటర్స్ చూపించాలి. ఏ పెరామీటర్స్ చూపిస్తూన్నాము. ఇండియా యొక్క గ్రోత్ గురించి, సాయినాథ్ గారు పది పదిహేను ఆర్టికల్స్ వ్రాశారు. ఇండియా గ్రోత్ అనుమానాస్పదంగా ఉందని చాలా మంది వ్యక్తం చేస్తున్నారు. గ్రోత్ గురించి ఆవేదన చూపించారు. మా ప్యారామీటర్స్ చూపిస్తే ఎక్కువ ఉపయోగంగా ఉండేదని నేను అనుకొంటున్నాను. డెఫిసిట్‌ని తీసివేశారు. రోశయ్య గార్ని అభినందిస్తున్నాను. కృతజ్ఞతలు. డెఫిసిట్‌ని ఎలా తీసేశారో ఒక పర్యాయం

మాకు వివరించండి. భూములను అమ్మారు. ఏదేశంలో కూడా  భూములను అమ్మి ఆదాయంలో చూపించుకోలేదు. ఈ పరిపాటి లేదు. ఆదాయంలో, రాబడిలో చూపించుకొన్నాము. ఏ దేశంలో అయినా, ఏ ప్రాంతంలో అయిన, భూములు అమ్మితే ఆ సొమ్ముని ఆ ప్రాంతానికి అధిక భాగం ఖర్చు చేయాల్సిన అవసరం ఉంటుందని తెలియజేస్తున్నాను.  హైదరాబాద్ చుట్టు ప్రక్కల ఉన్నటువంటి రంగారెడ్డి, నల్గొండ జిల్లాల్లో ఎక్కువ భాగం భూములను అమ్మారు.  ఒక సారి జిల్లా చరిత్రను చూడండి.

శ్రీ కన్నా లక్ష్మీనారాయణ : దేశంలో అధిక భాగం ఆదాయం బాంబే నుండి వస్తుంది.  అక్కడే అధికభాగం ఖర్చు చేయాలంటే ఎట్లా?

శ్రీ చుక్కా రామయ్య :  వారికి తెలియదు కావచ్చు.  రంగారెడ్డి జిల్లా ఒకనాడు నిజాం సర్ఫ కాజ్ జిల్లా. ఆ జిల్లా నుండి వచ్చే ఆదాయం అంతా నిజాం జేబులోకి వెళ్లేది.  ఇప్పటి వరకు కూడా రంగారెడ్డి జిల్లాలో ఒక్క డిగ్రీ కాలేజీ కూడా లేదు.  ఒక్క గవర్నమెంట్ ఆసుపత్రి లేదు.  ఇటువంటి జిల్లా భూములను అమ్ముతున్నప్పుడు, కొంత భాగాన్నైనా  జిల్లా అభివృద్ధికి వినియోగించాల్సిందిగా ప్రార్థిస్తున్నాను.

శ్రీ పొంగులేటి సుధాకరరెడ్డి :  రంగారెడ్డి జిల్లాలోని భూములకు విపరీతమైన రేట్లు వచ్చాయి. చిన్న సన్నకారు రైతులు కూడా కోటీశ్వరులైయ్యారు.  కాలేజీలు ఎన్నో ఉన్నాయి.

(అంతరాయం)

రామయ్యగారంటే మాకు గౌరవం.  ఆయన వయస్సుకి, ఎక్స్‌పీరియన్స్‌కి గౌరవం ఇస్తున్నాము. రంగారెడ్డి జిల్లాలో బ్రహ్మాండమైన అభివృద్ధి  జరిగింది. ఈ అభివృద్ధితోనే ఎకరం భూమి కోటి రూపాయల నుండి ఐదు కోట్ల వరకు పలుకుతోంది.

శ్రీ చుక్కా రామయ్య :  రంగారెడ్డి జిల్లా గురించి, 50 సంవత్సరాల తరువాత మీరు ఈ మాట మాట్లాడుతున్నారు.  నేను 50 సంవత్సరాల క్రితం జిల్లా పరిస్థితి ఏమిటో చూశాను. తాండూరు, పరిగి వెళ్లి చూడండి. ఆనాటి పరిస్థితి ఏవిధంగా ఉందో చూస్తే మీకే తెలుస్తుంది.  మొత్తం డబ్బు అంతా ఖర్చు పెట్టాలని మేము  అడగడం లేదు.  వచ్చిన దాంట్లో కొంత భాగమైనా ఖర్చు చేయాలని కోరుతున్నాను.  అప్పుడే ఆ ప్రజల్లో ఆత్మ విశ్వాసం కల్గుతుందని మనవి చేస్తున్నాను.

ఎడ్యుకేషన్ విషయం చెపుతాను.  ప్రధానంగా  మూడు యూనివర్శిటీలను నల్గొండ, నిజామాబాద్‌లలో పెట్టారు. మీరు ఫండ్ ఇవ్వకపోవడం వల్ల యూనివర్శిటీలకి గ్రాంట్ రాలేదు.  దీనిని దృష్టిలో పెట్టుకొండి.  యూనివర్శిటీ పెట్టడం ప్రధానం కాదు.  యూనివర్శిటిలో ప్రధానమైనది అక్కడ ఏ రిసెర్చ్ వర్క్ జరుగుతోంది, అది కూడా చూసుకోవాల్సిన బాధ్యత ఉంది.  కాబట్టి ఆ ప్రాంతములో ఉన్న వారికి రిసెర్చ్‌కి కావాల్సిన ఫండ్స్ మనం ప్రొవైడ్ చేసినట్లైతే, అ ప్రాంతంలో మనం  యూనివర్శిటీ పెట్టిన ఉపయెగం ఉంటుందని మనవి  చేస్తున్నాను.

సా. 4.00

వచ్చిన దానిలో కొంత భాగమ్మైనా గానీ 2 జిల్లాల అభివృద్ధికి ఖర్చు పెట్టినట్లైతే ప్రజలలో కొంత ఆత్మ విశ్వాసం కలుగుతుందని మనవి చేస్తున్నాను. అదే కాకుండా నేను ఎక్కువ భాగం ఎడ్యుకేషన్ మీదనే వస్తాను. మీరు అన్నిటికన్నా ప్రధానంగా 3 యూనివర్శిటీలను పెట్టారు. ముఖ్యంగా నల్గొండ యూనివర్శిటీ పెట్టారు, అదే విధంగా నిజామాబాదు యూనివర్శిటీ పెట్టారు. అక్కడ ఫండ్స్ లేకపోవడం మూలంగా ఆ యూనిర్శిటీలకు ఇప్పటివరకూ గ్రాంట్సు రాలేదు. దానిని దృష్టిలో పెట్టుకోండి. యూనివర్శిటీలు పెట్టడం ప్రధానం కాదు. అందులో ప్రధానమైనది ఎక్కడ ఎంత వర్కు జరుగుతున్నది, ఎంత రీసర్చి వర్కు జరుగుతున్నది అన్న దానిని మనం చూసుకోవలసిన బాధ్యత కూడా మన మీద ఉంది. కాబట్టి ఆ ప్రాంతంలో ఉన్నటువంటి వారికి రీసర్చికి కావలసిన ఫండ్సును కూడా మనం ప్రొవైడ్ చేసినట్లైతే ఆ ప్రాంతంలో మనం యూనివర్శిటీలను పెట్టిన ఫలితం ఉంటుందని మనవి చేస్తున్నాను.

అదిగాకుండా, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్ గురించి గల ఆవేదన గురించి మీకు చెబుతున్నాను. దేశంలో సైంటిస్ట్‌ల సంఖ్య తక్కువ అవుతున్నది. ఈ నాడు ఒకసారి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్సెస్‌కు పోతే 70, 80 సంవత్సరాల వయసుగల సైంటిస్టులు ఎక్కువ మంది ఉన్నారు. దేశం యొక్క ప్రాస్పరిటీ చూడాలంటే 50 నుంచి 60 సంవత్సరాల వయసు గలిగిన మధ్య వయసు వారు ఎంతో చూసుకోవాల్సి ఉంది. ఈ రోజు ఈ మధ్య వయసు కలిగిన సైంటిస్టుల సంఖ్య దినదినం చాలా తక్కువ అవుతున్నది. కాబట్టి బేసిక్‌గా సైంటిస్టుల మీద తక్కువ రీసర్చ్ జరుగుతున్నది. కాబట్టి మనం పెడుతున్న 8 యూనివర్శిటీలలో కనీసం రెండు మూడు యూనివర్శిటీలు అయినా గానీ యూనిటరీ యూనివర్శిటీలుగా పెట్టి బేసిక్ సైన్స్‌పైన అభివృద్ధి సాధిస్తే అది ఎక్కువ ఉపయోగపడుతుంది. జనరల్ యూనివర్శిటీలుగా పెడితే సైంటిస్ట్‌ల యొక్క సంఖ్య తక్కువ అవడానికి అవకాశం ఉంది. కాబట్టి ఈ విషయంపై మీరు ఆలోచించాలని మీతో నా ప్రార్థన.

ఇది కాకుండా 5 వేల స్కూల్సులో ఇంతకు ముందు మీరు కంప్యూటర్సు ఇస్తున్నామని చెప్పారు. మీరు ఈ నాడు తీసుకుంటున్నటువంటి మైక్రో సాఫ్ట్ చాలా పాతది. ఈ రోజు అది ప్రధానమైంది కాదు. అది యూఎస్ లో చాలా పాతదైన కంప్యూటర్సు సిస్టం . అది అమెరికాలో రిజెక్టు అయిన విధానంకూడా .. కాబట్టి ఈ రోజు కొత్త కంప్యూటర్సు వచ్చాయి. వాటిని ఉపయోగిస్తే బాగుంటుంది. పిల్లవాళ్లకు కంప్యూటర్సు లిట్రసీ కావాలి గానీ, ఈ పాత కంప్యూటర్సు సిస్టం పెట్టి, అదే మైక్రో సాఫ్టు వల్ల , మనకు వచ్చే 50 సంవత్సరాల వరకు అది ఉపయోగపడదని మనవి చేస్తున్నాను. కారణం, ఈ రోజు కొత్త కంప్యూటర్ సిస్టమ్స్ వచ్చాయి. వాటిని స్కూల్సులో ఉపయోగిస్తే రాబోయే 50 సంవత్సరాల వరకూ ఉపయోగం ఉంటుందని మా అభిప్రాయం .

అది కాకుండా ఈ మధ్యనే నా స్టూడెంట్సును నేను ఈ విషయమై అడిగాను. మొన్న 3 లక్షల మంది ఇక్కడ పని చేస్తున్నారు. వాళ్లను అడిగాను. ఇలా మైక్రోసాఫ్టు పెడతామని ప్రభుత్వం వారు అంటున్నారు అయ్యా , ఒక్కొక్క మైక్రోసాఫ్టుకు ఎంత ఖర్చు అవుతుందో చెప్పండని అడగడం జరిగింది. మీకు కూడా తెలుసు. మీరు చెప్పిన దాని ప్రకారం మనం ఇప్పుడు లెక్క వేస్తే రూ 30 కోట్ల మనకు ఖర్చు అవుతుంది అని వారు అంటున్నారు. ఎందుకు మీరు అంత ఢర్చు పెడతారు?

మేం రూ. 3 కోట్లతో వాటన్నింటినీ  రాబోయే 50 సంవత్సరాలకు కావలసినటువంటి కంప్యూటర్స్ మేము సప్లై చేస్తామని నిన్ననే మా స్టూడెంట్సు  చెప్పడం జరిగింది.  మన దేశంలో టాలెంట్ ఉంది. మీరు కేవలం ప్రపంచ బ్యాంకు ఆదేశానుసారం ఆ మైక్రోసాఫ్టు ఇండస్ట్రీని ఎంకరేజ్ చేస్తున్నారు. గానీ ఇక్కడున్న ప్రొడక్టివిటీని టాలెంట్‌ను ఎంకరేజ్ చేయడం లేదు.  ఇక్కడ మనుషులు ఉన్నారు.  దానికి అనుగుణంగా మీరు చేసుకోవలసిన అవసరం ఉందని తెలియజేస్తున్నారు.  ఇది ఆలోచించండి.

ఇది కాకుండా  నాకు తెలుసు, మీరు  చాలా బాధపడతారని తెలుసు.  మీరు, నేను  చాలా మంది ఏమి అనుకుంటున్నారంటే  ఉర్దూ అంటే ముస్లిమ్సు యొక్క భాష అని అకుంటున్నాము. ముఖ్యంగా గ్రామాల్లో ఎంతో మంది ముస్లిమ్సు ఉన్నారు.  సచార్ కమిటీ యొక్క రిపోర్టు మీరు చూడండి.  జిల్లా హెడ్ క్వార్టర్సులో 30 శాతం మంది ముస్లిమ్సు ఉన్నారు.  వారి యొక్క పరిస్థితి మీరు గమనించినట్లైతే , ప్రైమరీ స్కూల్సుకు కూడా  రావడం లేదు.  ఎస్‌సి, ఎస్‌టి లకు అవకాశం ఇస్తున్నట్లుగా మనం ముస్లిమ్సుకు కూడా మనం రెసిడెన్షియల్ స్కూల్సు  పెట్టి  వాళ్లను మైన్ స్ట్రీమ్‌లోకి తేవాలి.  అలా చేయగలిగితే  ఈ సోషల్ అనార్కీ రాకుండా ఉంటుందని నేను మనవి చేస్తున్నాను.  చాలా మంది ముస్లిమ్ స్టూడెంట్సు  వేరే యాక్టివిటీస్‌కు ఎందుకు పోతున్నారో మీరు ఒకసారి ఆలోచించండి.  మనం వారికి ఈఅవకాశాలు కల్పించినట్లైతే  ఈ విధమైన యాంటి సోషల్ యాక్టివిటీస్  తక్కువ అయ్యే అవకాశం ఉంటుంది.  కాబట్టి  ఎలాగైతే ఎస్‌సి, ఎస్‌టి, బిసి లకు మనం అవకాశాలు కల్పించామో అలాగే వీరికి కూడా రెసిడెన్షియల్ స్కూల్సు కొన్ని, ప్రైమరీ స్కూల్సు కొన్ని, హైస్కూల్సు కొన్ని పెట్టి వారు చదువుకునేందుకు అవకాశం కల్పించినవట్లైతే  బాగుంటుందని మనవి చేస్తున్నాను.  ఈ విషయమై ప్రభుత్వాన్ని మైనారిటీలు  కూడా అడగడం జరిగింది.  నేను మొన్న ఛాయా రతన్ గారిని అడిగాను.  రెండు మూడు స్కూల్సు హైదరాబాదులో పెట్టారు. హైదరాబాదులో కాదు నల్గొండ, వరంగల్ , కర్నూలు జిల్లాలలో  ముస్లిమ్సు పాపులేషన్  ఉంది. ఎక్కడైతే ఈ ముస్లిమ్సు పాపులేషన్ ఉందో అక్కడ  కనీసం కొన్ని ప్రైమరీ స్కూల్సు పెట్టి, హారికి హాస్టల్ సదుపాయం కల్పిస్తే వారు బడికి వస్తారు.  ఆ సెక్షన్ వారిని బడికి తిసుకు రాగలిగితే దేశంలోని అనార్కీ , ఈ  యాంటీ ఎలిమెంట్స్ తగ్గుతాయని  మరొకసారి తమరికి మనవి చేయదలచుకున్నాను.

ఇది కాకుండా వారిలో పర్సెంటేజ్ ఆఫ్ లిట్రసీ చూసినట్లైతే మనది  63 శాతం ఉంది.  తర్వాత వచ్చిన ఇతర  ప్రదేశాలలో ఈ శాతం పెరిగింది.  మన దేశంలో హిమాచల్ ప్రదేశ్‌లో ఒక్క సంవత్సరంలో 93 శాతం లిట్రసీ తీసుకు వచ్చారు.  మరి మన రాష్ట్రంలో  లిట్రసీ  పెరగడం లేదు.  మన యూనివర్శిటీల పాత్ర ఏమిటి?  మన వద్ద 8 యూనివర్సిటీలు ఎన్ని ఉన్నాయి?  ఎన్ని డిగ్రీ కాలేజీలు ఉన్నాయో ఒకసారి ఆలోచించండి.  ఒక్కొక్క డిగ్రీ కాలేజీ విద్యార్థి ఒక 20 మందిని లిట్రేట్  చెసినట్లైతే ఒక సంవత్సరంలో మనం సెంట్‌పర్సెంట్ లిట్రసీని  రాష్ట్రంలో తీసుకు రాగలుగుతాము.  మనం ఈ విధంగా యూనివర్శిటిలను ఇన్వాల్వ్ చేయడం లేదు.  లిట్రసీని  పొలిటికల్ పార్టీలు, జాతీయ ప్రోగ్రాంగా  తీసుకోవాలి.  లిటర్సీని  ఒక పార్టీ ప్రోగ్రాంగ ఒక నేషనల్ ప్రోగ్రాంగా తీసుకోవాలి.  అలా తీసుకుని ప్రతి పార్టీ దీనిలో పాల్గొంటే,  ప్రజలలో చైతన్యం వస్తుంది.  అక్షర  జ్ఞానం ప్రధానం కాదు. అక్షరాస్యత కలుగాలి.  ప్రజలలో చైతన్యం రావాలి.  యూనివర్శిటీలలో ఈ విధంగా యూత్‌లో  చైతన్యం తీసుకు రావాలి.  అందుకు మన వద్ద ఉన్న యూనివర్శిటిలన్నింటినీ  మీరు ఇన్వాల్వ్ చేసి , ఆ పిల్లవాని

సర్టిఫికేట్‌లో దానిని రాయండి. అయ్యా నీవు 20 మందిని ఎడ్యుకేట్ చేశావు అని. అది అతనికి శాశ్వతంగా ఉంటుంది. సోషల్ సర్వీసు చేసిన ఆధారం, తృప్తి అతనికి ఉంటుంది. కాబట్టి ఆ విధానం మీరు యూనివర్శిటీలలో తీసుకు వచ్చినట్లైతే బాగుంటుంది. ఇలాంటి కన్‌స్ట్రక్టివ్ కార్యక్రమాలు తీసుకోండని చెబుతున్నాను. ఈ రాష్ట్రంలో ఇది తీసుకురావడం అంత పెద్ద కష్టం ఏమీ కాదు. నేను విమర్శ చేయాలని, విమర్శనాత్మకంగా మాట్లాడటం లేదు. ఈ ప్రభుత్వాన్ని విమర్శించాలనడం లేదు. ఒక కాంక్రీట్ సజెషను మాత్రం ఇస్తున్నాను.

మీరు కంప్యూటర్ లిట్రసీ కొరకు ఇంత డబ్బు ఖర్చు పెడుతున్నారు. అది మైక్రో సాఫ్ట్‌కి ఇస్తున్నారు. దేశంలో ఈ విధానం తెలిసిన, మైక్రోసాఫ్ట్ చేయగలిగినమనుషులు ఉన్నారు. ఈ విధంగా కౌన్సిల్ ద్వారా మేముం కన్‌స్ట్రక్టివ్ సజెషన్సు ఇస్తుంటే వాటిని గురించి ఆలోచించండని నేను చెబుతున్నాను నేను అపోజిషన్ లీడరుగా కూర్చుని మాట్లాడటం లేదు. ఆ విధంగా వ్యతిరేకంగా మాట్లాడటం లేదు. ఈ రాష్ట్రానికి నేను ఏదో రకంగా నాకు చేతనైన విధి నిర్వహించాలన్న ఉద్దేశ్యంతో నేను ఈ కౌన్సిల్‌లో ప్రవేశించాను. అంతే గానీ మేం ప్రభుత్వాన్ని విమర్శించాలని కాదు. ఆ ఉద్దేశ్యంతో మేం ఇక్కడకు రాలేదని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ ఛైర్మన్ : మీ సజెషన్ , మీ అభిప్రాయాలూ ఆలోచించతగినవి.

శ్రీమతి రేవు. రత్న కుమారి: అధ్యక్షా, రంగా రెడ్డి జిల్లాను మొత్తం ప్రపంచంలో రిచ్చెస్ట్ జిల్లాగా 2007 లో గుర్తించారు. రంగా రెడ్డి జిల్లాలో పరీక్షా ఫలితాలు 98 శాతం ఉంది. కూకట్‌పల్లి, హిమాయత్‌నగర్, దిల్‌షుక్‌నగర్ ఈ ప్రాంతాలను మీరు ఆహార్యం చేసుకోండి. ఒకసారి తాండూరు వికారాబాద్ వెళ్ళి చూడండి.

అధ్యక్షా, ఉభయ సభలను ఉద్దేశించి గవర్నరుగారు చేసిన, ప్రసంగానికి ధన్యవాదాలు తెలియచేసుకుంటాను. వారు తమ ప్రసంగంలో గడచిన నాలుగు సంవత్సరాలలోనూ మన రాష్ట్రం సాధించిన ప్రగతిని కళ్లకు కట్టినట్లుగా చక్కగా వివరించి చెప్పారు. మన రాష్ట్ర ప్రభుత్వం గౌరవనీయులు డాక్టర్ రాజశేఖర రెడ్డి గారి ఆధ్వర్యంలో పేదవారి కళ్లనీళ్లు తుడవాలన్న ఉద్దేశ్యంతో ఎన్నో ప్రణాళికలను చేపట్టి అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకుని విరివిగా రాయితీలు కల్పించారు. దానిలో భాగంగానే స్త్రీలు, వికలాంగులు, వృద్ధులు, వితంతువులు అందరినీ పరిగణనలోకి తీసుకున్నారు. ఇదివరకు ఎక్కడకు వెళ్లినా స్త్రీలు దుఃఖపూరితంగా ఉండేవారు. ఈనాడు అలాంటివి లేకుండా వారు సంతోషంగా వుండే వీలు మన ముఖ్యమంత్రి కల్పించారు. పావలా వడ్డీకి ఋణాలను ఇచ్చి వారిని ఆర్థికంగా ముందుకు నడిపించడం, ఆర్థిక స్వాతంత్ర్యం కల్పించడం వల్ల వారి కుటుంబాలను చక్కగా తీర్చి దిద్దుకుని, వారి పిల్లలని చదివించుకుని ఏ మూలలకు వెళ్లినా వారికి ఎంతో సంతోషం కల్గించేలా చేశారు. ఆవిధంగా వారి ముఖాలలో సంతోషం ఉంది.

సా.4.10

అలాగే, వృద్ధులను, వితంతువులను, వికలాంగులను, బ్రతుకు భారంగా గడుపుతున్న వాళ్లందరికీ కూడా చేయూతనందిస్తూ. వాళ్లకి ప్రతి నెల మొదటి తారీకే, ఏ ఆఫీసులు చుట్టూ

తిరగనక్కర లేకుండా వారి గుమ్మంలోకి  రూ.200 పెన్షన్లు చేరేలాగా వారికి చక్కటి ఉపాధిని కల్పించారు.

అలాగే, అందరికీ చదువు, పిల్లలందరూ చదువుకోవాలని, బాల కార్మిక వ్యవస్థను రూపుమాపాలనే ఉద్దేశంతో,  చక్కగా ప్రాథమిక పాఠశాల విద్యను, ఉచిత విద్యను, మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రవేశపెట్టి,  హాస్టల్లో వసతులు కల్పించి, బి.సి లకు, యస్.సిలకు, మహిళలకు అందరికీ హాస్టల్ వసతి కల్పించి విద్యకు మంచి ప్రోత్సాహం కల్పించి, అందరికీ చదువుకి ప్రోత్సాహం కలిగించారు.  బి.సి విద్యార్థులకు కూడా, యస్.సి, యస్.టి విద్యార్థులతో సమానంగా అర్హతలు కల్పిస్తు,  వారికి హాస్టల్ వసతులుగాని, చదువులో అడ్మిషన్స్‌గాని, ఉద్యోగాలలో అడ్మిషన్స్‌గాని, స్కాలర్‌షిప్‌లు గాని అవకాశాలు కల్పిస్తున్నట్లు అనౌన్స్ చేశారు.

అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని, అటు పట్టు పరిశ్రమ గాని, మత్స్య పరిశ్రమ గాని, పాడి పరిశ్రమ గాని, పాడి పంటలను గాని అన్నింటినీ దృష్టిలో పెట్టుకొని.  అందరికీ సముచితమైన రాయితీలను కల్పించారు.  అలాగే మత్స్య సంపదకు 20 లక్షల మంది మత్స్య కారులకు రూ.3 కోట్లు బీమా సదుపాయం కల్పించారు.  ఏ ప్రభుత్వ కల్పించలేని విధంగా రూ.75 కోట్లు ఛీఫ్ మినిస్టర్ ప్యాకేజ్ ద్వారా అనౌన్స్ చేశారు.

అలాగే, అన్ని వర్గాల వారిని దృష్టిలో పెట్టుకోవడమే కాకుండా, బృహత్తరమైన జలయజ్ఞం, జలయజ్ఞం ద్వారా అనేక లక్షల హెక్టార్లలకు సాగునీటిని, కొన్ని కోట్లమందికి త్రాగునీటి సదుపాయం కల్పించారు.  ఈ భావితరాలవారికి ఒక మహా శిల్పిగా, ఒక ఆధునిక దేవాలయంలా, సృష్టికర్తగా, భావితరాలవారి హృదయంలో శాశ్వత స్థానం ఏర్పరచుకునే స్థితి ఒక్క డాక్టర్ వై.యస్.రాజశేఖర్ రెడ్డిగారికే ఉందని చెప్పడంలో ఏమాత్రం సందేహం లేదు.

అన్ని వర్గాల వారికి సముచితమైనవి చూసినప్పుడు, ఇంతటి వందల సంఖ్యలో, వేల సంఖ్యలో ఇన్ని కార్యక్రమాలు చేపట్టి అన్ని కార్యక్రమాలు ఒకే సారి చేపట్టడంవల్ల, ఎక్కడ చూసినా ఏదో ఒక అసంతృప్తో, ఏదో ఒకటి జరగడం అనేది పరిపాటి.  అవి అన్నీ కూడా మన గౌరవ సభ్యులందరూ వాటిని అడ్డుపడకుండా చక్కగా వాటికి ప్రోద్బలం కల్పిస్తూ,  వాళ్ల వంతు సహాయ సహకారాలు అందిస్తూ,  మనం ప్రభుత్వం చేసే ప్రతి దానికి కూడా, అభివృద్ధి పథంలో నడిపిస్తారని ఆశిస్తూ. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ తిరుమల శ్రీనివాసులు :  అధ్యక్షా, ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుకొంతున్నాను.  ముఖ్యంగా గవర్నర్ గారి ప్రసంగం మీద ధన్యవాదాలు అర్పించడం.  రూలింగ్ మెంబర్స్ అంతా మాట్లాడుతున్నారు.  వారు మాట్లాడి, వారివారి views చెపుతున్నారు.  ఒక డాక్యుమెంట్ అంటే, గవర్నర్ గారి ప్రసంగం డాక్యుమెంట్.  మనము ఏ రీతిగా చూడాలంటే, what is the philosophy behind this?  The people of this state are very keenly observing this document.  The author of this document is a great philosopher i.e Dr. Y.S. Rajasekhara Reddy who is the head of this Government.  The main objective of this philosophy is to touch the hearts of every downtrodden man and women.  Right from 1985 to till date, this document has come before all of us two

days back. This document refers to the minimum basic needs of the people of Scheduled Cast, Scheduled Tribes, Backward Classes and the minorities living in the state of Andhra Pradesh. This document is inclusive of everything and excluding nothing. This document speaks of welfare of every needy poor person in the state. If anybody is misunderstood about this document, we cannot help them. In that circumstance, we have to set them right. . Regarding construction of Indiramma Houses to the houseless poor people, this Government committed to construct 95,999 houses, out of which, 60000 houses have been completed and the same have almost been handed over to the beneficiaries. మన అందరి ఫిలాసఫీ వచ్చేసి ఆ లాస్ట్ అట్టడుగు వారికి ఉండాలని ఫిలాసఫీ. ఆ ఫిలాసఫీ ఉందా లేదా అనేది మనం చూడాలి. ఈ స్కీము వచ్చింది, ఆ స్కీము వచ్చింది, ఇంకొక స్కీము వచ్చింది, వాళ్లు మెక్కుతున్నారు, వారికి ఇంక్రిమెంట్లు రాలేదు. దానికి అనుగుణంగా ఈ ఫిలాసఫీ వేదాంతానికి అనుగుణంగా వుందా? లేదా అని ఫస్ట్ మనము పెరామీటర్స్ పెట్టుకోవాలి.

ఇందులో ఎన్ని స్కీమ్స్ వేశారు. ప్రతి స్కీము, ఏ స్కీమైనా తీసుకోండి మీరు. This document refers to the minimum basic needs of the people of Scheduled Castes, Scheduled Tribes, Backward Classes and the minorities living in the state of Andhra Pradesh. బి.పి.ఎల్ క్రింద ఉన్నవాడు. నీడీ యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీస్, తరువాత ఇంకా వేరే బడుగువర్గాల వారు, వారికి ఎలా వుంది. అన్ని జాతులలో ఉన్నటువంటి వాళ్లు This document is inclusive of everything and excluding nothing. కొంతమంది ఏదో మధ్యలో దళారులు వస్తారని చెప్పి, మన వాళ్లు చెప్పేది నిజమే. If anybody is misunderstood about this document, we cannot help them. కనుక ఆ డాక్యుమెంట్ ప్రకారం నేను ఈ గవర్నర్ గారి ప్రసంగాన్ని శ్లాఘిస్తున్నాను, అభినందనలు తెలియచెపుతున్నాను, ధన్యవాదాలు తెలుపుతున్నాను.

ఇకపోతే, మనము ఈ స్కీమ్స్ ఎలాంటివి ఒక్కొక్క స్కీము తీసుకుంటే. Housing scheme to the poor. నేను మా డిస్ట్రిక్‌లో మారెప్ప గారి వెంబడి, తరువాత మా యం.ఎల్.ఏగారివెంబడి తిరుగుతూ ఉంటాను. నాకు ఈ రాజకీయమైన ఉపన్యాసం రాదు. అయినా, తెలుసుకుంటూ వుంటాను. వాళ్లు ఎంత సంతోషంగా ఉన్నారంటే అంత సంతోషంగా ఉన్నారు. మా జిల్లాలో 95,999 ఇళ్లు కట్టాలని టార్గెట్ పెట్టారు. మొదటి విడత కాకుండగా, సెకెండ్ విడతలో ఆ 95 వేలలో మేము వెళ్లే నాటికి 60 thousand houses have been completed. అందువల్ల ఈ యంతూజియాజమ్ ఆఫ్ ద పీపుల్, సభలలో వారిని చూస్తూ వుంటే. పెన్షన్ ఇచ్చినారని ఒకరు, పట్టా ఇచ్చారని ఒకరు, ఇలాంటి వాళ్లే వస్తున్నారు గాని, వారికి పార్టీలతో సంబంధంలేదు. తెలుగుదేశం పార్టీ అని కాంగ్రెస్ పార్టీ అని వారికి లేదు. ప్రతిచోట చాలా మంది జనము వస్తున్నారు. ఆ ప్రజల కళ్లు చూడాలి మీరు, వారి కళ్లు చూస్తే, ఆతృతతో ఉన్నారు. మీరేదో చెపుతున్నారు, చేస్తున్నారని. వారికి ఎవరూ కనిపించడం లేదు. వాళ్లకు కనిపించే ఒకే ఒక వ్యక్తి, డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి.

అందువల్ల మనం ఇది అధికారపార్టీగా చేశాము. ఆధికార పరంగా చేశాము. గవర్నమెంటల్ ఫంక్షన్ ఇది. గవర్నమెంటల్ వెంచర్ ఇది. అందరూ వస్తున్నారూ, ఇకపోతే పెన్షన్లు ఇవ్వడం గాని,

పట్టాలు ఇవ్వడం గాని, ఆరోగ్యశ్రీగాని, రేషన్ కార్డ్స్ ఇవ్వడం గాని, అన్నిచోట్ల వీటికి మంచి స్పందన ఉంది. కాని స్పందన లేనిది ఏమిటంటే, పేపర్లోమాత్రం వస్తున్నది. మా జిల్లాకు రండి చెపుతున్నాను, చాలాచోట్ల స్పందన ఉందండి. ఇదంతా ఎటువంటి పరిస్థితిలో ఉన్నదంటే, వాళ్లు ఇంకా మాకు రాలేదు, ఇంకా మాకు రాలేదు, అనే పరిస్థితిలో ఉన్నారు. కొన్ని చోట్ల అక్కడక్కడ ఇబ్బందులున్నాయి. ఒక ఇబ్బంది ఏమిటంటే, వారిదగ్గర డబ్బులేనప్పుడు ఏమిచేయాలనేది. ఈ ఆఫీసర్స్ కూడా సరిగా చెప్పడం లేదు. ఇంకోచోట ఏమంటే, వారికి బిల్లులు సరిగా ఇవ్వడం లేదు. ఇలాంటి ఇబ్బందులు ఉన్నాయి. వారు చెప్పనట్లుగా అవన్నీ మనం సరిచేసుకోవాలసివస్తుంది.

ఇకపోతే, యస్.సి, యస్.టి, బి.సి, మైనారిటీస్‌కి ఏమిచేస్తున్నారని చెప్పి. ఈ డాక్యుమెంట్‌లో క్లియర్‌గా చెప్పారు. మన వేదాంతం ఏమిటీ. మన ఫిలాసఫీ ఏమిటీ. మనం ఏమి చేసేదేమిటి. కాని దీంట్లోకూడా ఏమి చెపుతున్నారు. ప్రతిచోట చేస్తున్నాం. మనం వాళ్ల స్కాలర్‌షిప్ ఇంక్రీజ్ చేశాం. డైటరీ అలవెన్సెస్ ఇంక్రీజ్ చేశాము. నేను రెండు మూడు హాస్టల్స్‌కి వెళ్లి తిరిగాను. ఒక హాస్టల్‌లో పడుకున్నాను. సభ్యులు మసాల పద్మాజా గారి కంటే ఒక రెండు మూడు రోజుల తరువాత నేను కూడా వెళ్లి పడుకున్నాను. అక్కడున్నటువంటి, చాలా దుస్థితి ఏమిటంటే, బిల్డింగ్స్. Buildings are not good and the places are not habitable. It is the legacy which has come from the past and it cannot be created overnight.

సా.4.20

We have every confidence in this Government. In spite of so many hurdles, this Government is committed to provide 4% reservations to the minorities in the state. Fulfillment of the assurance given by the Indian National Congress (INC) in its election manifesto shows the seriousness and sincerity of the Dr. Y.S. Rajasekhara Reddy's Government and of the Congress Party. In this connection, my only advice to all the Political Parties is that let them offer their criticisms and suggestions in a more constructive way to pave the way for the Government to take-up various developmental activities on a massive scale in the state for all-round development. .

Mr. Chairman, Sir, the Hon'ble Leader of the Opposition, Sri Dadi Veerabadra Rao has referred to the NCERT document according to which, he mentioned that the Andhra Pradesh is number one and the Tamilnadu is number two in regard to the crime incidents. In this connection, let me please submit that crime rate can never be decreased. Let us be frank about it. For a variety of reasons, if somebody says that the crime rate is decreased, no doubt he must be burking the crime. Our police say that it is wrong and they are burking. Therefore, it indicates two things in the crime graph, firstly, the people must have been very alert and analytic about crime and secondly, they must have been prevented from filing the complaints with regard to crime incidents. Keeping these issues in mind, one should not think that there is no law and order. ఆ లెక్కన వస్తే యు.పి లో మనకన్నా మూడంతలు ఎక్కువగా ఉన్నాయని వాళ్లు చూపించారు. I would like to further bring it to the notice of the Hon'ble Chairman that extremism is rising due to various social and economical reasons. Just because of the stray incidents here and there, we should not think that there is no peace and tranquility in the state. It is nothing but distortion of the facts. It is not created overnight. I would further bring to the notice of this august House that His

Excellency, the Governor of Andhra Pradesh while addressing the Joint Session, has mentioned in his speech in para 49 “My Government attaches highest priority to law and order. We have been fortunate that the State has been experiencing the longest spell of peace and tranquility, barring a few isolated incidents. We are resolved to fight terrorism and extremism in all their forms, which unfortunately have become global phenomenon. We need the support and understanding of all the citizens of the State”. Therefore, I appreciate his statement. In this connection, I completely endorse this document and endorse the policies and decisions of the Government and philosophy of the person behind it. I once again compliment the Governor for having given his message and I also congratulate Dr. Y.S. Rajasekhara Reddy, Hon’ble Chief Minister as he is the man behind this document.

శ్రీ పి. సుబ్బారెడి :- అధ్యక్షా, గవర్నరు గారి ప్రసంగానికి ధన్యవాదం తెలిపే అవకాశం కల్పించినందుకు ముందుగా మీకు కృతజ్ఞతను చెప్పుకుంటున్నాను. మరి గవర్నర్ గారి ప్రసంగ పాఠం కొత్తగా వచ్చిన మాకు కొంత బాధ అనిపించింది. ఏ పార్టీ అయినా కానివ్వండి దాదాపు స్వాతంత్ర్యం కోసం పోరాడినటువంటి దశలో ఉన్నటువంటి గవర్నర్ తివారీ గారు ఒకటిన్నర సంవత్సరం జైలులో ఉండి స్వాతంత్ర్యం కోసం పాటుపడినటువంటి వ్యక్తి మన రాష్ట్రానికి గవర్నర్‌గా ఉండటం చాలా గొప్పగా ఫీల్ కావాలి. అలాంటి గవర్నర్ గారు హుందాగా, నిబ్బరంగా, స్పష్టంగా ఎవరు ఏమి మాట్లాడుతున్నా పట్టించుకోకుండా ఒకటిన్నర గంటసేపు ప్రసంగం చేసినందుకు ఆయనకు ప్రత్యేకంగా ధన్యవాదాలు చెప్పాలి, మరి అదే సందర్భంలో గౌరవ సభ్యులు కుర్చీల పైకి ఎక్కారు. వారికి ఆవేదన ఉండొచ్చు, ఆవేదనను ఇప్పుడూ చెప్పుకోవచ్చు, అందులో ఏం తప్పులు ఉన్నాయో, ఏం తప్పులు జరుగబోతున్నాయో, ఎంత అవినీతి జరుగుతుందో ఇప్పుడు స్పష్టంగా చెప్పుకోవచ్చు, ఆ అవకాశం ఉంది. కాని గవర్నర్ ప్రసంగ పాఠాన్ని చించి మొఖాల మీద వేసే సంస్కృతి శాసన మండలి సభ్యులను చూసిన తర్వాత ఎందుకొచ్చామా ఈ శాసనమండలికి అని నేను ఫీల్ అయి, బాధపడి ఈ మాట చెబుతున్నాను . దయచేసి గౌరవ సభ్యులు భవిష్యత్తులోనయినా అందరం ఏ పార్టీవారమైనా ఈ విధంగా చేయొద్దని కోరుతున్నాను, అంతే కాక నేను ఒకాయన్ని అడిగాను ఏమిటయ్యా ఇది అని, అంటే గతంలో వాళ్లు చేశారు అని అన్నారు అంటే ఇతరులు తప్పులు చేస్తే మనం కూడా తప్పులు చేయాడమేనా, దీన్ని సహృదయంతో గౌరవ సభ్యులు అర్థం చేసుకోవాలని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను . ఒక వాక్యం ఇక్కడ వ్రాశామండి ఈ సంవత్సరం జనవరి 30వ తేదీన జాతిపిత మహాత్మాగాంధీ 60వ వర్ధంతిని పురస్కరించుకొని జాతి యావత్తూ ఆయనకు నివాళులు అర్పించింది . అలాగే ఒక గొప్ప వాక్యం ఇక్కడ వ్రాశారు, అట్లాగే సమాజంలో అట్టడుగున వున్న ప్రజల సర్వాంగీన సంక్షేమానికి అది ప్రతీక, పేదరికం, నిరక్షరాశ్యత, అజ్ఞానం, అపరిశుభ్రత అవకాశాల అసమానత వీటిని అంతమొందించడం స్వాతంత్ర్య లక్ష్యం . ఆ లక్ష్యాన్ని నిర్దుష్టంగా ఇందులో చెప్పబడినందుకు అయితే చెప్పినదానికి సంతోషిస్తున్నాను, ఆచరించమని కోరుతున్నాను. ఆచరిస్తే అది సర్వాంగ సుందరంగా ఉంటుందని, అందరి సంక్షేమానికి ఉపయోగపడుతుందని నేను భావిస్తున్నాను . ఇంకో మాట ప్రతి వ్యక్తి కంటిలో నిలిచే ప్రతి అశ్రుబిందువులు తుడిచివేయాలన్నది ఈ తరం వారి ఆకాంక్ష, అది కష్ట సాధ్యం కావచ్చుకాని ఆ బాధలు ఉన్నంత కాలం మన కృషి అసంపూర్ణంగానే మిగిలిపోతుంది . అంటే అభివృద్ధిని మనం చూపిస్తున్నాం, ఆ అభివృద్ధిని ఎప్పుడైతే అభివృద్ధి అవుతుందని మనం చెప్పగలుగుతామంటే కన్నీళ్లు ఉండకుండా ఉండాలి, ఆకలి లేకుండా ఉండాలి, పేద, బడుగు బలహీన

వర్గాలవారికి కూడు, గూడు, విద్య, వైద్యం అందరికీ అందేటట్లు చేసినప్పుడు మాత్రమే ఈ అభివృద్ధి పరిపూర్ణంగా ఉంటుందని చెప్పి భావన వ్యక్తమవుతుంది, దీనిని మనం స్వీకరించాల్సిందిగా, ప్రభుత్వం స్వీకరించి ఈ మాట చెప్పిందని నేను భావిస్తున్నానని మీద్వారా తెలియచేస్తున్నాను .

సా.4.30

ఇందిరమ్మ ఇళ్లు నిర్మిస్తున్నారండి. ఈ రోజున దయచేసి ఒకసారి మనం చూడాలి. ఊరికే విమర్శించడం కాదు. మనం ప్రత్యక్షంగా చూచి మాట్లాడాలి. ఆ ఇండ్ల యొక్క ప్రాధాన్యతలో ఏమన్నలోపాలుంటే అడుగుదాం . ఇండ్ల నిర్మాణం, వేల సంఖ్యలో, లక్షల సంఖ్యలో ఇవాళ జరుగుతున్నాయి. ఆరోగ్య శ్రీ పథకాన్ని కూడా విమర్శిస్తున్నాం . ఆరోగ్య శ్రీ పథకం పి.హెచ్.సి.లు సరిగా నిర్వహించలేకపోవుట వలన ఇది ఈరోజు రాజశేఖరరెడ్డి గారు ముఖ్యమంత్రి అయిన తరువాత పి.హెచ్.సి.లు కుంటుపడిపోలేదు. అరవై ఏళ్ల స్వాతంత్ర్యనంతరం, 61వ సంవత్సరంలో అడిగిడునటువంటి నేపథ్యంలో పి.హెచ్.సి.లు అపుడు ఎట్లా వున్నాయో, ఇపుడు అట్లే వున్నాయి. అపుడు డాక్టర్లు వున్నారు. ఇపుడు డాక్టర్లు లేరు. ఆ డాక్టర్లు లేనటువంటి విషయాన్ని గుర్తించిన ఈ ప్రభుత్వం ప్రాథమిక స్థాయి ఆరోగ్య కేంద్రాల్లో డాక్టర్లను నింపలేని పరిస్థితి ఎందుకు వచ్చిందో మనకందరికి తెలుసు. ఎందుకు డాక్టర్లు రాలేకపోతున్నారో మనకందరికి తెలుసు. ఆ నేపథ్యంలో అక్కడికి 104 గాని, 108 గాని దగ్గరకు తీసుకునిపోయి, ఆరోగ్య సేవలు అందించాలనే తపన అనేది ఒకటైతే, రెండవది కోట్ల రూపాయలు ఈ రోజు కార్పొరేటు ఆసుపత్రుల్లో ఆపరేషన్లు సామాన్య పేద ప్రజానికం కూడా చేసుకోవడానికి అవకాశం కల్పించిన ఈ అంశాన్ని కూడా మనం పరిగణనలోనికి తీసుకోవాలి. మరి విమర్శ, సబ్ విమర్శ, కూ విమర్శ అని సందర్భములో మాటలు వచ్చాయి. విమర్శను బాగా సద్విమర్శగా తీసుకునే ఆలోచన వున్నప్పుడు, ఆ విధంగా ఆలోచన వస్తుంది. కువిమర్శగా తీసుకున్నట్లయితే దాన్ని ఎవరైతే ఏమి చేయలేనటువంటి పరిస్థితి. అట్లే పశు క్రాంతి పథకం, పేద ప్రజలకు మధ్యాహ్న భోజన పథకాన్ని పదవ తరగతి వరకు ఇంప్లిమెంట్ చేయాలనడం ఇవన్ని అభివృద్ధి కోసం పేద ప్రజల కోసం మంచి, మంచి పథకాలు ప్రవేశ పెట్టినప్పటికి కూడా, దీంట్లో నేను ఒక విషయం మాత్రం మనవి చేయదలచుకున్నాను. చిత్తశుద్ధి వుండాలని, బంధుప్రీతి వుండ కూడదని, అవినీతి అరికట్టే చర్యలపై ప్రభుత్వం స్పష్టత ఇందులో చెప్పలేదని, కాని గౌరవ ముఖ్యమంత్రి గారు మొన్న స్టేటుమెంటు ఇచ్చారు. అవినీతి కోసం అవసరమైతే చర్చ చేపట్టడానికైనా నేను సిద్ధంగా వున్నానని స్టేటుమెంటు ఇచ్చారు. కానీ గవర్నరు ప్రసంగంలో మాత్రం ఆ అంశాన్ని చెప్పించితే, చెప్పించే బాగుండేడిదని నా అభిప్రాయాన్ని మీకు మనవిచేస్తున్నాను. అందరికి విద్యా మొత్తం సమాజాభివృద్ధికి మూలమని అందరం చెప్పుకుంటూ వున్నాము. కానీ దీంట్లో నాకు స్పష్టంగా చెప్పదలుచుకున్నదేంటంటే, ఐ.టి.రంగమే జీవమని, ఆంగ్ల బాష బోధనే బ్రతుకని, అది అన్ని విదాలుగా ఉపయోగపడుతుందని, ఈనాడు మోజుతో మమ్మి, డాడి సంస్కృతిలో పేద, బడుగు, బలహీన వర్గాలకు అందుబాటులోకి రాన టువంటి నేపథ్యంలో ఈనాడు, రూరల్ పబ్లిక్ స్కూళ్లు పెడుతున్నారు. అది కూడా మేము హర్షనీయమే. కానీ ఆ రూరల్ పబ్లిక్ స్కూళ్లు ప్రవేటు పరంచేయకుండా ప్రభుత్వ పరంలో వుంటే బాగుంటున్నది మా అభిప్రాయం. మరి చదువు కొన లేని దళిత వర్గాలకు రూరల్ పబ్లిక్ స్కూళ్లు ఎంతవరకు ఉపయోగపడుతాయో మనం ఆలోచన చేయాల్సిన

అవసరం వుంది. ఎందుకంటే గవర్నరు గారి ప్రసంగంలో ఆమాట చెప్పబడి వుంది కాబట్టి నేను ఆ విషయాన్ని ప్రస్తావన చేస్తున్నాను. ఇంకొక మంచి కార్యక్రమమేమంటే పంటల భీమ పథకాన్ని కూడా ఈ ప్రభుత్వం ప్రవేశపెట్టింది. దాన్ని ఈ గవర్నరు గారి ప్రసంగంలో పొందుపరుచలేదు గాని, అన్ని పంటలకు భీమా సౌకర్యం కల్పిస్తే బాగుంటుందని మరో అభిప్రాయాన్ని నేను ఇక్కడ మనవి చేస్తున్నాను. కాని గవర్నరు ప్రసంగం మొత్తం తీసుకుంటే child rightsను గురించి ఎక్కడ ప్రస్ఫుటం చేయలేదు. నేను "save the children" అన్నటువంటి ఒక పుస్తకంలో . . . " We are aware of the news of children becoming victims of sexual abuse and also helpless victims in fire accident incidents, incidents of building collapses and several other easily preventable diseases. Therefore, I request that the core issues of violence on the child rights should be taken as the basis for our research". "save the children" అనేటటువంటి మనం, పుస్తకంలో గవర్నరు ప్రసంగంలో "పథం "అనే దాన్నీ గౌరవ సభ్యులందరూ చూడాలని చెప్పినారు. "పథం " పుస్తకం కూడా నేను తెప్పించాను. ఇందులో వార్షిక నివేదిక వుంది. అందులో చెప్పబడినటువంటి రెండు, మూడు అంశాలు మీ దృష్టికి తేవాలని అనుకుంటున్నాను.

(అంతరాయం )

ఇందులో "పథం" ను గవర్నరు గారి ప్రసంగంలో చెప్పబడింది కాబట్టి పథం సర్వే దాని గురించి చెప్పబడింది కాబట్టి, అందులో చెప్పబడివున్నటువంటి మౌలికమైనటువంటి అంశాలు మాత్రమే మీకు చదివి వినపించాలని అనుకుంటున్నాను. అది కూడా తెలుగులోనే చదువుతాను. మన పాఠశాలలు బాగుండాలంటే మనం ఎక్కడికి వెళుతున్నాం అనే పాయింట్‌లో అక్కడ వ్రాయబడింది. అక్షరాస్యత శాతాన్ని పెంచాలి. అంటే ఇక్కడ తగ్గింది కద. అంటే పథం అనే సంస్థ నిర్వహించినటువంటి సర్వేను గవర్నమెంటు యాక్సెప్టె చేస్తుంది. గవర్నరు ప్రసంగంలో ఇచ్చినటువంటి పథం సర్వేను సభ్యులు బాగా చదువుకోవాలని పాయింట్ వుంది కాబట్టి, విద్య యొక్క ఆవశ్యతకను తెలియజేయటం, పాఠశాలల సంఖ్య, వాటి అవసరాలను పెంచుట, పిల్లల హాజరును పెంపుదల అంటే డ్రాప్ అవుట్ శాతం 40.3% వుందని చెప్పి, ఆ సర్వే చెప్పబడింది. కాబట్టి డ్రాప్ అవుట్‌ను తగ్గించుకునేదానికి తీసుకోవాల్సిన చర్యల గురించి మనం అక్కడ ప్రత్యేకమైన అంశంగా చెప్పలేదనే విషయాన్ని నేను ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. మరి చాలా పాఠశాలల్లో మొన్న నేను వెళ్లి ఒక వెలుగు పాఠశాలను చూడడం జరిగింది. ఈ ప్రభుత్వం ప్రిస్టేజిగా తీసుకుని బాలికల కోసం, బాలుర కోసం, బడుగు వర్గాల కోసం, ప్రత్యేకంగా వెలుగు పాఠశాలను ప్రారంభించింది. వెలుగు పాఠశాలల్లో 430 మంది పిల్లలు బాలికలుంటే వారికి 18 యూరినల్స్‌కు సంబంధించినటువంటి toilets వుంటే వారి కాలకృత్యాలు ఏవిధంగా తీర్చుకోగలరు. బహిరంగ ప్రదేశాల్లో ఆ బాలికలు వెళుతూ వుంటే మనం ఏవిధంగా స్పందించాల్సిన అవసరం వుందో మనం ఒకసారి ఆలోచన చేయాల్సిన అవసరముందని మనవి చేస్తున్నాను. మహిళల కోసం చాలా, చాలా కార్యక్రమాలు, పావలా వడ్డీ కార్యక్రమమని, ఎన్నో మంచి కార్యక్రమాలు తీసుకున్నటువంటి నేపథ్యంలోనే ఇలాంటి అంశాలను కూడా మనం పరిగణనలోనికి తీసుకుని, హాస్టల్స్ అభివృద్ధికి గాని, పాఠశాలల అభివృద్ధికి గాని, ఇవి చూసుకోవాల్సిన అవకాశాన్ని నేను ఈ సందర్భముగా మనవి చేస్తువున్నాను. మరి ప్రాజెక్టులు, జలయజ్ఞం మంచి కార్యక్రమం. సరే జలయజ్ఞం ప్రాధాన్యతలో ప్రాజెక్టుల దగ్గర భూములు కోల్పోయినటువంటి వారికి మనం రాయితీలు ఇస్తాం . నిర్వాసితులకు కానీ, నాకు మొన్న పేపర్లో చూసినటువంటి వార్త చాలా

బాధకరమైన అంశం గుర్తుకుతెస్తున్నాను. ఎప్పుడో పది సంవత్సరాల క్రితం మా కడప జిల్లా, సోమశిల ప్రాజెక్టులో నిర్వాసితులకు సంబంధించినటువంటి అంశం ఒకటి వచ్చింది. అది తప్పిదాలు ఎవరు చేసినా అది, ఈనాడు వున్నటువంటి ప్రభుత్వం దానిని పరిగణనలోనికి తీసుకుని వెంటనే పరిష్కారానికి పూనుకోవాల్సిన అవసరం వుందని నేను భావిస్తున్నాను. అంటే గత 1986 నుండి ఈ నిర్వాసితులకు వస్తున్నటువంటి ఆ డబ్బు పంపకమనేది కోట్ల రూపాయలలో నాలుగు, ఐదు ఇండ్లకే రక రకాల ఇండ్లు, పేర్లు మార్చి అక్కడ చేస్తున్నటువంటి తప్పిదాలకు వెంటనే ప్రభుత్వం స్పందించాల్సిన అవసరం వుందని చెప్పి నేను మనవి చేస్తున్నాను. చిట్టచివరి మాటగా, ఈ కౌన్సిల్‌లోనే గతంలో ఒక విషయం జరిగింది. అక్కడ శాసన సభలో కూడా జరిగింది. తెలుగును గవర్నరు ప్రసంగంలో ప్రత్యేకంగా చెప్పించలేకపోవడం బాధకరమైన విషయం . తెలుగు బాష ప్రాచీన బాషగా గుర్తించేటటువంటి అంశాన్ని ఇందులో పొందుపరచకపోవడం బాధాకరంగా నేను భావిస్తూ ఈ అవకాశం కల్పించిన మీకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేస్తూ మరొకసారి స్వాతంత్ర్య సమరయోదులైనటువంటి రాష్ట్ర గవర్నరు, శ్రీ యన్.డి. తివారి గారికి ప్రత్యేక మైనటువంటి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

సా. 4.40

శ్రీ గాదె శ్రీనివాసులు నాయుడు : అధ్యక్షా, గవర్నర్ గారి ప్రసంగంలో మన రాష్ట్ర ప్రభుత్వం గత 4 సంవత్సరాలుగా చేసిన అభివృద్ధి కార్యక్రమాలన్నింటినీ చక్కగా విశదీకరించారు. అందుకు హృదయ పూర్వకంగా ధన్యవాదాలు మీ ద్వారా తెలియజేసుకుంటున్నాను. అయితే గౌ. ముఖ్యమంత్రి గారు చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు చేసిన పాదయాత్రలో ఏ ఏ దృశ్యాలు ఆయన కళ్ల ముందు మెదిలాయో, ఏఏ హామీలు ఇచ్చారో అవన్నీ కూడా బడ్జెట్‌కు వెరవకుండా ఖర్చుకు జంకకుండా, సామాన్య ప్రజల మీద ఎటువంటి భారాలు పడకుండా అన్ని హామీలు నెరవేర్చుకుంటూ ప్రజల మనోభావాలను పెంచే విధంగా అం దరి అభిమానాలను సుస్థిరంగా సంపాదించుకున్నందుకు ధన్యవాదాలు ఈ సభా ముఖంగా తెలియజేసుకుంటున్నాను.

ఎందుకంటే, ముఖ్యంగా విధాన మండలి ఏర్పాటు చేస్తామని చెప్పి, ఈ పెద్దల సభ ఏర్పాటు చేసి, ప్రజా సేవ చేద్దామనే మా లక్ష్యాలకు గౌరవం కలిగే విధంగా మాట్లాడే అవకాశం, సాధించుకునే అవకాశం, మంత్రులకు, ప్రజలకు కలిగే ఇబ్బందులను ప్రశ్నల ద్వారా చెప్పే అవకాశం కలిగించినందుకు వారికి హృదయపూర్వక ధన్యవాదాలు.

ఆరోగ్యశ్రీ పథకం విషయానికొస్తే ప్రతి పేదవాడు కార్పొరేట్ ఆసుపత్రులలో వైద్యం చేసుకోలేక ప్రాణాలు కోల్పోవడమే లక్ష్యంగా పెట్టుకోవడం తప్ప, వేరే దారి ఉండేది కాదు. కానీ ఈ వైట్ కార్డుల ద్వారా ఆపరేషన్ చేయించడం ద్వారా ఎంతోమందికి ప్రాణదాతగా వారు ముఖ్యమంత్రిగా ఉండి వైద్య సేవ వదలిపెట్టినప్పటికీ ఈ ఆరోగ్య పథకం ద్వారా ఆయన పేరు మీద ఈ కార్యక్రమాలన్నీ చేయించడం అభినందించదగ్గ విషయం. ఈ రాష్ట్రంలో జలయజ్ఞం కోసం 74 ప్రాజెక్టులకు శంకుస్థాపన చేసి, 12 ప్రాజెక్టులను కంప్లీట్ చేసుకుని రాబోయే సంవత్సరంలో ఎన్నో ప్రాజెక్టులను పూర్తి చేస్తున్న అపర భగీరథుడిగా ముఖ్యమంత్రి సేవలకు ధన్యవాదాలు. గవర్నరు గారి ప్రసంగంలో డీటెయిల్డుగా

ఏఏ ప్రాజెక్టులకి ఎంత కేటాయించారో ఏ విధంగా జలయజ్ఞం ప్రాజెక్టులు అవుతున్నాయో సుస్పష్టంగా తెలియజేసినందుకు ధన్యవాదాలు. ఈ రోజు పేద ప్రజలకి కావలసినది ఉండటానికి ఇల్లు. ఇందిరమ్మ పథకం ద్వారా చక్కగా అందరికీ అందే విధంగా నిర్మాణాలు వేగంగా పూర్తి చేస్తున్నారు. మొన్ననే కలె క్టర్సు రెవ్యూ మీటింగు పెట్టి, వాటిని వేగంగా పూర్తి చేసి, మార్పులు కూడా చేస్తున్నారు. ఆ పేదవాడికి ఇల్లు వచ్చాక కూడా ధనం పెంచే విషయం కూడా ఆలోచన చేశారు. ఇల్లుతోబాటు ఆ ఇంట్లో ఉండే పెద్ద వాళ్లకు, ఏ దారీ లేని వాళ్లకు కనీసం టీ కొట్లో ఖాతా ఇచ్చే విధంగా రూ.200 పెన్షన్ వచ్చే విధంగా కార్యాచరణ ప్రణాళిక తీసుకుని అది కూడా కార్డుల ద్వారా ఎవరి ప్రమేయం లేకుండా వారి కాళ్ల వద్దకే నేరుగా చేరే విధంగా రాబోయే రోజులలో కార్యక్రమాలు చేస్తున్నారు. నిజంగా ఇవి ఎవరూ ఊహించని పథకాలు, ఆలోచించని పథకాలు. గతంలో ఎప్పుడో ఇవన్నీ కలలు గన్న పథకాలు. ఇవన్నీ చేస్తే బాగుంటుందని అనుకున్నా, అవన్నీ ఇప్పుడు చేస్తున్నాం. వీటిని మెచ్చుకోలేకుండా ఉండలేకపో తున్నాం.

ఉచిత కరెంటు అన్నారు. ఎంత భారమైనా ఇస్తున్నారు. ఇవన్నీ ఒక ఎత్తు అయితే ఎవరూ ఊహించని విధంగా ఏప్రిల్ 7 వ తారీఖు నుంచి రూ.2 కి కిలో బియ్యం ప్రవేశపెడుతున్నామని చెప్పేరు. పేద ప్రజలకు ఇటువంటి పథకాలను అందిస్తున్న ఇటువంటి ముఖ్యమంత్రి ఇంక మనకు ఎక్కడా దొర కరు. ఎందుకంటే చాలా మంది ఒక పథకాన్ని ప్రవేశ పెట్టేటప్పుడు అది చేస్తామని పబ్లిసిటీ చేస్తారు. కాని వెనకవైపు కార్డులు తగ్గించే ప్రక్రియ చేస్తారు. కానీ ఈ ముఖ్యమంత్రి గారు 1,2,3 ఫేజులలో మిగి లిపోయిన వాళ్లకి కూడా వైట్ కార్డులు ఇస్తూనే ఈ పథకాన్ని ఇంప్లిమెంటు చేయడం చాలా సాహసోపేత మైన నిర్ణయం. మంత్రి వర్గం కాని, ముఖ్యమంత్రి గాని బడ్జెట్‌లో ఈ నిధులను ఎక్కడ నుంచి తీసు కువస్తున్నారో ఎవరికీ అంతు పట్టని ప్రశ్న. అలాగే సామాన్యునిపై పన్ను భారం కూడా లేకుండా చేయడం కష్ట సాధ్యమైన విషయం. ఇన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ముఖ్యమంత్రి గారికి ఇంకా కొన్ని కార్యక్రమాలను మేము ప్రజాప్రతినిధులుగా సూచిస్తున్నాం. అభివృద్ధిలో అందరినీ చూశారు గానీ, ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులను మాత్రం కొంచెం మరిచిపోయారు. వారికి కూడా కొన్ని కార్యక్ర మాలు చేసినట్లయితే ఇంకా మంచి మన్ననలను పొందే ప్రభుత్వంగా గుర్తు పెట్టుకుంటారని మీ ద్వారా మనవి చేస్తున్నాను. ఈ రోజు మధ్య తరగతి ఉద్యోగులు, ఉపాధ్యాయులు చాలా మంది ఉన్నారు. వారు కూడా ఆరోగ్యపరమైన సమస్యలు వస్తే చాలా ఇబ్బంది పడుతున్నారు. ఆల్‌రెడీ ప్రభుత్వం మెడి కల్ రీయింబర్సుమెంటు ద్వారా రూ. 2 లక్షల వరకూ కూడా వైద్యం ఖర్చులకి డబ్బు చెల్లిస్తోంది. కానీ కష్టం వచ్చినపుడు ఆ సేవలు ఉపయోగపడటం లేదు. కష్టం వచ్చినపుడు వైద్యం చేయించుకుని తిరిగి చెల్లించాల్సి వచ్చినపుడు అప్పులు చేసి, ఆ బిల్సు శాంక్షను కాక ఇబ్బంది పడుతున్న పరిస్థితి. అలా కాకుండా వాళ్లకి కూడా హెల్తు కార్డులు ఇచ్చి, ప్రభుత్వం ఇస్తున్న రెండు లక్షలు కష్టం వచ్చిన వెంటనే చెల్లించే విధంగా అవకాశ ముంటుంది. కాబట్టి ఆ రకంగా ఆలోచన చేసినట్లయితే ఉద్యోగ ఉపా ధ్యాయ కార్మికుల నుంచి కూడా మంచి పేరు పొందడానికి అవకాశ ముంటుందని చెప్పి, హృదయపూ ర్వకంగా తెలియజేసుకుంటున్నాను.

అదీ కాకుండా మన విద్య చాలా కాస్ట్లీ అయిపోయింది. రాజ్యాంగ ప్రకారం ప్రాథమిక విద్య వరకు ఉచితంగా ఇవ్వడానికి ప్రయత్నం చేస్తున్నాం. అయితే ఒక స్టేజి దాటేక, అంటే డిగ్రీలో కాని,

ఇంజనీరింగు గ్రాడ్యుయేషన్‌లో గాని, మెడికల్ ఎడ్యుకేషను గాని, సాధించాలంటే ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికులకు చాలా కష్టంగా ఉండి, ఇబ్బంది పడే పరిస్థితి. కాబట్టి వాళ్లకి సీట్సు కేటాయించే టప్పుడు, ఫీజు కట్టే టప్పుడు కొంత రీయింబర్సుమెంటు వచ్చేటట్లు ఆలోచన చేస్తే, చాలా అవకాశాలుంటాయి. ఎందుకంటే చాలా ఇంజనీరింగు కాలేజీలు ప్రైవేటు భాగస్వామ్యంతో చేస్తున్నపుడు మన ప్రభుత్వ భూమిని చాలా వరకు ఇస్తున్నాం కాబట్టి, ఆ ప్రభుత్వ భూమిని పొందుతున్న కాలేజీలు విధిగా ఉద్యోగ ఉపాధ్యాయ కార్మికుల పిల్లలకు సీట్సు ఇచ్చేటప్పుడు కొంత వరకూ వెసులుబాటు కల్పించే విధంగా, ఫీజు రీయింబర్సుమెంటు వచ్చే విధంగా ఒక ప్రణాళిక ఆలోచించినట్లయితే మంచిగా వుంటుందని మనవి చేస్తున్నాను. గవర్నరు ప్రసంగంలో ప్రతి జిల్లాకు ఒక యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి కార్యాచరణ ప్రణాళిక చేస్తామని చెప్పారు. అయితే యూనివర్సిటీలలో లెక్చరర్లకు పార్టుటైంగా పిహెచ్‌డి చేయడానికి అవకాశముంది. కానీ మా ఉపాధ్యాయులకు అవకాశం లేదు. యూనివర్సిటీలో మేము కూడా పిహెచ్‌డి చేయడానికి, క్వాలిఫికేషను ఇంప్రూవ్ చేసుకోడానికి అవకాశం కల్పించాలని మనవి చేస్తున్నాను. అయితే గిరిజన ఉపాధ్యాయుల కోసం బ్యాక్‌లాగ్ పోస్టులను నింపడానికి స్పెషల్ రిక్రూట్ మెంటు చేసి నియామకాలు చేపడుతున్నారు. కానీ వారి క్వాలిఫికేషను ఇంప్రూవ్ చేసుకోడానికి అవకాశాలు ఇవ్వడంలో లోపాలున్నాయి. విద్యను పెంపొందించుకోడానికి జ్ఞానాన్ని, అభివృద్ధి చేసుకోడానికి, వారికి ఓ.డి. సౌకర్యం కల్పిస్తూ ముఖ్యంగా గిరిజన ఉపాధ్యాయులకు అవకాశం కల్పించాలని మీ ద్వారా కోరుతున్నాను. అదే కాకుండా ఈ రోజు ఎమ్మెల్యేలు చట్ట సభలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అయితే నాకున్న అనుభవంలో ఒక విషయం మీ ద్వారా చెప్పలేకుండా ఉండలేకపోతున్నాను. అది తప్పో ఒప్పో నాకు తెలియదు కానీ, నేను మాత్రం అది మీ ముందు ఉంచుతున్నాను. మాకు గన్‌మేన్‌లను ఇస్తున్నారు. కానీ ఒక వ్యక్తిని అటెండర్‌గా ప్రభుత్వం నియమించినట్లయితే బాగుంటుంది. ఎలొవెన్సు ఇస్తామంటున్నారు. ఎలొవెన్సు అక్కర లేదు. ఒక వ్యక్తిని ప్రభుత్వం ఎలాట్ చేయడం కానీ, లేకపోతే మేము నియమించుకోవడం గానీ చేసినట్లయితే మాకు ఇబ్బంది ఉండదు. ఒక ఎమ్మెల్యే కాని, ఒక ఎమ్మెల్సీ గాని బయటకు వెడుతున్నపుడు మా బ్యాగ్ మేము పట్టుకోలేము. ఆ గన్‌మేన్ పట్టుకుంటే, అతడు డ్యూటీ చెయ్యడానికి వచ్చాడా, బ్యాగ్‌లు మోయడానికి వచ్చాడా అని న్యూస్ పేపర్లలో రాస్తున్నారు. అటువంటి నిందలు తొలగించాలంటే తప్పనిసరిగా ఆలోచన చేయాలని కోరుతున్నాను.

అదే విధంగా ప్రాథమిక విద్యకు బడ్జెటులో కేటాయింపులు ఎక్కువ చేస్తున్నామని ముఖ్యమంత్రి అన్నారు. అయితే ప్రాథమిక విద్య ఇన్‌ఫ్రాస్ట్రక్చరు విషయంలో చాలా ఇబ్బందులు పడుతోంది. అందువల్ల ఎక్కువ నిధులు కేటాయించి ప్రతి పాఠశాలకు రెండు తరగతులు ఉండే విధంగాను, ఇద్దరు ఉపాధ్యాయులు, మిగతా తరగతులకు 3 వాలంటీర్లను గ్రామం నుంచి తెచ్చుకునేటట్టుగాను, ప్రతి క్లాసుకి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్టు గాను, అంటే ఎలిమెంటరీ సెక్షనులో 1,2,3,4,5 తరగతులుంటాయి. ప్రతి తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండేటట్టుగా చేసినట్లయితే తప్పనిసరిగా తగ్గిపోతున్న రోల్సు పెరుగుతాయి.

ఈ రోజు మధ్యాహ్నం వర్కింగ్ లంచ్ పెట్టి, మా అందరికీ మాట్లాడే అవకాశం ఇచ్చి, మా అనుభవాలు పంచుకోడానికి అవకాశం కల్పించినందుకు అధ్యక్షుల వారికి హృదయపూర్వకంగా ధన్యవా

దాలు తెలియజేసుకుంటూ, ముఖ్యమంత్రి గారు చేస్తున్న కార్యక్రమాలకు మా పూర్తి సహాయ సహకారాలు అందించడానికి మేమెపుడూ సిద్ధంగా ఉంటామని తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఐలాపురం వెంకయ్య : అధ్యక్షా, గవర్నరు ప్రసంగానికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఈ రోజు ఈ శాసన మండలిలో మనందరం మాట్లాడుకోడానికి కాంగ్రెసు పార్టీ తరపున మన ముఖ్యమంత్రి గారు శాసన మండలికి రప్పించిన విషయం తెలిసిందే. పెద్దల సభలో పెద్దగా మంచి కార్యక్రమాలు తీసుకోడానికి, ప్రోత్సహించడానికి ఈ సభ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మన ముఖ్యమంత్రిగా వారు రావడం మన అదృష్టం. వారు ప్రమాణ స్వీకారం చేసినప్పటి నుంచి వర్షాల విషయంలో ఇబ్బంది లేని కాలంగా జరుగుతున్న విషయం మనకు తెలిసిన విషయమే. ప్రాజెక్టులు ఇంతకు ముందు ఎప్పుడూ జరగని విధంగా , ఒక నాగార్జున సాగరు జరిగిన తర్వాత తిరిగి అదే విధంగా జరిగింది. ఇన్ని ప్రాజెక్టులు చేసిన ముఖ్యమంత్రిని నేను చూడలేదని నా అభిప్రాయం. ఎన్ని మంచి కార్యక్రమాలండి! కొన్ని వేల కోట్ల రూపాయలు తెచ్చి, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి వారు ప్రయత్నం చేసే దానిలో మనమందరం ఇంకా ప్రోత్సహించి, వారిని ఉత్సాహపరచి అభివృద్ధి చేసే దానికి దోహదపడాల్సిన అవసరం ఉంది.

సా. 4.50

ఇది పెద్దల సభ. మంచి సలహాలు తీసుకోడానికి మనం ప్రయత్నం చేయాలి. ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చేయడానికి, ప్రాజెక్టుల నిమిత్తం ఎన్నో కోట్లాది రూపాయలను తీసుకువచ్చి చేస్తున్నారు. మనందరం ముఖ్యమంత్రి గార్కి ఇంకా ప్రోత్సాహాన్ని ఇచ్చి, వారిని ఇంకా ఉత్సాహపరచి అభివృద్ధికి దోహదపడేట్లు చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాను.

శ్రీ పొగాకు యాదగిరి : అధ్యక్షా, గవర్నర్‌గారి ప్రసంగంపై చర్చ జరుగుతోంది. దీన్ని నాతో ముగిస్తానంటున్నారు. గవర్నర్ గార్ని చూస్తే నెహ్రూ గార్ని చూసినట్లు అనిపించింది. నా విద్యార్థి దశ నుండి స్వాతంత్ర సమరయోధులంటే ఎంతో గౌరవం. గవర్నర్‌గారు నెహ్రూ, గాంధీ లాంటి వారితో పనిచేసిన పెద్ద మనిషి. పాపం 50 పేజీలు కష్టపడి చదివారు. అయితే, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ఇది ఒక ఆనవాయితీగా వస్తోంది. 50 పేజీలకు ఎక్కువైందా, తక్కువైందా, అని కాకుండా, వారేదో ఆలోచించి కాకుండా... ఏ ప్రభుత్వాలైతే అధికారంలో ఉంటాయో, ఆ ప్రభుత్వాధినేతలు, మంత్రులు, మంత్రి వర్గ సహచరులు, ప్రభుత్వంలో పనిచేసే ప్రభుత్వం యంత్రాంగం, గుమాస్తాలు తయారు చేసే కరపత్రం అది. ఆ కరపత్రాన్ని పెద్దమనిచే చదివించారు. ఏదేమైనా రాజకీయాల్లో, ఈ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికి ఒక అవకాశం ఉంటుంది. రాజకీయాలకు వచ్చినప్పుడు కొన్ని నినాదాలతో వస్తారు. అది పూర్తి చేయడానికి ప్రభుత్వ యంత్రాంగం ఉండాలి. ఆ రోజు నుండి నేను చూస్తున్నాను. వీరన్నారు " గరీభీ హటావో " తో ప్రారంభించారు. "రోటీ, కప్డా అవుర్ మకాన్" అన్నారు. హరిజనోద్ధరణ అన్నారు. గిరిజనోద్ధరణ అన్నారు. సమ సమాజం స్థాపిస్తామన్నారు. ఈ రకమైన నినాదాలు ఇస్తూ వచ్చారు. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి ఇప్పటి వరకు, కాంగ్రేస్ వారే కేంద్రంలో, రాష్ట్రంలో అత్యధికకాలం పరిపాలించారు. కానీ, మానవుని కావాల్సిన కనీసఅవసరాలు ఇంత వరకు తీరలేదు. గవర్నర్ ప్రసంగాలు ఎన్ని వచ్చినా, ఎన్ని పోయినా పేద వారు పేదవారు గానే, ధనవంతుడు దనవంతుడు గానే ఉన్నారు. దానికి కారణం ఏ ఒక్కరో అని నేను అనను. చంద్రబాబునాయుడు గార్ని పొగడను,

వై.ఎస్.రాజశేఖరరెడ్డి గార్ని విమర్శించను. ప్రభుత్వ యంత్రాంగం, ప్రభుత్వ వ్యవస్థలో ఈ సమాజంలో మార్పులు రావాలి. కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఈ నాలుగు సంవత్సరాల్లో వీరి పరిపాలనను చూడండి. వారు ఎన్నో వాగ్దానాలు చేశారు. రకరకాల పథకాలను తెచ్చారు. కానీ వాటి అమలు సరిగా జరగడం లేదు. దానికి కారణం ముఖ్యమంత్రి గారు, మంత్రులు కాదు. ప్రభుత్వ వ్యవస్థఅని మనవి చేస్తున్నాను. ప్రభుత్వ యంత్రాంగంలో మౌలికమైన మార్పులు రావాలి. వీరు అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలో, రాజకీయ కారణంగా జరిగిన హత్యల్లో 150 మంది చనిపోయారు. అందులో మా ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ వారు ఎక్కువగా ఉన్నారు. రాష్ట్రమంతటా ఇటువంటి సంఘటనలు జరుగుతున్నాయి. అధికారంలోకి వచ్చిన మొదటి సంవత్సరంలోనే 150 మందిని పొట్టన పెట్టుకొన్న ఘనత ఈ కాంగ్రేస్ ప్రభుత్వానికే దక్కింది. రెండవ సంవత్సరంలో, జల యజ్ఞం పేరుతో వేలాది కోట్లాది రూపాయలు సంపాదించుకొన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసుకొంటు న్నారు. పేదవారిని మర్చేపోయి, కనిపించిన భూమిన కబ్జా చేసుకొంటున్నారు. ఆంధ్రా, తెలంగాణా, రాయలసీమలలో వేలాది ఎకరాల భూమిని అమ్ముతున్నారు. కొంత మంది క్యాపిటలిస్ట్‌లకు మద్దతు పలుకుతున్నారు. ఈ రకంగా మూడు సంవత్సరాలు పరిపాలించగా నాల్గవ సంవత్సరం వచ్చింది. ఐదవ సంవత్సరం రాబోతోంది. వీరు వాగ్ధానాలు చేస్తున్నారు. ప్రభుత్వం యంత్రాంగాన్ని కోరేదే మంటే, వ్యవస్థలో మార్పులు తీసుకురండి. ఏ పథకాలు పెడుతున్నారో ఆ పథకాలు పేద వారికి చేరేట్లు చూడండి. 'జలయజ్ఞం' అన్నారు అందులో అవినీతే, 'మేఘమదనం' అన్నారు అందులో అవినీతే. ఇందిరమ్మ ఇళ్లు అన్నారు అందులో అవినీతే. అవినీతి అంటే పక్షపాత ధోరణితో కావాల్సిన వారికి ఇళ్లు ఇచ్చుకొంటున్నారు. ఆరోగ్యశ్రీ అన్నారు, దీంట్లో చేయలేని ఆపరేషన్స్‌కి కూడా లక్షలాది రూపాయల బిల్లులు తీసుకొన్నారు. వెన్నుపూస, స్పెనల్‌కార్డ్ ఆపరేషన్‌ని కేవలం హైదరాబాద్‌లోనే చేయాల్సి ఉండగా, కర్నూలు జిల్లాలోని ఆసుపత్రిలో అది జరిగినట్లు చూపించారు. ఆరోగ్య శ్రీ నుండి కానీ, ముఖ్యమంత్రి గారి సహాయ నిధి నుండి లక్షలాది రూపాయలు దోచుకొన్నారు. ఇటువంటివి జరుగకుండా చేయాలని కోరుతున్నాను. చాలా చోట్ల ఇటువంటి ఆపరేషన్స్ జరుగుతున్నాయి.

శ్రీ ఎమ్. మారెప్ప : అధ్యక్షా, సోదరుడు యాదగిరి మంచి వాగ్ధాటిగా మాట్లాడుతున్నారు. సబ్జక్టుపై మాట్లాడతారని అనుకొంటే, కర్నూలు జిల్లాలో ఫ్రాడ్ గురించి అన్నారు. ఆరోగ్య శ్రీ గురించి చెప్పారు. ఒక్క ఫ్రాడ్ జరిగినట్లు ప్రూఫ్ చూపిస్తే మీరు ఏ రూపములో నైనా క్షమాపణ చెప్పడానికి ... గత ప్రభుత్వం చిల్లర పథకాలు తెచ్చి అల్లరి చేశారు. మా ప్రభుత్వ హయాంలో శాశ్వత పథకాలు పెట్టి చరిత్రలో నిలిచిపోవాలని రాజశేఖరరెడ్డి గారి ఆశయం, ధేయం అని తెలియజేస్తున్నాను. పథకాల విలువలు ఏమిటో తెలియదు. గవర్నర్‌గారి ప్రసంగ పాఠాన్ని ఒక కరపత్రంతో పోల్చారు. కరపత్రం అంటే ......

(అంతరాయం)

దయచేసి వినండి. కరపత్రానికి ఒక బుక్‌కి, గవర్నర్ ప్రసంగానికి చాలా తేడా ఉంటుంది. అది రాజపత్రము. రాజ్యాంగ రీత్యా ప్రజాస్వామ్య బద్ధంగా మేధాసంపత్తి గల సభలో కరపత్రమని అనడం సిగ్గుచేటు.

(అంతరాయం)

సా.5.00

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, నేను కర్నూలు విషయమై క్లారిఫికేషను ఇస్తున్నాను.

శ్రీ పల్లె రఘునాథ రెడ్డి : అధ్యక్షా, అనంతపురానికి సంబంధించి కూడా చెప్పడానికి అవకాశం ఇవ్వండి.

(అంతరాయం )

శ్రీ ఎం . మారెప్ప : అయ్యా, యాదగిరి గారూ, రఘునాథ రెడ్డి గారు నాకు గురువు. నేను ఆయన వద్ద ఫిజిక్సు, కెమిస్ట్రీ చదువుకున్నాను. దయచేసి వినండి. వారు లేచారంటే, వారు మాట్లాడుతున్నారంటే, వారు కూడా ...... మీరు గురువు నేను శిష్యుణ్ణి అండీ. మీరు మాట్లాడుతున్నారంటే యాదగిరి గారికి మద్దతు తెలుపుతున్నారులా ఉంది. సార్, గవర్నరు గారు రాజ్యాంగాన్ని రక్షించవలసిన వారు. వారు ప్రజాస్వామ్యాన్ని రక్షించాలి. దాని అనుసారంగా వారు రాజపత్రాల నివేదికను ఇక్కడ చదవడం జరుగుతుంది. యాదగిరి గారు కరపత్రం అంటున్నారు. అది కరపత్రం కాదండీ. రాజ పత్రాలు.

శ్రీ పి. యాదగిరి : అధ్యక్షా, ఏది ఏమైనా ఏ ప్రభుత్వం అయినా మంచి పనులు చేయాలనే ఉంటాయి. చిన్న ఉదాహరణ నేను చెబుతున్నాను. ఒక దొంగ దొంగతనానికి వెళ్తాడు. అతను తాను దొంగతనానికి వెళ్లే ముందు చాలా పర్ఫెక్టుగా దొంగతనం చేసేలా వెళ్తాడు. వెళ్లే ముందు దేముడికి కూడా దణ్ణం పెట్టుకుంటాడు. ఏమనంటే, ఈ రోజు నేను బాగా దొంగతనం చేయగలగాలి. నేను పోలీసులకు పట్టుబడకుండా ఉండాలి అని. ఆ విధంగా దొంగతనం చేసే దొంగే పోలీసులకు దొరకకుండా దొంగతనం చేయాలని అనుకుంటాడు. మరి ఇంత పెద్ద రాష్ట్రాన్ని పరిపాలించేప్పుడు ఏ ప్రభుత్వం అయినా మంచి పనులు చేయాలనే ప్రజలు కోరుకుంటారు కదా. కాని కొన్ని పరిస్థితుల వల్ల, అధికారుల వల్ల, లోపాల వల్ల పరిపాలనా వ్యవస్థలో లోపాల వల్ల కొన్ని పొరపాట్లు జరిగే అవకాశం ఉంటుంది.

నేను చెప్పేదేమంటె భారత దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు గడిచాయి. ఈ సందర్భంలో నేను తెలియజేసేది ఒకటే. అసలు ఈ దేశంలో నక్సలిజం వచ్చింది కాంగ్రెసు వారి వల్లనే అని నేను మనవి చేస్తున్నాను. అలాగే, ఈ రాష్ట్రంలో కూడా టెర్రరిజం వచ్చింది కాంగ్రెసు వారి వల్లనేనని మనవి చేస్తున్నాను. ఈ రాష్ట్రంలో పేదవాడు పేదవాడుగానే మిగలడానికి, ధనవంతుడు ఇంకా ధనవంతుడుగా మారడానికి కారణం ఈ కాంగ్రెసు వారే.

నేను తెలంగాణా విషయం సభ ముందుకు తీసుకు వస్తున్నాను. తెలంగాణాకు న్యాయం చేస్తామని మీరు అంటున్నారు. మీరు ఎన్నికలకు ముందు ఏ విధంగా, ఏ విషయం చెప్పి పోటీకి దిగారు? అసలు తెలంగాణా వెనుకబడటానికి కారణం ఈ కాంగ్రెసే అధ్యక్షా.

ఎన్నికలలో ఈ తెలంగాణా కావాలంటూ, కాంగ్రెసు వారూ, టిఆర్ఎస్ వారు కలసి తిరిగారు. ఈ రోజు ఏదో ఇక్కడ ఈ విధంగా మాట్లాడి ఎవరిని ఏవిధంగా మోసం చేస్తారు? మీరందరూ ఎన్నికలలో జెండాలు పట్టుకుని తిరిగారు. కాబట్టి ఏ రకంగా చేసినా ప్రజల మనో భావాలకు

అనుగుణంగా ఈ రాష్ట్రాన్ని బ్రహ్మాండంగా పరిపాలించడానికి మీలో లోపాలు ఉంటే, అవినీతి ఉంటే దానిని సరిదిద్దుకునే విధంగా ప్రయత్నం చేయండి. ప్రజలను అవమానపరచకండి. రాష్ట్రంలోని ఏ ప్రాంతాన్ని అయినా సరే సమానంగా చూసే విధంగా ఆలోచన చేయండి. నేను ఎందుకు ఆ విధంగా అడుగుతున్నాను అంటే, మీరు ఆ రోజు టిఆర్ఎస్ వారి జెండాలు తీసుకుని ప్రచారం చేశారు. తెలంగాణా కావాలా వద్దా అని ఇప్పుడు ఎందుకు అంటున్నారు?

(Interruptions)

MR.CHAIRMAN: The House is adjourned to meet again at 10.00 a.m. tomorrow i..e on Saturday, the 16th February, 2008.

(The House then adjourned at 5.05 p.m. to meet again at 10.00 a.m. on Saturday, the 16th February, 2008.)

– – – – –